RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

17 వ వసంతంలోకి దిగ్విజయంగా


అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..

తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణపత్రిక" కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8106910774

కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 317 | ఎడిటర్ : బి. వెంకటేశం | గురువారం, ఫిబ్రవరి, 20, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-

## భారత్ వద్ద చాలా డబ్బు ఉంది..

### అలాంటప్పుడు మనం ఎందుకు వారికి సాయం చేయాలి : డొనాల్డ్ ట్రంప్



డిల్లీ: భారత్‌లో ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు మునుపటి బైడెన్ సర్కారు 21 మిలియన్ డాలర్లు కేటాయించడం, తాజాగా ట్రంప్ సర్కారు వాటిని నిలిపివేయడం ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. భారత్‌లో ఓటర్ల సంఖ్యను పెంచడానికి అమెరికా ప్రభుత్వం అందజేసే 21 మిలియన్ డాలర్లను ఇక నుంచి నిలిపివేస్తున్నట్టు ట్రంప్ యంత్రాంగంలో కీలక పాత్ర పోషిస్తున్న మస్క్ నేతృత్వంలోని డోజ్ విభాగం ఇటీవలే ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ విషయంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా స్పందించారు. ఈ మేరకు డోజ్ శాఖ నిర్ణయాన్ని సమర్థించారు. ఫ్లోరిడాలోని తన నివాసమైన మార్ ఎ లాగోలో ట్రంప్ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా నిధుల నిలిపివేత గురించి ప్రశ్నించగా.. భారత్ వద్ద చాలా డబ్బులు ఉన్నాయని.. అలాంటప్పుడు ఇండియాకు 21 మిలియన్ డాలర్ల సాయం ఎందుకు చేయాలంటూ ప్రశ్నించారు.

## అక్రమ వలసదారులపై ఉక్కుపాదం...

### కాళ్లకు సంకెళ్లు..చేతులకు బేడీలు

### వీడియోను విడుదల చేసిన ఎలన్ మస్క్..



వాషింగ్టన్,ఫిబ్రవరి19 : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వచ్చిన తరవాత భారతీయులను అక్రమ వలసదారులుగా ముద్రవేసి తిరిగి పంపిన దారుణానికి సంబంధించిన వీడియోని వైట్ హౌస్ విడుదల చేసింది. విమానం ఎక్కే ముందు వలసదారులకు సంకెళ్లు వేయడాన్ని వీడియోలో చూడవచ్చు. 41 సెకన్ల వీడియోను ఎక్స్ సిఈఓ ఎలెన్ మస్క్ తన ఖాతాలో షేర్ చేస్తూ.. 'హహ వావ్' అనే వ్యాఖ్య చేశారు. చేతులు, కాళ్ళు కట్టి వలసదారులను బందీలుగా ఉన్నట్లుగా, కఠినంగా తనిఖీ చేస్తున్నట్లు వీడియోలో ఉంది.

## కుంభమేళాతో అయోధ్య, వారణాసిలకు... భక్తుల తాకిడి

### భారీగా తరలివస్తున్న భక్తులతో జనసంద్రం - అయోధ్య రామాలయ పనులకు తీవ్ర అంతరాయం

అయోధ్య,ఫిబ్రవరి19 : మహాకుంభమేళా సందర్భంగా వారణాసి, అయోధ్య రామమందిరానికి భక్తుల తాకిడి భారీగా పెరిగింది. దీంతో ఈ రెండు నరగాల్లో వాహన రాకపోకలు కూడా ఇబ్బందిగా మారాయి. కుంభమేళా తిరుగు ప్రయాణంలో భక్తులు అయోధ్య, వారణాసిలను దర్శించుకుంటున్నారు. ఈ క్రమంలో అయోధ్య రామ మందిరం నిర్మాణ పనులు ఆగిపోయాయని కమిటీ చైర్మన్ నృపేంద్ర మిశ్రా తెలిపారు. రామాలయ నిర్మాణ పనులు 25 రోజులుగా ఆగిపోయినట్లు ఆయన తెలిపా రు. మార్చి నెలలో పూర్తి కావాల్సిన పనులు జూన్ నాటికి అవుతాయని నృపేంద్ర వెల్లడించారు.



అయోధ్యలోని రామ జన్మభూమి సముదాయంలో జరుగుతున్న ఆలయ నిర్మాణ పనులపై నృపేంద్ర మిశ్రా నేతృత్వంలో రెండు రోజులుగా సమావేశాలు జరుగుతున్నాయి. నిన్న(మం గళవారం) మె?దటి రోజు జరిగిన సమావేశంలో ఆలయానికి సంబంధించి అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు నృపేంద్ర తెలిపారు. ఆయన నిర్మాణాలు పరిశీలించామని, అలాగే కొన్ని కొత్త ప్రతిపాదనలకు ఆమోదం తెలిపినట్లు వెల్లడించారు. మహాకుంభమేళా సందర్భంగా అయోధ్య బాల రాముడి దర్శనార్థం వస్తున్న భక్తుల సౌకర్యార్థం ఆలయ దర్శన, నిష్క్రమణ ద్వారాలను విస్తరించాలని ప్రణాళికలు రూపొందించినట్లు నృపేంద్ర తెలిపారు.


## ఛత్రపతి శివాజీ మహారాజ్‌కు ముఖ్యమంత్రి రేవంత్ నివాళి



హైదరాబాద్,ఫిబ్రవరి,19, తెలంగాణ పత్రిక : ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా జూబ్లీహిల్స్ నివాసంలో ఆ మహనీయుడి చిత్రపటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుష్పాంజలి ఘటించారు. అనంతరం శివాజీ మహారాజ్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఆయనతో పాటు మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యేలు వాకాటి శ్రీహరి, బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, తదితరులు ఉన్నారు. దేశ వ్యాప్తంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా జరు పుకుంటున్నారు. ఉదయం ఛత్రపతి శివాజీని స్మరించుకుంటూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు.శివాజీ యొక్క "వీరత్వం మరియు దూరదృష్టి నాయకత్వం దేశ ఐకమత్యానికి పునాది వేసింది" అని ప్రధాని మోడీ చెప్పారు.

## ఢిల్లీ కొత్త సీఎం ప్రమాణ స్వీకారానికి ముస్తాబైన రాంలీలా మైదాన్...

### నేటి మధ్యాహ్నం 12.05కి ఢిల్లీ కొత్త సీఎం ప్రమాణస్వీకారం.. కొత్త సీఎం చేత ప్రమాణం చేయించనున్న ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్..



న్యూఢిల్లీ,ఫిబ్రవరి 19:దేశ రాజధాని కొత్త ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారానికి సంబంధించి రాంలీలా మైదానం ముస్తాబైంది. ఏర్పాట్లను భారతీయ జనతా పార్టీ పూర్తి చేసింది. భద్రతా కారణాలతో గ్రౌండ్ ను స్పెషల్ ప్రొటెక్షన్ గ్రూప్‌హస్తగతం చేసుకుంది. రేపు మధ్యాహ్నం 12.05 గంటలకు సీఎం ప్రమాణస్వీకార కార్యక్రమం జరగనుంది. ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా కొత్త సీఎం చేత చేయించనున్నారు. రాంలీలా మైదానంలో సుమారు 30 వేల మంది కూర్చునేందుకు వీలుగా సీటింగ్ ఏర్పాటు చేశారు. అలాగే, మూడు పెద్ద స్టేజీలతో ప్రమాణ స్వీకార ఏర్పాట్లు చేయగా.. మెయిన్ స్టేజీ మీద ప్రధాని మోడీ, హెూంమంత్రి అమిత్ షా, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్, ఢిల్లీ సీఎం కూర్చోనున్నారు.అలాగే, సెకండ్ స్టేజీపై మత పెద్దల కోసం ఏర్పాటు చేయగా..ఢిల్లీకి చెందిన ప్రస్తుత ఎంపీలు, ఎన్నికైన ఎమ్మెల్యేలు మూడవ వేదికపై కూర్చుంటారు. గురువారం ఉదయం 11:15 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం 12:25 గంటలకు ప్రమాణోత్సవ కార్యక్రమం క్లోజ్ కానుంది. ఈ ఈవెంట్‌కు సినీ తారలు, ఇతర వీఐపీలకు సీటింగ్ ఏర్పాట్లు చేశారు. అయితే, ఈరోజు మధ్యాహ్నం బీజేఎల్పీ సమావేశం కాబోతుంది. బీజేపీ శాసన సభాపక్ష సమావేశం లో ఎల్పిని ఎమ్మెల్యేలు ఎన్నుకుంటారు. దీంతో ఢిల్లీ నూతన ముఖ్యమంత్రి ఎవరు అనే దానిపై క్లారిటీ వస్తుంది. ఈ భేటీలో కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలతో పాటు ఢిల్లీ బీజేపీ ఎంపీలు కూడా పాల్గొనే అవకాశం ఉంది. బీజేఎల్పీనేత ఎన్నిక తర్వాత లెఫ్టినెంట్ గవర్నర్‌ను ఎమ్మెల్యేలు అందరు కలవనున్నారు. ఢిల్లీకి చెందిన ప్రస్తుత ఎంపీలు, ఎన్నికైన ఎమ్మెల్యేలు మూడవ వేదికపై కూర్చుంటారు. ఇప్పటికే సీఎం ప్రమాణస్వీకారం కోర్డినేటర్లుగా వినోద్ తావ్డే, తరుణ్ చుగ్‌లను కమలం పార్టీ నియమించింది. బీజేపీ అగ్ర నేతలతో పాటు కేంద్రమంత్రులు, మిత్రపక్షాలు హాజరుకానున్నారు. 20 రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఈ ప్రోగ్రామ్‌కి హాజరుకానున్నారు.మరిచిపోలేని విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లుబీజేపీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఇక దేశంలోనిఆధ్యాత్మిక వేత్తలు బాబా రామ్‌దేవ్, స్వామిచిదానంద,బాబా బాగేశ్వర్ ధీరేంద్ర శాస్త్రి, ఇతరమత ప్రముఖులనుకూడా ఈ కార్యక్రమానికి పిలవనున్నారు. ఈ వేదికపై సంగీత కార్యక్రమాన్నికూడా ఏర్పాటు చేస్తున్నారు. కైలాష్ ఖేర్ ఆధ్వర్యంలో సంగీత ప్రదర్శన జరగనుంది.ఢిల్లీలో మొత్తం 70అసెంబ్లీ స్థానాలు ఉండగా బీజేపీ 48, ఆప్ 22 స్థానాలు గెలుచుకున్నాయి.

## కృష్ణా జలాల సమస్యపై కేంద్రం చొరవ తీసుకోవాలి : ఉత్తమ్



హైదరాబాద్,ఫిబ్రవరి,19,తెలంగాణ పత్రిక : తెలుగు రాష్ట్రాల మధ్య కృష్ణా జలాల కేటాయింపుల సమస్యపై కేంద్రం చొరవ తీసుకోవాలని తెలంగాణ నీటీ పారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోరారు. కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో వాటర్ విజన్ సదస్సులోఆయన రాష్ట్రానికి సంబంధించిన నీటి ప్రాజెక్టులు, నిధుల ఆవశ్యకత అంశాల ను వివరించారు. కృష్ణా జలాల సమస్యలో కేంద్ర ప్రభుత్వ జోక్యం చేసుకోవాలని, పీఆర్ ఎల్ ఐఎస్, సీతారాం సాగర్, సమ్మక్క సారక్క ప్రాజెక్టులకు ఆమోదం, నిధుల మంజూరీకి చర్యలు తీసుకోవాలని కోరారు. మూసీ నది పునరుజ్జీవనం, గోదావరి-మూసీ లింక్ కోసం నిధులు ఇవ్వాలని కోరారు. కాళేశ్వరం మేడిగడ్డకు సంబంధించి ఎన్‌డిఎస్‌ఏ నివేదికను ముందస్తుగా సమర్పించాలని కోరారు.అంతకు ముందు తెలంగాణ గ్రామీణ మంచినీటి సరఫరా వ్యవస్థపై రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ప్రసంగిం చారు. తెలంగాణ తాగునీటి స్థిరీకరణ కోసం కేంద్ర ప్రభుత్వం నిధులు పెంచాలని కోరారు. మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి మంచినీటి సరఫరాకువేల కోట్లు వెచ్చిస్తున్నామని.. నీతి ఆయోగ్ సిఫార్సు చేసిన విధంగా కనీసం రూ.16, 000 కోట్లు మంజూరు చేయాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## ఓట్ల కోసం దేశాన్ని విడగొట్టే పార్టీ బీజేపీ

### మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



హైదరాబాద్,ఫిబ్రవరి,19,తెలంగాణ పత్రిక : సూర్యాపేట జిల్లా దురాజ్‌పల్లిలో జరుగుతున్న లింగమంతుల జాతరలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగిస్తుందని తెలిపారు. తమ ప్రభుత్వం సెక్యూలర్ విధానాన్ని పాటిస్తుందని, అన్ని మతాలను గౌరవిస్తుందని పేర్కొన్నారు. మాది సెక్యూలర్ ప్రభుత్వమని, మాకు అన్ని పండుగలు సమానమేనని అన్నారు.


## సీఈసీగా బాధ్యతలు స్వీకరించిన జ్ఞానేష్ కుమార్



న్యూఢిల్లీ,ఫిబ్రవరి 19: భారత కొత్త ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా జ్ఞానేష్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. బుధవారం ఉదయం ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సోమవారమే జ్ఞానేష్ కుమార్‌ను సీఈసీగా కేంద్రం నియమించింది. అర్ధరాత్రి సమయంలో ఆయన పేరును కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. అయితే ఆయన నియామకాన్ని కాంగ్రెస్ తీవ్రంగా వ్యతిరేకించింది. అర్ధరాత్రి సమ యంలో సీఈసీ పేరు ప్రకటించడమేంటి? అని నిలదీసింది. ఇక ఆయన నియామకాన్ని వ్యతిరేకిస్తూ మంగళవారం సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. బుధవారం విచారణకు రానున్నాయి.ఇక జ్ఞానేష్ కుమార్.. జనవరి 26, 2029 వరకు సీఈసీగా కొనసాగనున్నారు. ఈ ఏడాది చివరిలో జరిగే బీహార్ అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ జానేష్ కుమార్ ఆధ్వర్యంలోనే జరగనున్నాయి.

## హాస్టళ్ల మెనూపై నివేదిక ఇవ్వండి

### ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం



హైదరాబాద్,ఫిబ్రవరి,19,తెలంగాణ పత్రిక : రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థులకు అందిస్తున్న మెనూ వివరాలను రెండు వారాల్లో నివేదించాలని హైకోర్టు ధర్మాసనం ఆదేశించింది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వసతి గృహాలు, పాఠశా లల భవనాల నిర్వహణ, వసతుల పై న్యాయవాది చిక్కుడు ప్రభాకర్ దాఖలు చేసిన పిటిషన్లనుహైకోర్టు ధర్మాసనం బుధవారం విచారించింది. నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటామని అడిషనల్ అడ్వకేట్ జనరల్‌ను సూచించింది.

### కబడ్డీ క్రీడాకారిణిని

# సన్మానించిన వంటేరు ప్రతాపరెడ్డి

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, ఫిబ్రవరి 19,(తెలంగాణ పత్రిక): సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ నుండి జాతీయస్థాయిలో హర్యానా రాష్ట్రంలో జరిగిన జాతీయస్థాయి సీనియర్ మహిళ కబడ్డీ పోటీలలో పాల్గొని తన ఉత్తమమైన ప్రతిభను కబడ్డి పోటీలలో కనబర్చిన కబడ్డీ క్రీడాకారిణీ రాణిని బుధవారం గజ్వేల్ లోని క్యాంపు కార్యాలయంలో గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జి వంటేరు ప్రతాపరెడ్డి శాలువాతో సత్కరించారు. సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్, గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ భవిష్యత్తులో ఇలానే ఉత్తమమైన ప్రతిభను కనబరిచి తెలంగాణ రాష్ట్రానికి భారతదేశానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. నిరంతరకృషి, పట్టుదలతో ప్రాక్టీస్ చేసి మరిన్ని విజయాలు సొంతం చేసుకుని దేశానికి, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టెన్నిస్ వాలీబాల్ అసోసియేషన్



రాష్ట్ర అధ్యక్షుడు మొహమ్మద్ షేక్ హైదర పటేల్, తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ శివ, ఐదవ వార్డు కౌన్సిలర్ శ్యామల మల్లేశం, సిద్దిపేట జిల్లా కబడ్డీ జాయింట్ సెక్రెటరీ మహేష్ పాల్గొన్నారు.

## సింగరేణి డైరక్టర్ పీపీ వేంకటేశ్వర రావు కు

# గుర్తింపు కార్మిక సంఘం నాయకుల సన్మానం

### సింగరేణి అభివృద్ధి కి కొత్త బాయిలు తీసుకురండి - గుర్తింపు సంఘం నాయకుల ఆకాంక్ష



కొత్తగూడెం టౌన్ ఫిబ్రవరి 19 ( తెలంగాణ పత్రిక):సింగరేణిలో నూతనంగా డైరెక్టర్ పి పి బాధ్యతలను చేపట్టిన కొప్పుల వెంకటేశ్వరరావును గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఆధ్వర్యంలో సన్మానించడం జరిగినది. గతంలో ఆయన పీవీకే గని మరియు వికె 7 గని ఏజెంట్ గా విజయవంతంగా బాధ్యతలు నిర్వహించి నేడు సింగరేణిలో అత్యున్నత డైరక్టర్ పదవిని చేపట్టడం పట్ల ఏఐటీయూసీ కొత్తగూడెం ఏరియా కార్పొరేట్ బ్రాంచ్ నాయకులు సంతోషం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. సింగరేణి కి కొత్త బొగ్గుబావులు తీసుకురావడానికి కృషి చేసి సింగరేణినీ మరింత అభివృద్ధి పరచాలని నాయకులు కోరారు. సంస్థలో పెండింగ్ లో ఉన్న పలు సమస్య లను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. ఈ సన్మాన కార్యక్రమంలో సెంట్రల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి కామ్రేడ్ జి. వీరస్వామి, కేజిఎం ఏరియా మరియు కార్పొరేట్ బ్రాంచ్ కార్యదర్శులు కామ్రేడ్ ఎస్. వి. రమణమూర్తి, కామ్రేడ్. జె.గట్టయ్య, కే జి ఎం ఏరియా మరియు కార్పొరేట్ ఏరియా వైస్ ప్రెసిడెంట్లు కామ్రేడ్ కత్తెర్ల రాములు, కామ్రేడ్ క్రిస్టఫర్, కే జి ఎం ఏరియా ఆఫీస్ బేరర్స్ కామ్రేడ్ ఎస్ నాగేశ్వరావు, కామ్రేడ్ సందేబోయిన శ్రీనివాస్, వీకే వర్క్ షాప్ ఫిట్ కార్యదర్శి కామ్రేడ్ మధు కృష్ణ, కార్పొరేట్ ఏరియా సివిల్ ఫిట్ కార్యదర్శి కామ్రేడ్ జే. రమేష్ , మరియు కార్పొరేట్ ఏరియా ఆఫీస్ బేరర్ నితిన్ కుమార్ హాజరై సన్మానించడం జరిగినది.

### సింగరేణి ఫారెస్ట్ అధికారులకు కృతజ్ఞతలు తెలియజేసిన నర్సరీ కార్మికులు

# ఐక్య పోరాటాల ఫలితంగా కనీస వేతనాలు అమలు



కొత్తగూడెం టౌన్ ఫిబ్రవరి 19( తెలంగాణ పత్రిక): సింగరేణి వ్యాప్తంగా నర్సరీలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు సింగరేణి యాజమాన్యం కనీస వేతనాలను జీవో ప్రకారం చెల్లించుటకు, 8.33 బోనస్ అమలు, సీఎం పీఎఫ్ సౌకర్యం, హాస్పటల్ సౌకర్యం మరియు బ్యాంకు జీతాలు అమలు చేయుటకు నిర్ణయించి మార్చి ఒకటో తేదీ నుండి అమలుకు సర్క్యులర్ విడుదలకు కృషిచేసిన సింగరేణి ఫారెస్టరీ అధికారులకు ఏఐటీయూసీ నాయకులు, నర్సరీ కార్మికులు కృతజ్ఞతలు తెలియజేశారు. బుధవారం నాడు కొత్తగూడెం సింగరేణి నర్సరీలో కాంట్రాక్ట్ కార్మికుల జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహించి నారు. ఈ సమావేశంలో సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య,ఉపాధ్యక్షులు కే డబ్ల్యూ కృష్ణఫర్ లు పాల్గొని మాట్లాడుతూ గత అనేక సంవత్సరాలుగా సింగరేణి వ్యాప్తంగా నర్సరీలలో కాంట్రాక్ట్ కార్మికులకు సరైన సౌకర్యాలు లేకుండా,కనీస వేతనాలు లేకుండా తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఏఐటీయూసీ తో పాటు ఇతర కార్మిక సంఘాలను కలుపుకొని అనేక పోరాటాలు చేసిన ఫలితంగా,అలాగే 2022లో జేఏసీగా 18 రోజులు సమ్మె చేసి చట్టబద్ధమైన ఒప్పందం చేసుకున్న ఫలితంగా నేడు సింగరేణి యాజమాన్యం నర్సరీ కార్మికులకు మార్చి ఒకటో తేదీ నుండి జీవో ప్రకారం కనీస వేతనాలు చెల్లించుటకు ఇతర సౌకర్యాలు కల్పించుటకు సర్కులర్ ను విడుదల చేశారని తెలిపారు. అందుకు కృషిచేసిన సింగరేణి డైరెక్టర్స్ కు మరియు ప్రత్యేకంగా సింగరేణి ఫారెస్ట్ అధికారులకు నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో పెండింగ్ లో ఉన్న సమస్యల పరిష్కారానికి గుర్తింపు సంఘం– ఏఐటీయూసీ తో ఐకమత్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కృష్ణకుమారి మరియు నర్సరీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మాసాయిపేట్ కెనరా బ్యాంక్ అధికారుల నిర్లక్ష్యం

### ఒక్కరి పింఛన్ మరొకరికి-వృద్ధురాలు బ్యాంకు ముందు నిరసన





వెల్దుర్తి మండల ప్రతినిధి ఫిబ్రవరి 19 తెలంగాణ పత్రిక మెదక్ జిల్లా మాసాయిపేట మండల కేంద్రంలో ఆరు నెలలుగా ఆసుపత్రిలో వైద్యం చేసుకుంటున్నా ఒక వృద్ధురాలి ఫోటో మార్చి గుర్తుతెలియని దుండగులు బ్యాంకులో పెన్షన్ డబ్బులు తీసుకెళ్లిన ఘటన మాసాయిపేట మండలంలో చోటుచేసుకుంది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన శేషు పెంటమ్మ గత కొన్ని రోజులుగా గాంధీ ఆసుపత్రిలో వైద్యం చేసుకుంటుంది ఇదే క్రమంలో కొందరు వ్యక్తులు ఆమె పెన్షన్ బుక్కుపై అదే గ్రామానికి చెందిన రాజవ్వ ఫోటో మార్చి ప్రతినెల పెన్షన్ తీసుకెళ్లినట్టు ఆరోపిస్తుంది. ఈనెల పెన్షన్ కోసం రావడంతో అవినీతి అంశం బయటపడింది. దీంతో బ్యాంక్ అధికారుల చుట్టూ తిరిగిన పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తుంది. బుధవారం బ్యాంకు ముందు బైఠాయించి నిరసన తెలిపింది. తనకు న్యాయం చేయాలంటూ ఆవేదన వ్యక్తం చేసింది ఈ విషయమై బ్యాంకు మేనేజర్ నవీన్ రెడ్డిని సంప్రదించడంతో ఫిర్యాదు చేస్తే విచారణ చేపడతామని నిందితులను పట్టుకుంటామని తెలిపారు. అయితే బ్యాంక్ అధికారుల నిర్లక్ష్యం వల్లనే తనకు అన్యాయం జరిగిందని శేషు పెంటమ్మ ఆరోపిస్తున్నారు ఉన్నతాధికారులు బ్యాంక్ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు

## జాబ్ మేళాలో గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల ఎంపిక

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, ఫిబ్రవరి 19, (తెలంగాణ పత్రిక):స్థానిక గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటోనామస్) లో బుధవారం జరిగిన జాబ్ మేళాకి విశేష స్పందన లభించిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నిఖత్ అంజుం తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆమె అధ్యక్షత వహించి మాట్లాడుతూ జాబ్ మేళాలను స్థానిక నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కళాశాల టీఎస్కేసీ, టాస్క్ , ప్లేస్ మెంట్ సెల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ జాబ్ మేళాలో హైదరాబాద్ చెందిన చెందిన ఆక్సిస్ బ్యాంకు వారు పాల్గొనడం జరిగిందని, ఇందులో గజ్వేల్ పట్టణ పరిసర ప్రాంతాలకు చెందిన నిరుద్యోగ అభ్యర్థులు మరియు కళాశాలకు చెందిన విద్యార్థులు 150 మంది పాల్గొన్నారని తెలిపారు. ఈ మినీజాబ్



మేళాలో 12 మంది కళాశాల విద్యార్థులు, 13 స్థానిక నిరుద్యోగ అభ్యర్థులు సంస్థలోని వివిధ ఉద్యోగాలకు ఎంపికయ్యారని తెలిపారు.

# కేంద్రంది ప్రజా వ్యతిరేక బడ్జెట్

### - బడ్జెట్ పై కేంద్రంపునరాలోచించాలి- ప్రజలు ప్రత్యామ్నాయ ప్రతిపాదనలు బడ్జెట్లో చేర్చాలి- కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తే చూస్తూ ఊరుకోం - సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు- జిల్లా కేంద్రంలో వామపక్షాల ఆధ్వర్యంలో నిరసన

కొత్తగూడెం టౌన్ ఫిబ్రవరి 19 ( తెలంగాణ పత్రిక):కొత్తగూడెం : కేంద్రప్రభుత్వం ఇటీవల పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్ సామాన్య, మధ్యతరగతి వర్గాలకు, పేదలకు మేలుచేసే బడ్జెట్ కాదని, కేవలం కార్పొరేట్ శక్తులకు, సంపన్నవర్గాల మేలు చేసే బడ్జెట్ మాత్రమేనని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు విమర్శించారు. వామపక్ష పార్టీలు ప్రతిపాదించిన ప్రజల ప్రత్యామ్నాయ ప్రతిపాదనలను ఆమోదించి బడ్జెట్ ప్రెవేశపెట్టాలని, కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ వామపక్షాల జాతీయ కమిటీల పిలుపులో భాగంగా బుధవారం సిపిఐ, సిపిఎం, ఎమ్మెల్ పార్టీల ఆధ్వర్యంలో కార్యాలాయాల నుంచి ప్రదర్శనగా బస్టాండు సెంటర్లోని అమరవీరుల స్తూపం వద్దకు చేరుకొని నిరసన తెలిపారు. కేంద్ర బడ్జెట్ను నిరసిస్తూ నినాదాలు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కూనం నేని కార్యకర్తను ఉద్దేశించి మాట్లాడారు. రైతులకు, కార్మికులకు వ్యతిరేకమైన బడ్జెట్ను కేంద్రం ప్రవేశపెట్టిందని, విద్య, వైద్యరంగాలని నిర్వీర్యం చేసేవిందంగా బడ్జెట్ ఉందన్నారు. సామాజికంగా వెనుకబడిన వర్గాలను, పేద వర్గాలను కేంద్రం విస్మరించిందని ఈ బడ్జెట్ను మార్చాలన్నదే వామపక్షాల ప్రధాన డిమాండ్ అని అన్నారు. పారిశ్రామిక వేత్తలకు, పెట్టుబడి దారులకు రాయితీలు కల్పిస్తూ పెదాలపై పన్నుల భారం మోపుతున్నారని, కేంద్రంకు వస్తున్న రాబడిలో 97 శాతం పేదల కష్టార్జితమేనని, సంపన్నులు చెల్లించేది కేవలం మోడీ శాతం మాత్రమేనన్నారు. దేశంలో ఉన్న 200 మంది శత కోటీశ్వరులపై నాలుగు శాతం సంపాదపన్ను విధించాలని, వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధరకు హామీ ఇవ్వాలని, భీమా రంగంలో ఎఫ్డిఐని పూర్తిగా విరమించుకోవాలని, ప్రవేటీకరణకు స్వస్తి



చెప్పాలని వామపక్షాలు డిమాండ్ చేస్తున్నాయని, ఉపాధి హామీ పథకాన్ని యాభై శాతం నిధులు, రాష్ట్రాలకు నిధులు పెంచాలని, పెట్రోలియం ఉత్పత్తులపై పన్నులు రద్దు చేయాలని, కార్మికులు, పేదలు, వ్యవసాయం, విద్య, వైద్యం వంటి రంగాలకు కేటాయింపులు పెంచాలని డిమాండ్ చేశారు. కేంద్రం స్పందించకుంటే వామపక్షాల ఉద్యమాలు ఉధృతిని పెంచుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వరరావు, న్యూ డిమోక్రసీ జిల్లా నాయకులు గౌని నాగేశ్వర్రావు, న్యూ డిమోక్రసీ (చంద్రన్న) జిల్లా నాయకులు కందగట్ల సురేందర్, ఎమ్మెల్ మాస్ లైన్ జిల్లా నాయకులు పి సతీష్ ధర్నానుద్దేశించి మాట్లాడారు. వామపక్షాల నాయకులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, రత్నకుమారి, ఫహీమ్, లిక్కి బాలరాజు, కె బ్రహ్మచారి, రేపాకుల శ్రీనివాస్, భూక్యా రమేష్, వీరన్న, కందుకూరి, నందిపాటి రమేష్, అభిమన్యు, నాగకృష్ణ, లక్ష్మి, జె సీతారామయ్య, ఉమ, అలీముద్దీన్, ఏం రాజశేఖర్, నక్కా లావణ్య, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# సేవాలాల్ మహారాజ్ ధన్యజీవి

### -సేవాలాల్ పోరాట స్ఫూర్తితో హక్కులకోసం పోరాడాలి- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు ఘనంగా సేవాలాల్ జయంతి వేడుకలు

కొత్తగూడెం టౌన్ ఫిబ్రవరి 19 ( తెలంగాణ పత్రిక):అనాథలు, అభాగ్యులను, నిస్సహాయ స్థితిలో ఉన్న వారిని అక్కున చేర్చుకొని వారి జీవితానికి భరోసా కల్పించిన లంబాడా గిరిజనుల ఆరాధ్యుడు సంత్ సేవాలాల్ మహారాజ్ ధన్యజీవిఅని ఆయన అడుగుజాడల్లో నేటితరం నడవాల్సిన అవసరం ఉందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతిని పురస్కరించుకొని ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న సేవాలాల్ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. కొత్తగూడెం నియోజకవర్గ స్థాయిలో జరిగిన వేడుకలకు కూనంనేని ముఖ్య అతిథిగా హాజరై లంబాడా గిరిజనులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదరికం, నిరక్షరాస్యత, అనాగరికత కారణంగా లంబాడీ గిరిజనులు చెడు వ్యసనాల్లో కూరుకుపోతున్న రోజుల్లో వారిలో మార్పు తెచ్చేందుకు సేవాలాల్ అలుపెరగకుండా కృషి చశాడన్నారు. భక్తిభావం, సేవాగుణం కలిగిన సేవాలాల్ నస్సహాయకులకు సేవ చేస్తూనే, చెడుమార్గంలో పయనించేవారికి దిశా నిర్దేశం చేస్తూ సమాజహితం కోసం ఎనలేని కృషి చేశాడన్నారు. సేవాలాలను స్ఫూర్తిగా తీసుకొని గిరిజన చట్టాలను నీరుగారుస్తూ హక్కులను





లాక్కుంటున్న పాలకులపై తిరగబడితేనే న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె షాబీర్ పాషా, కాంగ్రెస్ నాయకులు నాగ సీతారాములు, కొత్తగూడెం ఆర్డీవో మధు, తహశీల్దార్లు పుల్లయ్య, ప్రసాద్, కృష్ణ, వివేక్, ఎంపీడీవోలు విజయభాస్కర్ రెడ్డి, సుభాషిని, భారతి, సింగరేణి ఎస్టేట్ ఆఫీసర్ తావూరియ కమిటీ నాయకులు భూక్య శ్రీనివాస్, రమేష్ రాథోడ్, గోవిందు, దసురు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## దళితులకు బహుజనులకు అన్యాయం చేస్తే

# మరో భూ పోరాటం తప్పదు

### పారేపల్లి శేఖర్ రావు. సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు



నేరేడుచర్ల (సూర్యాపేట జిల్లా) తెలంగాణ పత్రిక ప్రతినిధి:-ఫిబ్రవరి 19: దళితులు బహుజనులకు అన్యాయం చేస్తే మరో భూ పోరాటం తప్పదని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్ రావు అన్నారు.నేరేడుచర్ల మండలం ఫత్తె పురం గ్రామంలో దళితులకు బహుజనులకు గత 70 సంవత్సరాల క్రితం ఆనాటి సిపిఎం పార్టీ పోరాట ఫలితంగా ఇండ్ల స్థలాల కోసం పేదల సేద్యం కొరకు దానం చేసిన భూమిని తిరిగి బలవంతంగా తీసుకోవాలని చూడడం సరి సరైన పద్ధతి కాదని అన్నారు. బుధవారం పత్తేపురం గ్రామంలోని సర్వేనెంబర్ 258, 249 లో నిర్మించిన ఇండ్లను తిరిగి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ రెండు సర్వే నెంబర్లలో దళితులకు 150 మంది ఇండ్లు నిర్మించి 70 సంవత్సరాలు అవుతుందని గత ప్రభుత్వాలు అనగా 1986 సంవత్సరంలో తెలుగుదేశం ప్రభుత్వంలో 70 ఇండ్లు నిర్మించారని 2004లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను 80 నిర్మించి ఇచ్చారని అప్పటినుండి ఇప్పటివరకు వారు నివాసం ఉంటూ గ్రామపంచాయతీ రికార్డులలో దళితులు, బహుజనులు ఇంటి పనులు కడుతున్నారని, కరెంటు మీటర్లు ఉన్నాయని అన్నారు. ఈ 70 సంవత్సరాల కాలంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కోట్ల రూపాయల కేటాయించి సిసి రోడ్లు, సిసి డ్రైనేజీలు నిర్మించారని అన్నారు. అంతేకాకుండా రెండు అంగన్వాడీ కేంద్రాలు, ఒక ప్రైమరీ స్కూలు, రామాలయం, వాటర్ ట్యాంకులు ప్రభుత్వం నిర్మించిందని అన్నారు. గ్రామ రికార్డులలో దళితుల బీసీల పేర్ల మీద రికార్డులో నమోదయ్యాయిని ఇక్కడ నివాసం ఉంటున్న వారు నిరుపేద దళితులని భూమిలేని నిరుపేదలన్నారు. 258 సర్వేనెంబర్ లో 18 ఎకరాల 14 గుంటల భూమి మరియ249 సర్వే నెంబర్లు రెండు ఎకరాల భూమి ఫత్తేపురం గ్రామ వాసి అయిన ధార కేశవరావు మనమరాలు ప్రమీలమ్మ సంజీవమ్మ అందరూ కలిసి సుమారు 27 ఎకరాల భూమిని నిరుపేద దళితులకు బహుజనలకు ఇళ్ల స్థలాలకు, సాగుభూములకు దానం చేశారన్నారు. అప్పుడు దానం చేసిన భూమిని నేడు ఆయన కుమారుడు రాధాకృష్ణ దళిత బహుజనులకు నోటీసులు ఇప్పించడం సరైన చర్య కాదని అధికారులు స్పందించి నిరుపేదలకు న్యాయం చేయాలని కోరారు. దళితులకు అన్యాయం చేయాలని చూస్తే మరో సాయుధ పోరాటం భూ పోరాటం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో చేయాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. వెంటనే ఈ చర్యలను మానుకోవాలని కోరారు. భూములను సందర్శించిన వారిలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొదమగుండ్ల నగేష్ సిపిఎం మండల కార్యదర్శి సిరికొండ శ్రీను కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు మర్రి నాగేశ్వరరావు మండల నాయకులు మచ్చ సోమయ్య ఆరే వెంకటయ్య, అల్వాల శ్రీధర్ మడుపు దేవయ్య, సిరికొండ శ్రీను, బొమ్మ కంటి సైదులు, ఆరే వెంకయ్య ,మచ్చ బిక్షం, కొప్పుల మల్లారెడ్డి, శేఖర్ రెడ్డి, కళావతి, సత్యం, మత్సభాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి స్పెల్ బీ పోటీలో నంగునూరు విద్యార్థుల హవా

నంగునూరు, ఫిబ్రవరి 19 (తెలంగాణ పత్రిక):దేశ్ పాండే ఫౌండేషన్( కాకతీయ శాండ్ బాక్స్) ఆధ్వర్యంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన రాష్ట్ర స్థాయి 'స్పెల్ బీ' పోటీల్లో నంగునూరు విద్యార్థులు వరుసగా రెండోసారి బహుమతులు గెలుచుకున్నారు. నిజామాబాద్ లో మంగళవారం జరిగిన రాష్ట్ర స్థాయి స్పెల్ బీ –2025 పోటీల్లో నంగునూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన 6వ తరగతి విద్యార్థి వై.భార్గవ్ మొదటి స్థానం,7వ తరగతి విద్యార్థి పి.హస్రిత మూడవ స్థానంలో నిలిచారు. 25 నిమిషాలలో 50 పదాలకు 47 స్పెలింగ్‌లను తప్పుల్లేకుండా రాసి బహుమతి గెలుచుకున్నారు. ఈ స్పెల్ బీ పోటీలకు రాష్ట్రంలోని 40 పాఠశాలల నుండి 3,000 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వీరిలో జూనియర్, సీనియర్ స్థాయిలలో 30 మంది విద్యార్థులు ఫైనల్‌కు చేరుకున్నారు. జూనియర్, సీనియర్ లనుంచి 10 మంది చొప్పున కన్సోలేషన్ బహుమతులకు ఎంపిక అయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిజామాబాద్ జిల్లా డీఈవో అశోక్ కుమార్ హాజరై అవార్డులతో పాటు ధ్రువ పత్రాలను ప్రధానం చేశారు.





తమ విద్యార్థులు విజేతలుగా నిలవడంపై నంగునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గొట్టిపర్తి రామస్వామి గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఫౌండేషన్ ఉపాధ్యాయిని సాయిశ్వేత కృషిని అభినందించి విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు ముత్యాల ప్రవీణ్, డివిజన్ హెడ్ మధు, క్లస్టర్ హెడ్ సంతోష్, ట్రైనర్ శ్రావణి, సాయి కిరణ్ పాల్గొన్నారు.

# సంపాదకీయం

## ఆర్థిక వృద్ధికి మార్గం ఏది?

ప్రభుత్వం తరపున వకాల్తా పుచ్చుకుని మాట్లాడేవారంతా-అటు కన్స ల్టెన్సీ సంస్థల మొదలు ఇటు ఆర్థిక వ్యవహారాల మీద రాసే పత్రికల వరకూ-అందరూ ఇప్పుడు ఒకటే పాట అందుకున్నారు. దిగజారిపోతున్న భారతదేశ ఆర్థిక వృద్ధి రేటు మళ్ళీ పుంజుకోవాలంటే దేశీయంగా వినిమయాన్ని పెంచే దిశగా చర్యలు తీసుకోవాలంటూ వారంతా ఘోషిస్తున్నారు. ఈ బృందంతో తాజాగా ఇప్పుడు రిజర్వు బ్యాంకు కూడా గొంతు కలిపింది. పారిశ్రామికవేత్తల 'వేటాడే జంతు ప్రవృత్తి'ని మళ్ళీ ప్రేరేపించాలంటే తక్షణమే దేశీయ వినిమయాన్ని పెంచాల్సిందేనంటూ తాజా బులెటిన్‌లో ఆర్‌బిఐ పేర్కొంది. వాళ్ళందరూ చెప్తున్నట్టు 2024-25లో మన దేశ ఆర్థిక వృద్ధిరేటు ముందు అనుకున్న 7 శాతం బదులు 0.5 శాతం తగ్గి 6.5 శాతంగా ఉండబోతోందన్నదే వాస్తవమైతే ఇంత ఆందోళన పడిపోవడం దేనికి? 6.5 శాతం వృద్ధి రేటు గనుక ఉండేట్టయితే అదేమీ అంత దిగజారిపోవడం కాదు. అర్జెంటుగా 'వేటాడే జంతు ప్రవృత్తి'ని ప్రేరేపించాల్సిన అగత్యమూ లేదు. ఐనా వాళ్ళంతా ఇంత ఆందోళన పడుతున్నారంటే వాళ్ళు చెప్తున్న జిడిపి లెక్కలన్నీ తప్పుల తడకలన్నమాట. అతి అంచనాలు వేసి మనకు చూపిస్తూ వచ్చారన్నమాట. ఇక ఆర్‌బిఐ మాట్లాడుతున్న 'దేశీయ వినియోగం' అనేది శ్రామిక ప్రజల వినియోగం కాదు. కేవలం పట్టణ మధ్య తరగతి వినియోగం మాత్రమే. ఒకవేళ శ్రామికవర్గ పేదల వినియోగాన్ని పెంచాలని అనుకుంటే అందరికీ వేతనాల స్థాయిని పెంచితే సరిపోతుంది. చట్ట ప్రకారం చెల్లించవలసిన కనీస వేతనాన్ని పెంచుతూ ప్రభుత్వం నిర్ణయిస్తే చాలు. కాని ఎల్ అండ్ టి చైర్మన్ వారానికి 90 గంటలు పని ఉండేలా పెంచాలని డిమాండ్ చేశాడు. తక్కిన ఏ పరిశ్రమాధిపతీ అతనితో విభేదించలేదు. అతను కోరినదే గనుక అమలైతే అప్పుడు మన ఫ్యాక్టరీలన్నీ జర్మన్ నాజీ నిర్బంధ శిబిరాలుగా మారుతాయి. వాటిలోకి వెళ్ళినవాళ్ళు మళ్ళీ తిరిగి రావడం అంటే శవాలుగానే! ఇళ్ళల్లో భార్యల కళ్ళల్లోకి చూసుకుంటూ కాలాన్ని వృథా చేసేకన్నా ఆ సమయాన్ని డ్యూటీలో వెచ్చించడం మంచిదని ఆ ఎల్ అండ్ టి చైర్మన్ వ్యాఖ్యానించాడు! జర్మనీ లోని ఆశ్విజ్ కాన్సెంట్రేషన్ క్యాంప్ దగ్గర "పని చేయడం ద్వారానే స్వేచ్ఛ పొందుతారు" అన్న బోర్డు ఉండేది. ఇతగాడు చెప్పినది చూస్తే ఆ బోర్డు గుర్తుకొస్తోంది. ఏదేమైనా, యజమానులు పని గంటలు పెంచాలంటున్నారే తప్ప వినిమయ శక్తి పెంచుతాం అని, లేదా వేతనాలను పెంచుతాం అని చెప్పడం లేదు. మరి పట్టణ మధ్య తరగ తి ప్రజల వినిమయ శక్తిని పెంచడానికి ఏం చేయాలని సూచిస్తున్నారు? ఆహార వస్తువుల ధరల పెరుగుదలను నియంత్రించాలని సూచిస్తున్నారు. అలా చేస్తే ఇతర వినిమయ వస్తువుల కొనుగోళ్ళు పెరుగుతాయని అంటున్నారు. ఆహార వస్తువుల ధరల నియంత్రణ చేయవలసిందే. కాని దానివలన పట్టణ మధ్య తరగతి ప్రజల వినియోగం కొత్తగా పెరిగిపోయేది ఎంత? వారి ఆదాయాల్లో ఇప్పుడు ఆహార వస్తువుల కొనుగోలు కోసం ఎంత శాతం ఖర్చు చేస్తున్నారు? శ్రామిక వర్గం అయితే తమ ఆదాయంలో అత్యధిక శాతం ఆహార వస్తువుల కొనుగోలుకే వెచ్చిస్తున్నారు. వాటి ధరలు పెరిగితే వాటి వినియోగం పడిపోతుంది. బడా పరిశ్రమలు ఉత్పత్తి చేసే సరుకుల ప్రధాన వినియోగదారులు పట్టణ మధ్యతరగతి ప్రజలు. ఆహార వస్తువుల ధరలను నియంత్రించినంత మాత్రాన ఆ సరుకుల డిమాండ్ పెరిగేది పెద్దగా ఏమీ ఉండదు. వాణిజ్యాన్ని పూర్తిగా సరళతరం చేశాక నయా ఉదారవాద వ్యవస్థలో ఆర్థికవృద్ధి వేగం పుంజుకోవాలంటే ఎగుమతులు పెరిగితేనే సాధ్యపడుతుంది. దేశీయంగా తాత్కాలికంగా రియల్ ఎస్టేట్ మార్కెట్ పుంజుకున్నప్పుడు అది కూడా వృద్ధికి తోడ్పడవచ్చు. కాని అది నిలకడగా ఉండేది కాదు. ఎగుమతుల మార్కెట్ విస్తరిస్తేనే వృద్ధి వేగం పెరుగుతంది. ఇంతవరకూ ప్రభుత్వం కూడా ఎగుమతులను పెంచడం ద్వారా వృద్ధి జరగాలనే చెప్తూ వస్తోంది. మరి ఇప్పుడు ఉన్నట్టుండి ఆ విషయాన్ని వదలిపెట్టి దేశీయ డిమాండ్‌ను పెంచుకోవాలని ఎందుకంటున్నారు? నయా ఉదారవాద వ్యవస్థ పరిధి లోపల వాళ్ళు కోరుతున్నట్టు దేశీయ డిమాండ్‌ను పెంచుకోవడం సాధ్యపడేదేనా? రుణాలను మరింత ఎక్కువ మొత్తంలో అందించడమో, లేక రుణాల మంజూరును మరింత సరళతరం చేయడమో పరిష్కారం కాదు. దాని వలన పట్టణ మధ్య తరగతి కూడా తమ విని యోగాన్ని పెంచు కుంటారని భావించలేము. తాత్కాలికంగా అప్పులు తీసుకుని సరుకులు కొన్నా, ఆ అప్పుల వాయిదాలు కట్టడానికి ఆ వెంటనే ఎక్కువ మొత్తాన్ని ఆదాయం నుంచి కేటాయించాల్సి వస్తుంది. అప్పుడు మళ్ళీ డిమాండ్ పడిపోతుంది. అందుచేత పట్టణ మధ్య తరగతి మరింత ఎక్కువ అప్పు కావాలని కోరుకోరు. ఆహార వస్తువుల ధరలను తగ్గించినా అది కూడా తాత్కాలికంగా వినిమయాన్ని పెంచుతుందే తప్ప వినిమయం నిరంతరాయంగా పెరుగుతూ పోయే పరిస్థితి ఉత్పన్నం కాదు. వినిమయం పెరిగితే అప్పుడు ఆదాయాలు కూడా పెరుగుతాయి. అలా ఆదాయాలు పెరగడం మళ్ళీ వినిమయం పెరగడానికి దారితీస్తుంది. ఇలా వినిమయమూ, ఆదాయాలు ఒకదాని వెంట మరొకటి పెరుగుతూ పోతాయి కదా అని వాదించవచ్చు. కాని ఏ కారణంగానైనా ఒకానొక కాలంలో వినిమయం పడిపోతే అప్పుడు ఆదాయాలు పడిపోవడం కూడా మొదలౌతుంది. ఈ క్రమాన్ని కూడా ఎవరూ ఆపలేరు. అంటే వినిమయాన్ని పెంచడం ద్వారా సాధించే వృద్ధిని పడిపోకుండా నిలబెట్టాలంటే వెలుపలి నుండి ఒక దన్ను ఉండాలి. ప్రభుత్వ వ్యయాన్ని పెంచి తద్వారా వచ్చే అదనపు ధనాన్ని వినియోగదారులకు అందించగలిగితే అప్పుడు వినిమయం పడిపోకుండా నిలబెట్టడం సాధ్యపడుతుంది. ఇది జరగాలంటే ప్రభుత్వ వ్యయాన్ని ఒక్కసారిగా పెంచాల్సి వుంది. అవసరం అయితే నేరుగా వినియోగదారులకు నగదును కూడా బదిలీ చేయవచ్చు. కాని ప్రభుత్వం అదనపు వ్యయాన్ని చేయాలంటే అందుకోసం అప్పులు చేసైనా ఖర్చు చేయాలి (దాన్నే ద్రవ్య లోటు పెంచడం అని కూడా అంటారు). లేదా సంపన్నుల మీద అదనపు పన్నులు విధించి అలా సమకూరిన సొమ్మునైనా ఖర్చు చేయాలి. పేదవాళ్ళ మీద పన్నులు విధిస్తే ప్రయోజనం ఉండదు. పేదవారిమీద రూ.100 పన్ను అదనంగా విధిస్తే ఆ మేరకు వారి వినియోగం పడిపోతుంది. ఆ సొమ్మును మళ్ళీ ప్రభుత్వం ఖర్చు చేస్తే మహా అయితే ఆ రూ.100 వరకే పేదలు మళ్ళీ ఖర్చు చేయగలుగుతారు. మొత్తం మీద వినిమయం పెరిగేది ఏమీ ఉండదు. అందుచేత సంపన్నుల మీద అదనపు పన్నులు విధించడమో లేక ద్రవ్యలోటును పెంచడమో ఏదో ఒకటి గాని రెండూ గాని ప్రభుత్వం చేయాలి. కాని నయా ఉదారవాద వ్యవస్థ ఇందుకు అంగీకరించదు. ఎఫ్‌ఆర్‌బిఎం చట్టం ప్రభుత్వ వ్యయం మీద ఒక పరిమితిని విధించింది. ఇక సంపన్నుల మీద అదనపు పన్నుల విధిస్తే వాళ్ళు తమ పెట్టుబడులను ఈ దేశాన్నుంచి ఇతర దేశాలకు తరలించుకుపోతారు. అప్పుడు వృద్ధి రేటు పెరగకపోగా పడిపోతుంది. దేశాన్ని విడిచిపెట్టి క్షణాల మీద బైటకు జారుకునే పెట్టుబడిలో ద్రవ్య పెట్టుబడి పారిశ్రామిక పెట్టుబడి కన్నా ముందే ఉంటుంది. దాని ఫలితంగా దేశ ఆర్థిక వ్యవస్థ మరీ చిక్కుల్లో పడుతుంది. వ్యవసాయదారుల ఆదాయాలను పెంచే దిశగా చర్యలు తీసుకుంటే అప్పుడు వారి వినిమయం పెరిగి ఆర్థిక వృద్ధి వేగం పెరుగుతుంది.

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 50 ఆకుల తునికాకు కట్టకు రూ.6/- చెల్లించాలి. కాంట్రాక్టర్లకు సముచితమైన రేట్లకు టెండర్లను కేటాయించాలి

### - సకాలంలో ప్రూనింగ్ పనులు చేపట్టాలి - సిపిఐ (యం-యల్) న్యూడెమోక్రసీ డిమాండ్

కొత్తగూడెం టౌన్ ఫిబ్రవరి 19 ( తెలంగాణ పత్రిక):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2025 సీజన్లో తునికాకు సేకరణకు కాంట్రాక్టర్లను ఆహ్వానించి టెండర్లు వేసి వెంటనే ప్రూనింగ్ పనులు చేపట్టాలని సిపిఐ (యం-యల్) న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి కామ్రేడ్ గౌని నాగేశ్వర్ రావు డిమాండ్ చేశారు. 50 ఆకులతో కూడిన కట్టకు రూ.6 /- ప్రభుత్వ ధరగా నిర్ణయించాలన్నారు. కొన్నేండ్లుగా పెండింగులో వున్న బోనస్ లు ఆకుసేకరణకు ముందే ఆదివాసులకు చెల్లించాలని డిమాండ్ చేశారు.తునికాకు కూలీలకు రావాల్సిన బోనస్ డబ్బుల చెల్లింపులలో జరిగిన అవకతవకలు, అవినీతి, అక్రమాలు జరిగినట్లు వెలుగులోకి వచ్చాయి. వీటిపై సమగ్ర విచారణ జరిపి అవినీతికి పాల్పడిన వారిపై ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. తునికాకు రేటును పెంచడం ద్వారా కూలీలు ఆకు టార్గెట్ను పూర్తిచేయడంతో పాటు, కూలీలకు ప్రభుత్వానికి, కాంట్రాక్టర్లకు ఆదాయం పెరుగుతుందన్నారు. బహుళ ఆదాయలకు అవకాశం వున్న తునికాకు సేకరణకు ఏర్పాట్లను త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. తునికాకు సేకరణ సందర్భంలో సంభవించే అన్ని రకాల ప్రమాదాలకు తగిన నష్టపరిహారం చెల్లించాలని,



అలాగే ప్రాణాలు కోల్పోయిన వారికి రూ. 25 లక్షల ఎక్స్రేషియా చెల్లించాలని ప్రభుత్వాన్ని సిపిఐ (యం-యల్) న్యూడె మోక్రసీ జిల్లా కమిటీ కోరుతున్నది. తెలంగాణ రాష్ట్రంలో 14 జిల్లాలో ఆరు లక్షల మంది ఆదివాసీలు,గిరిజనులు పేద ప్రజలు తునికాకు సేకరణపై ఆధారపడి జీవిస్తున్నారు. ప్రధానంగా వ్యవసాయం తర్వాత రెండవ ఆదాయం తునికాకు సేకరణే. తెలంగాణ రాష్ట్రంలో 196 యూనిట్లు వున్నాయి.ఆకు కొరతగా ఏర్పడుతున్న నేటి పరిస్థితుల్లో తునికాకు కోతకు సంబంధించిన అన్ని పనులకు కూలీరేట్లు, ఉల్టా, పల్టా రేట్లు, కల్లెదార్లు,గిర్దావర్ల జీతాలు, లోడింగ్ అన్ లోడింగ్ వంటి అన్ని రకాల పనులకు, స్త్రీ- పురుషులకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి.శ్రమకు తగ్గట్లుగా ప్రభుత్వమే రేట్లు పెంచాలి, అవి అమలు చేయించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి సిపిఐ (యం-యల్) న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ డిమాండ్ చేస్తున్నది.

## హిందూ సామ్రాజ్య స్థాపన కోసం పోరాడిన యోధుడు చత్రపతి శివాజీ మహారాజ్

### 395 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు

వెల్దుర్తి మండల ప్రతినిధి ఫిబ్రవరి19 తెలంగాణ పత్రిక:మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చత్రపతి శివాజీ 395 వ జయంతి సందర్భంగా స్థానిక యువకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. హనుమాన్ దేవాలయం నుండి ప్రారంభమైన బైక్ ర్యాలీ, ప్రభుత్వ పాఠశాల, తహసిల్దార్ కార్యాలయం, బోయిలగూడెం, అంగడిపేట, సేరీల్లా అంబేద్కర్ చౌరస్తా వరకు నిర్వహించారు పెద్ద ఎత్తున యువకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం చత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. హిందూ సామ్రాజ్య స్థాపన కోసం కృషి చేసిన మహనీయుడు చత్రపతి శివాజీ మహారాజ్ అని ఆయనను యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలోవిశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ వెల్దుర్తి మండల అధ్యక్షుడు గజంచందు, ఖండ ధర్మ జాగరణ ప్రముఖ టైలర్



పోచయ్య ,వెల్దుర్తి మండల బీజేవైఎం నాయకుడు నవీన్, శేఖర్ గౌడ్, మహేందర్ గౌడ్, కేపీ గణేష్ గుప్తా, రమేష్, విక్రమ్ సింగ్, కమ్మరి శ్రావణ్, పవన్, హిందూ సంఘాల నాయకులు యువకులు పాల్గొన్నారు

## సంపన్నుల కోసం ప్రవేశపెట్టిన బిజెపి బడ్జెట్ ను ప్రతిఘటించండి వామపక్ష పార్టీల పిలుపు





చుంచుపల్లి మండలం ఫిబ్రవరి 19 (తెలంగాణ పత్రిక) దేశంలో పెట్టుబడుదారుల కోసం కార్పొరేట్ శక్తుల కోసం ప్రవేశపెట్టిన బడ్జెట్ ను నిరసిస్తూ 9 వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఇచ్చిన పిలుపులో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో నిరసన కార్యక్రమంలో మాట్లాడుతున్న నాయకులు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎం ఎల్ ఏ కూనంనేని సాంబశివరావు జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వరరావు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కొత్తగూడెం ఎస్ డి ఎల్ సి కార్యదర్శి కందగట్ల సురేందర్. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరావు సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా మాస్ లైన్ డివిజన్ కమిటీ నాయకులు పెద్దబోయిన సతీష్ తదితరులు పాల్గొని మాట్లాడుతూ దేశంలో 200 మంది శతకోటేశ్వరులపై నాలుగు శాతం సంపద పన్ను ప్రవేశపెట్టాలి కార్పొరేట్ పన్ను పెంచాలి వ్యవసాయ ఉత్పత్తులకు కనీసం మద్దతు ధరను హామీ కల్పించాలి, భీమా రంగంలో 100% ఎఫ్‌డి ఐ ఉపసంహరించాలి. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు వారికి అప్పగించటం ఆపాలి. ఉపాధి హామీ నిధులు 50% కేటాయింపు పెంచాలి పట్టణాలకు వర్తింపచేయాలే ఆరోగ్య విద్య రంగాలను ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ఆహార సబ్సిడీ పెంచాలి ఎస్సీ ఎస్టీ రంగాలకు మహిళ శిశు సంక్షేమానికి కేటాయింపులు పెంచాలి. కార్మికులకు కావాల్సిన హక్కులు బెనిఫిట్స్ తక్షణమే అందించాలి పెట్రోలియం ఉత్పత్తులపై సెస్సులు సర్ చార్జీలను తక్షణమే రద్దు చేయాలి. తదితర విషయాలపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఈరోజు నిరసన కార్యక్రమం బిజెపి అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై నేతలు ఘాటుగా ధ్వజమెత్తారు. కార్పొరేటు శక్తుల కోసం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఇది కాకులను కొట్టి గద్దలకు వేసిన చందంగా పేదల పొట్టగొట్టి సంపన్న వర్గాలకు రాయితులు కల్పించడం మోడీ అమిత్ షా ఈ దేశాన్ని తెగ నమ్ముతూ కార్పొరేటు శక్తులకు పూడిగం చేసే విధంగా దివాలా కోర్ విధానాలని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తుందని ఈ సందర్భంగా విమర్శించారు. దేశ వ్యాప్తంగా బిజెపి ఇందు పాసింజంతోటి దేశ సర్వసంపదలను పెట్టుబడుదారులకు దోచిపెడుతూ వారి దోపిడీకి దేశ సంపదను అప్పజెప్పటం దుర్మార్గమైన వైఖరి అని అన్నారు. బ్రాహుల జాతి సామ్రాజ్యవాంద గుత్త ఆధిపత్యాలకు పెట్టుబడుదారుల కబంధ హస్తాల కింద దేశాన్ని తాకట్టు పెడుతున్న మోడీ అమీషా కుట్రాలను ప్రజలు దేశవ్యాప్తంగా తిప్పి కొట్టాలని ప్రతిఘటించాలని ఈ సందర్భంగా నేతలు పిలుపునిచ్చారు

## సమన్వయంతో మహా శివరాత్రి మహోత్సవములు విజయవంతం చేయాలి

### ఆధ్యాత్మిక శోభతో ఘనంగా నిర్వహించాలి -అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఎం. సంపత్ రావు



ఏటూరునాగారం(ములుగు) ఫిబ్రవరి19 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: అన్ని శాఖల అధికారులు సమన్వయంతో మహా శివరాత్రి మహోత్సవములు విజయవంతం చేయాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఎం. సంపత్ రావు ఆదేశించారు. బుదవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మహాశివరాత్రి జాతర సందర్భంగా డిఎస్పీ రవీందర్, ఆర్డీఓ వెంకటేష్, రామప్ప శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ ఈవో, ఆయా శాఖల అధికారులతో కలిసి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఎం. సంపత్ రావు జాతర సమన్వయ సమావేశం నిర్వహించారు. మహా శివరాత్రి జాతర సందర్భంగా అదనపు బస్సులు, పారిశుద్ధ్యం, పార్కింగ్, రోడ్డు నిర్వహణ, దేవాలయం వద్ద వసతి సౌకర్యం, త్రాగునీటి సరఫరా, హెల్త్ క్యాంప్ ల ఏర్పాటు, ఫైర్ ఇంజన్ సౌకర్యం, హెల్ప్ సెంటర్ ఏర్పాటు సాంస్కృతిక కార్యక్రమాలు తదితర అంశాల పై సంబంధిత శాఖ అధికారులు సిద్ధం చేసుకున్న ప్రణాళికను వివరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 26నుంచి 28వ తేదీ వరకు మహా శివరాత్రి మహోత్సవ వేడుకలను వైభవోపేతంగా నిర్వహించాలని ఆదేశించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కల్గకుండా జాతర నిర్వహించాల్సి ఉంటుందని, నిర్దేశించుకున్న పనులను జాతర సమయానికి సన్నద్ధమయ్యే విధంగా వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. జాతర కు వచ్చే భక్తుల సంఖ్య దృష్ట్యా పటిష్ట భద్రత వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని, రామప్పకు వచ్చే అన్ని రోడ్లలో ఉన్న గుంతలను వెంటనే పూడ్చి వేయాలని రోడ్డుకు ఇరు వైపులా పిచ్చి మొక్కలను తొలగించాలని అధికారులను ఆదేశించారు. భక్తుల కోసం అవసరమైన మేర పందిర్లు ఏర్పాటు చేయాలని అన్నారు.జాతర సందర్భంగా వచ్చే భక్తులకు త్రాగునీటి ఇబ్బందులు కలగకుండా ఎక్కడికక్కడ చలి వేంద్రాలను, చలువ పందిరిలు ఏర్పాటు చేయాలని అన్నారు. పారిశుధ్య సిబ్బంది విధులు నిర్వహించాలని పేర్కొన్నారు. జాతర సందర్భంగా వైద్య క్యాంపులు ఏర్పాటు చేయాలని, నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, ముఖ్యమైన ప్రదేశాలలో అన్ని పందిళ్ళ వద్ద మంటలు ఆర్పే ఫైర్ యంత్రాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో సంబంధిత జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## చీకటి కార్తీక్ కు మంత్రి పొంగులేటి అభినందన



కొత్తగూడెం టౌన్ ఫిబ్రవరి 19 ( తెలంగాణ పత్రిక): కొత్తగూడెం ( ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడిగా నియమితులై ప్రమాణస్వీకారం చేసిన తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డిని చీకటి కార్తీక్ హైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చీకటి కార్తీక్ ను మంత్రి పొంగులేటి అభినందించారు. పార్టీ గెలుపులో యువజన నాయకుల పాత్ర కీలకమన్నారు. రాబోవు స్థానిక ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీ సత్తా చాటేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను పూర్తి స్థాయిలో ప్రజల్లోకి వెళ్ళేలా యువజన నాయకులు కృషి చేయాలన్నారు. అదేవిధంగా యువజన విభాగం తరుపున విస్తృతంగా సేవా కార్యక్రమాలను చేపట్టాలని చీకటి కార్తీక్ కు మంత్రి పొంగులేటి సూచించారు.

## సృష్టిలోని గొప్పదనం అన్న ప్రసాదం టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు



కొత్తగూడెం టౌన్ ఫిబ్రవరి 19( తెలంగాణ పత్రిక)కొత్తగూడెం ( ) విజయ విఘ్నేశ్వర దేవాలయం కమిటీ సభ్యులు ప్రతి బుదవారం చేస్తున్న అన్నదానం కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవ జన్మ మహా గొప్పదని, అందులో భక్తి మార్గం చాలా గొప్పది ,మన సంపాదనలో కొంతైనా భక్తి మార్గం అన్న ప్రసాదం లాంటి కార్యక్రమాలు చేయాలన్నారు. భగవంతుడికి నచ్చేది ఒకటేనని భక్తులకు అన్న ప్రసాదం, పేదలకు అన్నదానం వస్త్ర దానం ఎంతో అవసరం మనకు తోచిన విధంగా చేయా లని అన్నారు. దీని ద్వారా మన కుటుంబాన్ని మన రక్తసంబంధీకు లను స్నేహితులను శ్రేయోభిలాషులను దేవుడి దీవిస్తూ ఆశీర్వాదం పొందుతామని అన్నారు. కమిటీ సభ్యులు అయిత ప్రకాష్ విజయలక్ష్మి దంపతుల 41 వ వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకోని వారిని సన్మానించి సత్కరించారు.పల్లపోతు వాసు, అనూప్ ఖండేల్ వాల్, సంకా.శ్రీనివాసరావు,రాము,జీవీ,బోగా. నారాయణ, శ్రీనివాసరావు,బొడ్ల. మహేష్,నగేష్,బిక్షం,బొబ్బాల.వెంకట్ యాదవ్, వీరబాబు,గణేష్,మరియు విజయ విగ్నేశ్వర దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## శివాజీ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న ప్రతాపరెడ్డి



గజ్వేల్ టౌన్, ఫిబ్రవరి 19,(తెలంగాణ పత్రిక):గజ్వేల్ పట్టణంలోని 11వ వార్డు శివాజీ చౌరస్తా దగ్గర శివాజీ విగ్రహానికి బుధవారం గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జి వంటేరు ప్రతాప రెడ్డి శివాజీ విగ్రహానికి పూల దండ వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివాజీ స్ఫూర్తి అందరికి ఆదర్శనీయమని, ఆయన అడుగుజాడల్లో యువత నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.

## చంద్రుగొండ మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే జారె

చంద్రుగొండ మండలం తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 19. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం చంద్రుగొండ మండల పరిధిలోని బెండాలపాడు గ్రామంలో గత వారం రోజుల నుంచి దిగ్విజయంగా జరుగుతున్న శ్రీ సమ్మక్క సారలమ్మ అమ్మవారి జాతర మహోత్సవంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి వారి చేతుల మీదుగా అన్నదానం నిర్వహించారు. మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల విద్యాలయాన్ని సందర్శించి త్వరలో పదవ తరగతి విద్యార్థులకు చివరి పరీక్షలు జరగనున్న నేపథ్యంలో ఉత్తమ ఫలితాలు రాబట్టడానికి తీసుకోవలసిన జాగ్రత్తలు విద్యార్థులకు వివరించి యాజమాన్యానికి వివిధ సూచనలు చేశారు. ముస్లిం మత పెద్దల ఆహ్వానం మేరకు స్థానికంగా ఉన్న మసీదును సందర్శించి ముస్లిం మైనారిటీల సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం రావికంపాడు గ్రామంలో బానోత్ వారి వివాహానికి హాజరై నూతన దంపతులను (నందు - అనురాధ ) ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. లంకా వారి అన్నప్రాసన వేడుకకు హాజరై నరసింహారావు లక్ష్మి దంపతుల కుమార్తె గోపికా శ్రీ ని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# పెరిగిన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ సామర్థ్యం

## - తీరిన విద్యుత్ సమస్య - రూ.4లక్షలతో ట్రాన్స్ ఫార్మర్ షిఫ్టింగ్, సామర్థ్యం పెంపు-రైతుల్లో ఆనందం



### విద్యుత్ అధికారుల స్పందన బాగుంది -రాజిరెడ్డి, రైతు



సమస్యను వాట్సాప్ ద్వారా తెలియజేయగానే మాజీ మంత్రి హరీశ్ రావు, ట్రాన్స్ కో అధికారులు సానుకూలంగా స్పందించి చర్యలు తీసుకున్నారు. దీనివల్ల సమస్య పరిష్కారం కావడం ఆనందంగా ఉంది.

### - చల్ల మనోహర్ రెడ్డి, రైతు



సిద్ధన్నపేటలోని రాగడి మడుగు వద్ద విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ సామర్థ్యాన్ని పెంచడంతో విద్యుత్ సమస్య తీరింది. సమస్యను వివరించగానే అధికారులు సానుకూలంగా స్పందించి చర్యలు తీసుకున్నారు.

### మరమ్మత్తుల ఇబ్బంది తప్పింది



పొలాల మధ్య ట్రాన్స్ ఫార్మర్ ఉండడంతో ఇన్నాళ్లు చిన్న మరమ్మతుకు కూడా ఇబ్బందులు ఎదురయ్యాయి. ట్రాన్స్ ఫార్మర్ ను పొలాల మధ్య నుంచి షిఫ్టింగ్ చేయడంతో మరమ్మత్తుల ఇబ్బంది తప్పింది. సమస్య పరిష్కారానికి కృషిచేసిన ఎమ్మెల్యే హరీశ్ రావుకి, పరిష్కరించిన విద్యుత్ అధికారులకి కృతజ్ఞతలు.

### లో వోల్టేజ్ సమస్య తీరింది - పులగూర్ల మధు, రైతు



పెరిగిన భూగర్భ జలాలతో వ్యవసాయ విస్తీర్ణం పెరగడంతో విద్యుత్ వినియోగం కూడా పెరిగింది దీంతో ట్రాన్స్ ఫార్మర్ సామర్థ్యం సరిపోక లో వోల్టేజ్ ఏర్పడి విద్యుత్ సమస్యలు ఏర్పడుతున్నాయి. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవడంతో లో వోల్టేజి సమస్య తీరింది

నంగునూరు, ఫిబ్రవరి 19 (తెలంగాణ పత్రిక): విద్యుత్ వినియోగం పెరిగింది. ఫలితంగా విద్యుత్ సమస్య ఏర్పడి ట్రాన్స్ ఫార్మర్ కాలిపోతోంది. ట్రాన్స్ ఫార్మర్ సామర్థ్యాన్ని పెంచాలని రైతుల విజ్ఞప్తికి ట్రాన్స్ కో అధికారులు స్పందించారు. ట్రాన్స్ ఫార్మర్ స్థాయిని పెంచి యుద్ధ ప్రాతిపదికన ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేశారు. అంతేకాక ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేసిన చోటు రైతులకు అనుకూలంగా లేకపోవడంతో వారి విజ్ఞప్తి మేరకు అనుకూల ప్రదేశంలోకి మార్చారు. అధికారులు స్పందించిన తీరుకు నంగునూరు మండలం సిద్ధన్నపేట గ్రామం రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

వివరాలలోకి వెళ్తే... సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం సిద్ధన్నపేట గ్రామంలోని రేగడి మడుగు వద్ద వ్యవసాయ బావుల కోసం 63 కెవి సామర్థ్యం గల ట్రాన్స్ ఫార్మర్ సుమారు 15 సంవత్సరాల కిందట ఏర్పాటు చేశారు. 15 ఏళ్లలో ఈ ట్రాన్స్ ఫార్మర్ కింద బోర్లు, బావులు పెరిగాయి. దీనికి తోడు రంగనాయక సాగర్ నుంచి గోదావరి జలాలతో ఈ ప్రాంతంలోని ఎర్రకుంట చెరువును నీటితో నింపుతుండడంతో వ్యవసాయ విస్తీర్ణం పెరిగింది. ఇందుకు అనుగుణంగా విద్యుత్ వినియోగమూ ఎక్కువ అయింది. దీంతో ట్రాన్స్ ఫార్మర్ సామర్థ్యం సరిపోక ఇబ్బందులు కలుగుతున్నాయి. తరచుగా ట్రాన్స్ ఫార్మర్ కాలిపోతోంది. నెల కిందట కాళి పోయింది. గత సంవత్సరం నుంచి ఇప్పటివరకు రెండు సార్లు కాలిపోయింది. దీంతో విద్యుత్ సమస్య ఏర్పడి రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేసిన చోటు పొలాల మధ్యన ఉంది. ఏదైనా మరమ్మత్తులు అవసరం చేయాల్సి వచ్చినప్పుడు ట్రాన్స్ ఫార్మర్ వద్దకు వెళ్లడం ఇబ్బందిగా మారింది. మరమ్మతులు చేసిన ప్రతిసారి పంట చేను ధ్వంసం అవుతోంది. దీనిని దృష్టిలో ఉంచుకొని ట్రాన్స్ ఫార్మర్ సామర్థ్యాన్ని పెంచడంతో పాటు,ట్రాన్స్ ఫార్మర్ ను అణువుగా ఉన్న చోటికి మార్చాలని రైతులు కోరుతున్నారు. ఈ మేరకు గత నెలలో ట్రాన్స్ ఫార్మర్ కాలిపోయినప్పుడు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావుకు రైతులు వాట్సాప్ మెసేజ్ చేశారు. దీనికి స్పందించిన హరీశ్ రావు ట్రాన్స్ కో ఎస్ ఈ కి దృష్టికి తీసుకెళ్లారు.

అదే సమయంలో రైతులు ట్రాన్స్ కో ఏడీఈ సుధాకర్ రెడ్డిని కలిసి తమ సమస్యను వివరించారు. దీనికి స్పందించిన ఏ డి ఈ సుధాకర్ రెడ్డి ముందుగా నెల కిందట కాలిపోయిన ట్రాన్స్ ఫార్మర్ ను మరమ్మతు చేయించి బిగింపజేశారు. ట్రాన్స్ ఫార్మర్ స్థాయిని 63 కెవి ల నుంచి 100 కెవి ల సామర్థ్యానికి పెంచడంతోపాటు, ట్రాన్స్ ఫార్మర్ ను షిఫ్ట్ చేసేందుకు అవసరమైన లైన్ కోసం ప్రతిపాదనలు పంపారు. ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు కోసం అవసరమైన గద్దెను రైతులు నిర్మించుకున్నారు. ఈ లోగా రూ.4 లక్షలతో పంపిన ప్రతిపాదనలు మంజూరయ్యాయి. ట్రాన్స్ ఫార్మర్ సామర్థ్యాన్ని 100కెవి లకు పెంచడానికి అనుమతి లభించింది. దీంతో షిఫ్టింగ్ విద్యుత్ లైన్ ను ఏర్పాటు చేసి బుధవారం 100కెవి ల ట్రాన్స్ ఫార్మర్ ను బిగించి, వ్యవసాయ బావులకు విద్యుత్ సరఫరాను చేస్తున్నారు.

---

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు జనాభా దామాషా ప్రకారం సీట్లు కేటాయించాలి

### బిసి రాష్ట్ర యువత ప్రధాన కార్యదర్శి నాలాచెరువు నరేందర్ గౌడ్ డిమాండ్



వెల్దుర్తి మండల ప్రతినిధి ఫిబ్రవరి 19 తెలంగాణ పత్రిక:మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో బీసీ రాష్ట్ర యువత ప్రధాన కార్యదర్శి లాలాచెరువు నరేందర్ గౌడ్ మాట్లాడుతూ ఇటీవల చేసిన బీసీ కులఘనన సర్వే తప్పుల తడకగా ఉందని, కాంగ్రెస్ పార్టీ మంత్రులు పొన్నం ప్రభాకర్ గౌడ్, మల్లు భట్టి విక్రమార్క మళ్లీ బీసీ కుల గణన సర్వేకు అవకాశం ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నామని జనాభా దామాషా ప్రకారం వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు అత్యధిక అవకాశాలు కేటాయించాలని నరేందర్ గౌడ్ డిమాండ్ చేశారు, అదేవిధంగా రాబోయే చట్టసభల్లో కూడా రిజర్వేషన్ ప్రకారం సీట్లు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు, చట్టసభల్లో బీసీ జనాభా ప్రకారం 60 శాతం ఎమ్మెల్యేలు ఉండాలని కానీ కేవలం 10 శాతం మాత్రమే చట్టసభల్లో బీసీ ఎమ్మెల్యేలు ఉన్నారని, జనాభా దామాషా ప్రకారం అత్యధికమైన బీసీ కమ్యూనిటీ కేవలం ఓట్లు వేసే యంత్రాలుగా, జెండాలు మోసే కూలీలుగా తయారయ్యారని, గంపెడు శాతం ఉన్న బీసీలు జెండా కూలీలుగా మారారని, పిడికెడు శాతం ఉన్న అగ్రవర్ణాలు రాజ్యాలు ఏలుతున్నారని, తలవంచే మేకని బలిస్తారు కానీ సింహాన్ని కాదని, అత్యధికంగా ఉన్న బీసీలు జెండాలు వదిలి, రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలని బహుజన చక్రవర్తి చత్రపతి శివాజీ నీ ఆదర్శంగా తీసుకోవాలని నల్ల చెరువు నరేందర్ గౌడ్ డిమాండ్ చేశారు.

## అసంక్రమిత వ్యాధులపై సమీక్ష నిర్వహించిన జిల్లా వైద్యాధికారి గోపాల్ రావు



ఏటూరునాగారం(ములుగు) ఫిబ్రవరి19 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్ అసంక్రమిక వ్యాధుల కోఆర్డినేటర్స్, ఎన్ హెచ్ ఎం డిస్టిక్ డాటా మేనేజర్తో, అసంక్రమిక వ్యాధుల ప్రత్యేక డ్రైవ్ గురించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ మిడ్లేవల్లి హెల్త్ ప్రొవైడర్స్ మరియు ఆరోగ్య కార్యకర్తలతో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు జూమ్- మీటింగ్ నిర్వహించారు. ఈనెల20 తారీకు నుండి మార్చి 31 (40) రోజుల లో అసంక్రమిత వ్యాధులైన మధుమేహము, హైపర్ టెన్షన్ మరియు క్యాన్సర్లపై 30 సంవత్సరాలు పైబడిన వారందరికీ పరీక్షలు నిర్వహించాలని వైద్య సిబ్బందిని కోరారు. ఇప్పటివరకు 76 శాతము స్క్రీనింగ్ చేశామని మిగిలిన 24 శాతం లక్ష్యాన్ని ప్రత్యేకమైన డ్రైవ్ లతో 100 శాతం చెయ్యాలని డాక్టర్లకు మిడిల్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్కు మరియు ఆరోగ్య కార్యకర్తలకు తెలిపారు. ఎవరైతే అలసత్వంతో, 100 శాతం లక్ష్యాన్ని చేయరో, వారిపై శాఖా పరమైన చర్యలు ఉంటాయని సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా శిశు ఆరోగ్యము మరియు వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ రణధీర్ ఎన్ సి డి కోఆర్డినేటర్ రెడ్డి, డిస్టిక్ డాటా మేజర్ ప్రవీణ్ పాల్గొన్నారు.

## అన్నప్రసన్న వేడుకల్లో పాల్గొన్న చంద్రుగొండ మండల నాయకులు

చంద్రుగొండ మండలం తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 19:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారా వుపేట నియోజకవర్గం చంద్రుగొండ మండలం తిప్పనపల్లి గ్రామానికి చెందిన గానుగపాడు సొసైటీ సెక్రటరీ లంక నరసింహారావు మాజీ ఎం పి టి సి విజయలక్ష్మి దంపతుల ముద్దుల మనుమరాలు మధు అపర్ణ ల కుమార్తె గోపిక శ్రీ అన్న ప్రసన్న మహోత్స వం దామరచర్ల ఎస్ ఆర్ పంక్షన్ హల్లో పాల్గొని చిన్నారి ని ఆశీర్వధించి, శుభాకాంక్షలు తెలియజేసిన గానుగపాడు సొసైటీ వైస్ చైర్మన్ భూపతి ధనలక్ష్మి ,మాజీ వైస్ ఎంపిపి నరుకుల్ల సత్యనారాయణ. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ టౌన్ పార్టీ అధ్యక్షులు సూరా వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు భూపతి రమేష్, మండల ఉపాధ్యక్షులు బిసి సంగం జిల్లా జాతీయ ప్రధాన కార్యదర్శి భూపతి శ్రీనివాస్ రావు, ముస్లిం మైనార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ గపార్ మియా, మండల నాయకులు నరుకుల్ల అప్పాజీ, వంకాయల పాటి బాబురావు , వెంకటతండా గ్రామ శాఖ అధ్యక్షులు ఇస్లావత్ వీరన్న, కక్కెర్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## రాఘవపురం ప్రాంతాన్ని అభివృద్ధి చేసినటువంటి మహానేత కామ్రేడ్ కాసాని

### సిపిఎం సీనియర్ నాయకులు కొట్టు రాములు



సుజాతనగర్ మండలం ఫిబ్రవరి 19 (తెలంగాణ పత్రిక):రాఘవపురం ప్రాంతాన్ని అభివృద్ధి చేసినటువంటి మహానేత మొండికుంట చెరువుని నిర్మించి వందలాది ఎకరాల బీడు భూములను నీళ్లు వచ్చే విధంగా చేసినటువంటి మహనీయుడు కామ్రేడ్ కాసాని అయిలయ్య గారు రాఘవపురం గ్రామంలో సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో జరిగిన సంస్మరణ సభలో ఆయన చిత్రపటానికి సిపిఎం సీనియర్ నాయకులు కొట్టు రాములు గారు పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం కొట్టు రాములు అధ్యక్షత జరిగిన సంస్మరణ సభలో సిపిఎం మండల కార్యదర్శి వీర్ల రమేష్ మాట్లాడుతూ రాఘవపురం గ్రామ అభివృద్ధిలో కీలకపాత్ర పోషించినటువంటి ప్రియతమ నేత కాసాని అయిలయ్య గారి ఈ ప్రాంతంలో దొరల పెత్తనానికి వ్యతిరేకంగా దళితులని గిరిజనులని సమీకరించి ఈ ప్రాంత అభివృద్ధి కృషి చేసినటువంటి వ్యక్తిని ఈ ప్రాంతంలో రైతులు ఇబ్బంది పడతాఉంటే బీడు భూములకు నీళ్లు వచ్చేవిధంగా ఆనాటి ఎంపీ తమ్మినేని వీరభద్రం గారి ఎంపీ నిధులతో మొండికుంట చెరువు నిర్మాణం చేసి వందలాది ఎకరాల బీడు భూములను సస్యశ్యామలం అయ్యే విధంగా మరి రైతులకు అండగా నిలిచినటువంటి మహా నేతని రాఘవపురం గ్రామంలో సుమారు 50 మందికి ఇళ్ల స్థలాలు ఇప్పిచ్చి గూడు కల్పించినటువంటి నేతని తన చివరి రక్తం బొట్టు వరకు పేద ప్రజల కోసం పరితపించిన వ్యక్తిని ఆయన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గుండేటి రాములు గారు మాట్లాడుతూ ఐలయ్య గారు దళితులను అక్కున చేర్చుకొని ఈ ప్రాంతంలో రాఘవపురం ప్రాంత అభివృద్ధికి కృషి చేసిన వ్యక్తిని రాఘవపురం మొండికుంట చెరువు నిర్మాణంలో గాని ఈ ప్రాంతంలో రాఘవపురం గ్రామంలో నాటి ఎంపీ ఎలమంచిలి రాధాకృష్ణమూర్తి గారి నిధులతో మంచినీటి సౌకర్యం కల్పించి గ్రామ అభివృద్ధిలో కీలకపాత్ర పోషించినాడని ఆయన మరణం ఈ ప్రాంతానికి తీరనిలోటు అని ఆయన అన్నారు టిఆర్ఎస్ నాయకులు గరిక వెంకటనారాయణ మాట్లాడుతూ ఈ ప్రాంత అభివృద్ధి చేసినటువంటి మహానేత కామ్రేడ్ కాసాని ఐలయ్యగారని ఈ ప్రాంత అభివృద్ధితో పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పాల్వంచనించే పాపికొలు దాకా ఇళ్ల స్థలాలు ఇచ్చినటువంటి మహానేత కామ్రేడ్ కాసాని గారి మరణం ఈ ప్రాంతానికే కాదు వ్యక్తిగతంగా కూడా తీరని లోటుని ఆయన ఆశయాలను కొనసాగించటం మన ముందున్న కర్తవ్యం అని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు మద్దెబోయిన గోవర్ధన్ నగేష్. చీఫ్ వెంకన్న దిబందిల అంజమ్మ తగరం రమేష్ సిద్దల నాగరాజు గార్ల రాజు మాధవరావు ముక్తేశ్వరావు నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## కేంద్ర ప్రభుత్వం విధానాలు తప్పుపడుతూ నిరసన వ్యక్తం చేసిన వామపక్ష పార్టీలు



కొత్తగూడెం 19 ఫిబ్రవరి( తెలంగాణ పత్రిక):కొత్తగూడెం : కేంద్రప్రభుత్వం ఇటీవల పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్ సామాన్య, మధ్యతరగతి వర్గాలకు, పేదలకు మేలుచేసే బడ్జెట్ కాదని, కేవలం కార్పొరేట్ శక్తులకు, సంపన్నవర్గాల మేలు చేసే బడ్జెట్ మాత్రమేనని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు విమర్శించారు. వామపక్ష పార్టీలు ప్రతిపాదించిన ప్రజల ప్రత్యామ్నాయ ప్రతిపాదనలను ఆమోదించి బడ్జెట్ ప్రెవేశపెట్టాలని, కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ వామపక్షాల జాతీయ కమిటీల పిలుపులో భాగంగా బుధవారం సిపిఐ, సిపిఎం, ఎమ్మెల్ పార్టీల ఆధ్వర్యంలో కార్యాలాయాల నుంచి ప్రదర్శనగా బస్టాండు సెంటర్లోని అమరవీరుల స్థూపం వద్దకు చేరుకొని నిరసన తెలిపారు. కేంద్ర బడ్జెట్ను నిరసిస్తూ నినాదాలు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన కూనంనేని కార్యకర్తను ఉద్దేశించి మాట్లాడారు. రైతులకు, కార్మికులకు వ్యతిరేకమైన బడ్జెట్ను కేంద్రం ప్రవేశపెట్టిందని, విద్య, వైద్యరంగాలని నిర్వీర్యం చేసేవిందంగా బడ్జెట్ ఉందన్నారు. సామాజికంగా వెనుకబడిన వర్గాలను, పేద వర్గాలను కేంద్రం విస్మరించిందని ఈ బడ్జెట్ను మార్చాలన్నదే వామ పక్షాల ప్రధాన డిమాండ్ అని అన్నారు. పారిశ్రామిక వేత్తలకు, పెట్టుబడి దారులకు రాయితీలు కల్పిస్తూ పెదాలపై పన్నుల భారం మోపుతున్నారని, కేంద్రంకు వస్తున్న రాబడిలో 97 శాతం పేదల కష్టార్జితమేనని, సంపన్నులు చెల్లించేది కేవలం మోడీ శాతం మాత్రమేనన్నారు. దేశంలో ఉన్న 200 మంది శత కోటీశ్వరులపై నాలుగు శాతం సంపాదపన్ను విధించాలని, వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధరకు హామీ ఇవ్వాలని, భీమా రంగంలో ఎఫ్డిఐని పూర్తిగా విరమించుకోవాలని, ప్రవేటీకరణకు స్వస్తి చెప్పాలని వామపక్షాలు డిమాండ్ చేస్తున్నాయని, ఉపాధి హామీ పథకాన్ని యాభై శాతం నిధులు, రాష్ట్రాలకు నిధులు పెంచాలని, పెట్రోలియం ఉత్పత్తులపై పన్నులు రద్దు చేయాలని, కార్మికులు, పేదలు, వ్యవసాయం, విద్య, వైద్యం వంటి రంగాలకు కేటాయింపులు పెంచాలని డిమాండ్ చేశారు. కేంద్రం స్పందించకుంటే వామపక్షాల ఉద్యమాలు ఉధృతిని పెంచుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వరరావు, న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు గౌని నాగేశ్వర్రావు, న్యూ డెమోక్రసీ (చంద్రన్న) జిల్లా నాయకులు కందగట్ల సురేందర్, ఎమ్మెల్ మాస్ లైన్ జిల్లా నాయకులు పి సతీష్ ధర్నానుద్దేశించి మాట్లాడారు. కార్యక్రమంలో వామపక్షాల నాయకులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, రత్నకుమారి, ఫహీమ్, లిక్కి బాలరాజు, కె బ్రహ్మాచారి, రేపాకుల శ్రీనివాస్, భూక్యా రమేష్, వీరన్న, కందుకూరి, నందిపాటి రమేష్, అభిమన్యు, నాగకృష్ణ, లక్ష్మి, జె సీతారామయ్య, ఉమ, అలీముద్దీన్, ఏం రాజశేఖర్, నక్కా లావణ్య, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించిన పోలీసులు



వెల్దుర్తి మండల ప్రతినిధి ఫిబ్రవరి 19 తెలంగాణ పత్రిక:మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలో పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రధాన చౌరస్తా వద్ద సైబర్ నేరాలు, ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు ప్రమాదాల నివారణ, డ్రగ్స్ నిర్మూలన అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అపరిచిత వ్యక్తులు పంపే మెసేజ్లు, లింకులు ఓపెన్ చేయవద్దని సైబర్ నేరానికి గురైతే 19 30 నెంబర్ కు ఫిర్యాదు చేయాలని పోలీసులు సూచించారు ఈ కార్యక్రమంలో వెల్దుర్తి పోలీసులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## రామంచ విద్యార్థుల విహారయాత్ర



చిన్నకోదూరు, ఫిబ్రవరి 19, (తెలంగాణ పత్రిక):చిన్నకోదూరు మండలంలోని రామంచ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు బుధవారం చంద్లాపూర్ గుట్టపైకి విహారయాత్రకు వెళ్లారు. రంగనాయక స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వనభోజనాలు చేశారు. చిన్నారుల ఆట పాటలు, సంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఎంతో ఆకట్టుకున్నాయి. అనంతరం సమీపంలోని రంగస్థలంను సందర్శించిన విద్యార్థులు ఆనంద పారవశ్యంలో మునిగిపోయారు. అందులోని సెట్టింగ్ లు అందరిని మంత్రముగ్ధులను చేశాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్దుల్లా షరీఫ్, అమ్మ కమిటీ చైర్మన్ భారతమ్మ, ఉపాధ్యాయులు సురేశ్ కుమార్, వరప్రసాద్, లలిత, సునిత, నాగమణి, వాణి విద్యార్థులు పాల్గొన్నారు.

## త్రాగు నీటి కోసం కాలి బిందెలతో మహిళల నిరసన...



తెలంగాణ పత్రిక వీర్నపల్లి ఫిబ్రవరి 19:వీర్నపల్లి మండల కేంద్రంలో త్రాగునీటి సమస్యలు రావడంతో మహిళలు ఖాళీ బిందెలతో ప్రధాన రహదారిపై బుధవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ మెయిన్ రోడ్డు పనులు జరిగినప్పుడు పైప్ లైన్ పగిలిపోవడంతో కాలానికి నీళ్లు రాక ఇబ్బందులు పడుతున్నామన్నారు. నీటి సమస్యను అధికారులు పట్టించుకుని త్వరగా పనులు పూర్తి చేసి సమస్యలను తీర్చాలని కోరారు.

## పదవ తరగతి ఇంటర్నల్ మర్క్స్ ని పరిశీలించిన ఎంఈఓ కొయ్యడ మల్లయ్య.



బుధవారం నాడు ఏటూరునాగారం లోని తెలంగాణ గిరిజన సంక్షేమ బాలుర స్పోర్ట్స్ పాఠశాల లో ప్రస్తుత పదవ తరగతి విద్యార్థుల యొక్క ఫార్మేటివ్ అసెస్మెంట్ మార్కులను అబ్సర్వేషన్ టీమ్ హెడ్ కొయ్యడ మల్లయ్య సభ్యులు కె. భూమిరెడ్డి, సుమన్ లు పరిశీలించారు. తదనంతరం పరీక్షల సమయం లో ఎలాంటి ఆందోళన చెందకుండా,పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల పట్ల అవగాహన కల్పించి తగు సూచనలు చేశారు.

## చల్లూరు లో రక్తదాన శిబిరం ఏర్పాటు

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 19 రాజాపేట మండలం చల్లూరు గ్రామంలో హిందూ బంధువుల ఆరాధ్య దైవం రాజాధి రాజుగా పిలువబడే ఛత్రపతి శివాజీ మహారాజు జయంతి సందర్భంగా బుధవారం చల్లూరు గ్రామం లో రక్తదాన శిబిరం నిర్వహించారు. శివాజీ యూత్ కమిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. సభ్యులకు, రక్తదానం చేసిన యువకులకు, పెద్దలకు, శిబిరానికి సహకరించిన దాతలకు, రక్తదాన శిబిరం ఏర్పాటు చేసిన అభయ బ్లడ్ బ్యాంక్ వారికి, అందరికి ఈ కార్యక్రమం విజయవంతం చేసినందుకు ధన్యవాదములు తెలిపారు.



# సేవాలాల్ జయంతి ఘనంగా జరిపారు

## సేవాలాల్ మహారాజ్ ధన్యజీవి సేవాలాల్ పోరాట స్ఫూర్తితో హక్కులకోసం పోరాడాలి- ఎం ఎల్ ఏ కూనంనేని సాంబశివరావు



కొత్తగూడెం 19 ఫిబ్రవరి( తెలంగాణ పత్రిక) అనాధలు, అభాగ్యులను, నిస్సహాయ స్థితిలో ఉన్న వారిని అక్కున చేర్చుకొని వారి జీవితానికి భరోసా కల్పించిన లంబాడా గిరిజనుల ఆరాధ్యుడు సంత్ సేవాలాల్ మహారాజ్ ధన్యజీవిఅని ఆయన అడుగుజాడల్లో నేటితరం నడవాల్సిన అవసరం ఉందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతిని పురస్కరించుకొని ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న సేవాలాల్ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. కొత్తగూడెం నియోజకవర్గ స్థాయిలో జరిగిన వేడుకలకు కూనంనేని ముఖ్య అతిధిగా హాజరై లంబాడా గిరిజనులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదరికం, నిరక్షరాస్యత, అనాగరికత కారణంగా లంబాడీ గిరిజనులు చెడు వ్యసనాల్లో కూరుకుపోతున్న రోజుల్లో వారిలో మార్పు తెచ్చేందుకు సేవాలాల్ అలుపెరగకుండా కృషి చశాడన్నారు. భక్తిభావం, సేవాగుణం కలిగిన సేవాలాల్ నస్సహాయకులకు సేవ చేస్తూనే, చెడుమార్గంలో పయనించేవారికి దిశా నిర్దేశం చేస్తూ సమాజహితం కోసం ఎనలేని కృషి చేశాడన్నారు. సేవాలాలను స్ఫూర్తిగా తీసుకొని గిరిజన చట్టాలను నీరుగారుస్తూ హక్కులను లాక్కుంటున్న పాలకులపై తిరగబడితేనే న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె షాబీర్ పాషా, కాంగ్రెస్ నాయకులు నాగ సీతారాములు, కొత్తగూడెం ఆర్డీవో మధు, తహశీల్దార్లు పుల్లయ్య, ప్రసాద్, కృష్ణ, వివేక్, ఎంపీడీవోలు విజయభాస్కర్ రెడ్డి, సుభాషిని, భారతి, సింగరేణి ఎస్టేట్ ఆఫీసర్ తావూరియ కమిటీ నాయకులు భూక్య శ్రీనివాస్, రమేష్ రాథోడ్, గోవిందు, దసురు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి డైరక్టర్ పీపీ వేంకటేశ్వర రావు కు గుర్తింపు కార్మిక సంఘం నాయకుల సన్మానం



కొత్తగూడెం 19 ఫిబ్రవరి( తెలంగాణ పత్రిక )సింగరేణిలో నూతనంగా డైరెక్టర్ పి పి బాధ్యతలను చేపట్టిన కొప్పుల వెంకటేశ్వరరావును గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఆధ్వర్యంలో సన్మానించడం జరిగినది. గతంలో ఆయన పీవీకే గని మరియు వికె 7 గని ఏజెంట్ గా విజయవంతంగా బాధ్యతలు నిర్వహించి నేడు సింగరేణిలో అత్యున్నత డైరక్టర్ పదవిని చేపట్టడం పట్ల ఏఐటీయూసీ కొత్తగూడెం ఏరియా కార్పొరేట్ బ్రాంచ్ నాయకులు సంతోషం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. సింగరేణి కి కొత్త బొగ్గుబావులు తీసుకురావడానికి కృషి చేసి సింగరేణినీ మరింత అభివృద్ధి పరచాలని నాయకులు కోరారు. సంస్థలో పెండింగ్ లో ఉన్న పలు సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. ఈ సన్మాన కార్యక్రమంలో సెంట్రల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి కామ్రేడ్ జి. వీరస్వామి, కేజిఎం ఏరియా మరియు కార్పొరేట్ బ్రాంచ్ కార్యదర్శులు కామ్రేడ్ ఎస్. వి. రమణమూర్తి, కామ్రేడ్. జె.గట్టయ్య, కే జి ఎం ఏరియా మరియు కార్పొరేట్ ఏరియా వైస్ ప్రెసిడెంట్లు కామ్రేడ్ కత్తెర్ల రాములు, కామ్రేడ్ క్రిస్టఫర్, కే జి ఎం ఏరియా ఆఫీస్ బేరర్స్ కామ్రేడ్ ఎస్ నాగేశ్వరావు, కామ్రేడ్ సందేబోయిన శ్రీనివాస్, వీకే వర్క్ షాప్ ఫిట్ కార్యదర్శి కామ్రేడ్ మధు కృష్ణ, కార్పొరేట్ ఏరియా సివిల్ ఫిట్ కార్యదర్శి కామ్రేడ్ జే. రమేష్ , మరియు కార్పొరేట్ ఏరియా ఆఫీస్ బేరర్ నితిన్ కుమార్ హాజరై సన్మానించడం జరిగినది.

## పోశాకాహారా లోపంతో కంటి సమస్యలు:డిఎంహెచ్ఓ గోపాల్ రావు



ఏటూరునాగారం(ములుగు) ఫిబ్రవరి19 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం సమావేశ మందిరంలో పాఠశాల విద్యార్థులకు, ఐ రీ- స్క్రీనింగ్కు వచ్చిన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, పోషకాహార లోపం వల్ల కంటి సమస్యలు ఏర్పడతాయని అందుకు ఆకుకూరలు ,గుడ్లు ,పాలు మాంసకృతులతో పాటు పసుపు రంగు గల పండ్లను, ఎక్కువగా తీసుకోవాలని, అప్పుడే కంటి సమస్యలు రాకుండా ఉంటాయని అవగాహన కల్పించారు. అంతేగాక ఎక్కువ కాలము టీవీల ముందు గడపకూడదని, సెల్ ఫోన్లను వాడకూడదని పాఠశాల విద్యార్థులకు సూచించారు. ములుగు జిల్లాలో ఒకటి రెండు దఫాలలో ప్రతి పాఠశాల విద్యార్థులకు కంటి సమస్య లపై స్క్రీనింగ్ చేశామని ,అందులో 1427 పిల్లలకు కంటి సమస్యలు ఉన్నట్లు గుర్తించమని, వీరికి రోజుకు 100 విద్యార్థుల చొప్పున ఆర్బిఎస్కే వాహనాల ద్వారా స్కూళ్లకు పోయి పాఠశాల విద్యార్థులను తోలుకొని కంటి స్క్రీనింగ్ పరీక్షలు చేయించి అద్దాల కొరకు ఆర్డర్లు చేస్తున్నామని తెలిపారు. ఆర్బిఎస్కే కార్యక్రమం వైద్యాధికారులు, ఫార్మసిస్టులు , ఆరోగ్య కార్యకర్తలతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించి వారిని ఉద్దేశించి డిఎంహెచ్వో డాక్టర్ గోపాల్ రావు మాట్లాడుతూ, వైద్య ఆరోగ్యశాఖ మరియు కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆదేశానుసారము స్కూల్ విద్యార్థుల కంటి రీబి స్క్రీనింగ్ పరీక్షలను, నిర్దేశించిన కాలంలో , నిర్దిష్టమైన ప్రణాళికలతో, సిబ్బంది సమన్వయంతో పనిచేసి, స్కూల్ విద్యార్థుల ఐస్క్రీం పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ విపిన్ కుమార్, ప్రధాన ఆసుపత్రి ఆర్.ఎం.ఓ కంటి వైద్య నిపుణులు డాక్టర్ .ప్రవీణ్ కుమార్ రెడ్డి, జిల్లా ఆర్బిఎస్కే ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్. రణధీర్ మాత సంరక్షణ మరియు పోషకాహార ప్రోగ్రాం అధికారి డాక్టర్. శ్రీకాంత్, డాక్టర్ ఆఫ్రిన్ ,ఆర్ బి ఎస్ కే ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ .నరహరి ఆర్బిఎస్ కే వైద్యాధికారులు డాక్టర్. శ్రీనివాస్ డాక్టర్. మల్లికార్జున్ డాక్టర్. శ్రీలత డాక్టర్. జయప్రద డాక్టర్. సుజాత డాక్టర్. సప్న డాక్టర్. వెంకటేష్ డాక్టర్. ప్రత్యూష ఆప్తాలిమిక్ ఆఫీసర్స్ తిరుపతి, గోపాల్ రెడ్డి, ఫార్మసిస్టులు మరియు ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల, శిశు కార్మిక నిషేధ చట్టాల అవగాహన సదస్సు షేర్ ఎన్జీవో, జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ ఆలయన్స్ ఆధ్వర్యంలో




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి :- ఫిబ్రవరి 19. (తెలంగాణ పత్రిక) :- మహబూబాబాద్ మండల కేంద్రం లో, షేర్ ఎన్జీఓ, జే ఆర్ ఎస్. ( జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రెన్ అలయన్స్) సంయుక్త ఆధ్వర్యంలో, మండల సమాఖ్య సభ్యులు, అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ (ఏపీఎం), కమ్యూనిటీ కోఆర్డినేటర్లు (సీసీ), వాలంటరీ అవుట్రీచ్ అసిస్టెంట్లు ( వివో ఏ) పాల్గొన్న అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ మొబిలైజర్ హిమబిందు ప్రసంగిస్తూ.. బాల్యవివాహాల నిషేధ చట్టం, శిశు కార్మిక నిషేధ చట్టం (చైల్డ్ లేబర్ యాక్ట్ ), పి ఓ సి ఎస్ ఓ. చట్టం (పోక్సో యాక్ట్) గురించి వివరించారు. బాల్య వివాహాల వల్ల కలిగే దుష్పరిణామాలు, వాటి ప్రభావాలు గురించి తెలియజేసి, పిల్లల హక్కులను పరిరక్షించుకోవడానికి అందుబాటులో ఉన్న టోల్-ఫ్రీ నంబర్లు 1098, 100, 181 గురించి వివరించారు. అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ (ఏపీఎం) కూడా మాట్లాడుతూ.. బాల్య వివాహాలు సమాజంపై కలిగించే ప్రభావాల గురించి వివరించారు. బాల్య వివాహాల వల్ల బాలికల ఆరోగ్యంపై పడే ప్రతికూల ప్రభావాలు, విద్యకు కలిగే అంతరాయాన్ని ప్రస్తావించారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ ఈ సమస్యను అరికట్టేందుకు బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరాన్ని ఆయన హైలైట్ చేశారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా బాలల హక్కుల పరిరక్షణ, బాల్య వివాహాల నిర్మూలన, బాల కార్మిక వ్యవస్థను మండల స్థాయిలో చర్యలు తీసుకోవలసిన అవసరాన్ని ప్రతిపాదించారు. ఈ సమావేశంలో ఏపీఎం, సీసీలు , వివోఏ ల తో పాటు, సాఖీ సెంటర్ నుండి సరస్వతి, షాజహాన్ బీ పాల్గొన్నారు.

## ఛత్రపతి శివాజీ 395 వ జయంతి శివాజీ విగ్రహ ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు



తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 19 ఛత్రపతి శివాజీ 395 వ జయంతి సందర్బంగా సింగితం గ్రామములో శ్రీ శ్రీ శ్రీ.డి ర్ . సిద్దేశ్వర మహారాజ్ బర్ధిపూర్,శ్రీ శ్రీ శ్రీ వీరేశ్వర శివచర్య ధనసిరి,శ్రీ శ్రీ శ్రీ బస్వాలింగ అవధుతగిరి మహారాజ్ మల్లన్న గట్టు,శ్రీ శ్రీ శ్రీ చెన్న మల్లికార్జున స్వామిజి ఇందూర్ స్వామీజీల చేతుల మీదుగా శివాజీ విగ్రహ ఆవిష్కరణ ఘనంగా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాయికోడ్ ఆలయ కమిటీ చైర్మన్ సతీష్ కులకర్ణి, మాజీ జడ్పీటీసీ మల్లికార్జున్ పాటిల్, కాంగ్రెస్ పార్టీ రాయికోడ్ మండల్ మాజీ యూత్ అధ్యక్షులు.. ప్రభాకర్ డీసీఎంఎస్ మాజీ చైర్మన్ సిద్దన్న పాటిల్, మరియు బస్వరాజ్ పాటిల్, కుర్మ సంగం అందోల్ నియోజకవర్గం అధ్యక్షులు రాజు కుర్మ, మాజీ సర్పంచ్ అంబన్న, మాజీ సర్పంచ్ సంతోష్ పాటిల్,. మైనార్టీ నాయకులు మాక్సూద్ సుల్తాన్ సబ్,. వీరభద్రేశ్వర దేవాలయ కమిటీ మెంబర్ వీరేశం,నాయకులు మొగులయ్య, రఫీక్, మరుఫ్ అల్లీ మియా శివాజీ యూత్ అధ్యక్షులు బీ. రవికుమార్, ఉపాధ్యక్షులు సుదీర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి గా బస్వారాజ్,ప్రశాంత్ పాటిల్, ప్రతాప్ రెడ్డి, అనిల్ కుమార్ గురువీర్, నవీన్, పవన్ . అనిల్ చారి తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి.. జడ్పీ సీఈవో పురుషోత్తం.



(తెలంగాణ పత్రిక)ఇనుగుర్తి ఫిబ్రవరి19: వేసవి దృష్ట్యా మండలం కేంద్రం ఇనుగుర్తి తో పాటు వివిధ గ్రామాలలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని జెడ్పిసిఇఒ పురుషోత్తం సూచించారు.స్థానిక ఎంపీడీవో కార్యాలయాన్ని సీఈవో బుధవారం విసిట్ చేశారు.అనంతరం ఎంపీడీవో హరి ప్రసాద్ తో కలిసి పంచాయతీ కార్యదర్శులతో రివ్యూ సమావేశం నిర్వహించారు.మంచినీటి సమస్య ఉన్నచోట ప్రైవేటు బాబులను గుర్తించి గుర్తించి రెంటుకు తీసుకొని సమస్య లేకుండా చూడాలన్నారు.ఇందిరమ్మ ఇండ్లలో అర్హులను గుర్తించాలని,రేషన్ కార్డులు సైతం ఎలిజిబులిటీ ఉన్న ప్రతి ఒక్కరికి వచ్చే విధంగా చూడాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో హరిప్రసాద్ పంచాయతీ కార్యదర్శులు లక్ష్మీకాంత్,బొమ్మెర వాణి,వేద రాజేశ్వర్,ముఖేష్,వినోద్,అనిల్ కుమార్,జాఫర్,నరేష్ పాల్గొన్నారు.

## క్షణం ఆలోచించు.. చిరకాలం జీవించు..



గజ్వేల్ రూరల్, ఫిబ్రవరి 19,(తెలంగాణ పత్రిక):చిన్న చిన్న కారణాలతో ఆత్మ హత్యలకు పాల్పడవద్దని బిఆర్ఎస్ నియోజకవర్గ గజ్వేల్ ఇంచార్జి వంటేరు ప్రతాప రెడ్డి అన్నారు. మండలంలోని ధర్మారెడ్డి పల్లి గ్రామానికి చెందిన కిరణ్(18) ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. వర్గల్ మండలంలోని చౌదరి పల్లి గ్రామానికి చెందిన చింతల వెంకటేష్ (33) ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. రెండు కుటుంబాలను గజ్వేల్ లోని ప్రభుత్వ ఆసుపత్రిలో పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ యువకులు అతి చిన్న వయసులో ఆత్మహత్యలు చేసుకోవడం చాలా బాధాకరమని విచారం వ్యక్తం చేశారు.పునరావృతం కాకుండా యువకులు ఏదైనా సమస్యలు ఉంటే తమ తల్లిదండ్రులకు కానీ ఆ స్నేహితుల దృష్టికి తీసుకువచ్చి ఆ సమస్యలు పరిష్కరించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో మెదక్ డిసిసిబి డైరెక్టర్ జైజాల వెంకటేష్ గౌడ్ తదితరులున్నారు.

## మల్గి గ్రామంలో చత్రపతి శివాజీ జయంతి వేడుకలు ఘనంగా



తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 19న్యాల్కల్ మండల పరిధిలోని మల్గి గ్రామంలో చత్రపతి శివాజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో మల్గి మాజీ సర్పంచ్ జట్గొండ మారుతి. మాజీ ఎంపీటీసీ శివానంద శ్రీపతి మాజీ వార్డు సభ్యుడు విట్టల్ పాండు రెడ్డి బాలాజీ గౌడ్ మల్లేష్ గౌడ్ కృష్ణ సాయినాథ్ మహేష్ శ్రీకాంత్ సంతు రెడ్డి వెంకట్ తదితరులు పాల్గొన్నారు

## గంభీరావుపేటలో ఘనంగా శివాజీ జయంతి వేడుకలు



గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 19:రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చత్రపతి శివాజీ మహారాజ్ హైందవ సంస్కృతి సాంప్రదాయ పరిరక్షణ కొరకు వారు చేసినటువంటి పోరాటం, వారు చూపినటువంటి సీతారామచంద్ర దేవాలయం నుండి గంభీరావుపేట పురవీధుల గుండా రహదారి ఆనుకొని ఉన్న రావిచెట్టి హనుమాన్ దేవాలయం వరకు ర్యాలీగా యువకులు పెద్ద ఎత్తున తరలివచ్చి శోభాయాత్ర కార్యక్రమాన్ని హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా శివాజీ మహరాజ్ జయంతి వేడుకలను నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చత్రపతి శివాజీ మహారాజ్ హైందవ సంస్కృతి సాంప్రదాయ పరిరక్షణ కొరకు వారు చేసినటువంటి పోరాటం, వారు చూపినటువంటి తెగువ నేటి యువత ఆదర్శంగా తీసుకొని బాధ్యతాయుతంగా మెలగాలని, ప్రతి ఒక్కరు సైనికుడివలే దేశం కొరకు రక్షణ కావచంలా ఉండాలని మన సాంస్కృతి సాంప్రదాయాలను కాపాడేటువంటి బాధ్యత నేటి యువతపై ఉందనన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఎల్ శ్రీకాంత్ గ్రామ పురోహితులు రాచర్ల పార్థసారథి రాజు పంతులు గంట అశోక్ కోటయ్య గారి రాజేందర్ రెడ్డి గడ్డమీది ప్రసాద్ రెడ్డి కోడే రమేష్ దేశెట్టి రాజశేఖర్ గుడికాడి మహేష్ కిషన్ రావు సతీష్ తో పాటు యువకులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# రీ ఆడిట్ చేసి నాకు న్యాయం చేయండి



ధర్మసాగర్ ఫిబ్రవరి 19 (తెలంగాణ పత్రిక): రీ ఆడిట్ చేసి నాకు న్యాయం చేయండి అని ధర్మసాగర్ సిరి గ్రామైక్య సంఘం వివోఎ పుట్ట పద్మ అన్నారు. ఇటీవల ధర్మసాగర్ సిరి గ్రామైక్య సంఘంలో డబ్బులు అవకతవకలకు గురి అయ్యాయంటూ ఈ విషయమై వి ఒ ఎ పై కలెక్టర్ కు గ్రామ ఐక్య సంఘం మహిళలు విన్నవించుకున్న విషయం విధితమే. ఈ విషయం గూర్చి సిరి గ్రామైక్య సంఘం వివోఏ పుట్ట పద్మ బుధవారం పత్రిక ముఖంగా మాట్లాడుతూ 2007 నుండి సిరి గ్రామైక్య సంఘం 12 సంఘాలతో ఏర్పాటు చేసుకొని వివోఏ గా పనిచేస్తున్నాను అని ప్రస్తుతం 30 సంఘాలు పనిచే స్తున్నాయని 2018 సంవత్సరంలో మా సంఘాలకు శ్రీనిధి లోన్స్ మంజూరు అయ్యాయని 2018, 2019 సంవత్సరం వరకు సంఘాలు రెగ్యులర్ గా పనిచేశాయని కరోనా సమయంలో2019,2020 ,2021 లో డిఫాల్ట్ అయ్యాయని ఆగస్టు నెలలో మా వివో లోని సంఘాలకు ప్రభుత్వం నుండి పావలా వడ్డీ12,74,388 రూపాయలు మంజూరు అయ్యాయని ఆ డబ్బులను అప్పుడు ఉన్న శ్రీనిధి మేనేజర్ సిసి లు 9,20,0000 వేల రూపాయలు వివో ఖాతా నుండి శ్రీనిధి ఖాతాకు ఎన్ పి ఏ సంఘాలకు అడ్జస్ట్మెంట్ చేయించారని 2021 అక్టోబర్ నెలలో సిరి గ్రామైక్య సంఘంలోని సంఘాలకు శ్రీనిధి లోన్స్ మంజూరు అయినవని సంఘాలకు లోన్స్ చేయిస్తూ సంఘాల సభ్యుల అకౌంట్లో పడిన అమౌంట్ను అప్పటి శ్రీనిధి మేనేజర్ ఎన్ పి ఏ లెక్క ప్రకారం లెక్కలు చేసి సంఘాలకు ఇవ్వడం జరిగిందని అట్టి డబ్బులు సంఘాలపై వసూలు చేసుకుంటూ వి ఎల్ ఆర్ లు సంఘాలకు ఇవ్వడం జరిగిందని 16 సంఘాలకు 9,73,167 రూపాయలు 5 సంఘాలకు 1,33,251 రూపాయలు అడ్జస్ట్మెంట్ చేయడం జరిగిందని 1,67,970 రూపాయలు మాత్రమే 5 సంఘాలకు ఇవ్వాల్సి ఉందని ఇట్టి డబ్బులు 2019 నుండి బకాయి పడి ఉన్న సంఘాలపై ఉన్న డబ్బులని అన్నారు.కొందరు నాపై దుష్ప్రచారం చేస్తూ మానసికంగా నన్ను కృంగదీస్తున్నారని ఇప్పటికే నా ఆరోగ్యం పాడైందని రీఅడిట్ చేసి నాకు న్యాయం చేయాలనిముఖంగా అధికారులకు తమ గోడు విన్నవించుకున్నారు.

### ఫీజు రీయాంబర్స్‌మెంట్ లేనందున

# విద్యార్థులకు ఇబ్బందులు

**- కళాశాల యాజమాన్యాల ఒత్తిళ్లపై నిరసన- విద్యార్థుల పట్ల కళాశాలల నిరంకుశ వైఖరి- కళాశాల యాజమాన్యంతో మాట్లాడి విద్యార్థుల ఫీజులు చెల్లించాలి- ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలి- టిఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నివాస్**

తెలంగాణ పత్రిక /రంగారెడ్డి జిల్లా :పెద్ద షాపూర్, రంగారెడ్డి జిల్లా ప్రతాప్ నరేందర్ రెడ్డి కాలేజ్ ఆఫ్ ఫార్మసీ లో ఫీజు రీయాంబర్స్మెంట్ రాకపోవడంతో విద్యార్థులపై ఒత్తిళ్లు పెరుగుతున్నాయి. కళాశాల యాజమాన్యం ఫీజు కడితేనే ఎగ్జామ్ ఫీజు చెల్లిస్తామని విద్యార్థులను బెదిరిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.ఫీజు రీయాంబర్స్మెంట్ రాలేదని, విద్యార్థులను పరీక్ష రాయనివ్వకుండా కళాశాల యాజమాన్యం ఒత్తిడి చేస్తోంది.పేద విద్యార్థులపై భయభ్రాంతులు కలిగించి తక్షణమే ఫీజు కట్టాలని డిమాండ్ చేస్తున్నారు.ఈ విషయాన్ని టిఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నివాస్ దృష్టికి తీసుకురాగా, ఆయన కళాశాల యాజమాన్యంతో మాట్లాడి కొంతమంది విద్యార్థుల ఫీజులు చెల్లించేలా ఒప్పించగలిగారు. రాష్ట్ర వ్యాప్తంగా అనేక ప్రైవేట్ కాలేజీలు ఇదే విధంగా విద్యార్థులను ఒత్తిడి చేస్తున్నాయనే విషయాన్ని ఆయన ప్రస్తావించారు.కొన్ని కళాశాలల్లో విద్యార్థి సంఘాలు విద్యార్థుల తరఫున మాట్లాడితే, కళాశాల సిబ్బంది "మీరు వెళ్లిపోండి" అంటూ అవమానించేవిధంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు.ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాలి. అణగదొక్కుతున్నాయని, ఈ సమస్యను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని టిఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నివాస్ విజ్ఞప్తి చేశారు.ప్రైవేట్ కాలేజీలపై విద్యార్థులకు




ఇబ్బందులు కలిగిస్తున్న చర్యలకు ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలనే డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రఘు ముదిరాజ్, సుధాకర్, ఏ. సంపత్ తదితరులు పాల్గొన్నారు.విద్యార్థుల ప్రయోజనాలను కాపాడేందుకు నిరసనలు చేపడతామని, అవసరమైతే పెద్ద స్థాయిలో ఉద్యమిస్తామని విద్యార్థి సంఘాలు హెచ్చరించాయి.

# సృష్టిలోని గొప్పదనం అన్న ప్రసాదం

## కార్యక్రమంలో పాల్గొన్న.టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు.



కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 19 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని, విజయ విఘ్నేశ్వర దేవాలయం కమిటీ సభ్యులు ప్రతి బుదవారం చేస్తున్న అన్నదానం కార్యక్రమంలో, టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,మానవ జన్మ మహా గొప్పదని, అందులో భక్తి మార్గం చాలా గొప్పది ,మన సంపాదనలో కొంతైనా భక్తి మార్గం అన్న ప్రసాదం లాంటి కార్యక్రమాలు చేయాలన్నారు. భగవంతుడికి నచ్చేది ఒకటేనని భక్తులకు అన్న ప్రసాదం, పేదలకు అన్నదానం వస్త్ర దానం ఎంతో అవసరం మనకు తోచిన విధంగా చేయాలని అన్నారు. దీని ద్వారా మన కుటుంబాన్ని మన రక్తసంబంధీకులను స్నేహితులను శ్రేయోభిలాషులను దేవుడి దీవిస్తూ ఆశీర్వాదం పొందుతామని అన్నారు. కమిటీ సభ్యులు అయిత ప్రకాష్ విజయలక్ష్మి దంపతుల 41 వ వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకోని వారిని సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్ర మంలో పల్లపోతు వాసు, అనూప్ ఖండేల్ వాల్, సంకా.శ్రీనివాసరావు, రాము,జీవీ,బోగా.నారాయణ,శ్రీనివాసరావు, బొడ్ల.మహేష్,నగేష్, బిక్షం,బొబ్బాల.వెంకట్ యాదవ్,వీరబాబు, గణేష్,మరియు విజయ విగ్నేశ్వర దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# రఘురాంరెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న. రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల.

కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 19 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లాపాల్వంచ మండల కేంద్రంలోని.,మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో, బర్త్ డే కేక్ ను,రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, కట్ చేసి, స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా,కొత్వాల, మాట్లాడుతూ ఖమ్మం పార్లమెంట్ సభ్యునిగా ఎన్నికైన నాటి నుండి రఘురాంరెడ్డి జిల్లా అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో,కొత్తగూడెం సొసైటీ చైర్మన్ మండే వీరహన్మంతరావు, పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, సుజాతనగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, చుంచుపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఆంతోటి పాల్, కాంగ్రెస్ నాయకులు బాలినేని నాగేశ్వరరావు, చింతా నాగరాజు, %ాఖ% చాంద్ పాషా, భూక్యా గిరి



ప్రసాద్, గంధం నర్సింహారావు, బానోత్ బాలాజీ నాయక్, ఎర్రగుంట నర్సింహారావు, కమలాకర్, తదితరులు పాల్గొన్నారు.

### సంపన్నుల కోసం ప్రవేశపెట్టిన

# బిజెపి బడ్జెట్‌ను ప్రతిఘటించండి

**-వామపక్ష పార్టీల పిలుపు -టేకులపల్లి మండల కేంద్రంలో నిరసన**

కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 19 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండల కేంద్రంలోని, వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో టేకులపల్లి మండలంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు, ఈ యొక్క కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి బానోతు ఉక్ల మాట్లాడుతూ, దేశంలో పెట్టుబడుదారుల కోసం కార్పొరేట్ శక్తుల కోసం ప్రవేశపెట్టిన బడ్జెట్ ను నిరసిస్తూ 9 వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఇచ్చిన పిలుపులో భాగంగా టేకులపల్లి మండల కేంద్రంలో నిరసన కార్యక్రమంలో మాట్లాడుతున్న నాయకులు. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి బానోత్ ఊక్లా, సిపిఐ మండల కార్యదర్శి గుగులోత్ రా%శీ%చందర్, సిపిఎం మండల కార్యదర్శి ఎట్టి నరసింహారావు, సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా మాస్ లైన్ డివిజన్ కమిటీ నాయకులు జర్పుల సుందర్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి కల్తి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొని మాట్లాడుతూ దేశంలో 200 మంది శతకోటేశ్వరులపై నాలుగు శాతం సంపద పన్ను ప్రవేశపెట్టాలి కార్పొరేట్ పన్ను పెంచాలి వ్యవసాయ ఉత్పత్తులకు కనీసం మద్దతు ధరను హామీ కల్పించాలి, భీమా రంగంలో 100% ఎఫ్‌డిఐ ఉపసంహరించాలి. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు వారికి అప్పగించటం ఆపాలి. ఉపాధి హామీ నిధులు 50% కేటాయింపు పెంచాలి పట్టణాలకు వర్తింపచేయాలే ఆరోగ్య విద్య రంగాలను ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ఆహార సబ్సిడీ పెంచాలి ఎస్సీ ఎస్టీ రంగాలకు మహిళ శిశు సంక్షేమానికి కేటాయింపులు పెంచాలి. కార్మికులకు కావాల్సిన హ క్కులు బెనిఫిట్స్ తక్షణమే అందించాలి పెట్రోలియం ఉత్పత్తులపై



సెస్సులు సర్ చార్జీలను తక్షణమే రద్దు చేయాలి. తదితర విషయాలపై మండల కేంద్రంలో ఈరోజు నిరసన కార్యక్రమం బిజెపి అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై నేతలు ఘాటుగా ధ్వజమెత్తారు. కార్పొరేటు శక్తుల కోసం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఇది కాకులను కొట్టి గద్దలకు వేసిన చందంగా పేదల పొట్టగొట్టి సంపన్న వర్గాలకు రాయితులు కల్పించడం మోడీ అమిత్ షా ఈ దేశాన్ని తెగ నమ్ముతూ కార్పొరేటు శక్తులకు పూడిగం చేసే విధంగా దివాలా కోర్ విధానాలని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తుందని ఈ సందర్భంగా విమర్శించారు. దేశ వ్యాప్తంగా బిజెపి ఇందు పాసింజంతోటి దేశ సర్వసంపదలను పెట్టుబడుదారులకు దోచిపెడుతూ వారి దోపిడీకి దేశ సంపదను అప్పజెప్పటం దుర్మార్గమైన వైఖరి అని అన్నారు. బ్రాహుల జాతి సామ్రాజ్యవాద గుత్త ఆధిపత్యాలకు పెట్టుబడుదారుల కబంధ హస్తాల కింద దేశాన్ని తాకట్టు పెడుతున్న మోడీ అమీషా కుట్రాలను ప్రజలు దేశవ్యాప్తంగా తిప్పి కొట్టాలని ప్రతిఘటించాలని ఈ సందర్భంగా నేతలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాను,డి ప్రసాద్,వీరన్న,నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ శ్రీ.సంత్ సేవలల్ 286 వ జయంతి వేడుకలో పాల్గొన్న. మహిళా సమైక్య నాయకురాలు. కరిశ రత్నకుమారి.



కొత్తగూడెం ఆర్సి ఫిబ్రవరి 19 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పెల్లి మండల కేంద్రంలోని,, ఈరోజు సంత్ సేవాలాల్ 286వ జయంతిని పురస్కరించుకొని, అధికారికంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో, మహిళా సమైక నాయకురాలు, మాట్లాడుతూ. సంత్ సేవాలాల్ ఆశయాలకు అనుగుణంగా, జీవించాలని, ఆయన ఆశయ సాధనలో ముందుకు నడవాలని. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలు. సంత్ సేవాలాల్ మార్గంలో నడవాలని, ఆనాడు స్వతంత్ర పోరాటంలో పాల్గొని, సంత్ సేవాలాల్, మరియు కొమరం భీమ్, సమ్మక్క సారక్క ఆధ్వర్యంలో, మనందరం ముందుకు నడవాలని, వారి సందర్భంగా కొనియాడారు, ఈ యొక్క కార్యక్రమంలో, మధ్యల విజయలక్ష్మి, కైసర్, లతా, శ్రీవల్లి, షమీం తదితరులు పాల్గొన్నారు,

# బహుజన నేతలను టార్గెట్ చేసిన కాంగ్రెస్ కాంగ్రెస్ నేత ఉదిత్ రాజ్‌ను అరెస్ట్ చేయాలి

**బిఎస్పీ పాలకుర్తి అసెంబ్లీ అధ్యక్షులు ఈదునూరి ప్రసాద్ డిమాండ్**

పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక): కాంగ్రెస్ పార్టీ బహుజన నాయకులను టార్గెట్ చేసిందని పాలకుర్తి మండలంలోని లక్ష్మి నారాయణపురం గ్రామంలో నిర్వహించిన సమావేశంలో బిఎస్పీ పాలకుర్తి నియోజకవర్గ అధ్యక్షులు ఈదునూరి ప్రసాద్ అన్నారు.భారత రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అడుగడుగున అవమానించిన కాంగ్రెస్ నేడు బహుజన నాయకులను టార్గెట్ చేసిందన్నారు. బహుజన్ సమాజ్ పార్టీ చీఫ్ బెహెన్ జి కుమారి మాయావతి చంపేయాలన్న కాంగ్రెస్ నేత ఉదిత్ రాజు మరియు కాంగ్రెస్ నీచ రాజకీయాలను బహుజన సమాజం చూస్తూ ఊరుకోదు అన్నారు.నాడు బాబాసాహెబ్ అంబేద్కర్ పై రాళ్లు వేసిన చరిత్ర కాంగ్రెస్ దని.. నేడు బహుజన సమాజాన్ని రాజ్యాధికారం దిశగా బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలను చైతన్యవంతం చేస్తున్న బహుజన్ సమాజ్ పార్టీ చీఫ్ బెహన్ జి



కుమారి మాయావతి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నప్పటికీ కాంగ్రెస్ నాయకులు మౌనంగా ఉండటంలో అర్థమేమిటని ప్రశ్నించారు. జై భీమ్ జై మండల్ అనుకుంటూన్న కాంగ్రెస్... ఆ నినాదాల వెనుక దళితులపై కుట్ర చేస్తుందని మండిపడ్డారు.జిల్లా మెంబర్ బండిపెల్లి యాదగిరి , తుటి భాస్కర్, చిటూరీ ప్రభాకర్ మహారాజ్ ,రమేష్ ,రాజు తదితరులు పాల్గొన్నారు.

# టీచర్స్ ఎన్నికల విధులు నిర్వహించే నోడల్ అధికారులతో కలెక్టరేట్లో సమీక్ష

ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 19, (తెలంగాణ పత్రిక):ఎన్నికల విధులను నిజాయితీ నిష్పక్షపాతంగా నిర్వహించాలని టీచర్స్, ఎన్నికల పరిశీలకులు మహేష్ దత్ ఎక్కా నోడల్ అధికారులు ఆదేశించారు. బుధవారం మెదక్ కలెక్టరేట్ కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు ఈ నెల 27 న నిర్వహించే మెదక్, నిజామాబాద్ అదిలాబాద్, కరీంనగర్ ఉపాధ్యాయ శాసన మండలి ఎన్నికల పోలింగ్ నిర్వహణపై ఎన్నికల పరిశీలకులు మహేష్ దత్ ఎక్కా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్, ఎన్నికల విధులు నిర్వహించే వివిధ నోడల్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా టీచర్స్, ఎన్నికల పరిశీలకులు మహేష్ దత్ ఎక్కా మాట్లాడు తూ నోడల్ అధికారులు, ఎన్నికల విధులను సమర్థవంతంగా నిర్వహించాలని, ప్రతిది రికార్డు నమోదు చేయాలని, సంబంధిత ఆర్డీవోలు తహసిల్దారులు పర్యవేక్షణ చాలా అవసరమని అన్నారు. వంద శాతం ఓటర్ స్లిప్పులను పంపిణీ జరగాలని, పోలింగ్ అధికారులు ర్యాండ్ మైజేషన్ పద్ధతిలో పోలింగ్ సిబ్బందికి కేటాయించాలన్నారు. ఈవీఎంలు ఉండవు కాబట్టి బ్యాలెట్ పత్రాలు ద్వారా బ్యాలెట్ బాక్స్ లలో ఓటు వేయాలని తెలిపారు. నోటా ఉండదని అన్నారు. పోలింగ్ అధికారులుగా రెవిన్యూ అగ్రికల్చర్ పంచాయతీ రాజ్ శాఖల అధికారులు ఉంటారని, కాబట్టి వీరికి పోలింగ్ నిర్వహణపై సమగ్ర శిక్షణ అవసరం అని తెలిపారు. ఓటు వేసే వారు విద్యావంతులు కాబట్టి ఏ చిన్న పొరపాటు జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. పోలింగ్ సిబ్బందికి ఎన్నికల నిర్వహణపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ కి సకాలంలో చేరుకోవాలని ప్రతి ఒక్కరూ కూడా జిల్లా కలెక్టర్ అరేంజ్ చేసిన వాహనాలలో మాత్రమే వెళ్లాలని ఎవరు కూడా సొంత వాహనాలను వినియోగించి రాదని చెప్పారు. పోలీస్ ఎస్కార్ట్ జోనల్ ఆఫీసర్స్థాయి వారితో మాత్రమే వెళ్లాలన్నారు. భారత ఎన్నికల సంఘం జారీ చేసిన గుర్తింపు కార్డు ద్వారా ఓటు హక్కు




వినియోగించుకోవాలని తెలిపారు. ఉదయం 8 నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని తెలిపారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్ టీచర్స్ ఎన్నికల విధి విధానాలపై క్షుణ్ణంగా వివరించారు. మెదక్ జిల్లా వ్యాప్తంగా, ఉపాధ్యాయ పోలింగ్ కేంద్రాలు 21 ఉండగా 1347 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని తెలిపారు. ఈనెల 11 న పీవోస్, ఏపీవోస్ ట్రైనింగ్ నిర్వహించుకున్నామని, 21రోజున రెండో విడతగా పీవోస్, ఏపీవోస్, ఓపిఓస్ ట్రైనింగ్ పూర్తి అయిందని తెలిపారు. మైక్రో అబ్జర్వర్స విషయంలో 22 మందిని నియమించుకున్నామని తెలిపారు. మైక్రో అబ్జర్వర్కు శిక్షణ ఈనెల 24వ తేదీన నిర్వహిస్తున్నామని వివరించారు. జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పటిష్ట భద్రత కల్పిస్తూ ఎన్నికల నిర్వహణకు సహకరిస్తున్నామని తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై పటిష్ట నిఘా ఏర్పాటు చేశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, మెదక్ ఆర్డీవో రమాదేవి, తూప్రాన్ ఆర్డీవో జై చంద్రారెడ్డి, నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు, డిపిఓ యాదయ్య, సంబంధిత ఇతర నోడల్ అధికారులు పాల్గొన్నారు.

# బండారి పద్మ దశదినకర్మ లో కార్పొరేటర్ బన్నాల




మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 19 (తెలంగాణ పత్రిక) చీర్యాల లోని బండారి వ్యవసాయ క్షేత్రంలో జరిగిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సోదరుడు బండారి వెంకటరెడ్డి సతీమణి బండారి పద్మ దశదిన కర్మకు హాజరై ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు, ఎమ్మెల్యేలు చింత ప్రభాకర్, సుధీర్ రెడ్డి, డాక్టర్ సంజయ్ మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మెన్లు ఎర్రోళ్ల శ్రీనివాస్, రావుల శ్రీధర్ రెడ్డి, నందికంటి శ్రీధర్ మాజీ పీసీసీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు ఈనాడు ఎడిటర్ డి యన్ ప్రసాద్ కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు టిఆర్ఎస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.



# జగిత్యాల కలెక్టర్ తో చీఫ్ సెక్రటరీ వీడియో కాన్ఫరెన్స్..

ఫిబ్రవరి 19 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణంప్రభుత్వ లక్ష్యాలను అధికారులు పకడ్బందీగా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలపై జగిత్యాల కలెక్టరేట్ లో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడారు. విద్యుత్ వినియోగదారులకు నిరంతరాయంగా సరఫరా కొనసాగించాలని రైతు భరోసా పై గ్రీవెన్స్ సెల్ ను జగిత్యాలలో ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు అధికారులు పాల్గొన్నారు.



# గంభీరావుపేట్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్





గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 19రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట్ పోలీస్ స్టేషన్ ను బుధవారం రోజున ఆకస్మిక తనిఖీ చేశారు పోలీస్ స్టేషన్ పరిసరాల పరిధిలో నమోదు అవుతున్న, నమోదైన కేసుల వివారలు,స్టేషన్ రికార్డ్ లు తనిఖీ చేసి కేసుల దర్యాప్తు విషయంలో అధికారులు అలసత్వం వహించవద్దని,ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా బాధితుల పట్ల తక్షణమే స్పందించాలని,ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని సూచించారు.బ్లూ కోల్ట్ ,పెట్రో కార్ సిబ్బంది 100 డయల్ కాల్స్ కి తక్షణమే స్పందిస్తూ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు.పెట్రోలింగ్ సమయంలో పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లను ప్రతి రోజు తనిఖీ చేయాలని,స్టేషన్ పరిధిలో సీసీటీవీల ఏర్పాటుపై దృష్టి సారించి సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు.విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా అధికారులు,విలేజ్ పోలీస్ అధికారులు తరచు గ్రామాలు పర్యటిస్తూ ప్రజలతో మమేకం అవుతు ప్రజలకు చట్టాల మీద,డయల్100,షీ టీమ్స్, సైబర్ నేరాలు,ట్రాఫిక్ నియమాలు తదితర అంశాల మీద అవగాహన కల్పించాలని అన్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిబ్బంది అందరి కృషి చేయాలని సిబ్బంది, అధికారులు అందరూ విధులు సక్రమంగా విధులు నిర్వహించడం ద్వారానే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయని సూచించారు.అసాంఘిక కార్యకలాపాలు అయిన గంజాయి,అక్రమ ఇసుక రవాణా, పిడియాస్ రైస్ అక్రమ రవాణా పై ఉక్కుపాదం మోపాలని , పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో గంజాయి కేసులలో నిందుతులుగా ఉన్న వారిపై నిఘా ఉంచి గంజాయి కిట్ల సహాయంతో యూరిన్ టెస్ట్ లు నిర్వహించి గంజాయి తాగే వారిని, వారికి సరఫరా చేసే వారిని గుర్తించి కేసులు నమోదు చేయాలని అధికారులకు సూచించారు.ఎస్పి గారి వెంట సి.ఐ శ్రీనివాస్,ఎస్.ఐ శ్రీకాంత్, సిబ్బంది ఉన్నారు.

# ప్రజా గొంతుక నవుతా...

## -పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి జ్యోతి

సిరిసిల్ల టౌన్ ఫిబ్రవరి 19 (తెలంగాణ పత్రిక)విద్య,వైద్యం,ఉపాధి వంటి సమస్యలపై గొంతుక వినిపించడానికి ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్టు ధర్మ సమాజ్ పార్టీ పక్ష అభ్యర్థి మంద జ్యోతి వెల్లడించారు.సిరిసిల్లలో విలేఖరులతో మాట్లాడారు.ప్రస్తుతం బరిలో ఉన్న వారందరూ రాజకీయాలు చేసుకుంటూ అమ్ముడు పోయే వారని, ఏడు శాతమే ఉన్న అగ్రకులాల వారే ఎన్నికల్లో నిలబడుతుండగా,మొదటి సారిగా దళిత మహిళను నిల్పున్నట్లు అన్నారు.తనను ఎన్నికల యుద్ధరంగంలో నిలిపినందుకు తమ అధినేత డాక్టర్ విశారదన్ కు కృతజ్ఞతలు తెలిపారు.ప్రతి ఒక్కరు తొమ్మిదవ నంబర్ పై మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పట్టభద్రుల ను కోరారు. ఇందులో జిల్లా కన్వీనర్ కేసుగాని పరమేశ్వరి, కో కన్వీనర్ ఎడపల్లి బాబు, కుర్మ సురేష్, వేముల వెంకట ప్రసన్న, యాదగిరి పాల్గొన్నారు.




# సీఎం , కేకే లను విమర్శిస్తే ఊరుకోం...

## -సిరిసిల్ల కాంగ్రెస్ నేతల హెచ్చరిక

సిరిసిల్ల టౌన్ ఫిబ్రవరి 19 (తెలంగాణ పత్రిక)రాష్ట్రాన్ని అప్పుల కుంపటిలోకి నెట్టి నిత్యం సీఎం రేవంత్ రెడ్డిని ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డిని విమర్శిస్తే ఊరుకోమని టిఆర్ఎస్ జిల్లా పట్టణ నేతలను సిరిసిల్ల కాంగ్రెస్ నేతలు హెచ్చరించారు. సిరిసిల్లలో ఈరోజు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో చేనేత ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు గోనె ఎల్లప్ప ,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఆకునూరి బాలరాజు లు వెలుమల తిరుపతిరెడ్డి, కాముని నళినికాంత్, డాక్టర్ రవీందర్, వేముల రవి, కోడం అమర్, పిస్క మధు, బొద్దుల శ్రీనివాస్, రహీం ఖాన్ లతో కలిసి మాట్లాడారు. జిల్లా టిఆర్ఎస్ అధ్యక్షుడు, పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఇతర నేతలు ప్రతినిత్యం సీఎం రేవంత్ రెడ్డిని సిరిసిల్ల కాంగ్రెస్ ఇంచార్జ్ మహేందర్ రెడ్డిని తిట్టుడు తప్ప నిజాలు మాట్లాడడం లేదని విమర్శించారు. సిరిసిల్ల అభివృద్ధి గురించి అన్ని అబద్ధాలే మాట్లాడుతున్నారని తమ హయాంలో బతుకమ్మ చీరలపై కోట్ల రూపాయలు బకాయిపడిన విషయం నిజం కాదా అని నిలదీశారు ఆ బకాయిలను కాంగ్రెస్ ప్రభుత్వం తీర్చిన విషయాన్ని గుర్తు చేశారు .ఈ విషయాన్ని మభ్యపెట్టి విమర్శలకు దిగడాన్ని తీవ్రంగా నిరసించారు.




# నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ కు ఎంపికైన బోయినిపల్లి మోడల్ స్కూల్ విద్యార్థులు.

## -ప్రిన్సిపాల్ రఘునాథ్

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, ఫిబ్రవరి, 19).రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రం లోని మోడల్ స్కూల్ లో 8వ తరగతి చదువుతున్న హాసిని, మరియు మేఘన, లు నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ ప్రవేశ పరీక్ష కు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఎరువ రఘునాథ్, తెలిపారు. ఈ పరీక్ష లో ఎంపికైన విద్యార్థులకు సంవత్సరానికి 12000 రూపాయల చొప్పున నాలుగు సంవత్సరాలకు గాను మొత్తంగా 48000 రూపాయలు స్కాలర్షిప్ రూపంలో వస్తాయని తెలియచేసారు. ఈ సందర్భంగా గణితశాస్త్ర ఉపాధ్యాయురాలైన ఇరప నాగలక్ష్మి, క్లాస్ టీచర్ కాసు శ్రీనివాస్, ల ను మరియు ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ప్రదీప్,అధ్యాపక,ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలియజేశారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ 2025-26 విద్యాసంవత్సరానికి గాను 6వ తరగతి లో 100 సీట్లకు మరియు 7,8,9 10 వ తరగతులలో ఖాళీగా ఉన్న సీట్లకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ నెల 28 వరకు దరఖాస్తు చేసుకోవాలని వారు కోరారు. కావున ఆసక్తి గల వారు %ష్ట్రజూ:ᕦ/వశ్రీఖఅస్త్రుఖఅఖఎం.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.ఱఅ% వెబ్సైట్ ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోగలరు ప్రిన్సిపాల్ తెలిపారు.




# అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు





## -జిల్లా మైనింగ్ రెవెన్యూ పోలీస్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్

రాయికల్ ఫిబ్రవరి 19 తెలంగాణ పత్రికబుధవారం రోజున జిల్లా సమావేశ మందిరంలో జిల్లాలోని అక్రమ ఇసుక రవాణా జరగకుండా పక్కాగా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకే జిల్లాలో అక్రమ ఇసుక రవాణా జరగకుండా శాఖల సమ్వయంతో ప్రత్యేక టీం లో ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.ఈ టీం లో బృందాలుగా ఏర్పడి చెక్ పోస్టులు వద్ద పటిష్ట భద్రత చర్యలు తీసుకోవాలని అన్నారు.జిల్లాలో ట్రాక్టర్ లారి అయినా చెక్ చేయాలని అనుమతి లేని వాహనాలను ఎమ్మార్వో పర్మిషన్ ఉందా లేదా అని తనిఖీ చేయాలని అధికారులకు ఆదేశించారు.జిల్లాలో ఏర్పాటు చేసిన ఇసుక వాగుల ద్వారా మాత్రమే ఇసుక రవాణా జరగాలని ఇల్లీగల్ ఇసుకను జరగకుండా ఏర్పాటుచేసిన టీం బృందాల ద్వారా ఎప్పటికప్పుడు నిఘ ఉంచాలని తెలిపారు.జిల్లాలు ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే ఇసుక రవాణా జరగాలని అన్నారు.ఎక్కువగా అర్ధ రాత్రి వేళల్లో అక్రమ ఇసుక రవాణా జరిగే మండలాల్లో కథలాపూర్ నాగులపేట్ మల్లాపూర్ వంటి ఏరియాలో చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి అన్ని శాఖల సమ్వయంతో అక్రమ ఇసుక రవాణా జరిగే వాహనాలను పట్టుకుని కేసులు నమోదు చేయాలని అధికారులకు ఆదేశించారు.గోదావరి నది తీరాన ఉన్న ఇబ్రహీంపట్నం ధర్మపురి వంటి ఏరియాలో గోదావరి నుండి ఇసుక తీసుకువడానికి అనుమతి లేదని.ఏర్పాటు చేసిన ఇసుక రిచ్ ల ద్వారా మాత్రమే ఇసుక రవాణా జరగాలని అన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి.ఎస్ లత , ఎస్పీ అశోక్ కుమార్,కోరుట్ల మెట్ పెల్లి ఆర్డీవోలు, జివకార్ రెడ్డి, శ్రీనివాస్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# బేడ బుడగ జంగం ల సమస్యలు తీర్చాలి

## -సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిరిపాటి వేణు డిమాండ్

(సిరిసిల్ల టౌన్ ఫిబ్రవరి 19 తెలంగాణ పత్రిక)ఇప్పటికే పరీక్షలు జరిగి ఫలితాలు రావాల్సిన గ్రూప్ వన్ టు త్రీ ఇతర నియామకాలలో ఎస్సీ వర్గీకరణ అమలు చేసి ఫలితాలు ప్రకటించాలని బేడ బుడగ జంగం జన సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిరిపాటి వేణు ప్రభుత్వాన్ని కోరారు. సిరిసిల్లలో స్థానిక మీడియాతో మాట్లాడుతూ గత 30 ఏళు ్లగా ఎస్సీ వర్గీకరణ కోసం అలుపెరుగని పోరాటం చేసి సాధించిన మందకృష్ణకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. గ్రూప్ వన్ నుండి అన్ని రంగాలలో అభివృద్ధి చెందిన మన్నే పంబాల కులాలని తొలగించి అన్ని రంగాలలో వెనుకబడిన కులాలని చేర్చాలని కోరారు. చేవెళ్ల సభలో ఇచ్చిన ఎన్నికల హామీ ఎస్సీ రిజర్వేషన్ శాతాన్ని 18 శాతానికి పెంచుతామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు. అలాగే మూడు శాతం రిజర్వేషన్ పెంచి గ్రూప్ వన్ లో 2024 సంవత్సరం కుల గణన ఆధారంగా మరో రెండు శాతం రిజర్వేషన్ పెంచాలని కోరారు. రాబోయే ఉద్యోగాల నోటిఫికేషన్లు రోస్టర్ ను మళ్లీ మొదటి నుంచి మొదలు పెట్టాలని కోరారు ఉద్యోగ నోటిఫికేషన్ లలో ప్రిఫరెన్షియల్ లేదా ఫియార్టీ విధానాన్ని తొలగించి గ్రూప్ వన్ లో భర్తీ కానటువంటి పోస్టర్లో బ్యాక్లాగ్ పోస్టులుగా క్యారీ ఫార్వర్డ్ చేయాలని కోరారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో తమ శాతాన్ని పెంచాలని కోరారు. తమ డిమాండ్లను నెరవేర్చని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో నిరసన కార్యక్రమాలు చేపడతామని సిరిపాటి వేణు హెచ్చరించారు.




# పీడీఎస్ బియ్యం పట్టివేత...

తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 19.కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ శ్రీ . డీవీ.శ్రీనసరావు, ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ అధికారులకు అందిన పక్కా సమాచారం మేరకు కేరమేరి మండలం లోని వివిధ గ్రామాల నుండి మహారాష్ట్ర కి పీడీఎస్ బియ్యం అక్రమంగా తరలిస్తున్నారు అన్న సమాచారం మేరకు ఈ రోజు టాస్క్ ఫోర్స్ పోలీసులు కెరమేరి మండల లోని అనర్పల్లి గ్రామం లో తణిఖీలు చేపట్టారు. అనార్పల్లి గ్రామంనికి. చెందిన లిభానోత్.విజయ్ కుమార్ కి చెందిన బొలెరో పికప్ బండి నో %ుూా 01ᕦ% 0308 లో లి ను ఆపి అందులో తనిఖీ చేపట్టగా అందులో అక్రమంగా తరలిస్తున్న 8 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యంలిను పట్టుకొని కేరమేరీ పోలీస్ స్టేషన్ కు తరలించి ఒకరిపై కేసు నమోదు చేసినట్లు టాస్క్ ఫోర్స్ సీఐ . రాణా ప్రతాప్ తెలిపారు. ఈ టాస్కులో టాస్క్ ఫోర్స్ సీఐ. రాణా ప్రతాప్, %ూ×%, వెంకటేష్ ,పీసీ రమేష్, సంజీవ్, దివేందర్ పాల్గొన్నారు.



# చత్రపతి శివాజీ విగ్రహ ప్రతిష్టాపనకు భూమి పూజ

## -గ్రామంలో ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, ఫిబ్రవరి 19, (తెలంగాణ పత్రిక): గజ్వేల్ పట్టణంలోని మల్లన్న సాగర్ ముంపు గ్రామమైన పల్లెపహాడ్ లో బుధవారం ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని ఆర్అండ్ఆర్ కాలనీ పల్లెపహాడ్ గ్రామంలో శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన కోసం గ్రామ పెద్దలు, యువకుల సమక్షంలో గ్రామ ఎంట్రన్స్ వద్ద భూమి పూజ చేశారు. అనంతరం శివాజీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించి జై శివాజీ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ యావత్ భరతజాతి సగర్వంగా చెప్పుకునే ధీరుడు, వీరత్వానికి ప్రతీకగా కొలుచుకునే వీరుడు, ఛత్రపతి శివాజీ పుట్టుకతోనే వీరత్వాన్ని పుణికిపుచ్చుకున్న శివాజీ గొప్ప యోధుడే కాదు యుద్ధ తంత్ర నిపుణుడు కూడా అని కొనియాడారు. మరాఠా రాజ్యాన్ని స్థాపించాడని, మొఘల్ చక్రవర్తులను ఎదిరించాడని, వారి సామ్రాజ్యాన్ని తన హస్తగతం చేసుకున్నాడని గుర్తు చేశారు. ఎన్నో కోటలను తన స్వాధీనంలోకి తెచ్చుకుని ప్రజలకు అమోఘ పరిపాలన అందించిన బహుజన చక్రవర్తి ఛత్రపతి శివాజీ అని పేర్కొన్నారు. మొఘలులను గడగడలాడించి ఆనాడే సమానత్వ సాధనకు ఎంతో కృషి చేశాడని, హిందుత్వాన్ని అనుసరించాడని, అనుక్షణం ప్రజాసంక్షేమంకోసం పాటుపడ్డాడని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి, మాజీ సర్పంచులు, మాజీ ఉప సర్పంచులు, మాజీ వార్డ్ మెంబర్స్, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



# మార్కెట్ యార్డులో డైరెక్ట్ పర్చేసింగ్ సెంటర్ ప్రారంభం

నిజామాబాద్జిల్లాప్రతినిధి(తెలంగాణపత్రిక)ఫిబ్రవరి:-19నగరంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు లో డైరెక్ట్ పర్చేసింగ్ సెంటర్ ను బుధవారం ప్రారంభించినట్లు ఏఎంసీ ఛైర్మన్ ముప్ప గంగారెడ్డి పేర్కొన్నారు. ప్రస్తుత సీజన్లో రైతులు నేరుగా తమ పంటను విక్రయించుకునే అవకాశాన్ని కల్పిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. రైతులు తమ పంటను పూర్తిగా ఎండబెట్టి, చెత్త లేకుండా యార్డుకు తీసుకొచ్చి ఎటువంటి కమిషన్ లేకుండానే విక్రయించుకోవచ్చని చెప్పారు.



# చత్రపతి శివాజీ 395 వ జయంతి వేడుకలు

### -అంగరంగ వైభవంగా ఛత్రపతి శివాజీ శోభాయాత్ర

( తెలంగాణ పత్రిక ఫలిత నిధి సదాశివపేట ఫిబ్రవరి 19)హిందూ సామ్రాట్ చత్రపతి శివాజీ 395వ జయంతి పురస్కరించుకొని సదాశివపేట పట్టణంలో బుధవారం నాడు శివాజీ సేన కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో శివాజీ చౌక్ వద్ద శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన శివాజీ సేన కమిటీ సభ్యులు హిందూ బంధువులు. ముందుగా శివాజీ చౌక్ వద్ద కాషాయం జెండాను ఎగరవేసి శివాజీ విగ్రహానికి పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం సదాశివపేట పట్టణ పురవీధుల గుండా భారీ శోభాయాత్ర నిర్వహించి శివాజీ మహారాజ్ కి జై, జై శ్రీరామ్ అనే నినాదాలతో హోరెత్తిన సదాశివపేట పట్టణం, ఈ



కార్యక్రమంలో యావత్ హిందూ సంఘాల నాయకులు, హిందూ బంధువులు, పార్టీలకతీతంగా నాయకులు, యువకులు చిన్న పిల్లలు భారీగా పాల్గొన్నారు.

# స్థానిక సమరంలో బిఆర్ఎస్ జండా ఎగరవేయాలి.

### -పిఏసిఎస్ చైర్మన్ బుర్కుంట సతీష్.
### -పాలమాకుల గ్రామంలోబిఆర్ఎస్ నూతన పాలగవర్గ కమిటీ ఎన్నిక.
### -గ్రామ కమిటీ అధ్యక్షుడిగా కొడవత్ లక్ష్మణ్

రాజేంద్రనగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 19,తెలంగాణ పత్రిక రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని శంషాబాద్ మండలంలో పాలమాకుల గ్రామ కమిటీ అధ్యక్షుడిగా కొడవత్ లక్ష్మన్ ను గ్రామ బిఆర్ఎస్ నాయకులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు .శంషాబాద్ మండల పార్టీ అధ్యక్షుడు మంచర్ల మోహన్ రావు ఆధ్వర్యంలో పాలమాకుల గ్రామ నూతన గ్రామ కమిటీ ని ఎన్నుకోవడం జరిగింది. కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ బూర్కుంట సతీష్ మాట్లాడుతూ రానున్న స్థానిక ఎన్నికలలో బిఆర్ఎస్ జండా ఎగురవేయాలని ప్రతి ఒక్కరు పార్టీ కోసం కష్టపడి పనిచేయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అని ప్రజలను మోసపొచ్చి ఏ విధంగా పరిపాలన కొనసాగిస్తున్నారో వారి వైఫల్యాలను ప్రజల మధ్యకు తీసుకువెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో పాలమకుల్ బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు మనోహర్



రెడ్డి విక్రమ్ , జనరల్ సెక్రెటరీ బయ్యని మల్లేష్ కోశాధికారి రంజిత్ నూతన పాలకవర్గ సభ్యులు కార్యదర్శులుగా జి యాదయ్య శ్రావణ్ కుమార్ రాములు,యాదయ్య,పోచన్న గారి కుమార్ రాజు,జరుపుల శీను, మల్లేష్,మధుసూదన్, సురేష్ గౌడ్, ఎండి గోరు వీరిని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో,మాజీ కౌన్సిలర్ కొనమొల్ల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ సత్యనారాయణ గౌడ్, దీపా మల్లేష్, రాజశేఖర్ గౌడ్,బి ఆర్ ఎస్ పార్టీ జనరల్ సెక్రటరీ గౌస్ పాషా, చిన్నగండు రాజేందర్, వెంకట్ రెడ్డి,బిక్య నాయక్ పాల్గొన్నారు

# అంతర్గత మార్కుల పరిశీలన

రాయికల్ ఫిబ్రవరి 19(తెలంగాణ ప్రతిక జిల్లా ప్రతినిధి):రాయికల్ మండలంలోని తాట్లవాయి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇటిక్యాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సీమలదారి సదాశివ్, మానిటరింగ్ టీం సభ్యులు చెరుకు మహేశ్వర శర్మ, వేముగంటి గిరిధర్ పదవ తరగతి అంతర్గత పరీక్షల,ఎఫ్.ఎ మార్కులను, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలల్లో లభిస్తుందని, ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించాల్సిన బాధ్యత మన అందరి పై ఉందని అన్నారు. వార్షిక పరీక్షల్లో శతశాతం ఫలితాలు సాధించాలని ఆదిశగా విద్యార్థులు ఇష్టపడి చదివి ధైర్యం తో భయం లేకుండా పరీక్షలు వ్రాయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు ఏనుగు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు రవీందర్,శ్రీధర్ జగన్ ,రాజేందర్,హరీష్, శ్రీదేవి, రాజేశం, సుజాతసి ఆర్ పి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# కాంప్లెక్స్ పాఠశాలలకు వంట సామాగ్రి పంపిణీ

మద్దూర్, ఫిబ్రవరి 19, (తెలంగాణ పత్రిక):మద్దూరు మండలంలోని రేబర్తి ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ పరిధిలో గల పాఠశాలలకు మధ్యాహ్న భోజన వంట సామాగ్రిని బుధవారం పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు చంద్రబాను ఆధ్వర్యంలో పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు చంద్రబాను మాట్లాడుతు వంటసామాగ్రి అందించడం ద్వారా విద్యార్థులకు పౌష్టికరమైన ఆహారాన్ని అందించి వారు శారీరకంగా, మానసికంగా ఎదుగుదలకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు రుచికరమైన, నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందించి ప్రతిరోజు పాఠశాలకు విద్యార్థుల హాజరయ్యే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ప్రభుత్వం అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఆర్పిలు పారుపల్లి బాలరాజు, గుంటిపల్లి నగేష్ వివిధ పాఠశాలల




ప్రధానోపాధ్యాయులు జయశ్రీ, రవీందర్, భాస్కర్, రాజిరెడ్డి, శ్రీధర్ ఉపాధ్యాయులు శిరీష, సంపత్ కుమార్, రవి, మల్లేశం, శ్రీనివాస్ రెడ్డి, రఫత్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# బహుజన చక్రవర్తి ఛత్రపతి శివాజీ మహారాజ్...

మఠంపల్లి, ఫిబ్రవరి 19(తెలంగాణ పత్రిక) అసమాన కులవ్యవస్థలో బంధీ ఐన ప్రజలను చేరదీసి ఓదార్పు కల్పించి మనమంతా ఒక్కటేనని జాతీయభావన కల్పించిన మహోన్నత వ్యక్తి ఛత్రపతి శివాజి మహారాజ్ అని బి జె పి మఠంపల్లి మండల అధ్యక్షులు వెంకట శివ అన్నారు. సూర్యాపేట జిల్లా మండల కేంద్రమైన మఠంపల్లి లోని ప్రధాన రహదారి పై భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో శివాజీ మహారాజ్ జయంతి ని బుధవారం ఘనంగా నిర్వహించారు.శివాజీ మహారాజ్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 1630 ఫిబ్రవరి 19న మహారాష్ట్ర లోని కున్బి కాపు వ్యవసాయ కులం (ఓ బి సి )లో పుట్టిన శివాజీ ఏ సింహసన వారసత్వం లేకుండా స్వశక్తి తో ఒక రాజ్యాన్ని స్థాపించిన శివాజీ జీవితం ప్రజాస్వామ్య దేశంలో బ్రతుకుతున్న బహుజనులకు పీపు మీద ఒక చరుపులాంటిదని అన్నారు. కావున బి సి లు ఈఆగ్రవర్ణ కుట్రల్ని గ్రహించి ఈదేశంలో తొలిసారిగా 50 శాతం



రిజర్వేషన్ కల్పించిన శివాజీ మనువడైన ఛత్రపతి సాహుమహారాజ్ ఇచ్చిన ఎవరి జనాభా ఎంతో వారి వాటా అంత అనే నినాదంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సతీష్, మురళి, నాగునాయక్, శంకర్, నాగరాజు, కాంతారావు, సైదులు, తుంగం వీరయ్య, అమరయ్య, శంకర్, బద్రి, భీముదు పాల్గొన్నారు.

# స్వచ్ఛదనం పచ్చదనంగా సిరిసిల్ల పట్టణం ఉండాలి...





### -కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
### -సిరిసిల్ల పట్టణంలోని పలు వార్డులు, కొత్త చెరువు, రైతు బజార్ పరిశీలన

సిరిసిల్ల, ఫిబ్రవరి19,(తెలంగాణ పత్రిక)రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణం నిత్యం స్వచ్ఛతగా... పచ్చదనము గా పరిశుభ్రంగా ఉండాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు.సిరిసిల్ల పట్టణంలోని కొత్త చెరువు, పాత బస్టాండ్, సంజీవయ్య నగర్, పద్మ నగర్, వెంకంపేట, కార్గిల్ లేక్, కొత్త బస్టాండ్, రైతు బజార్, బైపాస్ రహదారులు, బతుకమ్మ ఘాట్ ను క్షేత్ర స్థాయిలో బుధవారం తనిఖీ చేశారు.సిరిసిల్ల ప్రధాన రహదారి మధ్యలోని డివైడర్ కు కావాల్సిన మరమ్మత్తులు, మొక్కల పెంపకం చేపట్టాలని సూచించారు.స్పెషల్ డ్రైవ్ చేపట్టి అన్ని ప్రధాన రహదారులు నిత్యం శుభ్రం చేయించాలని, కొత్త చెరువు పరిసరాలు శుభ్రం చేయించాలని, విద్యుత్, నీటి సరఫరా పనులు చేపట్టేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, చెరువు వద్ద ఉన్న దుకాణాలను పరిశీలించాలని, కొత్త చెరువులోకి, ఇక్కడి నుంచి వరద నీరు వెళ్లేందుకు పనుల ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.అదేవిధంగా సంజీవయ్య జంక్షన్ అభివృద్ధికి డీపీఆర్ తయారు చేయాలని, పట్టణంలో ఏర్పాటు చేసిన హోర్డింగ్స్ అడ్వర్టైజ్మెంట్ పన్ను చెల్లించారా లేదా అని పరిశీలించాలని ఆదేశించారు. పన్ను చెల్లించకుండా ఆయా ప్రదేశాల్లో ఏర్పాటు చేసిన వాటిని తొలగించాలని, పట్టణంలోని అన్ని మురుగు కాలువలు శుభ్రం చేయించాలని, కార్గిల్ లేక్ పరిసరాలు శుభ్రం చేయించాలని, లేక్ కు కావాల్సిన మరమ్మత్తులు వెంటనే చేపట్టాలని, అందంగా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు.బతుకమ్మ ఘాట్ వద్ద ఉన్న షటర్లు అద్దెకు ఇచ్చేందుకు వేలం వేయాలని, రైతు బజార్ పరిసరాలు శుభ్రం చేయించాలని, ఆయా రోడ్లలో అనుమతి, లైసెన్స్ లేని దుకాణాలు తొలగించాలని సూచించారు. అన్ని దుకాణాల ట్రేడ్ లైసెన్స్ లు పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. రోడ్ల వెంట, ఆయా ప్రదేశాల్లో నాటిన మొక్కలు సంరక్షించాలని సూచించారు. పండుల పెంపకం దారులతో సమావేశం ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, ఏఈ స్వామి, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# దుద్దెడలో ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

కొండపాక, ఫిబ్రవరి 19, (తెలంగాణ పత్రిక):గజ్వేల్ నియోజకవర్గంలోని కొండపాక మండలం దుద్దెడ గ్రామంలోని హిందు వాహిని, ఆరే సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సంయుక్తంగా, హిందూ సామ్రాట్ శ్రీశ్రీశ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని పురవీధుల గుండా బైక్ ర్యాలీ నిర్వహించి, స్థానిక బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసినటువంటి చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించి, పూలమాలలు వేసి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆరే సంక్షేమ సంఘం సభ్యులు, హిందు వాహిని కార్యకర్తలు, గ్రామంలోని అన్ని పార్టీల నాయకులు, మాజీ సర్పంచి ఆరేపల్లి మహాదేవ్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ గుండెల ఆంజనేయులు, మాజీ ఎంపీటీసీ గరిజాల బాలాజీ, కాంగ్రెస్ పార్టీ తొగుట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మంచాల చిన్న శ్రీనివాస్, కొండపాక మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు నీలం సత్యం ముదిరాజ్. మాజీ వార్డ్ మెంబర్



కాటా రమేష్ బీజేపీ నాయకుడు గజ్వేల్ తుమ్మనపల్లి నాగరాజు, శ్రీకాంత్, ఉణుగూరు సురేష్, ఆర్య సంక్షేమ సంఘం అధ్యక్షుడు కందుల కర్ణాకర్, సభ్యులు వెంకటరమణ, రాజేశ్వరరావు, బాలయ్య, సతీష్, జైపాల్ యువకులు చిక్కుడు భాను, కిమ్మసారం శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతివిద్యుత్ సమస్య పరిష్కారానికి 1912 టోల్ ఫ్రీ నంబర్

### -4/7 వినియోగదారులకు అందుబాటులో..
### -జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.

ఏటూరునాగారం(ములుగు) ఫిబ్రవరి19 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:విద్యుత్ వినియోగదారులకు మరింత మెరుగైన, నాణ్యమైన సేవలు అందించడం లో భాగంగా ఎటువంటి విద్యుత్ సమస్య తలెత్తిన 1912 టోల్ ఫ్రీనంబర్ కు సంప్రదించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.విద్యుత్ సమస్యల పరిష్కారానికి 1912 టోల్ ఫ్రీ నంబర్, 24/7 వినియోగదారులకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తారని వ్యక్తం చేశారు. %a% )విద్యుత్ సరఫరాలో తలెత్తే ఇబ్బందులు అనగా : ట్రాన్స్ఫార్మర్ల ఫెయిల్యూర్లు, ఫ్యూజ్ ఆఫ్ కాల్స్ , లోవోల్టేజ్ , బ్రేక్ డౌన్స్, , ప్రమాదభరితంగా ఉన్న స్తంభాలు , వైర్లు తదితరవి . %a % ) విద్యుత్ బిల్లుల సమస్యలు అనగా : పేరు మార్పు , బిల్లులలో తేడాలు, బిల్లులోపిమైనాహెచ్చుతగ్గులు ఉన్న .%a%). విద్యుత్ మీటర్లలో సమస్యలు, అనగా, ఆగిపోయిన మీటర్లు, పోయిన మీటర్లు. %a%.) విద్యుత్ సర్వీసుల సమస్యలు అనగా, నూతన సర్వీసు మంజూరు మరియు సర్వీస్ క్యాన్సలేషన్. %a%.) అన్ని రకాల విద్యుత్ సేవలో ఉన్నటువంటిసమస్యలు. మొదలగు అన్ని రకాల విద్యుత్ సమస్యల కొరకు టోల్ ఫ్రీ నంబర్ 1912 సంప్రదించి సేవలు పొందగలరని కోరారు . ప్రతి ఒక్క వినియోగదారుడు గుర్తుపెట్టుకునేలా టోల్ ఫ్రీ నంబర్ 1912 ను విస్తృతంగా ప్రచారం చేపడుతున్నామని చెప్పారు. అలాగే రైతులకు అవగాహన కల్పించడం కొరకు ఈ నంబర్ ను ప్రతి ట్రాన్స్ఫార్మర్ల పై ముద్రించామని తెలిపారు. వినియోగదారుల ఫిర్యాదులు సత్వర పరిష్కారం కావడానికి టోల్ ఫ్రీ నంబర్లు ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. వినియోగదారుల అభిప్రాయం కూడా తీసుకోబడుతుందని అన్నారు. 1)ముఖ్యమయిన కార్యాలయాలకి నిరంతర విద్యుత్ సరఫరా కి తగిన చర్యలు తీసుకోవాలని విద్యుత్ అధికారులని నిర్దేశించడం జరిగిందని ఆయన తెలిపారు.మండల్ అధికారుల ఫోన్ నంబర్లు.1)ములుగు :94408149422)మల్లంపల్లి :83339239093)వెంకటాపూర్ :94408148594)గోవిందారావుపేట:9440814857 5)తాడ్వాయి :79016782296)ఏటూరునాగారం:94408148678)కన్నాయిగూ డెం: 7 9 0 1 6 7 8 2 3 2 9 ) వెంగ్ లా పేట్ :944081494110)వాజేడు:944015949011)వ.వెంకటాపూర్: 944081475.

# ఘనంగా శివాజీ జయంతి కార్యక్రమం

ముస్తాబాద్ ఫిబ్రవరి 19 (తెలంగాణ పత్రిక)రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్ దగ్గర చత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా శివాజీ మహారాజ్ జయంతిని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ చత్రపతి శివాజీ మహారాజ్ హైందవ సంస్కృతి సాంప్రదాయ పరిరక్షణ కొరకు వారు చేసినటువంటి పోరాటం, వారు చూపినటువంటి తెగువ నేటి యువత ఆదర్శంగా తీసుకొని బాధ్యతాయుతంగా మెలగాలని, ప్రతి ఒక్కరు సైనికుడివలే దేశం కొరకు రక్షణ కవచంలా ఉండాలని మన సాంస్కృతి సాంప్రదాయాలను కాపాడేటువంటి బాధ్యత నేటి యువతపై ఉందనన్నారు. ఈ కార్యక్రమంలో ఛత్రపతి శివాజీ యూత్ సభ్యులు ఎదునూరి గోపి, మద్దికుంట రమేష్, బీజేపీ మండల అధ్యక్షుడు మెరుగు అంజా గౌడ్, బీజేపీ పట్టణ అధ్యక్షుడు మెంగని మహేందర్, కేటీఆర్ సేన అధ్యక్షుడు మెంగని మనోహర్, బిఆర్ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు శీలం స్వామి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు



గజ్జల రాజు, నాయకులు కోల కృష్ణ, రమేష్ రెడ్డి, వరి వెంకటేష్, కిట్టు యాదవ్, రాకేష్, సాయి, పెంజర్ల కళ్యాణ్, సుద్దాల స్వామి, ఒరగంటి సత్యం, భిక్షపతి, శివ, శ్రీనివాస్, రాంచంద్రం, ప్రశాంత్, చింటూ, శివ, శ్రీను, బన్నీ, సాయి, తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత లక్ష్యంతో విద్యను అభ్యసించాలి






**-కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**
**-విద్యాలయాలు, అంగన్వాడి కేంద్రాల ఆకస్మిక తనిఖీ**

వేములవాడ, ఫిబ్రవరి19,(తెలంగాణ పత్రిక)విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో విద్యను అభ్యసించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పిలుపు నిచ్చారు. వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజుపల్లిలోని సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాలయాన్ని కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కిచెన్, స్టోర్ రూమ్, డార్మెట్రీ, తరగతి గదులు, మెనూ చార్ట్ పరిశీలించి, ఆహార పదార్థాలను సిద్ధం చేస్తుండగా, నాణ్యతను పరిశీలించారు. సిలబస్ ఎక్కడి వరకు పూర్తయింది అనే వివరాలను ఆరా తీశారు. విద్యార్థులు స్పష్టమైన లక్ష్యంతో విద్యను అభ్యసించాలని సూచించారు. అనంతరం శాత్రాజుపల్లిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాల, అంగన్వాడీలో మధ్యాహ్న భోజనంపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి అనువైన స్థలాన్ని గుర్తించాలని రెవెన్యూ, మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అనుమతి పత్రాలతో ఇసుక తరలించాలి ప్రభుత్వ ఇసుక రీచ్ ల నుంచి అన్ని పత్రాలను వెంట పెట్టుకొని ఇసుకను తరలించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు. వేములవాడ లో ఇసుక తరలిస్తున్న ఓ ట్రాక్టర్ ను ఆపి వే బిల్లు, డ్రైవింగ్ లైసెన్స్ ఇతర పత్రాలను తనిఖీ చేశారు. అక్రమంగా ఇసుక తరలించే వాహనాలు సీజ్ చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ఇసుక తరలించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మహేష్ కుమార్, వేములవాడ మున్సిపల్ కమిషనర్ అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇసుకను అక్రమంగా తరలిస్తే చర్యలు తప్పవు:జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఐపిఎస్





**-అక్రమ ఇసుక రవాణా మరియు మైనింగ్‌ను నిరోధించడానికి ప్రతి మండల స్థాయిలో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ టీం**

రాయికల్ ఫిబ్రవరి 19 తెలంగాణ పత్రికజగిత్యాల జిల్లా పరిధిలోని అక్రమ ఇసుక రవాణా ను నియత్రించేందుకు పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతోందని జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఐపిఎస్ తెలిపారు. ఇందులో భాగంగా ధర్మపురి మండలంలోని దమ్మన్నపేట మరియు అరెపెల్లి గ్రామాల్లోని గోదావరి నది ఇసుక రీచ్ వాగు లను జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఐఏఎస్ తో కలిసి పరిశీలించారు. అక్రమ ఇసుకను రవాణా చేసే లారీలు మరియు ట్రాక్టర్లను తనిఖీ చేయడానికి అనేక ప్రదేశాలలో చెక్‌పోస్టులు ఏర్పాటు చేయడం జరుగుతుందని,అక్రమ ఇసుక రవాణా మరియు మైనింగ్‌ను నిరోధించడానికి ప్రతి మండల స్థాయిలో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ టీంలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఇసుక అక్రమ రవాణాకు సంబంధించి ఎలాంటి సమాచారం ఉన్నా వెంటనే సంబంధిత పోలీసు అధికారులకు సమాచారం అందించాలని కోరారు. ఇసుక అక్రమ రవాణా కు పాల్పడే వారి పై కేసులు నమోదు చేయడం తో పాటుగా వాహనాల ను సీజ్ చేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా గోదావరి నది తీరంలో అక్రమ ఇసుక రవాణా చేస్తున్న 4 ట్రాక్టర్లు ఇసుక లోడు తో ఉన్న వాహనాలను స్వయంగా పట్టుకున్నారు.

# పలు గ్రామాలలో ఫర్టిలైజర్ దుకాణాల తనిఖీ





**-కొత్తపల్లిలో డిజిటల్ పంట సర్వే పరిశీలన**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 19 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లోని పలు గ్రామాలలో జిల్లా అగ్రికల్చర్ అధికారి అఫ్జల్ బేగం మండల వ్యవసాయ అధికారుల సమక్షంలో ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేశారు ఇందులో భాగంగా ఫర్టిలైజర్ దుకాణదారులకు జిల్లా అగ్రికల్చర్ అధికారి పలు సూచనలు చేశారు ప్రతి దుకాణదారులు బ్లాక్ బోర్డ్ ఏర్పాటు చేసి స్టాక్ పర్టికలర్స్ నమోదు చేయడంతో పాటు స్టాక్ రికార్డు మైంటైన్ చేయాలని ఏరువుల కొరత లేకుండా సకాలంలో రైతులకు అందుబాటులో ఎరువులు ఉండేలా ఏర్పాటు చేసుకోవాలని కొత్తపల్లిలో జరుగుతున్న డిజిటల్ పంట సర్వేను పరిశీలించి త్వరగా పంట సర్వేను పూర్తి చేయాలని వ్యవసాయ విస్తీర్ణ అధికారికి సూచించారు

# కాలనీవాసుల సహకారంతో "నిఘా నేత్రాలు" ఏర్పాటు....

**- ప్రజల రక్షణకు "నిఘా నేత్రాలు" ఎల్లవేళలా పని చేస్తాయి..**
**- ప్రారంభించిన దుబ్బాక ఎస్ఐ గంగరాజు.**



దుబ్బాక ప్రతినిధి, ఫిబ్రవరి19(తెలంగాణ పత్రిక):దుబ్బాక పట్టణంలో బాలాజీ నగర్ కాలనీలో కాలనీవాసుల సహకారంతో 25 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. బుదవారం దుబ్బాక ఎస్ఐ గంగరాజు ప్రారంభించి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీలో అందరి సాకారంతో కలిసి కెమెరాలను ఏర్పాటు చేసిన కాలనీవాసులను ఎస్ఐ అభినందించారు.నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకమైనదని ఈ కాలనీని ఆదర్శంగా తీసుకొని దుబ్బాక పట్టణ, మండల పరిధిలో ఉన్న గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడానికి ముందుకు రావాలని సూచించారు.కెమెరాలు ప్రజలకు ఎల్లవేళలా సెన్సాఫ్ సెక్యూరిటీ భద్రతాభావాన్ని కలిగిస్తాయని ఎవరైనా కొత్త వ్యక్తులు, అనుమానాస్పదంగా తిరిగితే వెంటనే గుర్తుపట్టవచ్చని, నేరాల నియంత్రణలో, కీలక పాత్ర వహిస్తాయని తెలిపారు.సీసీ కెమెరాలతో ఎన్నో కేసులు చేదించడం జరుగుతుందన్నారు. పట్టణంలో ఉన్న షాపుల యజమానులు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పట్టణ ప్రజలు, వ్యాపారస్తులు, యువకులు, ప్రజా ప్రతినిధులు, సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది రాంజీ నాయక్, బిక్షపతి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు



హుజురాబాద్ ఫిబ్రవరి 19 (తెలంగాణ పత్రిక)ఇల్లందకుంట మండల కేంద్రంలో చత్రపతి శివాజీ 395వ జయంతి వేడుకను మండల అధ్యక్షుడు ఇరువాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షుడు ఇంగిలే రామారావు హాజరయ్యారు. మండల కేంద్రంలోని ప్రధాన కూడలి వద్ద చత్రపతి చిత్రపటానికి పాలాభిషేకం పూలమాల వేసి కేక్ కట్ చేసి స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ మహారాజ్ ఒక గొప్ప యోధుడని, భారతదేశంలో మరాఠా సామ్రాజ్య స్థాపనకు ఛత్రపతి శివాజీ తన పాలన అంతటా, మొఘల్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా అనేక యుద్ధాలు చేశాడు, వాటిలో సింహగడ్ యుద్ధం మరియు అతని రాజ్య రక్షణ ఉన్నాయి. శివాజీ మహారాజ్ ఏప్రిల్ 3, 1680న అనారోగ్యం కారణంగా మరణించాడు, కానీ అతని వారసత్వం అతని వారసుల ద్వారా కొనసాగింది మరియు విదేశీ శక్తులకు వ్యతిరేకంగా మరాఠాల ప్రతిఘటనను ప్రేరేపించి. అతను ఒక నాయకుడిగా, న్యాయమైన పాలకుడిగా మరియు ధైర్యం మరియు స్వాతంత్ర్యానికి చిహ్నంగా గుర్తుంచుకుంటామని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చత్రపతి శివాజీ జయంతి వర్ధంతి వేడుకలను ఆయా ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇంగిలే ప్రభాకర్, గైకోటి రాజు, తిప్పారపు వీరన్న, కరటపల్లి రాజు, ఎర్రబాటి రమేష్, మాజీ ఉపసర్పంచ్ రవికుమార్, శ్రీనివాస్, బాబురావు, రమేష్ తో పాటు ఆరెకుల బాంధవులు పాల్గొన్నారు.

# ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

**- విగ్రహ ప్రతిష్టాపనకు భూమి పూజ**
**-శివాజీ సేనా అధ్యక్షులు చిగురు వెంకన్న ముదిరాజ్**
**-విగ్రహ దాత చిగురు ఆదిమలన్ బాబా**





ముస్తాబాద్ ఫిబ్రవరి 19 (తెలంగాణ పత్రిక)రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల్ కొండాపూర్ గ్రామం లో డా. చిగురు ఆదిమలన్ బాబా విగ్రహ దాతగా ముందుకు వచ్చి స్థాపించిన ఛత్రపతి శివాజీ సేనా నూతన కమిటీ ఆధ్వర్యంలో, గ్రామ ప్రజల సనాతన హిందూ బంధువులందరి సమక్షంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా శివాజీ విగ్రహ ప్రతిష్టాపనకు భూమి భూమి పూజ నిర్వహించారు.ప్రకారంగానే ఛత్రపతి శివాజీ సేనా నిరంతరం ధర్మ రక్షణనే ద్యేయంగా పనిచేస్తుంది అని తెలిపారు ఈ కార్యక్రమంలో ఛత్రపతి శివాజీ సేనా ఉపాధ్యక్షులు గుడికందుల మహేందర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి పెద్దూరి శ్రవణ్ గౌడ్, కోశాధికారి సర్దానీ నందం, ఆర్గనైజర్ సుతారి భగత్, కో-ఆర్గనైజర్ గంధం అజయ్, గౌరవ సలహా దారులు నిమ్మ శ్రీనివాస్ రెడ్డి గారు అదేవిధంగా నిమ్మ రాజీ రెడ్డి, గణాధి నందం, నారోజూ రాజు,దాసోజీ రాజు,జై పాల్ రెడ్డి, కృష్ణా గౌడ్,నారోజు చారి, వట్టిమల్ల రాజేశం, మాదాస్ భూమయ్య, ఐనేని బాల్ రెడ్డి,కనిమేని శ్రీనివాస్ రెడ్డి,నిమ్మ మాధవ రెడ్డి, నిమ్మ దేవి రెడ్డి , గంత రాజు , సర్ధాని రమేష్, క్యారం మనోహర్, గుడికంధుల భాస్కర్ రెడ్డి, సర్ధని నవీన్,న్యాలం అజయ్ గౌడ్, వన్మ భరత్,వెంకటి సంజీవ్ మరియు గ్రామ ప్రజలు మంద బాల్ రెడ్డి,గుడికందుల పాపిరెడ్డి,బొంత నారాయణ, గంత రాజు, మర్వాడి గంగరాజు, వంగ మోహన్ రెడ్డి,సర్దని కిషన్, సర్ధని బాలరాజు, నరేష్ గౌడ్ ,ముడపల్లి రాజు, శనిగారం కిషన్,పెండ్యాల నారాయణ రెడ్డి, ఎక్కల దేవి సాయి, ఎక్కలదేవి మహేష్ బండి ఆదర్శ్ తదితరులు పాల్గొన్నారు.

# మెనుఫెస్టో హామీల అమలులో విఫలం..

**-ఆరు గ్యారంటీలను వెంటనే ప్రజలకు అందివ్వాలి బిఆర్ఎస్ నాయకులు కంచర్ల రవి గౌడ్ డిమాండ్**




సిరిసిల్ల, ఫిబ్రవరి 19,(తెలంగాణ పత్రిక) రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలోని తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో రవి గౌడ్ మాట్లాడుతూ ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని భారత రాష్ట్ర సమితి నాయకులు కంచర్ల రవి గౌడ్ డిమాండ్ చేయడం జరిగింది. అయ్యా ముఖ్యమంత్రి ఎన్నికల ముందు 420 హామీలు చెప్పి గద్దెనెక్కి రాష్ట్రంలో ప్రతి ఒక్కరిని ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఎలక్షన్లో హామీ ఇచ్చిన విధంగా వృద్ధులకు 4000 పెన్షన్ మరియు మహిళలకు 2500 పెన్షన్ 500 రూపాయలు వరికి బోనస్ యువతులకు స్కూటీలు రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయలేదు అని రైతు భరోసా ఎక్కడ పోయాయి అని ఏడాది గడుస్తున్న వాటి ఉసే ఎత్తడం లేదని . విద్యార్థుల సమస్యలు పట్టించుకున్న పాపాన పోలేదని ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ల విడుదల చేయకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందుల గురవుతున్నారని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం దిగజారుడు రాజకీయం చేస్తుందని . గురుకులాలను పట్టించుకున్న నాథుడు కరువయ్యారు అని ఆయన మండి పడ్డారు. వీటన్నిటిని ప్రధాన ప్రతిపక్షమైన బి ఆర్ఎస్ ఎప్పటికప్పుడు నిలదీస్తు ఉంటే అక్రమ కేసులు బనాయించి ఇబ్బందులకు గురి చేస్తున్నారని అని. అవన్నీ ఆలోచనలు మానుకొని ప్రజా సమస్యల పైన దృష్టి పెట్టాలని ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి అని డిమాండ్ చేయడం జరిగింది

# దామెర బాబురావును గెలిపించండి...





నర్సంపేట ఫిబ్రవరి 19 (తెలంగాణ పత్రిక) నల్గొండ, ఖమ్మం, వరంగల్ నియోజకవర్గ ధర్మ టీచర్స్ యూనిటీ (డిటియు)తరపున టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తునున దామెర బాబురావును గెలించాలని ఆయన కోరారు,. బుధవారం,. వరంగల్ జిల్లా..నర్సంపేట మండల కేంద్రము లో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దామెర బాబురావు మాట్లాడుతూ ఇప్పటివరకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతిసారి అగ్రకుల ఆధిపత్య యూనియన్లకు సంబంధించిన పార్టీలకు సంబంధించిన అభ్యర్థులే నిలబడి శాసనమండలికి వెళుతూ ప్రభుత్వ విద్యారంగా వ్యవస్థను గాని, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి గాని ఏ మాత్రం పాటుపడకుండా వారి వ్యక్తిగత స్వలాభం కోసం, వారి వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించుకోవడానికి మాత్రమే వారు శాసనమండలికి వెళుతున్నారని తెలిపారు. మొట్టమొదటిసారిగా ధర్మ టీచర్స్ యూనిటీ ఒక అణగారిన వర్గాల అభ్యర్థిగా తనను ఎమ్మెల్సీ బరిలో నిలపడం జరిగిందని అన్నారు. ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి శాసనమండలికి పంపించాల్సిందిగా ఆయన ఉపాధ్యాయ లోకాన్ని అభ్యర్థించారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి మరియు ప్రభుత్వ విద్యారంగాన్ని రక్షించడానికి 100 శాతం కృషి చేస్తానని మీ అందరికీ మాటిస్తున్నాను అన్నారు. ఈ మీడియా సమావేశంలో డిటియు ప్రతినిధి రాజు సార్, నాయకులు మురళి కృష్ణ, సంగాల శివకృష్ణ సిన్నాపురం యశ్వంత్, బరిగెల ఐలయ్య, బొట్ల పవన్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా బి జె పి అధ్యక్షురాలు శ్రీలత రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన వెంకట శివ బృందం



మఠంపల్లి: ఫిబ్రవరి 19,(తెలంగాణ పత్రిక )సూర్యాపేట జిల్లా భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షురాలు గా నేరేడుచర్ల పట్టణానికి చెందిన పార్టీ సీనియర్ నాయకురాలు చల్ల శ్రీలత రెడ్డి ఎన్నిక కావడంతో బుధవారం మఠంపల్లి మండల బిజెపి మండల అధ్యక్షులు బొమ్మన బోయిన శివ ఆధ్వర్యంలో బి జె పి సీనియర్ నాయకులు , సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి ని కలసి శుభాకాంక్షలు తెలియజేసి శాలువతోసత్కరించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో పార్టీ బలోపేతం కోసం ఐక్యమత్యంగా కృషి చేయాలని త్వరలో తాను మండలాల పర్యటనలు చేపట్టనున్నట్లు తెలిపారు.

# వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలి

### -జిల్లా కలెక్టర్ హనుమంత రావు

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 19రానున్న వేసవి సీజన్ ను దృష్టిలో పెట్టుకుని తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తుగానే ప్రణాళికాబద్ధమైన చర్యలు చేపట్టాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు సూచించారు.బుధవారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా లో మంచి నీటి సరఫరా పై మిషన్ భగీరథ ఎస్ఈ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.మంచి నీటి సరఫరా పరిస్థితిపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు.జిల్లా కలెక్టర్ మాట్లడుతూ జిల్లా వ్యాప్తంగా ఏ ఒక్క నివాస ప్రాంతంలోనూ తాగునీటి సరఫరాకు అంతరాయం తలెత్తకుండా అంకితభావంతో పని చేయాలని, నీటి సరఫరా వ్యవస్థను నిరంతరం పర్యవేక్షించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.గత ఏడాది జిల్లాలో ఎక్కడ కూడా నీటి సమస్య తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించారని. ఈ ఏడాది కూడా వేసవి సీజన్ ముగిసేంత వరకు అదే స్ఫూర్తితో పని చేయాలని దిశానిర్దేశం చేశారు. త్రాగు నీటి సరఫరా నిమిత్తం మిషన్ భగీధర ద్వారా అందుబాటులో ఉన్న నీటిని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలన్నారు.ఏదైనా నివాస ప్రాంతంలో నీటి ఎద్దడి ఏర్పడే అవకాశాలు ఉన్నట్లు గమనించిన వెంటనే, ముందస్తుగానే ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలన్నారు. అన్ని గ్రామాలలో ఉన్న చేతి పంపులు,సింగల్ ఫేస్ మోటర్లు, త్రీఫేస్ మోటర్లు, ఓపెన్ వెల్స్ అన్నీ కూడా పనిచేయునట్లు చూసుకోవలసిన బాధ్యత పంచాయతీ సెక్రటరీలకు ఎంపీలకు ఉన్నదని చెప్పడం జరిగినది.గ్రామాలలో దాహార్తి సమస్య ఏర్పడకుండా సత్వరమే పనులు జరిపించాలన్నారు.తాగునీటి సరఫరాను మెరుగుపర్చేందుకు



చేపడుతున్న పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయించాలన్నారు.ఎక్కడైనా నీటి సమస్య ఏర్పడితే గ్రామ పంచాయతీలకు చెందిన ట్యాంకర్ల ద్వారా నీటిని అందించేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు.అవసరం అయితే పక్క గ్రామపంచాయతీ కి చెందిన ట్యాంకర్ ను కూడా వినియోగించుకోవాలని సూచించారు.నీటి సరఫరాను నిరంతరం పర్యవేక్షించేలా గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలన్నారు . మండల ప్రత్యేక అధికారులు వారం వారం క్రమం తప్పకుండా మండలాల్లో పర్యటిస్తూ పర్యవేక్షణ జరిపేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ నేపథ్యంలో అన్ని మండలాల్లో ఎంపిడిఓలు, ఎంపిఓలతో కూడిన క్లస్టర్ బృందాలు నిరంతరం నీటి సరఫరాను పర్యవేక్షణ చేయాలన్నారు.నీటి ఎద్దడి నెలకొనేందుకు అవకాశం ఉన్న ప్రాంతాలలో ప్రత్యామ్నాయ వనరుల ద్వారా నీటిని సరఫరా చేసేలా ప్రణాళికలు రూపొందిచ లన్నారు.వేసవి సీజన్లో ఎక్కడైనా ఇబ్బందులు తలెత్తితే,తక్షణమే స్పందించి చర్యలు చేపట్టేవిధంగా అధికారులను, క్షేత్ర స్థాయిలో సిబ్బందిని అప్రమత్తంగా



ఉండాలన్నారు అన్నారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్ మాట్లాడుతూ మండలాల వారిగా ఎం.పి.డి. ఓ, ఎం. పి. ఓ,మున్సిపల్ కమిషనర్లు,ఏఈ లను గ్రామాలలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని సమీక్షించారు.ప్రజలకు అందుబాటులో ఉంటూ ఏమైనా సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కరించాలని సూచించారు.ఎక్కడ కూడా నీటి సమస్య రాకుండా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని,ఫిబ్రవరి1 న యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకున్నామని,దానికి అనుగుణంగా పనిచేయాలని, గత ఏడాది వేసవి కాలంలో ఏ సమస్య లేకుండా చర్యలు తీసుకున్నామో దానికంటే ఎక్కువ రీతిలో క్షేత్రస్థాయిలో పనిచేయాలన్నారు.అవసరమైన చోట కొన్ని బోర్లు వేయాలని సూచించారు.ఈ కార్యక్రమం చీఫ్ ఇంజనీర్ లలిత, జడ్పీ సీఈఓ శోభారాణి,మిషన్ భగీరథ ఎస్ఈ కృష్ణయ్య,ఈ ఈ కరుణాకరన్ ఈ ఈ లక్ష్మీనారాయణ,డీపీవో సునంద,డిఇలు,డి ఎల్ పి ఓ లు,మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడిఓలు,యం పి ఓ లు, ఏఈలు తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఛత్రపతి శివాజీ మహారాజ్ సన్మాన కార్యక్రమం



తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 19 రా యికోడ్ మండల సింగీతం గ్రామం గ్రామం శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ గారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం సందర్భంగా నాకు సన్మానించిన మనోజ్ స్వామి గారికి సింగితమ్ శివాజీ యూత్ సభ్యులకు మరియు గ్రామ పెద్దలందరికి ధన్యవాదాలు పెద్దలకు యూత్ సంఘాలకు ధన్యవాదలు తెలుపుతున్నాను జై భవాని వీర శివాజీ

## గోగుల జయశ్రీ చిత్రపటానికి నివాళులర్పించిన



### -గరికపాటి మోహన్ రావు

నర్సంపేట ఫిబ్రవరి 19 (తెలంగాణ పత్రిక) రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ రెడ్డి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మాతృమూర్తి గారైన గోగుల జయశ్రీ ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకొని నర్సంపేటలోని వారి స్వగృహానికి వెళ్లి జయశ్రీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన లిమాజీ రాజ్యసభ సభ్యులు గరికపాటి మోహన్ రావు వారి వెంట బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపెల్లి నరసింహరములు, జిల్లా నాయకులు అజ్మీర శ్రీనివాస్, ఆబోతు రాజు యాదవ్, బాదం రంజిత్, యువ మోర్చ నాయకులు కొంకిస విఘ్నేష్ గౌడ్, సన్నిహితులు నియోజకవర్గ నాయకులు తదితరులు రావడం జరిగింది.

## ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు

కథలాపూర్ తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 19జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం పోతారం గ్రామం లో బుధవారం రోజు చత్రపతి శివాజీ, 395 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మొదట చత్రపతి శివాజీ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు అర్పించారు . నాయకులు,గ్రామ ప్రజలు,హాజరయ్యారు. గ్రామ నాయకులు మాట్లాడుతూ,భారతదేశ రక్షకుడు వీర శివాజీ పరమత సహనం కలిగిన దేశ వ్యతిరేకులకు సింహస్వప్నం లాంటి వాడని చెప్పుకొచ్చారు . మీ రక్తాన్ని ధార పోయండి మీకు దేశ ద్రోహుల నుంచి విముక్తి కలిగిస్తానని శివాజీ అన్నాడని తెలిపారు.

# పేదరికాన్ని కాదు పేదల్ని నిర్మూలించే బడ్జెట్

### -అర్.ఎస్.ఎస్ డైరెక్షన్‌లో అంబానీ, అదానీ తయారు చేసిన బడ్జెట్.
### -ఈ బడ్జెట్ కార్పొరేట్లకుఅనుకూలం..కష్టజీవులకువ్యతిరేక ంలి
### సిపియం జిల్లానాయకుడు ఈసంపెల్లి బాబు

నర్సంపేట ఫిబ్రవరి 19 (తెలంగాణ పత్రిక) పేదరికాన్ని కాదు..పేదల్ని నిర్మూలించే బడ్జెట్అర్.ఎస్.ఎస్ డైరెక్షన్‌లో అంబానీ, అదానీ తయారు చేసిన బడ్జెట్ఈ బడ్జెట్ కార్పొరేట్లకు అనుకూలం.. కష్టజీవులకు వ్యతిరేకం అని సిపియం జిల్లా నాయకుడు ఈసంపెల్లి బాబు విమర్శించారు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్కు నిరసనగా ఈరోజు గిర్ని బావి సెంటర్లో నిర్వహించిన నిరసన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడినారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ అంబానీ, అదానీ, కార్పొరేట్ల కోసమే అన్నట్టుగా ఉంది అని అన్నారు. మన బడ్జెట్ గత బడ్జెట్‌తో పోలిస్తే..గతంలో 48 లక్షల కోట్ల రూపాయల బడ్జెట్ పెట్టారు. ఏడు లక్షల కోట్ల రూపాయలకు సవరించారు. ఇప్పుడు 50 లక్షల కోట్ల రూపాయలంటే..గతంతో పోల్చుకుంటే..మన బడ్జెట్ సైజు ఐదు శాతం పెరిగింది. ప్రతి పద్దుకూ ఐదు శాతం కేటాయింపులు పెరిగితే..పోయిన సారి కేటాయింపులతో సమానంగా ఉంటుంది. ఉత్పత్తి వర్గాలైన గ్రామీణ ప్రాంతాల్లోని రైతులు, వ్యవసాయ కార్మికులు, పట్టణ ప్రాంతాల్లోని అసంఘటిత కార్మికులు, కార్మికులు, సామాజికంగా దళితులు, గిరిజనులు, మైనార్టీలు, ఓబీసీలు, మహిళలు ఎలా ఉందనేది చూడాలి. వారిని అడ్రెస్ చేయకుండా ఎన్ని కేటాయింపులు చేసినా నిరుపయోగం. ఎంత గొప్ప పదాలు ఉపయోగించినా ప్రయోజనం లేదు అని అన్నారు. ఉపాధి హామీకి గత బడ్జెట్లో రూ.86 వేల కోట్లు ఇచ్చారు. సవరించిన దాంట్లో 86 వేల కోట్లే..ఇప్పుడు కూడా 86 వేల కోట్ల రూపాయలే. ఐదు శాతం పెంచాలంటే సుమారు రూ.90 వేల కోట్లు ఇవ్వాలి. ఉపాధి హామీ చట్టానికి కనీసం రూ.2.5 లక్షల కోట్లు కేటాయిస్తే గ్రామీణ ప్రాంతాల నుంచి వలసలు తగ్గుతాయి. కొనుగోలు శక్తి పెరుగుతుంది. బీజేపీ నాయకత్వంలో ఉన్న స్టాండింగ్ కమిటీ ఉపాధి హామీ పని దినాలను పెంచాలనీ, కేటాయింపులు పెంచాలనీ, రోజువారీ వేతనాన్ని పెంచాలని చెప్పింది. ఉపాధి హామీకి




పెంచకుండా మీరు ఎలా అభివృద్ధిని చేయగలరు? ఎట్ట వికాస్ భారత దేశాన్ని తీర్చిదిద్దుతారు? ఎట్ట వలసలను నివారించగలుగుతారు? ఉపాధి హామీ అంటే ఏమిటి? మోడీకి ఉపాధి అంటే అంబానీ, అదానీ, కార్పొరేట్లకు ఉపాధి కల్పించడం. పేదరికాన్ని నిర్మూలిస్తామన్నారు. దాన్ని నిర్మూలించాలంటే ఏంచేయాలి? ఆహారభద్రతకు ఎక్కువ నిధులు కేటాయించాలి. 24 కోట్ల రేషన్ కార్డుల్లో 84 కోట్ల మంది ఆహార భద్రత మీద ఆధారపడి జీవిస్తున్నారు. గతంలో రూ.2.70 లక్షల కోట్లు ఇచ్చారు. మోడీ ప్రభుత్వం క్రమంగా తగ్గిస్తూ..తగ్గిస్తూ..పోయినేడాది రూ.2.03 లక్షల కోట్లకు కుదించింది. సవరించిన అంచనాల్లో రూ.1.97 లక్షల కోట్లకు కుదించారు. ఇక అంతకంటే ఎక్కువ కేటాయించలేమని మోడీ సర్కార్ చెప్పేసింది అనివిమర్శించారు. ఇప్పుడు రూ.2.04 లక్షల కోట్లు ఇచ్చేస్తున్నాం అని ప్రకటించింది. ఇంకా పేదరికం లేని భారతాన్ని ఎలా సృష్టిస్తారు?అని ఆయన ప్రశ్నించారు.అందుకే ఈ బడ్జెట్ పేదిరికాన్ని కాదు..పేదల్ని నిర్మూలించే బడ్జెట్. భారతదేశంలో 65 శాతం ప్రజలు గ్రామీణ ప్రాంతంలో ఉన్నారు. పోయిన సంవత్సరం రూ.2.60 లక్షల కోట్లు కేటాయించింది. ఖర్చుపెట్టింది 1.90 లక్షల కోట్ల రూపాయలే. అంటే, రూ.75 వేల కోట్లను గ్రామాల అభివృద్ధికి ఇక ఖర్చు పెట్టలేమని పార్లమెంట్ సాక్షిగా మోడీ సర్కారు తెగించి చెప్పింది. ఏమనాలి ఈ ప్రభుత్వాన్ని మనం? దీన్ని గ్రామీణ ప్రభుత్వం అని ఎలా అంటాం? పజ్రల ప్రభుత్వం అనాలా? ఇది అంబానీ, అదానీ ప్రభుత్వం కాకపోతే ఇంకేమవుతుంది?మల్టీనేషనల్ కంపెనీల ప్రభుత్వం కాకపోతే ఏమవుతుంది? గ్ణ్రమీణాభివృద్ధికి రూ.75 వేల కోట్లు తగ్గించడమేంటి? మానవుల వ్యాధులకు ప్రధాన కారణం తాగే నీళు ్ల శుభ్రంగా లేకపోవడం, సరైన ఆహారం అందకపోవడమే కారణమని ఐక్యరాజ్యసమితి ఘోషిస్తున్నది. పోయిన సంవత్సరం జల జీవన్(రక్షిత తాగునీటి జలాల కోసం)కు రూ.70 వేల కోట్లు కేటాయించి...దాన్ని రూ.22 వేల కోట్లకు సవరించారు. 70 శాతం నిధులనే జలజీవన్ కు వాడారు. ఈ ప్రభుత్వాన్ని ఏమనాలి? మీకు మినరల్ వాటర్, ప్యూరిఫైడ్ వాటర్ వాటర్ వస్తాయని చెబుతున్నారు. కిన్లీ, బిస్లరీ, టాటా, పెప్సీ, కోకకోలా, గ్రామీణ ప్రాంతాల్లో ఇంకా ఎన్నో కంపెనీలు వచ్చాయి కాబట్టి శుభ్రమైన వాటర్‌ను మీరు కొనుక్కుని తాగండి..మేం డబ్బులను ఇవ్వబోం అని తేల్చి చెప్పింది. ఇప్పుడు గొప్పగా రూ.65 వేల కోట్లు కేటాయిస్తున్నట్టు గొప్పగా చెప్పింది. పోయినసారే ఖర్చుపెట్టలే..ఈసారి ఏం ఖర్చుపెడుతుంది? ఇంకా విచిత్రకరమైన, ఆందోళనకరమైన అంశాలేంటి అంటే..రైతులకు అత్యంత ముఖ్యమైనది యూరియా. పోయిన బడ్జెట్‌లో యూరియాకు రూ.1.19 లక్షల కోట్లు కేటాయించి రూ.1.18 లక్షల కోట్లను ఖర్చు చేసింది. ఇప్పుడు 1.18 లక్షల కోట్ల రూపాయలనే ప్రకటించింది. వ్యవసాయానికి సరిగ్గా నిధులు ప్రకటిస్తే రైతు బతుకుతాడు. ఈ ప్రభుత్వానికి అది ఇష్టం లేదు. రైతులు బతికితే కంపెనీలు వ్యవసాయంలోకి రావు. జీడీపీలో రూ.70 లక్షల కోట్ల రూపాయల విలువైన వ్యవసాయ రంగంపై అంబానీ, అదానీ లాంటి మల్టీనేషనల్ కంపెనీల దృష్టి పడింది. అందుకే ఫర్టిలైజర్లకు ఇచ్చే నిధులను పెంచలేదు. రైతులు దివాళా తీస్తే కార్పొరేట్లు వ్యవసాయాన్ని కబ్జా చేయడం సులువవుతందనే ఈ నిర్ణయం తీసుకున్నట్టు కనిపిస్తున్నది. అందుకే వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాలకు తగ్గించిందనే విషయం తేటతెల్లం అవున్నది.

# సుద్దులంలో శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ప్రారంభించిన

### -రాష్ట్ర వ్యవసాయ సలహాదారు పోచారం.

నిజామాబాద్ జిల్లా కోటగిరి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 19.కోటగిరి మండలంలోని సుద్దులం గ్రామంలో శివాజీ మహారాజ్ విగ్రహాన్ని రాష్ట్ర వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరించారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ... పవిత్ర దినముగా భావించిన మహానుభావుడు చత్రపతి శివాజీ మహారాజ్ జన్మనిచ్చిన రోజు ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించడం చాలా సంతోషకరమన్నారు. దేశంలో పోరాట యోధుడిగా తండ్రి బాటలో పోరాటం చేసినగొప్ప వ్యక్తి అని అన్నారు. దేశంలోని మంచి పరిపాలన చేసిన వ్యక్తిగా ఆయన గుర్తింపు పొందినాడు అని కొనియాడారు.శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా ఆయన ఆశయాలను ఆయన చేసిన త్యాగాలను పాటించాలన్నారు గ్రామాలలో శివాజీ మహారాజ్ ప్రభావం ఉండే విధంగా యువకులు ఆయన అడుగుజాడలో నడవాలని సూచించారు. లౌకిక పాలకుడుగా ఉంటూ శివాజీ మసీదులను దేవాలయాలను నిర్మించిన్న మహా గొప్ప మహానుభావుడు అని అన్నారు.మంచి లక్షణాలు ఉన్న వ్యక్తిగా చత్రపతి శివాజీ మహారాజ్ చరిత్రలో నిలిచాడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విగ్రహ దాత పోచారం సురేందర్ రెడ్డి మాజీ జెడ్పిటిసి శంకర్ పటేల్ మాజీ సహకార సంఘ



అధ్యక్షులు దత్తు పటేల్ మాజీ ఎంపీటీసీ తోట బాబన్న మాజీ సర్పంచ్ గోపు సాయిలు హంగ్గార్గ ఫారం మాజీ సర్పంచ్ విజాజ్ ఖాన్ శివాజీ మహారాజ్ కమిటీ నిర్వాహకులు గోవింద్ సుధాకర్ సోపాన్ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# వసతి గృహాలను సందర్శించిన కలెక్టర్...



### -సమస్యలు తమ దృష్టికి తీసుకురావాలని అధికారులను ఆదేశించిన కలెక్టర్.

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 19 (తెలంగాణ పత్రిక):

గురుకుల విద్యాలయాలు మరియు సంక్షేమ వసతి గృహాల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ నారాయణరావుపేట మండలంలోని గుర్రాలగొంది గ్రామంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర విద్యాలయాన్ని సందర్శించి గురుకులంలోని డార్మెటరీ, స్టోర్ రూమ్, కిచెన్ హాల్ లను పరిశీలించారు. విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాల గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా త్రాగునీరుకు ఆర్వో ప్లాంట్ కావాలని ఉపాధ్యాయులు అడిగారు.అనంతరం సిద్ధిపేట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ



కళాశాలకు ఎదురుగా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న సమీకృత వసతి గృహాల సముదాయ భవనం పరిశీలించి ఈ హాస్టల్లో 235 మంది ఎస్సీ, ఎస్టీ మరియు బిసి విద్యార్థులకు కల్పిస్తున్న ఆవాస మరియు భోజన సౌకర్యాలను పరిశీలించారు. కిచెన్ రూమ్ లో పరిశుభ్రతను, స్టోర్ రూమ్ లో వంట సామాగ్రిని పరిశీలించారు. మెనూ ప్రకారం ఆహారం అందించాలని, హాస్టల్ కు అవసరమైన సంపు నిర్మాణానికి ఈడబ్ల్యుఐడీసీ అధికారులచే ఎస్టిమేషన్ చేసి పంపించాలని, హాస్టల్లో ఇతర ఏ సమస్యలో ఉన్న ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని వసతి గృహ సంక్షేమ అధికారులు మల్లేష్ బాగా మరియు సత్యనారాయణను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట ఇంచార్జి జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి ఎండి. హమీద్ ఉన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహ సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ అడ్లూరి..

వెల్గటూర్ ఫిబ్రవరి 19(తెలంగాణ పత్రిక )వెల్గటూర్ మండలంలోని స్థానిక వి.ఎస్.ఆర్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన పట్టభద్రులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తల సమావేశంలో ప్రభుత్వ విప్,ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ నిజామాబాద్,ఆదిలాబాద్,మెదక్,కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డికి పట్టభద్రులు ఓట్లు వేసి భారీ మెజార్టీ అచ్చే విధంగా అందరూ కలిసికట్టుగా కృషి చేయాలి భారీ మెజార్టీతో గెలిపించే విధంగా మండల స్థాయిలో ఉన్నటువంటి ప్రతి గ్రామ గ్రామానికి వెళ్లి ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని ఎమ్మెల్సీ అభ్యర్థి నరేంద్ర రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించుకుందామని అన్నారు.ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ గోపిక - జితేందర్ రెడ్డి,వైస్ చైర్మన్ గోళ్ళ తిరుపతి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు శైలందర్ రెడ్డి, యూత్ అధ్యక్షులు పుదారి రమేష్,మెరుగు



మురళి, సందీప్ రెడ్డి,గుమ్ముల వెంకటేష్, కుసా లక్ష్మణ్,దావుల లక్ష్మణ్,శేశి,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు శ్రీనివాస్, ప్రవీణ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పట్టభద్రులు పాల్గొన్నారు.

# కార్పొరేట్, మతోన్మాద ఆర్ఎస్ఎస్, బిజెపి ఫాసిజాన్ని ప్రతిఘటిద్దాం

సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పెద్ద గూడూరు/ కొత్తగూడ గంగారం:- ఫిబ్రవరి 19. తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, దేశంలో ప్రజాస్వామ్యం లౌకికవాదం పిడరలిజంలకై ప్రతి ఒక్కరూ పోరాడాలని, సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ కొత్తగూడ, గంగారం సంయుక్త మండలాల సహాయ కార్యదర్శి ల్యాదల్ల రాజు పిలుపునిచ్చారు. బుధవారం చలో ఢిల్లీ కార్యక్రమం పిలుపులో భాగంగా, కొత్తగూడ మండల కేంద్రంలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ల్యాదల్ల రాజు మాట్లాడుతూ.. ఈ సంవత్సరం బడ్జెట్ కేటాయింపులో కేంద్రం కార్పొరేట్ శక్తులకు, పెట్టుబడిదారులకు, అనుగుణంగా బడ్జెట్ కేటాయించడం జరిగిందని, ఉపాధి కల్పనపై కనీసం రైతులకు మద్దతు ధరపై బడ్జెట్ కేటాయించకపోవడం చాలా బాధాకరమన్నారు. సామాన్య ప్రజల కొనుగోలు శక్తిని పెంచే విధంగా, రైతు రుణమాపిపై దృష్టి పెట్టకుండా ఆదాని, అంబానీ లాంటి అనేకమంది కార్పొరేట్ దొంగలకు లాభాలు చేకూర్చే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించడం విడ్డూరమన్నారు. దేశంలో నెలకొన్న కార్పొరేట్,




మతోన్మాద ఆర్ఎస్ఎస్, బిజెపి పాసిజాన్ని అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా ఉద్యమించి ఒంటరిని చేసి తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంయుక్త మండల నాయకులు కంగాల పాపన్న, రాజబోయిన రాజు, అప్పారావు, లచ్చిరాం తదితరులు పాల్గొన్నారు.

# మఠంపల్లి లో ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలి

మఠంపల్లి, ఫిబ్రవరి 19(తెలంగాణ పత్రిక)సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల కేంద్రంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. మఠంపల్లి మీదుగా పాలెం, నక్కగూడెం, చింత్రియాల వరకు ప్రస్తుతం కూలీలను తరలించే వాహనాలతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు.ఉదయం సాయంత్రం సమయాల్లో పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, స్కూల్ బస్సులకు అనేక ఇబ్బందులు ఏర్పడుతున్నట్లు విద్యార్థులు తెలుపుతున్నారు.గ్రామం లో అంతర్గత రోడ్లు ఇరుకుగా ఉండటం, కూలీల ఆటోలు మితిమీరిన వేగం వల్ల ప్రమాదాలు తలేత్తుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు.ఉదయం, సాయంత్రంవేళల్లోరాకపోకలుఅధికంగాఉండటంతోట్రాఫిక్సమస్యలు ఏర్పడుతున్నాయి.మఠంపల్లి - హుజుర్ నగర్ ప్రధాన రహదారి ప్రక్కనే భారీ వాహనాలు నిలపడంతో మరింత సమస్యలు ఏర్పడుతున్నాయి. చేపల మార్కెట్ చౌరస్తా, పాలెం కూడలి వద్ద నిత్యం అవస్థలుపడుతున్నారు. ఆటోలు పార్కింగ్, కూలీల ఆటోలు లారీలతో ట్రాఫిక్ పద్మావ్యూహం లో ద్విచక్ర వాహనదారులు, పాదాచారులు నరకం అనుభవిస్తున్నట్లు పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు .సాయంత్రం 5 గంటల నుండి ఎనిమిది గంటల వరకు ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు పోలీస్ శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలనే విజ్ఞప్తులు వినిపిస్తున్నాయి.రోడ్డు వెంబడి భారీ



వాహనాలు నిలపకుండా చర్యలు అవసరం ఉంది. గవర్నమెంట్ హాస్పిటల్, అంజలి పురం కూడలి వద్ద లారీలు నిలపడం పై ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. సమస్య పరిష్కారం కోసం పోలీస్ అధికారులు తగిన చర్యలుతీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# బహుజన రాజ్యాధికారమే బీఎస్పీ అంతిమ లక్ష్యం

**-బహుజన నేతలను ఇబ్బందులకు గురి చేస్తే ఊరుకునేది లేదు**

**-బీఎస్పీ ఛీఫ్ మాయవతిని చంపాలన్న కాంగ్రెస్ నేత ఉదిత్ రాజ్ ను అరెస్ట్ చేయాలి**

**-బిఎస్పీ పాలకుర్తి అసెంబ్లీ అధ్యక్షులు ఈదునూరి ప్రసాద్ డిమాండ్లా**

లకుర్తి,పిభ్రవరి 19(తెలంగాణ పత్రిక):భారత రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని అడుగడుగున అవమానించిన కాంగ్రెస్ నేడు బహుజన నాయకులను టార్గెట్ చేసిందని బిఎస్పీ పాలకుర్తి నియోజకవర్గ అధ్యక్షులు ఈదునూరి ప్రసాద్ అన్నారు. బుధవారం జనగామ జిల్లా పాలకుర్తి మండలంలోని లక్ష్మీనారాయణ పురం గ్రామంలో కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బహుజన్ సమాజ్ పార్టీ అధినేత్రి సోదరి కుమారి మాయావతి ని చంపేయాలన్న కాంగ్రెస్ నేత ఉదిత్ రాజును తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నీచ రాజకీయాలను బహుజన సమాజం చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. నాడు అంబేద్కర్ పై రాళ్లు వేసిన



నీచమైన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని ఆరోపించారు. బహుజన సమాజాన్ని రాజ్యాధికారం దిశగా బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలను చైతన్యవంతం చేస్తున్న మాయావతిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నప్పటికీ కాంగ్రెస్ నాయకులు మౌనంగా ఉండటంలో అర్థమేమిటని ప్రశ్నించారు. జై భీమ్ జై మండల్ అనుకుంటూ కాంగ్రెస్ ఆ నినాదాల వెనుక దళితులపై కుట్ర చేస్తుందని మండిపడ్డారు.ఈ సమావేశంలో జిల్లా ఈసీ మెంబర్ బండిపెల్లి యాదగిరి , తూటి భాస్కర్, చిటూరీ ప్రభాకర్ మహారాజ్,రమేష్ ,రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి

తొగుట, ఫిబ్రవరి19(తెలంగాణ పత్రిక):తొగుట మండలం కాన్గల్ గ్రామంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ సేన అధ్వర్యంలో బుధవారం చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం గ్రామంలో బైక్ ర్యాలీ నిర్వహించి స్కూల్ లో పిల్లలకు, పండ్ల పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శివాజీ సేన కమిటి సభ్యులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# రాజాపేటలో చత్రపతి శివాజీ జయంతి వేడుకలు

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 19రాజపేట మండల కేంద్రం లో బుధవారం చత్రపతి శివాజీ మహారాజ్ 395వ, జయంతి సందర్భంగా రాజపేట చౌరస్తాలో విగ్రహానికి పూలమాలలతో జయంతి ఉత్సవాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎర్ర గోకుల రాజు, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, ప్రముఖ న్యాయవాది పెంట రమేష్, అంకతి భాస్కర్,ఐరేని పరుశురాములు, సంఘం వేణు, ఆడేపు గణేష్, సిద్ధులు, ఉల్లి రమేష్, సోమసాని శేఖర్, దిడ్డి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.రాజపేట ఛత్రపతి శివాజీ చౌరస్తా వద్ద హిందూ సామ్రాట్ శ్రీశ్రీశ్రీ ఛత్రపతిక శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా ఘనంగా ఉత్సవాలు నిర్వహించగా కార్యక్రమంలో బిజేపి మండలపార్టీ అధ్యక్షుడు మేకల రమేష్,రాజపేట మండలసామాజికవేత్త నాయకులు గౌటె లక్ష్మణ్, బిజేపీ నాయకులు



బూర్గు శేఖర్ రెడ్డి,దాచేపల్లి శ్రీనివాస్, అంకతి భాస్కర్,ఎర్రగోకుల వినోద్,మెండు భగవాన్ రెడ్డి, పారుపల్లి మాజీ సర్పంచి గౌర బక్కయ్య, మహ్మద్ ఖాజా తదితరులు పాల్గొన్నారు.

# ఐపిఎల్ ఆధ్వర్యంలో పురుగుమందుల వాడకంపై అవగాహన సదస్సు

**-అధిక సంఖ్యలో పాల్గొన్న రైతులు**

నర్సంపేట ఫిబ్రవరి 19 (తెలంగాణ పత్రిక)నెక్కొండ మండలంలోని వెంకటాపురం గ్రామంలో పురుగు మందుల వాడకం పై ఐఏఎల్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా నర్సంపేట సేల్స్ ఆఫీసర్ ఓదేలు మాట్లాడుతూ పంట పొలంలో రైతులు పురుగుమందు లను వాడే సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరిస్తూ రైతులు పురుగు మందులు ఆహార పదార్థాలు కలిపి రవాణా చేయకూడదు, పిల్లలకు దూరంగా భద్రపరచవలెను, గాలి వీచే దిశగా పిచికారి చేయవలెను, పిచికారి చేసే సమయంలో ఆహార పదార్థాలు దూరంగా ఉంచవలెను, పిచికారి చేసిన పొలంలో హెచ్చరిక బోర్డులు నాటాలి పురుగుమందు డబ్బాలను ఏ విధమైన అవసరాలకు వాడకూడదు




అని వివరించాడు ఈ కార్యక్రమంలో నర్సంపేట సేల్స్ ఆఫీసర్ ఓదేలుతో పాటు మల్లేష్ రాజు, శివ, బిక్షపతి రైతులు పాల్గొన్నారు

# సంస్థ అభివృద్ధికి ఉద్యోగులు కృషి చేయాలి

**-డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ**

నర్సంపేట ఫిబ్రవరి 19 (తెలంగాణ పత్రిక) నర్సంపేట డిపో సిబ్బంది ప్రయాణికులకు ఉత్తమ సేవలను అందిస్తూ సంస్థకు ఆధాయాన్ని సమాకుర్చడానికి కృషి చేయాలనీ డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ అన్నారు. ఎండి సజ్జనార్ ఆదేశాలమేరకు నర్సంపేట డిపో లో ఫవర్ అనే శిక్షణా తరగతులు ఏర్పాటు చేసి ఉద్యోగులకు పలుసూచనలు చేసారు. ఇట్టి తరగతులను పర్యవేక్షణ చేసిన వరంగల్ రిజియన్ డిప్యూటీ ఆర్ ఎం ఈ కేశరాజు భాను కిరణ్ మాట్లాడుతూ ప్రయాణికులకు సేవలు అందించేందుకు కండక్టర్లు, డ్రైవర్లు అందుబాటులో ఉండాలని ఆర్టీసీ సిబ్బంది సహకారంతో మహాలక్ష్మి పథకం విజయవంతంగా నడుస్తుందని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ భవానీ , ఎమ్ ఎఫ్ ప్రభాకర్ ఎస్ డి ఐ వెంకటేశ్వర్లు, సేఫ్టీ వార్డెన్ బాబు, ఏడిసి



మల్లికార్జున్ మరియు డిపో సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు మొండి చేయి.

**-జీఎస్టీ పేరుతో తెలంగాణ ప్రజలపై పన్నుల భారంమా నిధులు మాకివ్వాలి..**

**-ప్రజా సంఘాల ఐక్యవేదిక డిమాండ్.జామాబాద్ జిల్లా.కోటగిరి(**

తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 19. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి నిధులు కేటాయించకుండా యావత్ తెలంగాణ ప్రజానీకానికి కేంద్ర ప్రభుత్వం మోసం చేసిందని, కార్మిక నేత నన్నేసాబ్ విమర్శించారు. బుధవారం కోటగిరి మండల కేంద్రంలో కేంద్ర బడ్జెట్ ఎవరికి ప్రయోజనం అనే అంశం మీద ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ ప్రజల నుండి జీఎస్టీ పేరుతో పన్నులు వసూలు చేసే కేంద్ర ప్రభుత్వం మా నిధులు మాకేందుకు ఇవ్వడం లేదో చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో 8 మంది బీజేపీ ఎంపీలున్న నోరు మూసుకొని తమాషా చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దమ్ముంటే బీజేపీ ఎంపీలు కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో జాతీయ పసుపు బోర్డు, జక్రాన్ పల్లిలో విమానాశ్రయం, బోధన్ నుండి బీదర్ వరకు రైల్వే



లైన్, నిజాం షుగర్ ఫ్యాక్టరీ పలు అభివృద్ధి పనులకు కేంద్ర బడ్జెట్ లో నిధులు కేటాయించినందుకు నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ జిల్లా ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ సవరించి, తెలంగాణకు నిధులు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు గంగాధరప్పా, నాగనాథ్, లక్ష్మణ్, లింగమణి, సమత, హన్మండ్లు, సాయిలు, చాంద్ పాషా, నాగరాజు, లక్ష్మి, సావిత్రి, కార్మికులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# శివాజీ జయంతి ఉత్సవాలు..మిగిల్చాయి కన్నీళ్లు

**-యువకుని మృత్యువుకు కారణం అయిన కరెంటు తీగలు**

వర్గల్, ఫిబ్రవరి 19, (తెలంగాణ పత్రిక):శివాజీ జయంతి ఉత్సవాల సందర్భంగా ఆ గ్రామంలో విషాదఛాయాలు అలుముకున్నాయి. అంతా సిద్ధం అయింది ఇక జెండా ఎగురవేద్దాం అనుకునేలోపే అరుపులు వినిపించాయి. అక్కడ ఉన్నవారు అంతా ఒక్కసారిగా షాక్ కి గురయ్యారు. ఏం జరుగుతుందో కొద్ది సేపటి వరకు అక్కడ ఉన్నవాళ్లకు అర్థం కాలేదు. ఒక్కసారి వివరాల్లోకి వెళ్తే వర్గల్ మండలం జబ్బాపూర్ గ్రామంలో శివాజి జయంతి ఉత్సవాల సందర్బంగా శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లింగ ప్రశాంత్ అనే యువకుడు జెండా ఆవిష్కరణ సందర్భంగా జెండా ఎగురవేస్తుండగా ఒక్కసారిగా జెండా పైనున్న కరెంటు తీగలకు ఆనుకొని యువకుడు విద్యుత్ షాక్ కు గురై అక్కడిక్కడే మృతి చెందాడు. కార్యక్రమంలో పాల్గొన్న ఎనిమిది మందికి తీవ్ర గాయాలయ్యాయి. దేశెట్టి కరుణాకర్ లింగ గణేష్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. విషయం తెలుసుకున్న గౌరారం పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని



షాక్ గురైన వారందరిని ఆసుపత్రి కి తరలించారు. మృతి చెందిన యువకుని మృతదేహన్ని పోస్టు మార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వాసుపత్రికి తరిలించిన అనంతరం మృత దేహాన్ని జబ్బాపూర్ గ్రామానికి అంత్యక్రియల నిమిత్తం తరలించారు. కాగా మృతుడు లింగ ప్రశాంత్ ఎన్సిసి క్యాడేట్ గా ఉత్తమ ప్రతిభ కనబరిచి సర్టిఫికెట్ అందుకున్నాడు. ఆయన విద్యుత్ షాక్కు గురై మృతి చెందడాన్ని గ్రామస్తులు జీర్ణించుకోలేక పోతున్నారు. మృతునికి తండ్రి లేడు, తల్లి అనారోగ్యంతో బాధపడుతుందని స్థానికులు తెలిపారు.

# గజ్వేల్ లో బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ఘనంగా శివాజీ జయంతి...

గజ్వేల్ టౌన్, ఫిబ్రవరి 19, (తెలంగాణ పత్రిక):గజ్వేల్ పట్టణంలో బుధవారం బజరంగ్ దల్ గజ్వేల్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో శివాజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ ర్యాలీలో పార్టీలకు అతీతంగా హిందూ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. శివాజీ బ్యానర్ ఊరేగింపు రామాలయం దగ్గర శివాజీ దండకంతో మొదలై అంగడిపేట హనుమాన్ మందిరం, చౌరస్తా, అంబేద్కర్ విగ్రహం, వివేకానంద విగ్రహం నుండి పిడిచెడ్ రోడ్ లో ఉన్న శివాజీ విగ్రహం వరకు ర్యాలీ బజరంగ్ దల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ర్యాలీలో పెద్ద ఎత్తున హైందవ సోదరీమణులు, సోదరులు పాల్గొన్నారు. ర్యాలీ పూర్తి అయిన అనంతరం చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.



# ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, ఫిబ్రవరి, 19)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం రత్నంపెట గ్రామం లో బుధవారం రోజు చత్రపతి శివాజీ, 395 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మొదట చత్రపతి శివాజీ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు అర్పించారు . ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్, బిఆర్ ఎస్ నాయకులు,గ్రామ ప్రజలు,హాజరయ్యారు. ఈ సందర్భంగా చొప్పదండి మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ,భారతదేశ రక్షకుడు వీర శివాజీ పరమత సహనం కలిగిన దేశ వ్యతిరేకులకు సింహస్వప్నం లాంటి వాడని చెప్పుకొచ్చారు . మీ రక్తాన్ని ధార పోయండి మీకు దేశ ద్రోహుల నుంచి విముక్తి కలిగిస్తానని శివాజీ అన్నాడని తెలిపారు.



# మట్టపల్లి క్షేత్రాన్ని పర్యాటక కేంద్రంగా మార్చాలని మంత్రికి వినతి

మఠంపల్లి, ఫిబ్రవరి 19,(తెలంగాణ పత్రిక)సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలంలోని పదకొండు వందల చరిత్ర కలిగిన మట్టపల్లి గ్రామంలోని కృష్ణానది తీరంలో వెలసిన శ్రీలక్ష్మీనృసింహ స్వామి దేవాలయాన్ని పర్యాటక ప్రాంతంగా ప్రకటించి దేవాలయ అభివృద్ధికి సహకరించాలని సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ రామిశెట్టి వెంకట అప్పారావు రాష్ట్ర నీటి పారుదల, పౌరసరాల శాఖ మంత్రి యన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించిన మంత్రి ఉత్తమ్ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో ఫోన్లో మాట్లాడి తన కార్యాలయం నుండి మంత్రి జూపల్లి కార్యాలయం కు లెటర్ పంపడం జరిగిందని అప్పారావు తెలిపారు. తమ వినతిపై వెంటనే స్పందించిన మంత్రికి ధన్యవాదములు తెలిపారు.



# ఉద్యమ నాయకులనే గెలిపించండి..

**-ఉపాధ్యాయ ఐక్యవేదిక అభ్యర్థి అశోక్ కుమార్ విజ్ఞప్తి.**

సిసిల్ల టౌన్ ఫిబ్రవరి 19 ( తెలంగాణ పత్రిక) ఉద్యమ నాయకులను గెలిపించాలని ధన రాజకీయాలను ఓడించాలని కరీంనగర్ టీచర్ ఎమ్మెల్సీ నియోజకవర్గ ఉపాధ్యాయ అధ్యాపక సంఘాల ఐక్యవేదిక అభ్యర్థి వై అశోక్ కుమార్ అన్నారు.సిరిసిల్లలో స్థానిక మీడియాతో మాట్లాడుతూ ఉపాధ్యాయుల పట్ల తనకు అవగాహన ఉందని తనకు ఓటు వేయాలని కోరారు ఈ ఎన్నికల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారులు కార్పొరేట్ వ్యాపారులు ఎమ్మెల్సీ అభ్యర్థులుగా పోటీ చేస్తున్నారన్నారు. వారి వల్ల ఉపాధ్యాయులు ప్రభుత్వ విద్యారంగానికి ఎలాంటి లాభం లేకపోగా నష్టం చేసే అవకాశం ఎక్కువగా ఉంటుందని వివరించారు. కార్పొరేట్లను గెలిపిస్తే ప్రభుత్వ పాఠశాలలు మూసివేసే విధానాలకు మద్దతు తెలుపుతారన్నారు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఉపాధ్యాయులకు ఏ విధంగా న్యాయం చేస్తారని ప్రశ్నించారు. గత 35 ఏళ్లుగా ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ జేఏసీ చైర్మన్ గా తెలంగాణ ఉద్యమంలో పాల్గొని ఉపాధ్యాయ రంగ సమస్యల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉన్నట్లు తెలిపారు. మొదటి ప్రాధాన్యత ఓటు తనకు వేసి గెలిపించాలని కోరారు. కేజీబీవీ సిబ్బందికి మినిమం టైం స్కేల్ వర్తింప చేయడానికి కృషి చేస్తానన్నారు. సిపిఎస్ రద్దు గురించి మండలిలో ప్రశ్నించే గొంతుకనవుతానన్నారు. ప్రభుత్వ కళాశాల అధ్యాపకుల సమస్యలపై అలాగే ఎస్జిటి ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఓటు హక్కు కల్పించే విధంగా ఒత్తిడి తీసుకొస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో టి పి టి ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు




పాతూరు మహేందర్ రెడ్డి, టి పి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు దుమాల రమా నాథ్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి విక్కుర్తి అంజయ్య, టీఎస్ యుటిఎఫ్ అధ్యక్షులు పరకాల రవీందర్, ప్రధాన కార్యదర్శి జంగిటి రాజు, ఎస్సీ ఎస్టీ యూనియన్ అధ్యక్షులు పిట్టల దేవరాజు, ప్రధాన కార్యదర్శి అజయ్, బీటీఎఫ్ ప్రధాన కార్యదర్శి కర్రోళ్ల రాజలింగం ,475 అధ్యక్షులు సామల వివేకానంద ,టి జి ఓ మైనారిటీ అధ్యక్షులు జబి టి పి టి ఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ సత్తు రవీందర్ జిల్లా ఉపాధ్యక్షులు దబిడ హనుమాన్లు, రిటైర్డ్ ఉపాధ్యాయుడు పంజాల వెంకటేశ్వర్లు, మల్లారపు పురుషోత్తం, ఆనంద్ రెడ్డి, వడ్లకొండ చంద్రం, గోవర్ధన్, జ్ఞానోభా, రిటైర్డ్ ప్రిన్సిపల్ గాజుల ప్రతాప్ ,టి పి టి ఎఫ్ మందార శ్రీనివాస్ రెడ్డి ఎడ్ల కృష్ణ చైతన్య, చకినాల రామచంద్రం, పార్వతి తిరుపతి ,కృష్ణ రాజేందర్ పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లకు ఎంపికైన లబ్ధిదారులకు అవగాహన కల్పించాలి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఫిబ్రవరి 19 బుధవారం జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో అతనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ తో కలిసి తహసిల్దార్ లు, ఎంపీడీవోలు, ఎంపీ వోలు, పంచాయతీ సెక్రటరీలతో వెబ్ఎక్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ పథకాలకు ముందుగా ఎంపిక చేయబడిన 15 గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ఎంపికై మంజూరు పత్రాలు అందుకున్న లబ్ధిదారులు వెంటనే ఇళ్ల నిర్మాణం ప్రారంభం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోలను ఆదేశించారు. లబ్ధిదారులందరికీ ఆయా గ్రామాల్లో గ్రామ పంచాయతీ సమావేశాలు నిర్వహించి, ఇళ్ల నిర్మాణం పై అవగాహన కల్పించాలన్నారు. లబ్ధిదారులందరినీ సమావేశానికి పిలిపించి కొత్తగా ఇల్లు నిర్మాణం చేసుకునే వారికే పథకం వర్తిస్తుందని, ఇదివరకే సగం నిర్మించిన వారికి వర్తించదని తెలియజేయాలన్నారు. ఇండ్ల నిర్మాణానికి సంబంధించి ప్రతి ఒక్క విషయాన్ని వారికి స్పష్టంగా తెలియజేయాలన్నారు. ఇల్లు ప్రారంభించే సమయంలో పంచాయతీ కార్యదర్శులు లబ్ధిదారులకు భవన నిర్మాణ అనుమతులు ఇవ్వాలని, తాసిల్దార్లు సైతం ఇసుక విషయంలో వారికి దగ్గర్లో ఉన్న రీచ్ నుంచి ఇసుక తీసుకునేందుకు అనుమతి ఇవ్వాలని సూచించారు. ఇల్లు ప్రారంభమైన మొదటి రోజు సైట్ నుంచి పంచాయతీ కార్యదర్శులు ఆప్ లో ఫోటోలు అప్లోడ్ చేయాలని చెప్పారు. ఇంటి నిర్మాణాన్ని బట్టి విడతల వారీగా నగదు లబ్ధిదారులకు ప్రభుత్వం నుంచి వస్తుందని వారికి స్పష్టంగా తెలియజేయాలన్నారు. అదేవిధంగా, జిల్లాలోని మిగతా గ్రామాల్లో కూడా పథకాలు ఏ క్షణమైనా ప్రారంభమయ్యే అవకాశం ఉందని, కాబట్టి అర్హుల జాబితాను మరోసారి వెరిఫై చేసి లబ్ధిదారుల ఫైనల్ జాబితా సిద్ధం చేసుకోవాలని ఎంపీడీవోలకు సూచించారు. ఒకే ఇంట్లో ఇద్దరికీ పథకాల లబ్ధి చేకూరాకుండా జాగ్రత్తగా వెరిఫై చేయాలని చెప్పారు. ఎట్టి పరిస్థితిలోనూ అనర్హులు జాబితాలోకి చూసుకోవాలన్నారు.తాగునీటి సమస్యలు రానివ్వదు, వేసవి సమీపిస్తున్న తరుణంలో గ్రామాలు, పట్టణాల్లో ఎట్టి పరిస్థితుల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.మిషన్ భగీరథ నీటి పైనే ఆధారపడకుండా ప్రత్యామ్నాయ పరిస్థితుల్లో స్థానికంగా ఉండే బోర్లను వినియోగించేలా ఏర్పాటు చేయాలన్నారు. ఆయా గ్రామాల్లో



స్థానిక తాగునీటి వనరులు బోర్లు, మోటార్లు, చేతి పంపులు ఏవైనా పనిచేయకుండా ఉన్నట్లయితే వెంటనే వాటిని మరమ్మతులు చేయించి సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజెస్ ఏవైనా ఉంటే వెంటనే పరిష్కరించాలని సూచించారు. గ్రామాల్లో ఉండే ట్యాంకుల్లో నిత్యం పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని, పది రోజులకు ఒకసారి క్లోరినేషన్ చేయించాలని ఆదేశించారు. వాటర్ ట్యాంకర్లను కూడా అవసరాన్ని బట్టి సిద్ధం చేసుకోవాలన్నారు. స్థానికంగా ప్రత్యామ్నాయ నీటి వనరులు లేని గ్రామాల్లో ప్రైవేటు బోర్లను అందుబాటులోకి తీసుకొని వాటి ద్వారా తాగునీటిని అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధి హామీకి వచ్చే కూలీలకు పని ప్రదేశాల్లో ఎండ నుంచి ఉపశమనం కల్పించేందుకు నీడ తాగునీరు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జిల్లాలో సాగు చేయని భూములను గుర్తించి మార్కింగ్ త్వరగా పూర్తి చేయాలని తాసిల్దార్లకు ఆదేశించారు. మండల వ్యవసాయ అధికారులతో కలిసి సమన్వయం చేసుకొని ఈ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలన్నారు.సమగ్ర ఇంటింటి సర్వే సమయంలో తాళం వేసి ఉన్న ఇండ్ల జాబితా మండలాధికారులకు పంపడం జరుగుతుందని, ఆ టీండ్లను కూడా వేగంగా సర్వే చేసి, 100% సర్వే పూర్తి చేయాలన్నారు. సమావేశంలో జెడ్పి సీఈవో యాదయ్య, డి ఆర్ డి ఓ ఉమాదేవి, డిపిఓ సురేష్, జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు నాయక్, హౌసింగ్ అధికారులు విఠోబా, పర్వతాలు, మిషన్ భగీరథ కార్యనిర్వాహక ఇంజనీరు మెగా రెడ్డి, వెబ్ ఎక్స్ ద్వారా తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీ ఓలు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల అవసరం మేరకు మన ఇసుక వాహనం ద్వారా ఇంటి వద్దకే ఇసుక సరఫరా

**- దళారులను ఆశ్రయించవద్దు**
**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఫిబ్రవరి 19 ఈ విషయంలో ప్రజలకు ఏమైనా సమస్యలు తలెత్తితే కంట్రోల్ రూమ్ కు ఫోన్ చేసి సహాయం పొందవచ్చు.జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి.జిల్లా ప్రజల అవసరం మేరకు మన ఇసుక వాహనం ద్వారా ఇంటి వద్దకే ఇసుక సరఫరా చేయడం జరుగుతుందని, ఇసుకకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే ప్రజలు కంట్రోల్ రూమ్ కు ఫోన్ చేసి తెలియజేయవచ్చని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి నేడు ఒక ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు. వనపర్తి జిల్లాలో అక్రమ ఇసుక వ్యాపారం చేసేవారి పై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు.జిల్లాలో 12 ఇసుక రీచ్ లు ఉన్నాయని, గృహ నిర్మాణాలు చేపడుతున్న జిల్లా ప్రజలకు మన ఇసుక వాహనం ద్వారా తక్కువ ధరకే ఇసుక ఇంటి వద్దకు సరఫరా చేస్తున్నామని తెలిపారు. ఇసుకకు సంబంధించి ఏమైనా సమస్యలు ఎదురైనట్లయితే ఐ డి ఓ సి లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్



08545-233525 కు కాల్ చేసి తెలపవచ్చని చెప్పారు. నేరుగా వచ్చి సమస్య తెలియజేయాలనుకునేవారు ఐడిఓసి లోని రూమ్ నెంబర్ 115 కి వచ్చి తమ సమస్యలను తెలియజేసి సహాయం పొందవచ్చు అని చెప్పారు. ఉదయం ఆరు గంటల నుంచి, సాయంత్రం 6 గంటల వరకు సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు.

# నేర రహిత సమాజమే మన అంతిమ ధ్యేయం"

**- నేర శాతం తగ్గింపుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలి.**
**- సమర్థవంతమైన పోలీసు వ్యవస్థలో పని చేస్తున్నం, ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో లో ఉండాలి .**
**ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్.ఐపిఎస్.**








మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 19,మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్. బుధవారం మహబూబాబాద్ జిల్లా పరిధిలోని అందరూ పోలీస్ అధికారులతో, మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ కాన్ఫరెన్స్ హాల్ లో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సంబంధిత పోలీస్ స్టేషన్ వారీగా నేర నియంత్రణ, కేసుల విచారణ తీరు, శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న ప్రత్యేక చర్యల గురించి వివరాలుఅడిగితెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో వారికి ఎదురవుతున్న సమస్యలను కూలంకషంగా తెలుసుకుని వాటి పరిష్కారానికి పలు విలువైన సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, డిఎస్పీలు తప్పకుండా తమ పరిధిలో ఉన్న స్టేషన్లను సందర్శించి, వారి పనితీరు సమీక్షించాలని , తమ స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించుకుని వాటి ప్రకారం నేర నియంత్రణకు కృషి చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఇరవై నాలుగు గంటల పెట్రోలింగ్ గస్తీ ఉండాలని అన్నారు.రోజువారీ పెట్రోలింగ్ ను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని, వీలైనంత తక్కువ సమయంలో బాధితుల వద్దకు చేరుకోవాలని సూచించారు. నేరస్తులను పట్టుకోవటంలో, నేరపరిశోధనలో, సాంకేతిక ఆధారాలను సీసీటీవీ కెమెరాలనుఉపయోగించుకోవాలని అధికారులకు సూచించారు. అంతర్రాష్ట్ర దొంగల ముఠాలను వెంటాడి పట్టుకోవాలని, పాత నేరస్తుల కదలికల మీద నిఘా వేసి ఉంచాలని, వారు మళ్ళీ నేరాలకు పాల్పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పోలీసులు తమ విధి నిర్వహణలో పారదర్శకంగా, నిజాయితీగా, జవాబుదారీతనంతో ఉండాలని పేర్కొన్నారు. ప్రజా సమస్యలు తెలుసుకోవటానికి ప్రజలతో మమేకమై పని చేయాలని, విజిబుల్ పోలీసింగ్ కు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని, ఫుట్ పెట్రోలింగ్ ను మరింత ముమ్మరంగా చేయాలని సూచించారు. నూతన నేర న్యాయ చట్టాల గురించి అధికారులు, సిబ్బంది సంపూర్ణ పరిజ్ఞానం కలిగి ఉండాలని, చట్టపరిధిలోనే పని చేయాలని, దర్యాప్తు నిబంధనలకు అనుగుణంగా నేర పరిశోధన జరగాలని, గరిష్ట శిక్షా రేటు సాధించేలా కృషి చేయాలని సూచించారు.మహిళా సంరక్షణ కోసం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, షీ టీమ్స్ బృందాలను మరింత బలోపేతం చేయాలని పేర్కొన్నారు. గంజాయి సరఫరా మరియు వినియోగం మీద ఉక్కుపాదం మోపాలని, యువత మత్తు పదార్థాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. డిజిటల్ యుగంలో పెరుగుతున్న సైబర్ నేరాలను అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, ప్రజలలో సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించేలా పలు కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరచిన పోలీస్ సిబ్బందికి ప్రోత్సాహకాలు అందించారు.

# యాదగిరిగుట్టలో ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు



యాదగిరిగుట్ట,ఫిబ్రవరి19( యాదగిరిగుట్ట పట్టణంలో కేంద్రంలో బజరంగ్దళ్ ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలవేసి నమస్కరించారు. శివాజీ మహారాజ్ కి జై అంటూ నినాదాలు చేశారు.అనంతరం సుమారు 200 ల మంది యువకులతో పట్టణంలోని ప్రధాన వీధుల గుండా శివాజీ మహారాజ్ విగ్రహంతో శోభాయాత్రగా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ పట్టణ అధ్యక్షుడు కర్రె ప్రవీణ్ మాట్లాడుతూ చత్రపతి శివాజీ యొక్క ఆశయ సాధనకు హిందూ ధర్మం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు రాఘవుల సాయి కిరణ్, బజరంగ్దళ్ పట్టణ అధ్యక్షులు కంసాని హరీష్, దూసరి ప్రవీణ్,నారా భానుచందర్, వెలిశాల మహేష్,ఎర్ర ఉపేందర్ రెడ్డి, శివరాత్రి శ్రీశైలం, బీజేపీ జిల్లా నాయకులు ఆకుల చంద్రమౌళి, నరేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

## కార్యదర్శి పై కలెక్టర్ కు ఫిర్యాదు



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 19 రాజపేట మండలం పుట్టగూడెం కార్యదర్శి అవినీతి కి పాల్పడుతున్నారని గ్రామస్తులు బుధవారం కలెక్టర్ కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. గ్రామంలో ఇండ్ల కొలతలకు ఒక్కొక్కరి వద్ద పని నుంచి 10 నుంచి 12,000 రూపాయలు వసూలు చేశారని డిజిటల్ సర్వే అని చెప్పి మోసం చేశారని వివరించారు.పొడవు వెడల్పు కొలతలు వేయకుండా ప్రైవేటు సర్వేయర్ తో కొమ్మకు అయ్యారని తెలిపారు వెంటనే విచారణ చేపట్టి గ్రామస్తుల నుండి వసూలు చేసిన లక్ష 30 వేల రూపాయలు డబ్బులు రికవరీ చేయాలని డిమాండ్ చేశారు.ఫిర్యాదు చేసిన వారిలో భూక్య పవన్ కళ్యాణ్,శ్రీకాంత్,తరుణ్, నాని,ప్రవీణ్,వినోద్, విజయ్ ఉన్నారు.

## ఇ-పాస్ మిషన్ తో ఎరువులు విక్రయించా..: ఎడిఎ శ్రీనివాసరావు.



(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు ఫిబ్రవరి 19:ఇ-పాస్ మిషన్ తోనే ఎరువులు విక్రయించాలని ఎడిఎ శ్రీనివాస్ రావు ఎరువుల డీలర్లకు సూచించారు.మండలంలోని ఎరువుల షాపులను శ్రీనివాసరావు బుధవారం ఎఒ షేక్ యాస్మిన్ తో కలిసి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన స్టాక్ రిజిస్టర్ లను పరిశీలించారు. విక్రయించిన ప్రతి ప్రోడక్ట్ కు రైతులకు బిల్లులు ఇవ్వాలన్నారు.

## శ్రీ శ్రీ సంతు సేవాలాల్ 286 జయంతిని కార్యక్రమంలో పాల్గొన్న. పసుపులేటి వీరబాబు.



కొత్తగూడెం మార్చి ఫిబ్రవరి ఫిబ్రవరి 19 (తెలంగాణ పత్రిక): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పెల్లి మండల పరిధిలోని, శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ జయంతిని పురస్కరించుకొని, ఈరోజు అధికారికంగా నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో వీరబాబు మాట్లాడుతూ, సంత్ సేవాలాల్ ఆశయాలు అనుగుణంగా పనిచేయాలని, సేవాలాల్ స్ఫూర్తితో ముందుకు నడవాలని, ఆయన సూచించారు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అందరు కలిసి, సంత్ సేవాలాల్ మహారాజ్ యొక్క, నియమ నిబంధనలు పాటించి, ఆయన అడుగుజాడల్లో నడవాలని, ఆయన మనస్ఫూర్తిగా అభిప్రాయపడ్డారు , ఈ యొక్క కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి, ఎస్కే సాబీర్ పాషా, మరియు, వివిధ సంఘాల నాయకులు గిరిజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొని, విజయవంతం చేసినారు.

## బాలుర గురుకుల పాఠశాలలో విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు -డాక్టర్ నాగిని ఆధ్వర్యంలో



నేరేడుచర్ల ( సూర్యాపేట జిల్లా) తెలంగాణ పత్రిక ప్రతి నిధి:- ఫిబ్రవరి 19 మహాత్మా జ్యోతిరావు పూలే బాలుర గురుకుల పాఠశాల రామాపురం లో విద్యార్థులకు పిహెచ్ సి- వైద్య అధికారి డాక్టర్. పి . నాగిని ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. మెడికల్ క్యాంపు లో 16 మందికి రక్త నమూనాలు సేకరించి నారు. 33 మందికి జలుబు, దగ్గు వున్నవారికి చిరు వ్యాధులకు చికిత్స అందించారు. ల్యాబ్ టెక్నీషియన్: జి. శారద హెల్త్ అసిస్టెంట్: జి. ఎం. నర్సయ్య ఆశ : కె. విజయరాణి ప్రిన్సిపాల్ ఎం . శ్రీనివాస్ స్టాఫ్ నర్సు ఏ . కవిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి సైన్యం సిరిసిల్ల ప్రెసిడెంట్ అధ్యక్షుడు టాటో

ముస్తాబాద్ ఫిబ్రవరి 19(తెలంగాణ పత్రిక) రాజన్న సిరిసిల్ల ముస్తాబాద్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ కార్యకర్తల సమీకృత సమావేశం నిర్వహించారు. సిరిసిల్ల ఇంచార్జి కేక మహేందర్ రెడ్డి ఎమ్మెల్సీ బలుమూరి వెంకట్.. హాజరయ్యారు.. ఈ సందర్భంగా సిరిసిల్ల జిల్లా రేవంత్ సైన్యం సిరిసిల్ల అధ్యక్షులు భాను..వారిని ఆత్మీయంగా కలిశారు.. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. వీరాభిమాని భాను తన చేతి మీద టాటో ఏపించుకొని అభిమానం తెలిపారు..ఈ సందర్భంగా కేకే మహేందర్ రెడ్డి ఎమ్మెల్సీ బలమూరి వెంకట్ అభినందించారు.



# శివాజీ ఆశయ సాధనకు
# యువత కృషి చేయాలి

### - ఆరెసంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు...
### - గర్రెపల్లెలో స్వీట్లు,అరటి పండ్లు పంపిణీ చేసిన నాయకులు..



సైదాపూర్,ఫిబ్రవరి19 (తెలంగాణ పత్రిక):హిందూ సామ్రాజ్య స్థాపన కోసం కృషి చేసిన పోరాట యోధుడు,శక్తి,సంస్కృతి, స్వాతంత్ర్య పోరాటం అనే మూడు విలువలతో, భారతీయతను నిలబెట్టిన ఛత్రపతి శివాజీ మహారాజ్ ఆశయ సాధనకు యువత కృషి చేయాలని అరె సంక్షేమ సంఘం అధ్యక్షులు దోకిడి తిరుపతి,ప్రధాన కార్యదర్శి మోకిడి తిరుపతిలు పిలుపునిచ్చారు.బుధవారం కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం గర్రెపల్లే గ్రామంలో శివాజీ 395వ జయంతి వేడుకలను ఆరే సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి,కేక్ కట్ చేసి,అరటిపళ్ళు స్వీట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి యువతరానికి శివాజీ ఆదర్శప్రాయుడని,శివాజీ చరిత్రను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు.అనంతరం రాత్రి శివాజీ విగ్రహం వద్ద మహాఅన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆరే సంక్షేమ సంఘం అధ్యక్షులు దోకిడి తిరుపతి,ప్రధాన కార్యదర్శి మోకిడి తిరుపతి,గౌరవ అధ్యక్షులు కౌడగాని కిషన్ రావు,ఉపాధ్యక్షులు మ్యాన శ్రీనివాస్,కోశధికారి గూబీరే వెంకటేష్,మండల అధ్యక్షులు వర్ని సతీష్,ఉపాధ్యక్షులు ఎస్ కే ఐలయ్య,అరే సంక్షేమ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు వర్నెమోహన్ రావు,ఆరే సంక్షేమ సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు కౌడాగాని మోహన్ రావు,గర్రెపల్లి శివాజీ ఉత్సవ కమిటీ చైర్మన్ మోకిడి శ్రీనివాస్,గర్రెపల్లిఅరె సంక్షేమ సంఘం కమిటీ సభ్యులు మోకిడి రామారావు,మోకిడి దేవరాజు,కౌడగాని వీరేశం,మోకిడి చిన్న తిరుపతి,గడ్డి శ్రీనివాస్, అమరగుండ తిరుపతి,మ్యాన బిక్షపతి,వరికెల పెద్ద కుమార్, మ్యాన కనక లక్ష్మి,గూబరే స్వరూప,మ్యాన కనుకయ్య,గడ్డి చిరంజీవి,అంబీరు నర్సింగరావు,దోకిడి నరేష్,మ్యాన నాగేశ్వరరావు,మోకిడి కిషన్ రావు,కౌడిగాని దేవరాజ్,కౌడిగాని హరీష్,గడ్డి రవీందర్,అమరగుండ అనిత,దోకిడి రాజేశ్వరరావు, కౌడాగాని వెంకట్రావు,కౌడా గాని రాజేశ్వరరావు, అమరుగొండ రాజయ్య,వరికేల చిన్న కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# చిరు వ్యాపారులకు కమ్యూనిటీ సెంటర్
# రూ.కోటి 15లక్షల నిధులు మంజూరు





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 19 ( తెలంగాణ పత్రిక ) ఉప్పల్ లో చిరు వ్యాపారుల కమ్యూనిటీ సెంటర్ నిర్మాణ పనులకు కార్పొరేటర్ రజితా పరమేశ్వర్ రెడ్డి భూమి పూజ చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం కమ్యూనిటీ సెంటర్ ఏర్పాటుకు రూ.కోటి 15 లక్షల నిధులను మంజూరు చేయించిన విషయం తెలిసిందే. ఉప్పల్ కూరగాయల మార్కెట్ లో బుధవారం రజితాపరమేశ్వర్ రెడ్డి కమ్యూనిటీ సెంటర్ నిర్మాణ పనులకు భూమి పూజ చేసి మాట్లాడారు. చిరు వ్యాపారుల అభివృద్ధి, సంక్షేమం కోసం రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి గారు కృషి చేస్తున్నట్టుగా చెప్పారు. అందులో భాగంగానే ఉప్పల్ నియోజకవర్గం లోనూ అభివృద్ధి తో పాటు అన్ని వర్గాల సంక్షేమం కోసం పాటుపడుతున్నట్టుగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో నాగూర్ బాషా ,పీరంభి ,అల్లా బాషా ,కాజా మౌలానా ,ఖాజా మల్లికార్జున్ ,నడిపి మౌలానా ,నవీసభ్ ,శ్రీను ,ఖాదర్ బాషా ,సిద్ధయ్య ,డివిజన్ అధ్యక్షుడు బాకరం లక్ష్మణ్. ఈగ అంజయ్య.తేల్కల మోహన్ రెడ్డి. తుమ్మల దేవి రెడ్డి. తుమ్మల రాజేందర్ రెడ్డి. ఖాజా మౌలానా.నాగారం వెంకటేష్. సల్ల ప్రభాకర్ రెడ్డి.సుఖ జీవన్. మంద మురళి కృష్ణారెడ్డి. సుంకు శేఖర్ రెడ్డి. మా శెట్టి రాఘవేందర్ గుప్తా. పూజారి హనుమంతు. భాస్కర్ రెడ్డి . అన్వర్. అఫ్జల్. ప్రశాంత్ రెడ్డి.హనుమాన్ దాస్, శ్రీను, ప్రసాద్,అశ్విన్, పండ్ల వెంకటేష్,మామిన్ల శ్రీకాంత్, కిషోర్, శ్రీకాంత్, నందు, పులేందర్,గౌరిషర్టీ శ్రీనివాస్. కోరుట్ల శ్రీనివాస్. బ్రహ్మాజీ. తెలుకుంటల ప్రవీణ్ . సంపత్. శ్రీకాంత్. రామకృష్ణ.సురేష్.పులిరి శ్రీనివాస్ పాల్గొన్నారు

# ప్రభుత్వ కళాశాలలో యాంటీ నార్కోటిక్స్ బ్యూరో
# మాదకద్రవ్యాల దుర్వినియోగ ప్రచారం,,






మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 19 ( తెలంగాణ పత్రిక ) తెలంగా ణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో (టి జి ఏ ఎం బి ) సహకారంతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉప్పల్ లో మాదకద్రవ్యాల దుర్వినియోగ వ్యతిరేక ప్రచారాన్ని చేపట్టింది. ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లకు యాంటీ డ్రగ్ సోల్జర్స్ గా ఒక రోజు శిక్షణా కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం జరిగింది. వహించగా, ఎన్ ఎస్ ఎస్ పిఓ జె.విశ్వనాథ్ కుమార్, యాంటీ డ్రగ్స్ కమిటీ కన్వీనర్ డా.ఆర్. చంద్రసాగర్ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ( టీజిఏఎన్బి ) నుండి ఇన్స్పెక్టర్ డి.రామ్ ప్రసాద్ రిసోర్స్ పర్సన్‌గా వ్యవహరించగా, ఉప్పల్ సిఐ ఎలక్షన్ రెడ్డి, ఎస్సై చిరంజీవిలు ముఖ్య అతిథులుగా ప్రసంగించారు. అకడమిక్ కోఆర్డినేటర్ కె.గీత, డా.జి.తిరుపతయ్య పాల్గొని ప్రసంగించగా, అధ్యాపకులు డా.సిహెచ్ సత్యనారాయణ, డా.ఎన్ రాజశ్రీ, పి.విజయ్ కుమార్, డా.వి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల నిర్మూలనలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్ సైనికుడిలా ప్రచారపోరాటం చేయాలని ఆకాంక్షించారు. డ్రగ్స్ సంబంధించిన ఎలాంటి సమాచారం ఉన్నా టోల్ ఫ్రీ నెంబర్ 1908 కి తెలపాలని కోరారు. ఎ.ఎన్.బి. సిఐ రామ్ ప్రసాద్ పలు డ్రగ్స్ బాధిత కేసులను,వాటి పరిణామాలను ఉదహరించి పిపిటీతో ప్రసంగించగా, ఉప్పల్ సిఐ ఎలక్షన్ రెడ్డి డ్రగ్స్ వ్యతిరేక చట్టాలు- సెక్షన్లు - శిక్షలు తెలిపారు. ఎన్ఎ స్ ఎస్ వాలంటీర్ సిహెచ్.యమున యువతకు పునరావాసం, డీ అడిక్షన్ అనే అంశాలపై ప్రసంగించింది. ఎన్ఎస్ఎస్‌పిఓ జె.విశ్వనాథ్ కుమార్ మాట్లాడుతూ డ్రగ్స్ కీ, నేరాలకీ మధ్యగల సంబంధాల దృష్ట్యా తెలంగాణాని డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దే బాధ్యత యువతదే అన్నారు. రసాయన శాస్త్ర అధ్యాపకులు కె.గీత మాట్లాడుతూ వివిధ రకాల డ్రగ్స్ లను ఉదహరించారు. డా.జి.తిరుపతయ్య మాట్లాడుతూ డ్రగ్స్ వల్ల కలిగే దుష్పరిణామాలపై సంపూర్ణ అవగాహన కల్పించడమే ఈ శిక్షణా కార్యక్రమం ప్రాథమిక లక్ష్యమని అన్నారు. ఒకరోజు శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న వాలంటీర్లకి ధృవపత్రాలు అందజేశారు.

## శేషాద్రి ఫారంలో ఉచిత గర్భకోశ చికిత్స శిబిరం

నిజామాబాద్ జిల్లా పోతంగల్ తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 19: పోతంగల్ మండలంలోని శేషాద్రి ఫారం గ్రామంలో ఉచిత గర్భకోశ చికిత్స శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. శిబిరానికి పశు ఘనాభివృద్ధి సంస్థ, పశు సంవర్ధక శాఖ వారు శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ శిబిరంలో గర్భకోశ వ్యాధుల పశువులకు 13 సాధన చికిత్స ఐదు నటల నివారిణి 20మొత్తం 38 పశువులకు గాను వివిధ రకాల పరీక్షలు చేసి వాటికి మందులు ఇవ్వడం జరిగింది.ఈ శిబిరానికి మండల పశువైద్యాధికారి డాక్టర్ సిహెచ్. సురేష్ ట్రైనీ డాక్టర్లు అభిజిత్, బలరాం గోపాల మిత్ర సూపర్వైజర్ తిరుపతి గోపాలమిత్రులు సాయిలు, రియాజ్ మైత్రి రాజేష్ గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు....



## విహారయాత్రలో భాగంగా విద్యార్థుల లొంక రామేశ్వర స్వామి ఆలయ సందర్శన





కథలాపూర్ తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 19:చింతకుంట ప్రాథమిక పాఠశాలల విద్యార్థులు మరియు ప్రాథమిక పాఠశాలల పోతారం విద్యార్థులతో కలిసి ట్విన్నింగ్ కార్యక్రమం నిర్వహించారు. అలాగే శ్రీ లోంక రామేశ్వర స్వామిని దర్శించుకుని, ఆట పాటలతో సరదాగా గడిపారు. ఆ తర్వాతవిద్యార్థిని విద్యార్థులకు బంతి భోజనం ఏర్పాటు చేశారుఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అరిసెల్ల సుధాకర్ ,నునవత్ జగన్ , లు మరియు ఉపాధ్యాయులు వేణుగోపాల్ , రమేష్, మాధుర్య,పరమేశ్వరి,నందిని , శ్వేత లు పాల్గొన్నారు.

## ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు



ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 19, (తెలంగాణ పత్రిక):మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలో బుధవారం చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను స్థానిక చత్రపతి యువసేన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చత్రపతి శివాజీ మహారాజ్ 395వ జయంతి పురస్కరించుకొని చత్రపతి యువసేన అధ్యక్షులు కన్నాపురం కృష్ణాగౌడ్ ఆధ్వర్యంలో శివాజీ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం చత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, ధ్వజారోహణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు చౌదరి సుప్రభాత రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ బాదే చంద్రం, మాజీ కౌన్సిలర్ గజవాడ నాగరాజు, బీజేపీ నాయకులు శంకర్ గౌడ్, అవినాష్ రెడ్డి, చత్రపతి యువసేన సభ్యులు నవాత్ మహేష్, దోమకొండ రాములు, దోమకొండ చిన్న శ్రీనివాస్, ఎనిశెట్టి అశోక్, చింతల శేఖర్, యస్కే హైమద్, హస్నోద్దీన్, శ్రీకాంత్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## మందమర్రిలో శివాజీ జయంతి వేడుకలు



మందమర్రి టౌన్ ఫిబ్రవరి 19 (తెలంగాణ పత్రిక): మందమర్రిలో బుధవారం శివాజీ 395 వ జయంతిని హిందుబాదవుల ఆధ్వరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాత బస్టాండ్ నుంచి మార్కెట్ మీదగా పాల చెట్టు అక్కడి నుండి తిరిగి పాత బస్టాండ్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. శివాజీ మహారాజ్ కి జై అంటూ నినాదాలు చేశారు ధైర్యానికి, ధీరత్వానికి మరో పేరు శివాజీ అని పలువురు పేర్కొన్నారు. సమాజ హితం కోసం పని చేసిన శివాజీ మహరాజ్ ని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ వేడుకలో యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి

నేరేడుచర్ల (సూర్యాపేట జిల్లా) తెలంగాణ పత్రిక ప్రతినిధి :-ఫిబ్రవరి 19:నేరేడుచర్ల ఛత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో బుధవారం రోజు ఛత్రపతి శివాజీ జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక ప్రధాన కూడలి వద్ద శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ..శివాజీ మొగల్ ల సామ్రాజ్యాన్ని భూస్థాపితం చేసి హిందూ సామ్రాజ్యాన్ని గెలిపించిన మరాఠ యోధుడని కొనియాడారు.ఛత్రపతి శివాజీ పోరాటం స్ఫూర్తిదాయకమని,యువత ప్రతి ఒక్కరూ శివాజీ జీవిత చరిత్రని స్ఫూర్తిగా తీసుకొని నేటి భారతదేశంలో హిందువులపై జరుగుతున్న అక్రమాలను అరికట్టాలని కొనియాడారు.కార్యక్రమంలో దేవిరెడ్డి నాగిరెడ్డి,కాల్వ సైదులు,జింకల భాస్కర్,సరికొప్పుల నాగేశ్వరరావు,ఉప్పెల్లి ప్రవీణ్,కొణతం నాగిరెడ్డి,ఎడవెల్లి అరుణ్,అంబటి నాగేశ్వరరావు,కాలం నాగయ్య,రాజేష్ రెడ్డి,శంకర్ రెడ్డి,వీరబాబు,తాళ్లూరి రమేష్,కాంపెల్లి నారాయణరెడ్డి,మోహన్ రెడ్డి,ఉరిముళ్ల రామ్మూర్తి,మెట్టు శ్రీను,శ్రీనివాసరెడ్డి,శేఖర్,నరి నాయక్ ,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా శివాజీ జయంతి వేడుకలు



గంగాధర ఫిబ్రవరి 19 (తెలంగాణ పత్రిక) : గణేష్ యూత్ అధ్యక్షుడు బుర్ర అజయ్ ఆధ్వర్యంలో హిందువుల ఆరాధ్య దైవం అయిన ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను గంగాధర మండలం గట్టుభుత్కూర్ గ్రామంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కంకణాల విజేందర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రాజగోపాల్ రెడ్డి, రోమాల రమేష్, మల్కాపురం రాజేశం కసారం శ్రీకాంత్ గౌడ్, కంపెల్లి తిరుపతి, డైరెక్టర్ మహేష్, చుక్కల శ్రీనివాస్, మల్లరెడ్డి పుదరి శ్రీనివాస్, బుర్ర లక్ష్మీనారాయణ, గంగాధర్ వేణు గోపాల్, బుచ్చిరెడ్డి, గుండ రాజు, కుమార్ జితేందర్ కిరణ్ జగన్, శ్యామ్, మహేష్, యూత్ సభ్యులు యువజన నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు

## సంద్రాలపల్లి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థులని



**- అభినందించిన కొడిమ్యాల ఎస్సై సందీప్**

కొడిమ్యాల ఫిబ్రవరి 19.తెలంగాణ పత్రిక. కొడిమ్యాల మండల సంద్రాలపల్లి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థులు ఆదివారం 16-02-2025 రోజు సిరిసిల్లలో జరిగిన స్పార్క్ కుంగ్- ఫు అకాడమీ ఆఫ్ ఇండియా వారు నిర్వహించిన కుంగ్-ఫు,కరాటే చాంపియన్షిప్ 2025 లో 7.బంగారు,9.వెండి,కాంస్య పతకాలు సాధించారు.ఈ సందర్భంగా కస్తూర్బా పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొడిమ్యాల ఎస్.ఐ.సందీప్ విచ్చేసి విద్యార్థులను అభినందించారు. గెలుపొందిన విద్యార్థులకు కొడిమ్యాల ఎస్.ఐ,చేతుల మీదుగా బంగారు పథకాలు వెండి పతకాలు అందించారు. గెలుపొందిన విద్యార్థులు కడారి మాధురి, గోగుల బాలలక్ష్మి, గుండు ఐశ్వర్య, నేరెళ్ల ఐశ్వర్య, తిరుమణి సౌమ్య, తాపేట కీర్తన, దొంతర వేణి పూజ, గుంట భూమిక, బసనవేని మధుప్రియ, బసనవేని మానస, బొజ్జ రాఘవి, బుర్ర అర్చన, పల్లెపు వందన, సూర రమ్య, గరిగంటి హాసిని, బోనాల రేణుక పతకాలు, ట్రోఫీ,షీల్డ్ ను విద్యార్థులకు,కరాటే మాస్టర్ బి.లక్ష్మి రాజంకి అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల స్పెషల్ ఆఫీసర్ బి.లావణ్య , పాఠశాల సిబ్బంది మరియు కరాటే మాస్టర్ లక్ష్మి రాజం పాల్గొన్నారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు



జగిత్యాల టౌన్, ఫిబ్రవరి 19, ( తెలంగాణ పత్రిక): జగిత్యాల పట్టణం 36 వ వార్డు లోని కూరగాయల మార్కెట్ దగ్గర ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 390 కి పైగా యుద్దాలు చేసి ఏ ఒక్క యుద్ధంలో కూడా గెలుపు తప్ప ఓటమి ఎరుగని హైందవ వీరుడు శ్రీ శ్రీ శ్రీ ఛత్రపతి శివాజీ అని కొనియాడారు. శ్రీ శ్రీ శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి కి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో 36 వ వార్డు ఇంచార్జ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు గంగిపెల్లి వేణుమాధవ్, నిర్వాహకులు పిస్కా రాఘవ, ఆడువాల శశిధర్, గంగిపెల్లి రంజీత్, పవన్, రాచర్ల రాజు, ముడపెల్లి నీతున్, చేటుపెల్లి పవన్, మరియు యువత తదితరులు పాల్గొన్నారు.

# రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు ఖాయం..!

**- నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించిన ఘనత కాంగ్రెస్ దే..! -**
**- ఎమ్మెల్యే వంశీ కృష్ణ**
**- మతాల పేరుతో రాజకీయం నడవదు**
**- పట్టభద్రులందరు కాంగ్రెస్ వైపే చూస్తున్నారు**
**- గుత్తా అమిత్ రెడ్డి**
**- అన్ని వర్గాల సంక్షేమానికి కాంగ్రెస్ కట్టుబడి ఉంది**
**- డీసీసీ అధ్యక్షులు నర్సారెడ్డి**
**- బీసీలకు 42శాతం రిజర్వేషన్ లను కల్పిస్తున్న గొప్ప నాయకుడు రేవంత్ రెడ్డి**
**- మెదక్ కాంటెస్టెడ్ ఎంపీ నీలం మధు**



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, ఫిబ్రవరి 19, (తెలంగాణ పత్రిక):త్వరలో జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి ఉట్కూరి నరేందర్ రెడ్డి గెలుపు ఖాయమని పట్టభద్రుల ఎన్నికల గజ్వేల్ ఇంచార్జి, అచ్చంపేట ఎమ్మెల్యే వంశీ కృష్ణ అన్నారు. బుధవారం గజ్వేల్ పట్టణంలో మాజీ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి అధ్యక్షతన ఉమ్మడి మెదక్ - నిజామాబాద్ -ఆదిలాబాద్ -కరీంనగర్ పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనం ఓ ప్రయివేట్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీ కృష్ణ మాట్లాడుతు ఎన్నో ఏళ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చి రాష్ట్రం ఇచ్చిన ఘనత సోనియా గాంధీకే దక్కుతుందని తెలిపారు. పదేళ్ల పాటు తెలంగాణను పాలించిన బిఆర్ఎస్ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చేసిందని ఆయన విమర్శించారు. గజ్వేల్ నియోజకవర్గ ప్రజలు కేసిఆర్ ను ఎమ్మెల్యేగా గెలిపించి రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రినీ చేస్తే ఆయన ప్రజలకు పదేళ్ల కాలంలో ఏనాడూ కూడా కలవలేదన్నారు. పదేళ్ల అధికారంలో కూడా ఫార్మ్ హౌస్ కే పరిమితం అయ్యారు కాబట్టే ఈ సారి ఓడగొట్టి ప్రతిపక్షంలో కూర్చోబెట్టరన్నారు. నిరుద్యోగుల పట్ల కాంగ్రెస్ పార్టీకే చిత్తశుద్ధి ఉందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఏడాది వ్యవధిలోనే అరవై వేల ఉద్యోగాలు ఇచ్చిందని ఆయన తెలిపారు. రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో పట్టభద్రులందరు విద్యా వేత్త ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డిని గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. డైరీ కార్పొరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి మాట్లాడుతూ మతాల పేరుతో రాజకీయం చేసే బీజేపీకి తెలంగాణలో స్థానం లేదన్నారు. మతాల చిచ్చు పెట్టి బీజేపీ రాజకీయంగా లబ్ధిపొందాలని చూస్తుందన్నారు. పట్టభద్రులందరు ఆలోచన చేసి తమ ఓటును వినియోగించుకోవాలన్నారు. దేశ భవిష్యత్తు యువత చేతిలో ఉందన్నారు. మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ ఇంచార్జి నీలం మధు మాట్లాడుతు స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42 శాతం ఇస్తామని ప్రకటించిందని తెలిపారు. బీసీల పార్టీ ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ పార్టీయేనన్నారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమించడమే అందుకు నిదర్శనం అన్నారు. దమ్ముంటే బిఆర్ఎస్ కి అధ్యక్షునిగా బీసీనీ నియమించాలని డిమాండ్ చేసారు. కాంగ్రెస్ పార్టీ యువతకు ఎంతో ప్రాధాన్యతనిస్తుందని ఆయన అన్నారు. యువత రాజకీయంగా ఎదగడమే రాహుల్ గాంధీ ఏకైక లక్ష్యమన్నారు. పార్టీ కోసం కష్టపడుతూ ముఖ్యమంత్రి మీదనే పోటీ చేసిన గొప్ప ధైర్యవంతుడు తూముకుంట నర్సారెడ్డి అని కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు ఆయనను కొనియాడారు. డీసీసీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల సంక్షేమంకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన ఒక్కొక్క హామీని నెరవేర్చుకుంటూ రేవంత్ రెడ్డి ముందుకు వెళుతున్నారని ఆయన అన్నారు. బిఆర్ఎస్ పాలనలో ఒక్కరికి కూడా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు కట్టియ్యలేదని విమర్శించారు. రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కార్యకర్తలు అందరు కష్టపడి కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి ప్రతిపాదించిన అభ్యర్థి నరేందర్ రెడ్డినీ గెలిపించి తమ సత్తా చాటాలన్నారు. మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఎలక్షన్ రెడ్డి మాట్లాడుతు టిఆర్ఎస్ బిఆర్ఎస్ గా మారినప్పుడే తెలంగాణలో ఖతం అయిందని అని ఎద్దేవా చేసారు. గజ్వేల్ ప్రజలు మూడుసార్లు కేసీఆర్ ను ఎమ్మెల్యేగా గెలిపిస్తే దర్శన భాగ్యం కూడా ఇవ్వని గొప్ప నాయకుడని సెటైర్లు వేశారు. కల్వకుంట్ల కుటుంబంలో ప్రస్తుతం కుర్చీ కొట్లాట జరుగుతుందన్నారు. గజ్వేల్ పట్టణంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎన్నికల ఇంచార్జి, అచ్చంపేట కాంగ్రెస్ ఎమ్మెల్యే వంశీ కృష్ణ, డెయిరి కార్పొరేషన్ చైర్మన్ గుత్త అమిత్ రెడ్డి, మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్, మాజీ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మన్ లు ఎలక్షన్ రెడ్డి, మడుపు భూం రెడ్డి, డీసీసీబీ అధ్యక్షులు చిట్టి దేవేందర్ రెడ్డి, గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు ఆంక్షరెడ్డి, మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు విరుపాక శ్రీనివాస్ రెడ్డి, వాసరి లింగారావు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్ లు, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, గ్రామాల గ్రామ పార్టీ అధ్యక్షులు, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్న ఈ కార్యక్రమం కార్యకర్తల్లో నూతన ఉత్సాహం నింపింది.

# జోరుగా మట్టి దందా..అక్రమ తవ్వకాలు భూమి కబ్జా

**- ప్రభుత్వ భూములు కాపాడే అధికారులు లేరా....?**
**- ఎమ్మెల్యే ఫోన్ రావడంతో పట్టుకున్న వెహికల్స్ ను వదిలేసిన ఎమ్మార్వో**
**- భూమాపియాకు అధికారుల అండ దండాలు పుష్కలం**
**- మట్టి మాఫియా,కబ్జాదారులకు స్థానిక లీడర్లు సహకరిస్తున్నారని ప్రజలు ఆరోపణలు**

తెలంగాణ పత్రిక,వేములపల్లి ఫిబ్రవరి 19: రోజురోజుకు భూముల ధరలు వేగంగా ఆకాశాన్ని తాగుతున్నాయి.ఎప్పటికైనా భూమి విలువ పెరుగుతుంది కానీ తగ్గదని తెలుసుకున్న కబ్జా మాఫియా చెరువు కట్ట సమీపంలో ని ప్రభుత్వ ఏనే పై కన్నేసి పెద్ద పెద్ద బండరాలను,గుండ్లను తొలగించి మట్టి రవాణా చేసి భూమి కబ్జా.వేములపల్లి మండల పరిధిలోని ఆమనగల్లు గ్రామంలో గత 15 సంవత్సరాల నుండి వందల ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జా చేశారు. ప్రభుత్వం ఆధీనంలో ఉన్నటువంటి ఏనేను నిరంతరం కబ్జా చేస్తున్న మాఫియా.నాణ్యమైన మట్టి కనిపిస్తే చాలు అక్రమార్కులు అక్కడ వాలిపోతారు, ప్రభుత్వ భూములు చెరువు శిఖం భూములు ఇలా ఏమైనా మట్టి ఉంటే చాలు ఇక మాఫియా కంట్లో పడితే అంతే.అధికార పార్టీ నాయకులు తెలుసు అధికారులు తెలుసు పోలీసులకు తెలుసు అని బుకాయిస్తూ... మట్టి తవ్వి ప్రైవేట్ పనులకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు.వేల ట్రక్కుల మట్టి తరలిపోతున్న అధికారులు ఎవరూ పట్టించుకోరు.గ్రామంలో మట్టి మాఫియా అక్రమంగా ప్రభుత్వ భూమిలో మట్టి తవ్వకాలు చేస్తున్నారని ప్రజలు అధికారులకు సమాచారం అందించిన నిమిషంలోనే మాఫియాకు సమాచారం అధికారులు ఫార్మాలిటీ ప్రకారం రావడం వెళ్లిపోవడం అధికారులు వచ్చేలోపు తగిన సమాచారం మేరకు మట్టి మాఫియా గ్యాంగ్ వెహికల్స్ తో పాటు జంప్. ఈ మధ్యకాలంలో అమనగల్లు గ్రామంలో మండల రెవెన్యూ అధికారులు తాసిల్దార్, ఆర్ఆర్ ఐ, మట్టి మాఫియాకు సంబంధించిన వెహికిలను పట్టుబడి చేసి సీల్ చేయాల్సిన అధికారులు ఎమ్మెల్యే ఫోన్ రావడంతో వదిలేసి వచ్చిన అధికారులు....! అధికారులు కబ్జా చేసిన ప్రదేశానికి రావడం చూసి వెళ్ళిపోవడం ఇక అంతే సంగతులు.మట్టి మాఫియా నాలుగు రోజులు ఆపడం మరల స్టార్ట్ చేయడం గత సంవత్సరం నుండి ఇదే జరుగుతుంది.గ్రామంలో మట్టి వ్యాపారం మూడు పువ్వులు,ఆరు కాయలుగా మాదిరిగా సాగుతుందని ప్రజలు పేర్కొంటున్నారు.

### పగలు రాత్రి తేడా లేదు...

మట్టి ట్రాక్టర్లు రోడ్డు ఎక్కాయి అంటే ఇక అంతే సంగతులు మిగతా వాహనాలు ఎక్కడెక్కడ ఆగిపోవాల్సిందే. ఎందుకంటే వాటి స్పీడ్ కు అడ్డు లేకుండా పోయింది, దుమ్ము ధూళి విపరీతంగా ఎగిసిపడుతుంది. పగలు రాత్రి తేడా లేకుండా మట్టి రవాణా వాహనాలు రాకపోకలు సాగిస్తుండడంతో స్థానిక ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

### అక్రమ రవాణా..

పెరుగుతున్న నిర్మాణాల కోసం మట్టికి విపరీతమైన డిమాండ్ పెరిగింది. ట్రాక్టర్లతో యదేచ్చగా మట్టిని తరలిస్తూ తమనెవరు ఏం చేస్తారు లే అన్నట్టుగా అక్రమాలకు పాల్పడుతున్నారు.డిమాండ్ నీ బట్టి ఒక్కో చోట ఒక్కో ధరతో అమ్ముకుంటూ జేబులు నింపుకుంటున్నారు. గ్రామంలో యథేచ్ఛగా ప్రకృతి వనరుల ధ్వంసం



జరుగుతోంది. అయితే ఈ దందా వెనక అధికారులు ఉన్నారని, అక్రమార్కులు ఇచ్చే కాసులకు కక్కుర్తి పడి చర్యలు తీసుకోవడం లేదని విమర్శలు వస్తున్నాయి.

### అనుమతులు ఇలా...

మట్టి అవసరమైన వారు ముందుగా రెవెన్యూ, మైనింగ్ శాఖలకు దరఖాస్తు చేసుకుంటే ఆయా శాఖల వారు స్థలాన్నిపరిశీలించి అనుమతి ఇస్తారు. మీటర్ మట్టికికొంత చలానా చెల్లించి మట్టి తోలకాలు చేయాలి.ఒకవేళ అనుమతి తీసుకున్న దానికంటే ఎక్కువగా మట్టి తోలకాలు సాగిస్తే లోకాయుక్తలో ఫిర్యాదు చేస్తే వ్యాపారికి జరిమానా విధిస్తారు. ప్రస్తుతంమట్టి తోలే వారేవరికి అనుమతులు లేవని సమాచారం. ఇంకా మట్టి తోలే వాహనాల కు కూడా చాలా వరకు సరైన ధ్రువీకరణ పత్రాలు కూడ లేవు. ఇప్పటికైనా ఉన్నాతధికారులు స్పందించి మట్టి దందా నీ చేస్తున్న అక్రమార్కులను మట్టు పెట్టాలని, మట్టి మాఫియాకు సహకరించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# నిరుద్యోగుల ఆకాంక్షలు నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం..

**- ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు పట్టం కట్టండి..**
**- ఇతర పార్టీల మాయమాటలు నమ్మవద్దు, కాంగ్రెస్ ప్రభుత్వంతోనే నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు..**
**-కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు**

కరీంనగర్, ఫిబ్రవరి 19 (తెలంగాణ పత్రిక) :రాష్ట్రంలో నిరుద్యోగుల ఆకాంక్షలు నెరవేర్చడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. నిరుద్యోగులకు, గ్రాడ్యుయేట్లకు అపన్న హస్తమందిస్తున్న కాంగ్రెస్ పార్టీని ఎమ్మెల్సీ ఎన్నికల్లో దీవించాలని కోరారు. బుధవారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీను నిలబెట్టుకునేందుకు రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరంతరం పాటుపడుతున్నారని పేర్కొన్నారు. ఇందుకు అనుగుణంగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో జాబ్ క్యాలెండర్ రూపొందించి అమలు చేస్తున్నారని చెప్పారు. నిరుద్యోగులకు ఎప్పటికప్పుడు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకే ఒక రోడ్డు మ్యాప్ ఉండేలా జాబ్ క్యాలెండర్ ను ప్రవేశపెట్టారని పేర్కొన్నారు. గత బిఆర్ఎస్ పాలకులు నిరుద్యోగులను నిలువున ముంచారని, వారిని రోడ్డున పడేశారని మండిపడ్డారు. ఉద్యమ సమయంలో వాడుకొని అధికారంలోకి రాగానే నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించకుండా



కేసీఆర్ ఇంట్లో మాత్రం కుటుంబ సభ్యులందరికీ ఉద్యోగాలు కల్పించారని ఆరోపించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపితో పాటు ఇతర పార్టీల అభ్యర్థులు చెబుతున్న మాయమాటలను గ్రాడ్యుయేట్లు, నిరుద్యోగులు నమ్మవద్దని సూచించారు. నిరుద్యోగులకు నిరంతరం నీడలా తోడుగా ఉండేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని పేర్కొన్నారు. త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గ్రాడ్యుయేట్లు గెలిపించాలని వెలిచాల రాజేందర్ రావు కోరారు. త్వరలో రాష్ట్రంలో పెద్ద ఎత్తున ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నదని, ఈ విషయాన్ని గ్రాడ్యుయేట్లు, నిరుద్యోగులు గమనించాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీని ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆశీర్వదించాలని రాజేందర్ రావు కోరారు.

# ఘనంగా చత్రపతి శివాజీ 398 జయంతి వేడుకలు



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఫిబ్రవరి 19. (తెలంగాణ పత్రిక (ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, గూడూరు ఆశ్రమ యుపిఎస్. బాయ్స్ యందు ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో, ఘనంగా చత్రపతి శివాజీ 398వ జయంతిని ప్రధానోపాధ్యాయులు ఈసం సురేందర్ రావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు పార్నంది రామయ్య మాట్లాడుతూ.. శివాజీ తన తెలివితేటలలో ప్రసిద్ధి గాంచినవాడు. ఆ సద్గుణం వల్లే మొగలులపై అనేక యుద్ధాల్లో విజయం సాధించారు. మహారాష్ట్ర లోని, కొంకన్ వైపును రక్షించడానికి నావికాతలం అనే భావనను ప్రవేశపెట్టి, మొదటి భారతీయ పాలకుల్లో ఆయన ఒకరు బెటాలయంలో అనేక మంది ముస్లింల సైనికులను నియమించుకున్నాడని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి ప్రభాకర్, జిల్లా కార్యదర్శి మోకాళ్ళ వెంకన్న, దారం శ్రీనివాస్, వట్టం సుధాకర్, కె. పాపయ్య, యశోద, బాలు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన సిపిఎం నాయకులు



కొండపాక, ఫిబ్రవరి 19,(తెలంగాణ పత్రిక): కొండపాక మండలం సిర్సనగండ్ల గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు దెబ్బట ముత్తయ్య అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న సిపిఎం, సీఐటీయూ నాయకులు మృతదేహన్ని సందర్శించి, మృతదేహంపై పార్టీ జెండాను ఉంచారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆయన మృతి పార్టీకి తీరని లోటని, ఆయన మృతి చాలా బాధకరమన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అమ్ముల బాల్ నర్సయ్య, పశువుల యాదగిరి, జాలిగామ ప్రభాకర్, పల్లె శ్రీనివాస్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# శివాజీ మహారాజ్ కి వినమ్ర వందనం సమర్పించిన కుకునూరుపల్లి



## - శివాజీ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించిన శివాజీ సేన

కుకునూరుపల్లి, ఫిబ్రవరి 19,(తెలంగాణ పత్రిక): శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా కుకునూరుపల్లి మండల కేంద్రంలో బుధవారం కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. విశ్వ హిందూ పరిషత్ మండల అధ్యక్షులు నంద కిశోర్ శర్మ, మండలంలోని శివాజీ యువజన సంఘాలు, వివిధ రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షులు అనుముల సంపత్ రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ పిష్క అమరేందర్, మాజీ సర్పంచ్ లు కిరణ్ చారి, బచ్చలి మహిపాల్, కోల రవీందర్, సదానంద గౌడ్, లింగం ముదిరాజ్,బోనాల రాజు, గౌరారం కృష్ణ, పాల్గొన్నారు. మాతపల్లి లో బీజేపీ మండల ఉపాధ్యక్షులు బోనాల రాజు పాఠశాలలో విద్యార్థులకు పండ్లు, అల్పాహారం, ప్లేట్లు పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు సదానంద గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

# జాజుల శ్రీనివాస్ తన సామాజిక వర్గం అభ్యర్థినే గెలిపించాలని కోరడం విడ్డూరం

## - గుంజపడుగు హరిప్రసాద్ బిసి కుల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు



కరీంనగర్ ఫిబ్రవరి 19 (తెలంగాణ పత్రిక) : బిసి కుల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ బుధవారం కరీంనగర్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తను మాట్లాడుతూ జాజుల శ్రీనివాస్ గౌడ్ విలేకరుల సమావేశంలో పట్టబదులు నియోజకవర్గ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ ను గెలిపించాలని కోరడం బీసీ సంఘం నాయకునిగా జాజులకు తగదని బీసీ అభ్యర్థులు ఇంకా బరిలో ఉన్నప్పటికీ తన సామాజిక వర్గానికి చెందిన ఒకే వ్యక్తి పేరు చెప్పి గెలిపించాలని కోరడం మిగిలిన బిసి అభ్యర్థులను అవమాన పరచడమే అవుతుంది అన్నారు. బిసి ఉద్యమాలు నడిపే జాజుల శ్రీనివాస్ గౌడ్ బీసీ నాయకుడుగా చెప్పుకుని కేవలం ఒక సామాజిక వర్గానికే పరిమితమై పనిచేయడం బీసీ వాదాన్ని తలకెత్తుకోవడం చిత్రంగా ఉందని తెలిపారు. పట్టభద్రుల నియోజకవర్గ నోటిఫికేషన్ వచ్చిన నుండి కేవలం ప్రసన్న హరికృష్ణ కోసమే జాజుల ఇక్కడికి రావడం సమావేశాలు పెట్టడం వారికి మద్దతు ఇవ్వాలని కోరడం మరియు బీసీ ఉద్యమ నేతకు వారు ప్రసన్న హరికృష్ణకు ఓటు వేయాలని కోరడంలో వారికి ప్రసన్న హరికృష్ణకు జరిగిన ఒప్పందం ఏంటో ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉంది మండిపడ్డారు. తన ఉద్యోగ జీవితంలో 18 సంవత్సరాలు చదువు చెప్పాల్సిన కాలేజీ పిల్లలను గాలికి వదిలేసి తన సొంత ఎజెండాను అమలు చేసి తన దృష్టి అంత పుస్తకాల రచన మీదనే పెట్టి కోట్ల రూపాయలు దండుకొని ఈరోజు వారు ఎమ్మెల్సీ ఎలక్షన్ లోకి రావడం ప్రజలు అన్నీ కూడ గమనిస్తున్నారు అని పేర్కొన్నారు. అక్రమంగా కోట్ల రూపాయలు సంపాదించుకొని రాజకీయాలకు వచ్చి ప్రజాసేవ చేస్తామంటే నమ్మడానికి బిసి అమాయకులు కదాని ఉద్యోగంలో ఉన్న కాలం వారు ఎక్కడ బిసి ఉద్యమంలో పాల్గొనలేదు అని తెలంగాణ ఉద్యమంలో కనీసం జై తెలంగాణ అని నినాదం చేసిన సందర్భం కూడ లేదు అని పేద విద్యార్థుల కోసం చేసిన కృషి కూడ ఏమీ లేదు తెలిపారు.ఎందుకు హరికృష్ణకు ఓట్లేసి గెలిపించాలో జాజుల శ్రీనివాస్ గౌడ్ చెప్పాల్సిన అవసరం ఉంది అని తను ఒక అభ్యర్థికి మద్దతు పలుకుతే వారి ఆధ్వర్యంలో నడిచే జిల్లా కమిటీలు బిజెపి అభ్యర్థులకు మద్దతు ఇస్తున్నారు అని వారిలోనే ఐక్యత లేదు రాష్ట్ర సంఘానికి ఒక పద్దతి, జిల్లా సంఘానికి మరోక పద్ధతిని చూస్తే ప్రజలకు, పట్టభద్రులకు, అనేక అనుమానాలు కలుగుతున్నాయి. జాజులకు, హరికృష్ణ కు ఎలాంటి ఒప్పందం జరిగిందో ఆ ఒప్పందాన్ని బయట పెట్టాల్సిన అవసరం ఉంది అని అన్నారు. బీసీలలో చీలిక తెచ్చి కుట్రలు చేసే వారి పట్ల బీసీలందరూ అప్రమత్తంగా ఉండాలని బిసి కుల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు. ఈ సమావేశంలో బిసి కుల సంఘాల ఐక్యవేదిక నాయకులు పోన్నం అనీల్ గౌడ్, తూల భాస్కర్ రావు, గొట్టం మహేష్, గర్శకుర్తి విధ్యనగర్, భారతం అఖిల్, జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో యూత్ కాంగ్రెస్ కీలకం...

## - నియోజకవర్గ యూత్ అధ్యక్షులుగా సర్టిఫికెట్ అందుకున్న తుమ్మలపెల్లి సందీప్

నర్సంపేట ఫిబ్రవరి 19 (తెలంగాణ పత్రిక)రాష్ట్ర కాంగ్రెస్ పార్టీలో యూత్ కాంగ్రెస్ విభాగం కీలకమని నర్సంపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి నేతృత్వంలో ఈనెల 16నుండి 18వరకు మూడు రోజుల పాటు హైదరాబాద్ లోని మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని ఓ రిసార్ట్ లో జరిగిన సోనియమ్మ కుటీరం యువ క్రాంతి బునియాది శిక్షణ తరగతుల సమావేశానికి హాజరు కావడం జరిగిందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్ మాట్లాడుతూ నాకు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా అవకాశాన్ని కల్పించి, మూడు రోజుల పాటు హైదరాబాదులో జరిగిగే శిక్షణ తరగతుల్లో పాల్గొనే గొప్ప అవకాశాన్ని అందించిన జనహృదయనేత నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత నర్సంపేట శాసన సభ్యులు పెద్దలు దొంతి మాధవరెడ్డి కి నా ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తున్నానని అన్నారు, కాంగ్రెస్ పార్టీలో యూత్ కాంగ్రెస్ చాలా కీలకమని యూత్ కాంగ్రెస్ లో ఎవరైతే క్రియాశీలకంగా సమర్థవంతంగా చురుగ్గా పని చేస్తారో వారికి కాంగ్రెస్ పార్టీలో రాజకీయంగా ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని కాంగ్రెస్ పార్టీ జాతీయ రాజకీయాల్లో ఉన్న చాలా మంది ప్రముఖులు యూత్ కాంగ్రెస్ లో పని చేసిన వారేనని శిక్షణ శిబిరానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన పలువురు కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు మాట్లాడిన మాటలని ఆయన గుర్తు చేశారు, అదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రజా పాలన అందిస్తున్న పథకాలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ ఫలాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అండగా ఉంటూ వారి సమస్యలు పరిష్కరించే దిశగా యూత్ కాంగ్రెస్ నాయకులు అడుగులు వేయాలని సూచించారు, జాతీయ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్ సురభి దివెది జీ, జాతీయ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి సైద్ ఖాలీద్ అహ్మద్ జీ, తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్




అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి గార్ల చేతుల మీదుగా శిక్షణ తరగతుల సర్టిఫికెట్, యూత్ కాంగ్రెస్ బ్యాగ్, బహుమతులను, అందుకోవడం జరిగిందని వారు మాట్లాడుతూ అన్నారు.

# ఎలిగేడు మండల్ లో అంజిరెడ్డికి మద్దతుగా కామారెడ్డి ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం

ఎలిగేడు, ఫిబ్రవరి19, (తెలంగాణ పత్రిక) - ఎలిగేడు మండల కేంద్రంలో పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కామారెడ్డి బిజెపి ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి, జిల్లా అధ్యక్షులు కర్రీ సంజీవరెడ్డి ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి, టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య కొరకు ఎన్నికల ప్రచారం నిర్వహించినారు. ఈ సందర్భంగా కామారెడ్డి బిజెపి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ పట్టా బద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డికి పట్టాభద్రులు ఆశీర్వదించాలి అని నిరుద్యోగ యువతకు మాట ఇస్తున్నాం వెనుకకు ఫోను కూడా సంకల్పంతో పని చేస్తాం కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధిని చూసి ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపిస్తే నిరుద్యోగ యువతతో పాటు అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని అన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థులు మల్క కొమరయ్య అంజిరెడ్డి లకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సురభి



నవీన్ కుమార్, అడ్డగుంట తిరుపతి, రంజిత్ రెడ్డి, మల్లారెడ్డి, అంజయ్య, పరశురాం, బత్తిని శ్రీనివాస్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక డంపులపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసుల కొరడా..

కుకునూరుపల్లి, ఫిబ్రవరి 19,(తెలంగాణ పత్రిక): కుకునూరుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని వెలికట్ట గ్రామ శివారులో అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక డంపులపై బుధవారం సిద్దిపేట టాస్క్ ఫోర్స్, కుకునూరుపల్లి పోలీసులు సంయుక్తంగా దాడులు జరిపి ఇసుక డంపులను సీజ్ చేశారు. నిందితుడు మెరుగు రమేష్ తండ్రి సాయిలు అనే వ్యక్తి ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక డంప్ చేసి ఎక్కువ రేటుకు విక్రయిస్తున్నారని నమ్మదగిన సమాచారం పై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు కుకునూరు పల్లి పోలీసులు వెళ్లి రైడ్ చేసి ఇసుక డంపులను సీజ్ చేశారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ అధికారులు మాట్లాడుతు ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, పిడిఎస్ రైస్, మొరము, మట్టి అక్రమ రవాణా చేసిన మరియు పేకాట, జూదం, గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయించిన కలిగి



ఉన్న చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ ఆఫీసర్స్ 8712667445 ఆఫీసర్స్ 8712667447, 8712667446, నెంబర్లకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని అధికారులు తెలిపారు.

# ఆల్ట్రా బైట్ సిమెంట్స్ నిర్మాణానికి భూమి పూజ



మఠంపల్లి, ఫిబ్రవరి 19,(తెలంగాణ పత్రిక) సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం రఘునాథపాలెంలోని లలిత సిమెంట్స్ కర్మాగారం నిర్మాణ దశలో నిలిచి పోవడంతో ఆయొక్క కర్మాగారాన్ని బ్యాంకర్లు వేలం పాట నిరహించడం జరిగింది. వేలం లో ఆల్ట్రా బైట్ సిమెంట్స్ వారు లలిత సిమెంట్స్ ను దక్కించుకున్నారు.ఈమేరకు సంస్థ చైర్మన్ నన్నూరి జయరాం, ఎం డి దీక్షిత్ బాబులు బుధవారం భూమి పూజనిర్వహించారు. ఈకార్యక్రమంలో మంజునాథ్ శ్రీనివాస్, పందిరి పుల్లారెడ్డి, వై. శ్రీనివాస్ రెడ్డి(వై ఎస్ ఆర్ )పి ఏ సి ఎస్ చైర్మన్ జవ్వాజి రామచంద్రయ్య, కాంగ్రెస్ పార్టీ యువనాయకుడు మాఖం నరసింహారావు, మండల ఎస్సి సెల్ అధ్యక్షులు మాతంగి జోజి, మాజీ ఎం పి టి సి మేడి సామెలు, అమరారపు ప్రవీణ్, జాన్ బాబా, పల్లెగుంత దస్తగిరి, నాయుడు అంజినేయులు, నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ఫిబ్రవరి 19 (తెలంగాణ వ త్రి క )అన్నపు రెడ్డి ప ల్లి మండల మాజీ అధ్యక్షులు జిల్లా కౌన్సిలర్ మెంబర్ మండల కన్వీనర్ దేవీ బాల కిరణ్ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా శివాజీ మహారాజ్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి, ఓబీసీ మండల అధ్యక్షులు, మండల జనరల్ సెక్రటరీ, బీజేవైఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు

# కేఎం టివి ఆధ్వర్యంలో త్వరలో ఠాను నాయక్ సినిమా...



పాలకుర్తి/దేవరుప్పుల,ఫి బ్రవరి 19(తెలంగాణ పత్రిక): తెలంగాణ సాయుధ పోరాట యోధుడు జాటోత్ ఠాను నాయక్ జీవిత చరిత్ర ఆధారంగా కేఎం టివి ఆధ్వర్యంలో సినిమాను రూపొందించడానికి దేవరుప్పుల మండలం,ధర్మాపురం గ్రామానికి వెళ్ళి ఠాను నాయక్,దర్గ్యా నాయక్



కుటుంబసభ్యులను కలిసి ఠాను నాయక్ తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొన్న తీరును వారి కుటుంబసభ్యులను అడిగి తెలుసుకున్న కేఎం టివి చిత్రబృందం. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో పుట్టిన తెలంగాణ సాయుధ పోరాట యోధుడు,మహా వీరుడు ఠాను నాయక్ జీవిత చరిత్రను సినిమాగా రూపొంది స్తున్నందుకు మాకు చాలా గర్వంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో చిత్ర యూనిట్ బృందం మహ్మద్ ఖాసిం,భాస్కర్, రాజేష్,మాన్యపు భుజెందర్,దర్గ్యా నాయక్ కుటుంబ సభ్యులు శ్రీనివాస్,జ్యోతి,శక్రు,సోంలా, ఠాను,దర్గ్య, దాన్యా,తదితరులు పాల్గొన్నారు.

# అంజిరెడ్డికి అండగా పట్టభద్రులు...

**- ఎర్రబెల్లి సంపత్ రావు బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు.**

హుజురాబాద్ ఫిబ్రవరి 19 (తెలంగాణ పత్రిక)బిజెపి బలపరిచిన అభ్యర్థి అంజిరెడ్డికి పట్టభద్రులు అండగా ఉంటారని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు ఆశాభావం వ్యక్తం చేశారు. అంజిరెడ్డి గెలుపు కోసం జమ్మికుంట పట్టణంలో బిజెపి శ్రేణులు పట్టభద్రులను కలిసి ఓటు అభ్యర్థించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు మాట్లాడుతూ అంజిరెడ్డి సేవా భావంతో ఎస్ఆర్ అనే సంచంద సంస్థను నెలకొల్పి అనేక మంది పేద విద్యార్థులకు దుస్తులు,పుస్తకాలు కొనిచ్చాడని, సౌకర్యాలు లేక మూతబడుతున్న స్కూళ్లకు లక్షలాది రూపాయలు వెచ్చించి ఫర్నిచర్,ఇతర సౌకర్యాలు కల్పించి ఆదుకున్నాడని తెలిపారు. బస్టాండ్లు,,దేవాలయాలు,ప్రజలు అత్యధికంగా సంచరించే ప్రదేశాల్లో వాటర్ ప్యూరిఫయార్ మిషన్లు ఏర్పాటుచేసి వేలాది మంది ప్రజల ఆరోగ్యాలను కాపాడడానికి ప్రయత్నం చేశాడని కొనియాడారు. గత 20 సంవత్సరాలుగా నిరుద్యోగ యువతీ యువకులకు స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్స్ ఏర్పాటు చేసి ఎంతోమంది యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాడని, కరోన సమయంలో కోట్లాది రూపాయల నిత్యవసర వస్తువులు, సానిటైజర్లు ఉచితంగా పంపిణీ చేసాడని గొప్ప సేవా బావం కలిగిన వ్యక్తి అంజిరెడ్డి అని కితాబిచ్చాడు.అనేక రకాల హామీలతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను విస్మరించి ప్రజలను మోసం చేసిందని సంపత్ రావు దుయ్యబట్టాడు. ముఖ్యంగా నిరుద్యోగులకు అవకాశాలు కల్పించడంలో, వారిని ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని సంపత్ రావు మండిపడ్డాడు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్తూ ప్రపంచంలో భారతదేశానికి గుర్తింపు తెచ్చే విధంగా నరేంద్ర మోడీ ప్రభుత్వం పనిచేస్తుందని, సంపత్ రావు కొనియాడారు. నరేంద్ర మోడీకి మద్దతుగా పట్టభద్రులు అంజి రెడ్డి కి ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని సంపత్ రావు



పట్టభద్రులను కోరారు.సంపత్ రావు వెంట బీజేపీ జమ్మికుంట పట్టణ మాజీ అధ్యక్షుడు జీడి మల్లేష్,పల్లపు రవి,కొమ్ము అశోక్,రాచపల్లీ ప్రశాంత్, శ్రీవర్ధి ప్రవీణ్,జోరుక శ్రీనివాస్,శ్రివర్ధి అఖిల్ తదితరులు పాల్గొన్నారు..

# కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి మొండి చేయి...

**- రాష్ట్రాల హక్కులను లాక్కునే చర్యలు బడ్జెట్లో పెట్టిన బిజెపి.**
**- కార్పోరేటీకరణ, ప్రైవేటీకరణ కోసం బాటలు వేస్తున్న బిజెపి**
**- ఆరెస్సెస్ వ్యూహ్యాలు విద్యలో అమలుకు చర్యలు.**
**బడ్జెట్లో నిధుల కోతకు**
**- ఎస్ఎఫ్ఐజిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్**

తెలంగాణ దినపత్రిక ఆందోల్ నియోజకవర్గ ఫిబ్రవరి 19ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్ మాట్లాడుతూ కేంద్రం ప్రవేశ పెట్టిన బడ్జెట్లో దేశ విద్యారంగానికి మోదీ ప్రభుత్వం మొండి చేయి చూపింది. విద్యను మరింత కార్పోరేట్, ప్రైవేటు రంగానికి ధారదత్తం చేయడానికి బడ్జెట్లో చర్యలు తీసుకుంది. జిడిపిలో 0.5% మరియు విద్యా రంగానికి ప్రతిపాదించిన బడ్జెట్ కంటే బడ్జెట్లో 2% తక్కువ కేటాయింపులతో, ప్రభుత్వం ఇచ్చిన “100 శాతం మంచి నాణ్యమైన పాఠశాల విద్య” మరియు “సమ్మిళిత వృద్ధి” అనే దాని వాగ్దానం విఫలమైంది. పి.ఎం.-పోషన్ పథకం (మధ్యాహ్న భోజన పథకం కూడా అత్యంత తక్కువ నిధులు కేటాయించిన దానిలో ఉంది) గతం కంటే విద్యారంగానికి బడ్జెట్ కేటాయింపులో నామమాత్రంగా రూ. 0.2% పెరిగింది. 1,2467.39 కోట్ల నుండి రూ. 1,2500 కోట్లు మాత్రమే విద్యారంగానికి నిధులు పెరిగాయి. ఈ నిధులు యే మాత్రం విద్యా అభివృద్ధి కోసం సరిపోవు. జూన్ 2024 లో వచ్చిన పోషన్ ట్రాకర్ డేటా ప్రకారం, భారతదేశంలో 17 శాతం (2.7 కోట్ల మంది పిల్లలు) తక్కువ బరువుతో, 36 శాతం మంది మందగించి, 6 శాతం మంది ఎలాంటి అవకాశం అందకుండా వృధాగా ఉన్నారని వెల్లడించింది, ఈ లెక్కన ప్రస్తుతం కేటాయించిన కేటాయింపులు ఒక పిల్లవాడికి 5 పైసల మాత్రమే పెరిగాయి. సాక్ష్యం అంగన్వాడీ పథకానికి కూడా ఇదే విధమైన తగ్గింపులు బడ్జెట్లో ఉన్నాయి. -ఈరోజు విద్యార్థులలో భారతదేశం ఎదుర్కొంటున్న తీవ్రమైన పోషకాహార లోపం సమస్యల పట్ల నిర్లక్ష్యానికి ఈ కేటాయింపులు అద్దం పడుతున్నాయి.ఇప్పటికే పాఠశాల విద్యకు దేశంలో నిధుల కొరత తీవ్రంగా వేధిస్తుంది.ఈ నేపథ్యంలో, పాఠశాల విద్యకు రూ. 73,008 కోట్ల నుంచి రూ. 78,572 కోట్లకు నిధుల కేటాయింపు చేశారు. నిధులు 500 కోట్లు పెంచిన సవరించిన అంచనాలలో తగ్గించకుండా చర్యలు తీసుకోవాలిప్రైవేటు రంగంలో పరిశోధకులు కోసం ఈ బడ్జెట్లో కేటాయింపులు పెరిగాయి2024లో సైన్స్ అండ్ టెక్నాలజీ రంగంలో అభివృద్ధి కోసం 2024 బడ్జెట్లో ప్రకటించిన ప్రైవేట్ రంగ ఆధారిత పరిశోధన, అభివృద్ధి మరియు ఆవిష్కరణ చొరవ కోసం ప్రభుత్వం రూ. 20,000 కోట్లు కేటాయించింది, అదే సమయంలో ప్రభుత్వ పథకాలు రూ. 355 కోట్ల నుండి 7.89% పడిపోయాయి. కానీ రూ 327 కోట్లు ప్రైవేట్ సంస్థలకు మూలధనం ఇస్తూ వారి మార్కెట్ అవసరాలకు కేటాయింపులు ఉన్నాయి. ఈ రంగంలో సామాజిక రంగం సమస్యలు పై పరిశోధనలకు అవకాశం లేదు. ఇదొక ప్రమాదకర ధోరణి. సామాజిక రంగాన్ని విస్మరించి శాస్త్రీయ సాంకేతిక ఆవిష్కరణల పెరుగుతున్న ధోరణిని ఈ బడ్జెట్లో కనిపిస్తుంది.ఉన్నత విద్య కోసం 2025-26 బడ్జెట్ కేటాయింపులు నామమాత్రంగా రూ. 47619.77 కోట్ల నుండి రూ. 50077.95 కోట్లకు కేవలం 5% పెరుగుదలను చూపుతాయి, కానీ ఇది 5.22% ద్రవ్యోల్బణం రేటును లెక్కించినప్పుడు ఎటువంటి మార్పును చూపించదు. వాస్తవానికి, ఈ సంవత్సరం బడ్జెట్లో ఉన్నత విద్య వాటా 1% కంటే తక్కువగా ఉంది.కానీ వ్యయాన్ని చూసినప్పుడు అంచనాలు మరింత మసకబారుతున్నాయి.బడ్జెట్లో 10 కోట్ల నుండి 50 కోట్లకు బడ్జెట్ కేటాయింపులు పెరిగాయి. కానీ పెరిగినవి( ఐకెఎస్) “ఇండియన్ నాలెడ్జ్ సిస్టమ్స్” పేరుతో జ్ఞాన వేద విద్య పేరుతో తెలియని వేద విజ్ఞాన ఆవిష్కరణ పేరుతో తీవ్రమైన విద్యా వ్యయాలను తగ్గించడాన్ని మనం చూస్తున్నాము. ఐకెఎస్ పేరుతో దీనికి అధిక నిధులు కేటాయింపులు చేశారు.ఇలా ఆరెస్సెస్ భావాజాలానికి అనుగుణంగా వేద విద్య పేరుతో తీసుకున్న ఈచర్యలు చాలా ఖచ్చితంగా ఒక సైద్ధాంతిక ఎత్తుగడ, నకిలీ సైన్స్ మరియు సంఘ్ సంస్కరణలు ,వక్రీకరించిన చరిత్ర యొక్క సంస్కృతీ సంస్కరణల వైపు. ప్రపంచ స్థాయి ఇన్‌స్టిట్యూషన్స్ స్కీమ్, “స్థూలమైన ప్రపంచ స్థాయి విద్యా మరియు పరిశోధన సౌకర్యాలను” ప్రోత్సహించే లక్ష్యంతో రూ. 1800 కోట్లు నుండి రూ. 475.12 కోట్లు ఉన్నత విద్యలో చేరిన 43 మిలియన్లకు పైగా విద్యార్థుల భవిష్యత్తును పణంగా పెట్టి ఒక దేశాన్ని వక్రీకరించిన పురాతన కాలం నాటి దృక్పథంలో రూపొందించాలనే ప్రభుత్వ లక్ష్యం స్పష్టంగా లేదు. ఈ విషయంలో అభివృద్ధి చెందిన దేశాలతో సమానంగా ఉండటం అసాధ్యమయ్యే స్థాయిలో భారతదేశం ఇప్పటివరకు సాధించిన విద్యావేత్తల మరియు పరిశోధనలలో పురోగతిని బలహీనపరచడానికి ప్రయత్నిస్తుంది.ఐఐటీలకు అదనపు మౌలిక సదుపాయాల కల్పన హామీ మూలధన వ్యయంలో 7% కోత విధించినది. ఇది బూటకానికి పరాకాష్ట. 2024-25లో 11.06 కోట్లు నుండి 10.27 కోట్లు వరకు. 2025-26లో. కేవలం ఐఐటీలు, ఐఐఎంలు మాత్రమే కాకుండా అన్ని ఇతర కేంద్రీయ విశ్వవిద్యాలయాల్లో మౌలిక సదుపాయాలు నాసిరకంగా ఉన్న నేపథ్యంలో వాటి అభివృద్ధి కోసం చర్యలు ఆర్థిక మంత్రి ప్రసంగంలో ఎలాంటి ప్రస్తావన కనిపించలేదు. 2023-24తో పోలిస్ యు జి సికి నిధుల కేటాయింపు 47% తక్కువగా ఉన్నందున, సెంట్రల్ యూనివర్శిటీలకు వచ్చే మొత్తం గ్రాంట్లలో 3% కంటే ఎక్కువ హెచ్




టి ఎఫ్ ఎ లోన్‌ల అసలు మరియు వడ్డీ కింద చెల్లించబడుతుంది. ఐఐటీలు, ఐఐఎస్ఈఆర్‌లు మరియు ఐఐఎంలకు గ్రాంట్ల విషయంలో కూడా ఈ పరిస్థితి భిన్నంగా లేదు. సెంట్రల్ యూనివర్శిటీలకు 2024-25లో 372 కోట్ల నుండి 2025-26లో 462 కోట్లకు పెరిగిన హెచ్ ఇ ఎఫ్ ఏ లోన్‌ల వాటా ప్రభుత్వ నిధులతో కూడిన విశ్వవిద్యాలయాలలోకి ప్రైవేట్ మూలధనం యొక్క పెరుగుతున్న ప్రవాహాన్ని గుర్తించింది, ఈ సంస్థల స్వయంప్రతిపత్తికి రాజీ పడే ప్రమాదం ఉంది. దేశంలో ఉన్నత విద్యను అభివృద్ధి చేయకపోవడంతో విద్యార్థులు అమెరికా, ఆస్ట్రేలియా, జార్జియా, చైనా, యు.కె. లాంటి దేశాలు వలసలు పోతున్నారు. దీని గురించి కనీస ప్రస్థావన బడ్జెట్లో లేదు. దేశంలో ఎన్.ఈ.పి. అమలు చేయాలంటే (4,82,100 కోట్లు) నిధులు అవసరం అని అంచనా వేసిన బిజెపి ఈ రకమైన నిధులు ఇవ్వలేదు. విద్యావేత్తలు, మేధావులు గత అనేక సంవత్సరాలు నుండి కోరుతున్నట్లు జి.డి.పి.లో 6% నిధులు కేటాయింపు కూడా లేదు.ఎన్ ఇ.పి.తో, ప్రభుత్వం విద్యను సరుకుగా మార్చడానికి తన చర్యలతో వేగవంతం చేస్తోంది, ఇది సమాజంలోని సంపన్న వర్గాలకు మరింత అందుబాటులో ఉండేలా చేస్తుంది, అదే సమయంలో అట్టడుగు నేపథ్యాల నుండి విద్యార్థులకు నిధులు సమకూర్చే విద్య నుండి మినహాయించే వాతావరణాన్ని ప్రోత్సహిస్తుంది. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ఇచ్చిన హామీలైన జిల్లాకో నవోదయ విద్యాలయం, సైనిక పాఠశాలలు, ఏకలవ్య పాఠశాల, ములుగు ట్రైబల్ యూనివర్శిటికి నిధులు కేటాయింపు లాంటి వాటికి చోటులేదు.రాష్ట్రాల హక్కులు లాక్కుని తన విద్య కేంద్రీకరణ కోసం, కార్పోరేటీకరణ కోసం పూనుకుంటుంది. ఈ చర్యలకు వ్యతిరేకంగా విద్యార్థులు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలలో పాల్గొన్నలని పిలుపు ఇస్తుంది...ఈ కార్యక్రమంలో %ంటఱ% జిల్లా అధ్యక్షులు టి రాజేష్ ఎర్రోళ్ల, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ,వాణి, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు , విష్ణువర్ధన్, ఎస్ఎఫ్ఐ నాయకులు మల్లేశం , దుర్గ ప్రసాద్, రవి, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# కిష్టంపేట లో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు



తెలంగాణ పత్రిక. చందుర్తి మండలం. ఫిబ్రవరి 19. చందుర్తి మండలం కిష్టంపేట గ్రామం లో చత్రపతి శివాజీ 395 వ జయంతి వేడుకలను బుధవారం అరే క్షత్రియ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మొదట చత్రపతి శివాజీ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు అర్పించారు . ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు, కుల సంఘ సభ్యులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా అరే సంక్షేమ సంఘం అధ్యక్షులు వుగిలే శ్రీనివాస్ మాట్లాడుతూ,భారతదేశ రక్షకుడు వీర శివాజీ పరమత సహనం కలిగిన దేశ వ్యతిరేకులకు సింహస్వప్నం లాంటి వాడని చెప్పుకొచ్చారు .ఈ కార్యక్రమం లో అరే క్షత్రియ సంఘ అధ్యక్షులు వుగిలే శ్రీనివాస్,ఉపాధ్యక్షులు అంబిరి నందయ్య,గౌరవ అధ్యక్షులు మాంజటి గోపాల్,కుల సభ్యులు, నాయకులు పాల్గొన్నారు

# అంగన్వాడీ సెంటర్ లో అయోడిన్ పై అవగాహన




గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 19 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో ఆశీర్వాద్ స్మార్ట్ ఇండియా, ఇన్స్టిట్యూట్ గ్లోబల్ డెవలప్మెంట్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో స్థానిక అంగన్వాడీ సెంటర్ లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ అయోడిన్ లోపం ద్వారా యుక్తవయస్సు మహిళల్లో గర్భిణీ స్త్రీలకు బాలింతలకు పిల్లల్లో మందబుద్ధి,శారీరక ఎదుగుదల లోపిస్తుందని, గాయిటర్, థైరాయిడ్ వంటి రుగ్మతలు వస్తాయని అందుకు గర్భవతులు, పాలిచ్చే తల్లులు, విద్యార్థులు అయోడిన్ ఉన్న సీ ఫుడ్ అయినటువంటి చేపలు, రొయ్యలు, మరియు కూరగాయలు, పాలు,పెరుగు నాణ్యమైన పౌష్టిక ఆహారం, మంచి భోజనం తీసుకోవాలని ఐ జి డి ద్వారా వివరించారు.ఇట్టి కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ సంగీత అంగన్వాడీ టీచర్స్ మమత తదితరులు పాల్గొన్నారు

# యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీల ఎంపిక...

మునగాల - ప్రతినిధి, ఫిబ్రవరి19, (తెలంగాణ పత్రిక) మునగాల మండలంలోని గణపవరం, కొక్కిరేణి, తిమ్మారెడ్డి గూడెం, గ్రామాలలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులను, కార్యదర్శులను గ్రామంలో పార్టీ అధ్యక్షులు, పార్టీ బాధ్యుల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గణపవరం యూత్ అధ్యక్షుడిగా మేదం దుర్గాప్రసాద్, కార్యదర్శిగా పచ్చిపాల నాగరాజు, కొక్కిరేణి యూత్ అధ్యక్షుడిగా పిల్లి నరేష్, కార్యదర్శిగా కాముల్ల పవన్, తిమ్మారెడ్డి గూడెం యూత్ అధ్యక్షుడిగా కోచర్ల భారత్ బాబు, కార్యదర్శిగా తిమ్మారెడ్డి మధుసూదన్ రెడ్డి, ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి మునగాల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తక్కెలపాటి సాయి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర యూత్ కమిటీ పిలుపుమేరకు స్థానిక శాసన సభ్యురాలు పద్మావతి ఆదేశానుసారం, మండల పార్టీ అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి సూచనల మేరకు మండలంలోని ప్రతి గ్రామంలో యువజన కమిటీలను నియమించనున్నట్లు తెలిపారు. నూతనంగా ఎన్నికైన కమిటీ అధ్యక్ష కార్యదర్శులకు, కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో యువత ముందల నుండి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేసే ప్రజలకు తీసుకువెళ్లి మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థలను గెలుచుకొని కోదాడ శాసనసభ్యురాలు నలమాధ ఉత్తమ్ పద్మావతి కి కానుకగా ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ ఉపాధ్యక్షుడు అమరబోయిన మట్టయ్య, కాలే సామెల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోటు అశోక్, పిఏసిఎస్ డైరెక్టర్ పచ్చిపాల శ్రీను,



బూసిపల్లి శ్రీనివాస్ రెడ్డి, సూరేపల్లి రమేష్ వజన నాయకులు షేక్ పాషా, మునగలేటి వీరబాబు, పచ్చిపాల నవీన్ పాల్గొన్నారు.

# యువత చత్రపతి శివాజీ అడుగు జాడల్లో నడవాలి...

నార్సింగి ఫిబ్రవరి 19 తెలంగాణ పత్రిక మెదక్ జిల్లా నార్సింగి మండలం నర్సంపల్లి పెద్ద తండాలో చత్రపతి శివాజీ 395 వ జయంతి వేడుకలు యువ నాయకుడు భాషా, నితిన్ నాయక్ ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం శివాజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ చరిత్రలో స్ఫూర్తి దాయక మని, యువత చత్రపతి శివాజీ అడుగు జాడల్లో నడవాలని అన్నారు. ఛత్రపతి శివాజీ హిందూ ధర్మాన్ని, హిందూ సంస్కృతిని, హిందూ సమాజాన్ని సం రక్షించిన వారిలో అగ్రగణ్యుడి గా పేరుగాంచిన వీరుడని, మొఘలుల బారి నుండి భారతదేశాన్ని కాపాడటంలో శివాజీ మహారాజ్ విజయాన్ని సాధించారని కొనియాడారు. ధైర్యసాహసాలకు ప్రతీకగా నిలిచారని, ఆనాడు శివాజీ మహారాజ్ చెప్పిన స్ఫూర్తిదాయకమైన మాటలు నేటికీ అందరికీ ఆచరణీయ మని అన్నారు. గెలవడమే లక్ష్యం అయినప్పుడు, దానిని సాధించేందుకు ఎంతటి కష్టానికి అయినా సిద్ధంగా ఉండాలని ఛత్రపతి శివాజీ మహారాజ్ చెప్పేవారని అన్నారు. కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ బిక్యా నాయక్ , సందీప్, వినోద్, మోహన్, నవీన్, జగన్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



# పోతంగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

నిజామాబాద్ జిల్లా పోతంగల్ తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 19పోతంగల్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మితంగా నిజామాబాద్ జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తనిఖీ చేశారు. వైద్య సిబ్బంది సమయపాలన పాటిస్తూ రోగుల పట్ల వైద్య సేవలు అందించే సమయంలో నిర్లక్ష్యంగా ఉండరాదని సూచించారు. ప్రాథమిక కేంద్రంలోని ల్యాబ్ ను పరిశీలిస్తూ వివరాలను అడిగి తెలుసుకున్నారు రోగులపట్ల అందించే వైద్యం గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. రోగులకు వైద్యం చేసే సమయంలో జాగ్రత్తలను పాటించాలని సూచించారు. అనంతరం కోటగిరి మైనార్టీ బాలుర జూనియర్ రెసిడెన్షియల్ కళాశాలను తనిఖీ చేశారు వంటగదులను పరిశీలిస్తూ పరిశుభ్రతను పాటించాలని ప్రిన్సిపాల్ కు ఆదేశించారు విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని మెనూ ప్రకారం అందించాలని సూచించారు. ఆయన వెంట



తహసిల్దార్ కాంబ్లే గంగాధర్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మహమ్మద్ ముబీన్ ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

## జిల్లా రెడ్డి సంయుక్త కార్యదర్శి మంద బాల్రెడ్డికి సన్మానం



ముస్తాబాద్ ఫిబ్రవరి 19 (తెలంగాణ పత్రిక) ముస్తాబాద్ మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన మంద బాల్ రెడ్డి కి రాజన్న సిరిసిల్ల జిల్లా రెడ్డి సంయుక్త కార్యదర్శిగా మంద బాల్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా ఆయన కొండాపూర్ బిజెపి నాయకులు చిగురు వెంకన్న శాలువాలతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో చిగురు వెంకన్న గుడికందుల మహేందర్ నందం అజయ్ రాజు నిమ్మ శ్రీనివాస్ రెడ్డి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఛత్రపతి జయంతి వేడుకలు



చొప్పదండి, తెలంగాణ పత్రిక, ఫిబ్రవరి 19.ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా విశ్వ హిందూ పరిషత్ చొప్పదండి మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక తెలంగాణ చౌరస్తా వద్ద ఆయన చిత్రపటానికి పూలమాల వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ చొప్పదండి మండల అధ్యక్షులు పడకంటి క్రిష్ణ మాట్లాడుతూ హిందూ ధర్మపరిరక్షణ కోసం17 ఏళ్లకే శత్రువు వెన్నులో వణుకు పుట్టించిన గొప్ప యోధుడని,మొఘలులు సైతం వెనుకాడే విధంగా లక్ష సైన్యాన్ని తయారు చేసిన సమర్థుడని, 27ఏళ్ళపాటు యుద్ధభూమిలో వెన్నుచూపని శత్రుభయంకరుడిగా, హైందవజాతి రక్షనే ధ్యేయంగా విధర్మీయుల గుండెల్లో నిద్రించిన ధీరుడని అన్నారు.ఈ కార్యక్రమంలో వి.హి.ప నాయకులు చేపూరి సత్యనారాయణ, కటుకం మహేష్, యెన్నం మునిందర్, చెట్టిపెల్లి కిషన్, మంచికట్ల మల్లేష్ బత్తిని ప్రశాంత్, చిల్ల శ్రావణ్, ఓరుగంటి విష్ణువర్ధన్, గుండేటి శివశంకర్, తాడూరి రామకృష్ణ, శివకృష్ణ, జిట్ట కుమార్, అనుకారి సాయికృష్ణ, అనుమాండ్ల కోటేష్, గంగు సంపత్, అడెపు సురేష్, దుంపేటి కొండయ్య, జాగిరి రాజేందర్, ఎలిగేటి సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## పాస్ పోర్ట్ ఆఫీసులో కేసీఆర్



**- డిప్లొమాటిక్ పాస్ పోర్టు మార్చుకున్న మాజీ సీఎం**
**- సాధారణ పాస్ పోర్టు రెన్యూవల్ చేయించుకున్నట్టు సమాచారం**
**- వచ్చే నెలలో అమెరికాలోని మనవడి దగ్గరికి కేసీఆర్ పయనం**

తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బుధవారం ఉదయం పాస్ పోర్ట్ ఆఫీసుకు వెళ్లారు. తన డిప్లొమాటిక్ పాస్ పోర్టును అధికారులకు అందజేసి సాధారణ పాస్ పోర్ట్ ను రెన్యూవల్ చేయించుకున్నారు. ఆయన మనవడు, మాజీ మంత్రి కేటీఆర్ కుమారుడు హిమాన్షు అమెరికాలో ఉన్నత విద్యాభ్యాసం చేస్తున్నారు. వచ్చే నెలలో కేసీఆర్ అమెరికా వెళ్లి మనవడి దగ్గర కొన్నాళ్లు గడుపుతారని తెలుస్తోంది. ఈ క్రమంలోనే తన పాస్ పోర్ట్ మార్చుకున్నారని సమాచారం. ఉదయం ఎర్రవల్లి ఫామ్ హౌస్ నుంచి హైదరాబాద్ చేరుకున్న కేసీఆర్... సికింద్రాబాద్ లోని పాస్ పోర్ట్ ఆఫీసుకు వెళ్లారు.పాస్ పోర్ట్ రెన్యూవల్ తర్వాత అక్కడి నుంచి నందినగర్ లోని తన నివాసానికి చేరుకున్నారు. స్వల్ప విశ్రాంతి తర్వాత తెలంగాణ భవన్ కు చేరుకున్నారని బీఆర్ఎస్ వర్గాలు తెలిపాయి. దాదాపు 7 నెలల విరామం తర్వాత కేసీఆర్ తెలంగాణ భవన్ కు రావడం విశేషం. బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకలు, పార్టీ భవిష్యత్ కార్యక్రమాలపై నేతలకు దిశానిర్దేశం చేయనున్నట్లు తెలుస్తోంది. పార్టీ సీనియర్ నేతలతో సమావేశం సందర్భంగా ప్లీనరీ నిర్వహణ, పార్టీ సభ్యత్వ నమోదు, సంస్థాగత కమిటీలపై కీలక నిర్ణయం తీసుకుంటారని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి.

## నూతన వస్త్రాధారణ మహోత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డా సిద్దం ఉజ్వల్ రెడ్డి

జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (ఫిబ్రవరి 19) జహీరాబాద్ టౌన్ బసవ ఫంక్షన్ హాల్ లో ఝురాసంఘం మండలం దేవరంపల్లీ వాస్తవ్యులు ధన్నారం అనిత బస్వరాజు గారీ కుమారుల నూతన వస్త్రాధారణ మహోత్సవంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డా సిద్దం ఉజ్వల్ రెడ్డి వారితో పార్టీ మాజీ యం పి టి సి మల్లన్న పాటిల్ అశ్విన్ పాటిల్ నథానేయల్ నర్సింహా యాదవ్ మరియు తదితరులు పాల్గొన్నారు



## యువతరం యూత్ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు

గజ్వేల్ టౌన్, ఫిబ్రవరి 19, (తెలంగాణ పత్రిక): గజ్వేల్ పట్టణంలోని ఆర్అండ్ఆర్ కాలనీ పల్లెపహాడ్ గ్రామంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాలు యువతరం యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యువతరం యూత్ అధ్యక్షుడు మాట్లాడుతూ అఖండ భారత సామ్రాజ్యాన్ని నెలకొల్పి, మొగల్ సామ్రాజ్యాన్ని వెన్నువిరిచిన మరాఠా వీరుడు ఛత్రపతి శివాజీ అని అన్నారు. మాతృభూమిపై ఉన్న మక్కువ, హిందూ సామ్రాజ్యాన్ని నిర్మించిన భరతమాత వీరపుత్రుడు, ఛత్రపతి శివాజీ మహారాజ్ భారత జాతి వీరత్వానికి ప్రతీక భారత జాతి సగర్వంగా చెప్పుకునే ధీరుడన్నారు. యువతరానికి పౌరుషాగ్నిని రగిలించే దిక్సూచి, ధైర్యానికి, దేశభక్తికి, దైవభక్తికి, ధీరత్వానికి మారుపేరు, హిందు ధర్మాన్ని కాపాడిన దురంధరుడు, శత్రువులకు సింహస్వప్నం అయిన శివాజీ మహారాజ్ నేటి యువతకు స్ఫూర్తిదాయకమన్నారు. ఈ



కార్యక్రమంలో యువతరం యూత్ సభ్యులు, గ్రామ ప్రజలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రొద్దుతిరుగుడులో గంధకం వాడకంపై అధికారుల క్షేత్రస్థాయి ప్రదర్శన

చిన్నకోడూరు, ఫిబ్రవరి 19,(తెలంగాణ పత్రిక): చిన్నకోడూరు మండలం రామంచ గ్రామంలో ప్రొద్దుతిరుగుడులో గంధకం వాడకంపై అధికారులు క్షేత్రస్థాయి ప్రదర్శన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. రైతు పొలంలో క్షేత్ర ప్రదర్శన ఏరువాక కేంద్రం, తోర్నాల శాస్త్రవేత్తలు బుధవారం ప్రదర్శన సదస్సు ఏర్పాటు చేసారు. పొద్దుతిరుగుడు ఎన్డిఎస్హెచ్ -1012 నంద్యాల రకం గంగరవేని స్వామి అనే రైతు పొలంలో ఏరువాక కేంద్రం, తోర్నాల ఆధ్వర్యంలో పరీక్షించడం జరిగింది. యాసంగిలో తక్కువ కాలంలో తక్కువ నీటితో పొద్దుతిరుగుడు సాగు చేయవచ్చని, ఈ రకము ఎండు తెగుల్ని సమర్థవంతంగా తట్టుకొని, 2- 3 తడులలో పూర్తి అవుతుందని తెలిపారు. పొద్దుతిరుగుడు లో గంధకం వాడటం వలన గింజ బరువు పెరిగి నూనె శాతం పెరుగుతుందని ఎకరాకు ఎనిమిది నుంచి పది క్వింటాళ్ల దిగుబడి వస్తుందని ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త పల్లవి తెలిపారు. తర్వాత రైతులు వివిధ పంటలలో



అడిగిన సందేహాలకు శాస్త్రవేత్త సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త పల్లవి, మండల వ్యవసాయ అధికారి జయంత్ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారి సాత్విక రామంచ రైతులు పాల్గొన్నారు.

## పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ లోకి ఆగంతుకుడు

**- టాస్క్ ఫోర్స్ సిబ్బందినంటూ నాటకం**
**- సీఎం రేవంత్ రెడ్డి మీటింగ్ నిర్వహిస్తున్న సమయంలోనే రాకపోకలు**
**- మొన్న సెక్రటేరియట్ లో... నేడు కమాండ్ కంట్రోల్ లో భద్రతా వైఫల్యం**

హైదరాబాద్ లోని పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ లో నకిలీ ఉద్యోగి రాకపోకలు సాగించిన విషయం వెలుగులోకి వచ్చింది. టాస్క్ ఫోర్స్ కానిస్టేబుల్ ను అంటూ దర్జాగా లోపలికి వెళ్లినట్లు తెలుస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహిస్తున్న సమయంలో ఏకంగా మూడుసార్లు రాకపోకలు సాగించడం భద్రతా వైఫల్యాన్ని బయటపెడుతోంది. తాను పోలీస్ డిపార్ట్ మెంట్ మనిషినని ఓ సాఫ్ట్ వేర్ ఇంజనీర్ ను నమ్మించేందుకు ఆగంతుకుడు ఇలా కమాండ్ కంట్రోల్ సెంటర్ లోకి రాకపోకలు సాగించినట్లు సమాచారం. అత్యంత భద్రత ఉండే కమాండ్ కంట్రోల్ సెంటర్ లోకి వెళ్లి వస్తుండడంతో అతడిని నమ్మి రూ.2.82 లక్షలు మోసపోయానని సదరు సాఫ్ట్ వేర్ ఇంజనీర్ వాపోతున్నాడు.పోలీసుల వివరాల ప్రకారం... కూకట్ పల్లిలో నివాసం ఉంటున్న జ్ఞానసాయి ప్రసాద్ సాఫ్ట్ వేర్ ఇంజనీర్ గా పనిచేస్తున్నాడు. ఇటీవల ఓ వ్యక్తి టాస్క్ ఫోర్స్ కానిస్టేబుల్ హరిజన గోవర్ధన్ అంటూ జ్ఞానసాయి ప్రసాద్ తో పరిచయం పెంచుకున్నాడు. హెటల్ వ్యాపారంలో భారీగా లాభాలు



వస్తాయని, భాగస్వామ్యంతో బిజినెస్ ప్రారంభిద్దామని నమ్మబలికాడు. తనపై నమ్మకం కలిగేందుకు మంగళవారం నాడు జ్ఞానసాయి ప్రసాద్ ను పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ వద్దకు తీసుకొచ్చాడు. దానికి ఎదురుగా ఉన్న నీలోఫర్ కేఫ్ లో కూర్చోబెట్టి బిజినెస్ గురించి మాట్లాడాడు.మధ్యమధ్యలో ఫోన్ మాట్లాడినట్లు నటించి కమాండ్ కంట్రోల్ సెంటర్ లోకి వెళ్లివచ్చాడు. ఒకటికి మూడుసార్లు ఇలా వెళ్లిరావడంతో జ్ఞానసాయి ప్రసాద్ కు అతడిపై నమ్మకం కుదిరింది. ఆపై పెట్టుబడిగా రూ.2.82 లక్షలు నిందితుడికి ఇచ్చాడు. అసలు విషయం తెలిశాక బాధితుడు బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. ఇదిలా ఉండగా, ఇటీవల తెలంగాణ సెక్రటేరియట్ లో నకిలీ ఉద్యోగులు పట్టుబడిన సంగతి తెలిసిందే.

## అనారోగ్యంతో హాస్పిటల్లో ఉన్న నల్లాల ఓదెలు ను పరామర్శించిన బాల్క సుమన్







చెన్నూరు/ ఫిబ్రవరి19(తెలంగాణ పత్రిక): అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందు తున్న చెన్నూరు మాజీ ఎమ్మెల్యే మాజీ ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు ను మాజి ఎమ్మెల్యే, మంచిర్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బాల్క సుమన్ పరామర్శించారు. సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఓదెలును బుదవారం పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యం కోల్పోవద్దని చెప్పారు. యశోద ఆసుపత్రిలో గత 5 రోజుల నుండి చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకున్న బిఆర్ఎస్ నాయకులు బాల్క సుమన్ యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న ఓదెలు ఆరోగ్య పరిస్తితినీ చికిత్స అందిస్తున్న వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. నల్లాల ఓదెలు త్వరగా కోలుకుని ప్రజలతో మమేకమై తన ప్రజా జీవితాన్ని కొనసాగించాలని భగవంతున్ని కోరుకుంటున్నాను అన్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీ చెన్నూరు నియోజకవర్గం ఇన్చార్జి డా,, రాజా రమేష్,నాయకులు రిక్కుల మధుకర్ రెడ్డి, జె రవీందర్, బడికేల సంపత్, తిరుపతి రెడ్డి లు పాల్గొన్నారు.

## ఏపీ, తెలంగాణకు అమిత్ షా శుభవార్త



**- 2024లో ప్రకృతి వైపరీత్యాలకు ప్రభావితమైన 5 రాష్ట్రాలకు రూ. 1554.99 కోట్లు**
**- అమిత్ షా నేతృత్వంలో భేటీ అయిన ఉన్నత స్థాయి కమిటీ నిధుల మంజూరుకు ఆమోదం**
**- ఏపీకి రూ. 608.8 కోట్లు, తెలంగాణకు రూ. 231.75 కోట్లు**

రెండు తెలుగు రాష్ట్రాలకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా శుభవార్త తెలిపారు. 2024లో ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడటం, తుపాను వంటి ప్రకృతి వైపరీత్యాలకు ప్రభావితమైన ఐదు రాష్ట్రాలకు నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫండ్ (ఎన్డీఆర్ఎఫ్) కింద రూ. 1554.99 కోట్ల అదనపు సహాయం అందించేందుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా నేతృత్వంలో భేటీ అయిన ఉన్నత స్థాయి కమిటీ ఈ నిధుల మంజూరును ఆమోదించింది. ఇక మొత్తం రూ. 1554.99 కోట్లలో ఏపీకి రూ. 608.8 కోట్లు, తెలంగాణకు రూ. 231.75 కోట్లు, త్రిపురకు రూ. 288.93 కోట్లు, ఒడిశాకు రూ. 255.24 కోట్లు, నాగాలాండ్ కు రూ. 170.99 కోట్లు ఇవ్వాలని ఉన్నత స్థాయి కమిటీ నిర్ణయించింది.

## ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో అధికారులకు ఈటల వార్నింగ్

**- నిబంధనలకు లోబడి పనిచేయాలంటూ సివిల్ సర్వెంట్లకు హితవు**
**- ప్రభుత్వంలోని పెద్దలు ఆదేశించారని రూల్స్ అతిక్రమించొద్దని సూచన**
**- ఆరెంజ్ బుక్ మెయింటెయిన్ చేస్తున్నామని హెచ్చరిక**

ఐఏఎస్ లు, ఐపీఎస్ లు పబ్లిక్ సర్వెంట్లు.. ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా పనిచేయాలని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ హితవు పలికారు. ప్రభుత్వంలోని పెద్దలు చెప్పారని నిబంధనలకు విరుద్ధంగా నడుచుకుంటే మాజీ ఐఏఎస్ అధికారి శ్రీలక్ష్మికి పట్టిన గతే పడుతుందని హెచ్చరించారు. తాము కూడా ఆరెంజ్ బుక్ మెయింటెయిన్ చేస్తున్నామని ఈటల చెప్పారు. రూల్స్ కు విరుద్ధంగా, ప్రతిపక్ష నేతలను వేధింపులకు గురిచేయడమే లక్ష్యంగా పనిచేస్తున్న అధికారుల పేర్లను అందులో రాసుకుంటున్నామని తెలిపారు.సమయం వచ్చినపుడు లెక్కలతో బయటపెట్టి ఫలితం అనుభవించేలా చేస్తామని ఈటల పేర్కొన్నారు. ఈమేరకు బుధవారం వరంగల్ జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఈటల ఈ వ్యాఖ్యలు చేశారు. బాస్ల ఆదేశాల ప్రకారం కాకుండా, చట్టప్రకారం నడుచుకోవాలని ఐఏఎస్, ఐపీఎస్ అధికారులకు ఈటల సూచించారు.

# హీటెక్కుతున్న పాలిటిక్స్..

హైదరాబాద్, : తెలంగాణ రాజకీయం ఎన్నికల స్థాయిలో వేడెక్కింది. విజయోత్సవ సభలతో అధికార పార్టీ ఏడాది పాలన విజయాలపై డప్పు మోగిస్తోంది. ఏడాదిలో తెలంగాణను కాంగ్రెస్ ప్రభుత్వం పదేళ్లు వెనక్కి తీసుకెళ్లిందని బీఆర్ఎస్ మండిపడుతోంది. కేసీఆర్ టార్గెట్‌గా రేవంత్ విమర్శలు గుప్పిస్తుంటే గులాబీ దళం అంతే స్థాయిలో కౌంటర్ ఇస్తుంది.సీఎం రేవంత్ హనుమకొండ కేంద్రంగా కేసీఆర్ టార్గెట్‌గా ఎక్కుపెట్టిన విమర్శనాస్త్రాలు సంధించారు. వీటిపై గులాబీ దళం నుంచి అదే స్థాయిలో కౌంటర్లు వచ్చాయి. రేవంత్ గంజాయి మొక్క అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. గంజాయి మొక్కను పీకి అవతల పారేస్తామంటూ హెచ్చరించారు. తెలంగాణను అద్భుతంగా తీర్చిదిద్దిన కేసీఆర్‌ను ఇలా విమర్శిస్తారా అంటూ ఎర్రబెల్లి ఆగ్రహం వ్యక్తం చేశారు.పాలకుర్తిలో రాక్షసుడిని ఆడబిడ్డ ఓడించిందన్న వ్యాఖ్యలకూ కౌంటర్ ఇచ్చారు ఎర్రబెల్లి. తనను రాక్షసుడు అని అంటున్నారు, అవును ప్రజలకు పనులు చేయడంలో తాను రాక్షసుడినే అన్నారు ఎర్రబెల్లి. కాంగ్రెస్ పార్టీ హనుమకొండలో వంచన సభ నిర్వహించిందన్నారు మాజీ స్పీకర్ మధుసూదన చారి. వటవృక్షంలా ఎదిగిన బీఆర్ఎస్‌ను కట్టడి చేయడం ఎవరి తరం కాదన్నారు. 11 నెలల పాలనలోనే రాష్ట్ర ప్రభుత్వం 85 వేల కోట్ల రూపాయల అప్పు చేసిందని బీఆర్ఎస్ నేత మధుసూదనా చారి ఆరోపించారు.కేసీఆర్‌పై సీఎం రేవంత్ చేసిన వ్యాఖ్యలు చూసి వరంగల్ జిల్లా రైతులు ఆశ్చర్యపోయారని అన్నారు మరో బీఆర్ఎస్ నేత, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి. రైతుల కోసం ఏదైన ప్రకటన ఉంటుందని ఆశించిన రైతులకు భంగపాటే ఎదురైందన్నారు.

పంటల దిగుబడిలో తెలంగాణ సాధిస్తున్న రికార్డు కేసీఆర్ ఘనతే అన్నారు రాజేశ్వర్ రెడ్డి. అంతటి అద్భుత కళా క్షేత్రాన్ని ప్రభుత్వం ప్రారంభించినా ఒక్క కవినీ సన్మానించకపోవడం బాధకరమన్నారు మాజీ మంత్రి రాజయ్య.కేసీఆర్ అసెంబ్లీకి రావాలని సీఎం రేవంత్‌అంటున్నారు, అసలు కేసీఆర్ వస్తే ఎదుర్కొనే దమ్ము రేవంత్‌కు ఉందా అని ప్రశ్నించారు మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి. రేవంత్ సీఎం అయినప్పటి నుంచి కేసీఆర్ నామస్మరణ చేస్తున్నారని గండ్ర విమర్శించారు. తెలంగాణలో కేసీఆర్ నామరూపాల్లేకుండా చేయడం ఎలా సాధ్యం అవుతుందని బీఆర్ఎస్ నేత గండ్ర వెంకటరమణా రెడ్డి ప్రశ్నించారు.విమర్శలు, ప్రతి విమర్శలు. ఆరోపణలు, ప్రత్యారోపణలతో తెలంగాణ రాజకీయం రోజు రోజుకు హీట్ ఎక్కుతుంది. అధికార, ప్రతిపక్షాలు ఎవరూ తగ్గడం లేదు..!

# విద్యార్థులందరి ఆధార్ బయోమెట్రిక్‌ను అప్ డేట్ చేయించాలి

## - కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి19: ఆయా పాఠశాలల్లోని విద్యార్థులందరి ఆధార్ బయోమెట్రిక్‌ను అప్‌డేట్ చేయించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సంబంధిత అధికారులనుఆదేశించారు. తద్వారా భవిష్యత్తులో జేఈఈ వంటి పరీక్షలురాసే సమయంలో విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తవనిసూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో బుధవారం కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి ఆధార్ మానిటరింగ్ కమిటీసమావేశం జరిగింది. హైదరాబాద్ నుండి వీ.సీ ద్వారాడిప్యూటీ డైరెక్టర్ చైతన్య రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో ఐదేళ్లలోపు వయస్సు గల చిన్నారులు 61412మంది, పదిహేను సంవత్సరాల వయస్సు గల వారు 40275 మంది ఆధార్ బయోమెట్రిక్ అప్ డేట్ పెండింగ్ లో ఉందని డీ.డీ చైతన్యరెడ్డి తెలిపారు. ఈ విషయమై కలెక్టర్ స్పందిస్తూ, జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో విద్యార్థుల బయోమెట్రిక్అప్ డేట్ కు చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారిఅశోక్ ను ఆదేశించారు. ఆయా పాఠశాలల వారీగా ముందస్తుసమాచారం అందిస్తూ బయోమెట్రిక్ అప్ డేట్ జరగని విద్యార్థులతో అప్ డేట్ చేయించాలన్నారు. ముందుగా నిజామాబాద్ నగరంలోని పాఠశాలల్లో ఈ ప్రక్రియను వెంటనేచేపట్టాలని, నెల రోజుల వ్యవధిలో అన్ని పాఠశాలల్లో విద్యార్థులందరి బయోమెట్రిక్ అప్డేట్ జరిగేలాప్రణాళికాబద్ధంగా కృషిచేయాలన్నారు. కాగా, అప్పుడే పుట్టినశిశువు మొదలుకుని ఐదేళ్లలోపు చిన్నారులందరికి తప్పసరిగా తల్లిదండ్రులు ఆధార్ నమోదు చేసేలా జిల్లా యంత్రాంగం తరపున చొరవ చూపాలని డిప్యూటీ డైరెక్టర్ చైతన్య రెడ్డి కలెకర్ ను కోరారు. ఆధార్ సేవలలో సాంకేతికసమస్యలు, ఇతర ఇబ్బందులను పరిష్కరించేందుకు జిల్లాలో మెగా క్యాంపు నిర్వహిస్తామని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్,ఈ.డీఎం కార్తీక్,డాక్టర్ రాజశ్రీ, లీడ్ బ్యాంకు మేనేజర్ అశోక్ చౌహాన్, డీడబ్ల్యూఓ రసూల్ బీ, డీఎస్సీడీఓ నిర్మల, పోస్టల్ అధికారి సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాలు హరిస్తున్న లారీలు



మహదేవపూర్ :జిల్లాలో వందలాది ఇసుక, బొగ్గు లారీలు అతివేగంతో ప్రయాణిస్తూ నిత్యం ప్రమాదాలకు కారణమవుతున్నాయి. వాహనదారులను బెంబేలెత్తిస్తూ ప్రాణాలను హరిస్తున్నారు. చాలా కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. లారీల అతి వేగం, నిర్లక్ష్య డ్రైవింగ్, అధిక లోడుతో వెళ్లడం రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలు. భూపాలపల్లి, తాడిచెర్ల బొగ్గు గనుల నుంచి రాత్రింబవళ్లు భారీ వాహనాల్లో బొగ్గు తరలిస్తున్నారు. మహదేవపూర్, పలిమెల మండలాల్లోని ఇసుక క్వారీల నుంచి ఇసుకను లారీల్లో హైదరాబాద్ తదితర ప్రాంతాలకు తరలిస్తున్నారు. రోజుకు దాదాపు వెయ్యికి పైగా లారీలు అధిక లోడు, అతివేగంతో రాకపోకలు సాగిస్తూ ప్రయాణికుల పాలిట మృత్యుశకటాల్లా తయారవుతున్నాయి. దీంతో ప్రమాదాల సంఖ్య రోజు రోజుకు పెరుగుతోంది. జాతీయ రహదారిపై పోలీసు, రవాణా శాఖ అధికారుల పర్యవేక్షణ 'మామూలు' గానే మారినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో లారీ డ్రైవర్ల వేగానికి అడ్డూ అదుపు లేకుండా పోతోంది. జాతీయ రహదారి వెంట ఉన్న గొలుసు మద్యం దుకాణాల్లో నిరంతరం విక్రయాలు సాగడం ఓ కారణం. మద్యం తాగి ఇష్టారాజ్యంగా వాహనాలు నడిపడం.. చరవాణిలో మాట్లాడుతూ నడపడంతో ప్రమాదాలు సంభవిస్తున్నాయి. అధికారులు నిరంతరం డ్రైవర్లకు కౌన్సెలింగ్, మద్యం తాగి నడపకుండా శ్వాస పరీక్షలు చేపట్టాల్సిన అవసరం ఉంది. జాతీయ రహదారిపై ప్రమాద హెచ్చరికలు ఏర్పాటు చేసి ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు. అలాగే జాతీయ రహదారి వెంట ఉన్న గొలుసు మద్యం దుకాణాలను నియంత్రించాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మహదేవపూర్ మండలం బెగ్లూర్ గ్రామ సమీపంలో ఈ నెల 17న ఇసుక లారీ ఢీకొని రమేష్ అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. భూపాలపల్లి మండలంలోని పెద్దాపూర్–జంగుపల్లి మధ్య 16న ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీకొట్టిన ప్రమాదంలో పేరాల వెంకటేశ్వరరావు అనే యువకుడు మృతి చెందాడు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ నెల 9న మల్హర్ మండలం మల్లారం శివారులో డ్రైవర్ నిర్లక్ష్యంతో బొగ్గు లారీ ఢీకొని తాడిచెర్ల ఉపరితల గనిలో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్న పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్‌కు చెందిన జీ.శ్రీకాంత్ మృతి చెందాడు. నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు కిరణ్ ఖరే, జిల్లా ఎస్పీ నిబంధనల మేరకు వాహనాలు నడిపితే ప్రమాదాలు జరిగే అవకాశం తక్కువగా ఉంటుంది. మద్యం తాగి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నాం. అతివేగం, అధిక లోడ్, మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటాం. వాహనదారులు తప్ప నిసరిగా నిబంధనలు పాటించాలి. రోడ్డు ప్రమాదాల నివారణకు తగు చర్యలు తీసుకుంటాం. ద్విచక్ర వాహనదారులు శిరస్త్రాణం ధరించాలి.

## డ్రంకన్ డ్రైవ్లో పట్టుబడిన ముగ్గురికి

# జైలు శిక్షా, 15 మందికి జరిమానా



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి19: మద్యం తాగి వాహనాలు నడిపినటువంటి 18మందికి ట్రాఫిక్ ఏసిపి టి నారాయణ ఆదేశానుసారం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పి.ప్రసాద్ బుధవారం నాడు కౌన్సిలింగ్ నిర్వహించిన అనంతరం సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ నూర్ జాన్ ముందర హాజరుపరచగా 15మందికి 36200/– జరిమానావిధించి,1.ఎస్ శ్రీనివాస్ తండ్రి వెంకటేశ్వర్ నివాసము కోటగల్లి,2. ఏం రాజేష్ తండ్రి నారాయణ నివాసము నిర్మల్,3.ఎండి అఖిల్ తండ్రి వాహిద్ నివాసము ఖిల్లా రోడ్ అను వ్యక్తులకు రెండు రోజుల జైలు శిక్ష విధించడం జరిగింది.

# హిందూ సామ్రాజ్య స్థాపన కోసం పోరాడిన యోధుడు చత్రపతి శివాజీ మహారాజ్



తెలంగాణ దినపత్రిక ఫిబ్రవరి 19: జగిత్యాల జిల్లా ప్రతినిధి: జగిత్యాల జిల్లా 47 వార్డ్ లోని శివాజీ యూత్ ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు చత్రపతి శివాజీ 395 వ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాల వేసినివాళులు అర్పించారు. ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు డాబి శ్రావణి కాంగ్రెస్ పార్టీ47,48వార్డ్ ఇంచార్జ్ జల్లా రవీందర్ కొండ నాగేంద్ర కొండ వేణుగోపాల్ శివాజీ యూత్ సభ్యులు పాల్గొనడం జరిగింది..

# కుటుంబ నిర్ధారణ.. 75 శాతమే!




భూపాలపల్లి :రుణమాఫీ కాని అన్నదాతలకు ఎదురుచూపులు తప్పడం లేదు.. రాష్ట్ర ప్రభుత్వం రూ.2 లక్షల రుణాలు మాఫీ చేయగా.. చాలా మందికి వర్తించలేదని ఆందోళన వ్యక్తమైంది. అత్యల్పంగా ములుగు జిల్లాలో 18,696 మంది రైతులకు రూ.165.53 కోట్లు మాఫీ అయ్యాయి. రైతు పంట రుణమాఫీ కార్యక్రమానికి సంబంధించి పథకానికి అర్హులై ఉండి రేషన్ కార్డు లేకపోవడంతో రుణమాఫీ చాలా మంది రైతులకు వర్తించలేదు. దీంతో వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో తిరుగుతూ అర్హులైన కుటుంబాల నిర్ధారణ చేపట్టారు. ఈ నేపథ్యంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రుణమాఫీ జరగాలనే ఉద్దేశంతో ప్రభుత్వం వ్యవసాయ శాఖ అధికారులతో కుటుంబ నిర్ధారణ కార్యక్రమాన్ని నిర్వహించింది. మండలాల వారీగా నిర్దేశించిన లక్ష్యం మేరకు ఇంటింటికీ తిరుగుతూ కార్యక్రమం చేపట్టారు. శనివారంతో ఈ కార్యక్రమం పూర్తికాగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 75 శాతమే పూర్తయినట్లు అధికారులు చెబుతున్నారు. అత్యధికంగా భూపాలపల్లి జిల్లాలో 81 శాతం జరగ్గా, అత్యల్పంగా మహబూబాబాద్ జిల్లాలో 60 శాతమే పూర్తి చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా మొత్తం 48,297 కుటుంబాలకు గాను 36,279 కుటుంబాల నిర్ధారణ పూర్తయింది.. ఇంకా 25 శాతం మిగిలిపోవడం గమనార్హం.. వారందరికీ రుణమాఫీ కానట్లేనని అధికారులు అంటున్నారు. మరోవైపు వందశాతం పూర్తి చేయడంలో అధికారులు నిర్లక్ష్యం చేశారని, అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తే పూర్తయ్యేదని అన్నదాతలు అంటున్నారు.

రుణమాఫీకి సంబంధించి మూడు విడతల్లో ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా 2.63 లక్షల మంది రైతులకు రూ.2312.01 కోట్లను మాఫీ చేశారు. అత్యధికంగా మహబూబాబాద్ జిల్లాలో 59,140 మంది అన్నదాతలకు రూ.516.91 కోట్లు, అత్యల్పంగా ములుగు జిల్లాలో 18,696 మంది రైతులకు రూ.165.53 కోట్లు మాఫీ అయ్యాయి. రైతు పంట రుణమాఫీ కార్యక్రమానికి సంబంధించి పథకానికి అర్హులై ఉండి రేషన్ కార్డు లేకపోవడంతో రుణమాఫీ చాలా మంది రైతులకు వర్తించలేదు. దీంతో వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో తిరుగుతూ అర్హులైన కుటుంబాల నిర్ధారణ చేపట్టారు. రైతులకు ముందస్తు సమాచారం అందించి పంచాయతీ, రైతు వేదికల్లో రేషన్ కార్డులేని కుటుంబ సభ్యుల నిర్ధారణ చేపట్టారు. కుటుంబ సభ్యులందరితో సెల్ఫీ తీసుకుని ఆ వివరాలను వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. సంబంధిత వ్యవసాయశాఖ అధికారులు గ్రామానికి వెళ్లిన సందర్భంలో సదరు రైతు కుటుంబం ఇతర ప్రాంతాల్లో ఉండటం.. వారికి సమాచారం అందించినా రేపు, మాపు అంటూ దాటవేస్తుండటం. రుణమాఫీ మరణించిన వ్యక్తులపై ఉండటంతో వారి మరణ ధ్రువపత్రం అందించడంతో పాటు ఆధార్ కార్డు మ్యాచ్ కావాల్సి ఉంటుంది. మరణించిన వ్యక్తి ధ్రువపత్రం సదరు కుటుంబ సభ్యులు సకాలంలో అందించకపోవడం. రుణమాఫీలో విదేశాల్లో ఉంటున్న వారి పేర్లు కూడా ఉన్నాయి. అలాంటి వారు ఇక్కడకు వచ్చి కుటుంబ సభ్యుల నిర్ధారణ చేసుకునేందుకు ఆసక్తి చూపకపోవడం. ఈ విషయమై జిల్లా వ్యవసాయశాఖ అధికారి విజయ్‌భాస్కర్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరికీ కుటుంబ నిర్ధారణకు సంబంధించి సమాచారం అందించినా స్థానికంగా లేకపోవడం, ఆధార్ సమస్య, ఆదాయపన్ను కడుతున్నవారు ముందుకు రాలేకపోయారని అన్నారు.

# నార్కోటిక్స్ డాగ్స్ తో తనిఖీ

**సిద్దిపేట:** గంజాయి ఇతర మత్తుపదార్థాల నివారణలో భాగంగా సిద్దిపేట త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రంగదాంపల్లి చౌరస్తా సమీపంలో ఉన్న కిరాణా షాపులు, పాన్ షాపులు, హోటళ్ళు ఇతర అనుమానస్పద ప్రాంతాలలో నార్కోటిక్స్ డాగ్స్ తో బుధవారం పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్ మాట్లాడుతూయువత తాత్కాలిక ఆనందం కొరకు జీవితాలు నాశనం చేసుకోవద్దని సూచించారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలు ఎవరైనా కలిగి ఉన్నా, అమ్మినా వెంటనే డయల్ 100 లేదా తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో టోల్ ఫ్రీ నెంబర్ 1908 లేదా సిద్దిపేట రూరల్ పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, డాగ్ స్క్వాడ్ సిబ్బంది, కానిస్టేబుళ్లు అజయ్ కుమార్, వెంకటేశ్ పాల్గొన్నారు.

## బడ్జెట్ ను సవరించాలని సిపిఎం వినతి



**(తెలంగాణపత్రిక) నెల్లికుదురు ఫిబ్రవరి 19:** కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టినబడ్జెట్ను పేదలకు సవరించాలని కోరుతూ సిపిఎం తహసిల్దార్ కోని చింతల రాజు కు బుధవారం వినతిపత్రం అందజేసింది. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి ఇసంపల్లి సైదులు మాట్లాడుతూ.. బడ్జెట్ కార్పొరేట్ వ్యక్తులకు అనుగుణంగా ఉందని అన్ని వర్గాల పేదలను కుంగ తీసేదిగా ఉందన్నారు. వెంటనే పేదల బడ్జెట్గా సవరించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు పెరుమాండ్ల బాబుగౌడ్, ఎల్లయ్య,కొట్టం వెంకన్న,హరీష్ పాల్గొన్నారు.

## ఏసీలు బాగు చేయకుంటే ఉద్యోగాలు పోతాయ్

తిరుపతి: 'రుయా ఆపరేషన్ థియేటర్లలో ఏసీ మిషన్లు పనిచేయక ఇన్‌ఫెక్షన్‌కు గురవుతున్న విషయాన్ని గతంలో మీ దృష్టికి తెచ్చా. నెలలు గడిచినా సక్రమంగా స్పందించకపోవడంతో పేద రోగులకు అన్యాయం జరుగుతోంది. ఆ పని కూడా చేయకపోతే మీరెందుకు? ఈ నెలాఖరులోగా బాగు చేయకుంటే ఏఈ, రుయా ఎలక్ట్రికల్ సిబ్బంది ఉద్యోగాలు పోతాయి'అని కలెక్టర్ వెంకటేశ్వర్ ఏపీఎంఎస్ఐడీసీ ఎలక్ట్రికల్ ఇంజినీర్లను హెచ్చరించారు. రుయా హాస్పిటల్ అభివృద్ధి కమిటీ (హెచ్‌డీఎస్) సమావేశం ఎస్వీ వైద్య కళాశాలలో శుక్రవారం నిర్వహించారు. ఛైర్మన్ హోదాలో కలెక్టర్, కో ఛైర్మన్ హోదాలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, నగరపాలక కమిషనర్ మౌర్య సమావేశం లో పాల్గొన్నారు.

## అపోహ వీడండి... చలామణి పెంచండి

## రూ.10 నాణెం చెల్లుబాటుపై ప్రచారం

వేములవాడ:ఖాతాదారునికి రూ.10 నాణేలను పంపిణీ చేస్తున్న బ్యాంకు అధికారులు కొంతకాలంగా రూ.10 నాణెం చెల్లుబాటులో లేదనే అపోహలు తీవ్రమయ్యాయి. బడా వ్యాపారులతోపాటు యాచకులు సైతం నాణెం తీసుకునేందుకు నిరాకరించే పరిస్థితులు నెలకొన్నాయి. చిరిగిన నోటు తీసుకుంటున్నారు కాని నాణేం మాత్రం వద్దంటున్నారు. కొందరికి చెల్లుబాటులో ఉందని తెలిసినా.. నిరాకరిస్తున్న సంఘటనలున్నాయి. దీంతో మార్కెట్‌లో చిల్లర కొరత తీవ్రమవుతుంది. ఈ క్రమంలో ఈ నాణెం చెల్లుబాటులో ఉందని.. దీనిపై అపోహలు, దుష్ప్రచారాలు వీడి చలామణిని పెంచాలంటూ యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా సహకారంతో రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా విస్తృత ప్రచారానికి పూనుకుంది. బ్యాంకులో పంపిణీ..: ఇప్పటికే ఆర్‌బీఐ ముద్రించిన పోస్టర్లను నగరంలోని పలు వ్యాపార సంస్థల ముందు అంటించడంతో నాణెం వినియోగంపై అవగాహన పెంచేలా చర్యలు తీసుకున్నారు. తాజాగా యూనియన్ బ్యాంకులోని వివిధ శాఖల్లో ఈ నాణేల పంపిణీ తప్పనిసరి చేశారు. గోదావరిఖని లక్ష్మీనగర్‌లోని యూనియన్ బ్యాంకు శాఖలో ఇటీవల ఒక్కరోజే 50వేల రూ.10 నాణేలను వివిధ వ్యాపార, వాణిజ్య వర్గాలకు పంపిణీ చేశారు. ఈ నాణాన్ని 2005లో ప్రవేశపెట్టగా.. అప్పటినుంచి 2019 వరకు 14 సార్లు ఆర్‌బీఐ ముద్రించి మార్కెట్‌లోకి విడుదల చేసింది. చిరిగిన నోటు తీసుకుంటున్నారు కాని నాణేం మాత్రం వద్దంటున్నారు. కొందరికి చెల్లుబాటులో ఉందని తెలిసినా..

నిరాకరిస్తున్న సంఘటన లున్నాయి. దీంతో మార్కెట్‌లో చిల్లర కొరత తీవ్రమవుతుంది. ఈ క్రమంలో ఈ నాణెం చెల్లుబాటులో ఉందని..నాణేలకు చట్టబద్ధత: రూ.10 నాణానికి చట్టబద్ధత ఉంది. నాణేం చలామణిలో లేదనేది కేవలం అపోహ మాత్రమే. దీనిపై ఇప్పటికే ఆర్‌బీఐ పలుమార్లు స్పష్టం చేసింది. ఇప్పటికైనా వివిధ వర్గాల వారు అపోహలు వీడి.. చిల్లర కొరత తీర్చుకోవాలి.



# సుబాబుల్ లోడు.. వస్తోందంటే దడ..!



మధిర :వివిధ ప్రాంతాల్లోని పేపర్ మిల్లులకు సుబాబుల్ లోడు లారీలు మధిర మీదుగా నిత్యం వెళ్తుంటాయి. ఏపీలోని ఎన్టీఆర్ జిల్లా నందిగామ, చందర్లపాడు, వీరులపాడు మండలాలతో పాటు మధిర, ఎర్రుపాలెం మండలాల్లోని పలు గ్రామాల నుంచి వచ్చే పలు లారీలు అధిక లోడుతో.. అతివేగంగా వెళ్తున్నాయి. దీంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. కొన్ని ఘటనల్లో ఆగి ఉన్న సుబాబుల్ లోడు వాహనాలను ఢీకొని ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇరువైపులా పొడచుకు వచ్చేలా ఉండే కర్రలు తగిలి పాదచారులు గాయాలపాలయ్యే ఘటనలు అనేకం ఉన్నాయి. లోడు వాహనాలు మోటారు వాహన చట్టం నిబంధనలు పాటించటం లేదనే విమర్శలున్నాయి. ఇప్పటికైనా రవాణా, పోలీసు శాఖ అధికారులు స్పందించి సుబాబుల్ లోడు వాహనాలను విస్తృతంగా తనిఖీ చేయాలని ప్రజలు కోరుతున్నారు. 'మధిర మీదుగా రోజుకు 20కు పైగానే సుబాబుల్ లోడు లారీలు ప్రయాణిస్తున్నాయి. కర్రలను లారీలో పేర్చి మోకులతో సరిగా కట్టకపోవడం వల్ల తరచూ అవి జారి రోడ్డుపై పడుతు న్నాయి. మోటారు వాహన తనిఖీ అధికారులు వాహన తనిఖీలు చేపట్టాలి. వాహన ప్రమాదాలు జరగకుండా చూడాలి'. 'లారీలపై సుబాబుల్ కర్రలను నిబంధనల మేరకు సూచించిన ఎత్తులోనే లోడ్ చేయాలి. ఎవరైనా ఈ నిబంధనలు అతిక్రమించినా, అతివేగంతో వెళ్లినా తనిఖీలు చేపట్టి చర్యలు తీసుకుంటాం' అని వైరా ఎంవీఐ వరప్రసాద్ అన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ



పాలకుర్తి ఫిబ్రవరి 19(తెలంగాణ పత్రిక):గౌడ జన హక్కుల పోరాట సమితి (మోకు దెబ్బ) క్యాలెండర్ ఆవిష్కరణ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మోకు దెబ్బ రాష్ట్ర కార్యదర్శి నలమాస రమేష్ గౌడ్, పులి గణేష్ గౌడ్, కారుపోతుల శ్రీనివాస్ గౌడ్, నారగోని ఎల్లయ్య గౌడ్, ములుగురి యాకయ్య గౌడ్, కొడకండ్ల మార్కెట్ వైస్ చైర్మన్ ఈరెంటి సాయి కృష్ణ, సంఘీ వెంకన్న యాదవ్, పెనుగొండ రమేష్, కమ్మగాని పరమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## జొన్నలగడ్డ శ్రీను మరణం మరణం తీరని లోటు



సూర్యాపేట జిల్లా బ్యూరో ఫిబ్రవరి 19 (తెలంగాణ పత్రిక)సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ మండలం బూరుగడ్డ మాసారం గ్రామం కేంద్రంలో ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు నూకపాగోపి గోపి వారి మామ జొన్నలగడ్డ శ్రీను బుధవారం తెల్లవారుజామున హార్ట్ టాక్ తో మరణించాడు ఎమ్మార్పీఎస్ హుజూర్ నగర్ మండల అధ్యక్షుడు మేరిగ మట్టపల్లి జిల్లా ఎం జె ఎఫ్ సంయుక్త కార్యదర్శి కొమ్ము మహేష్ ఎం జె ఎఫ్ హుజూర్ నగర్ నియోజకవర్గం అధ్యక్షుడు బయ్యారపు రవీంద్ర పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది.

## ఎమ్మెల్సీ గెలుపు కోసం కార్యకర్తల సమీకృత సమ్మేళనం



గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 19 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో బుధవారం రోజున గంభీరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి కార్యకర్తల సమీకృత సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి హాజరయ్యారు వారు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేస్తూ పక్కా ప్రణాళిక చేసుకుంటూ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎన్ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులతో పాటు మండల కాంగ్రెస్ అధ్యక్షులు హమీద్ అజ్మీరా భాస్కర్ నాయక్,కూడలి ప్రవీణ్ ,ప్రసాద్ రావు,నాంపల్లి , రాజ్ వీర్, రాజు,దేశెట్టి శేఖర్, పంతం రాజశేఖర్, రాజా గౌడ్, తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ బీసీ మహాసభ ఆధ్వర్యంలో ఘనంగా శివాజీ జయంతి వేడుకలు

తెలంగాణ పత్రిక /రంగారెడ్డి జిల్లా బ్యూరో రంగారెడ్డి జిల్లా, షాద్ నగర్ లోని తెలంగాణ బీసీ మహాసభ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు క్యాసెట్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో శివాజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. షాద్నగర్ పట్టణంలోని కాలేజ్ రోడ్‌లో గల శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.శివాజీ మహారాజ్ గొప్పతనాన్ని వివరించిన బీసీ మహాసభ నాయకులు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ బీసీ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మానపాటి ప్రదీప్ కుమార్ హాజరై మాట్లాడుతూ. శివాజీ భరతజాతి ముద్దుబిడ్డ అని, భారతదేశ చరిత్రలో గొప్ప యోధుడు, గెరిల్లా యుద్ధ రూపకర్త అని ప్రశంసించారు. శివాజీ బలమైన నావికాదళం నిర్మించిన ఘనత ఆయనదేనని, వేసిన బలమైన పునాదులే విదేశీ దండయాత్రల నుంచి రక్షణ కల్పించాయని చెప్పారు.ఆ కాలంలో ఏ రాజులకు కూడా ఇలాంటి నౌకా దళ అభివృద్ధి ఆలోచన రాలేదుఅని, శివాజీ మహారాజ్ గొప్ప వీరుడు అని కొనియాడారు. పాల్గొన్న ప్రముఖులు,ఈ వేడుకలో తెలంగాణ బీసీ మహాసభ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు కక్కడే కృష్ణాజీ,యువ సత్త యూత్ అధ్యక్షులు లక్ష్మణ్ కుమార్,రంగారెడ్డి జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షులు కుతాలి వేణుగోపాల్,దాకన్న మనీష్ తదితరులు పాల్గొని శివాజీ మహారాజ్ సేవలకు గౌరవం అర్పించారు.శివాజీ మహారాజ్ స్ఫూర్తితో దేశ సేవలో అందరూ అంకితభావంతో ముందుకు రావాలని బీసీ మహాసభ నాయకులు పిలుపునిచ్చారు.



# కేంద్రీయ విద్యాలయం నిర్మాణానికి భూ సేకరణ వేగవంతం చేయాలి :మెదక్ జిల్లా కలెక్టర్





ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 19, (తెలంగాణ పత్రిక): కేంద్రీయ విద్యాలయం నిర్మాణం చేపట్టడానికి అనువైన స్థలాన్ని గుర్తించే ప్రక్రియ వేగవంతం చేయాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులు ఆదేశించారు. బుధవారం హవేలి ఘనపూర్ మండల కేంద్రంలో మెదక్ ఆర్డిఓ రమాదేవి, తహసిల్దార్ సింధు రేణుకతో కలిసి కేంద్రీయ విద్యాలయం నిర్మాణానికి ఐదు ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హవేలీ ఘన్పూర్ మండల కేంద్రంలో కేంద్రీయ విద్యాలయం నిర్మాణం చేపట్టేందుకు భూమిని గుర్తించే ప్రక్రియలో భాగంగా ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించడం జరిగిందని, సంబంధిత నివేదికలు తయారుచేసి వాటి ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని, కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీవో రమాదేవి, తాసిల్దార్ సింధూ రేణుక, తదితరులు పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ విద్య బంగారు భవిష్యత్తుకు బాట

నంగునూరు, ఫిబ్రవరి 19 (తెలంగాణ పత్రిక):పాలిటెక్నిక్ విద్య ద్వారా బంగారు భవిష్యత్తుకు బాట లాంటిది అని రాజగోపాల్ పేట పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ఎ గోవర్ధన్ అన్నారు, బుధవారం నంగునూర్ ఉ న్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పాలిటెక్నిక్ లో ప్రవేశం మరియు ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించి ప్రధానోపాధ్యాయులు గొట్టిపర్తి రామస్వామి గౌడ్ తో కలసి ప్రవేశ వివరాల గోడ పత్రికను ఆవిష్కరించారు, ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ గోవర్ధన్ మాట్లాడుతూ అతి తక్కువ ఖర్చుతో అందరికీ అందుబాటులో వుండే విద్యా పాలిటెక్నిక్ అని అదేవిధంగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కూడా త్వరితగతిన సాధించవచ్చు అని అన్నారు, పదవ తరగతి వార్షిక పరీక్ష లలో మంచి ఫలితాలు సాధించి పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష లో మంచి ర్యాంక్ తెచ్చుకోవాలని అని సూచించారు, పరిశ్రమలు డిప్లొమా పాసైన వారికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది అని అన్నారు, పాలిటెక్నిక్ డిప్లొమా లో కంప్యూటర్, ఆర్టిఫిషియల్,ఇంటెలిజెన్స్%డ%మెషిన్ లర్నింగ్,సివిల్, ఎలక్ట్రికల్–ఎలక్ట్రానిక్స్, మెకానికల్,ఇం జనీరింగ్ మొదలగు



వంటి 24 శాఖలలో ప్రవేశం ఉంటుంది అని అన్నారు, పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష దరఖాస్తు, చివరి తేదీ, పరీక్ష రుసుము కొరకు సంప్రదించవలసిన చిరునామా www.polycet.sbtet. telangana.gov.in ద్వారా వివరాలు తెలుసుకోవచ్చు అన్నారు, ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ఎస్ శ్రీనివాస్, వైదేవి,పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మానసిక వికలాంగుల సమక్షంలో ఖమ్మం ఎం పి శ్రీ రామసహాయం.రఘురాం రెడ్డి జన్మదిన వేడుకలు




(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా ఫిబ్రవరి 19): ఎదులాపురం మున్సిపాలిటీ, పెద్దతండా నందు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా.సురేష్.నాయక్ ఆధ్వర్యంలో, మోఫి మానసిక వికలాంగుల సమక్షం లో ఖమ్మం ఎం పి శ్రీ రామసహాయం.రఘురాం రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మానసిక వికలాంగులతో కలిసి కేక్ కట్ చేసి,పండ్లు పంపిణీ చేశారు.అలాగే వారికి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్చార్జ్ తొంబూరు.దయాకర్ రెడ్డి చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.మానసిక వికలాంగులు ఖమ్మం ఎం పి శ్రీ రామసహాయం.రఘురాం రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే భూక్యా.సురేష్ నాయక్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మానసిక వికలాంగుల కేంద్రం నిర్వాహకురాలు ప్రమీల, ప్రియాంక,పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు.ప్రద్యుమ్న చారి,ఖమ్మం జిల్లా మహిళా కాంగ్రెస్ నాయకురాళ్ళు రాయల.కృష్ణ వేణి,ప్రతిభా రెడ్డి,సుకన్య, పి ఎస్ ఆర్ యూత్ అధ్యక్షులు దుంపాల.రవి కుమార్,ఎదులాపురం మున్సిపల్ నాయకులు కందుకూరు.వెంకట్నారాయణ, బుజంగ రెడ్డి,తోట.చిన్న వెంకట్ రెడ్డి,భాస్కర్,మోహన్, సంగయ్య,వెంకటేష్,శేష్ రెడ్డి,నగేష్,పుల్ల రావు,ఖాజా మియా,వెంకట్రాములు,కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## ధర్మ పరిరక్షణకు ప్రతీకగా నిలిచిన ఛత్రపతి శివాజీ మహారాజ్

### - కుల మతాలకు అతీతంగా చక్కటి పాలన అందించిన శివాజీ మహారాజ్- ముస్లింలను ప్రధాన పోస్టుల్లో నియమించిన శివాజీ- గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, ఫిబ్రవరి 19, (తెలంగాణ పత్రిక): ధర్మ పరిరక్షణకు ప్రతీకగా నిలిచిన ఛత్రపతి శివాజీ మహారాజ్ శత్రువుల గుండెల్లో నిద్రించినట్లు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. బుధవారం గజ్వేల్ లో జరిగిన ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంత్యోత్సవాల్లో పాల్గొని ఆయన మాట్లాడారు. మరాఠా యోధులు, కోట్లాదిమంది భారతీయుల ఆరాధ్య దైవంగా నిలిచిన ఆయన అన్ని వర్గాలను ప్రేమించినట్లు గుర్తు చేశారు. ముఖ్యంగా మొగలుల రాజ్యంపై దండెత్తిన శివాజీ తన ముఖ్య అనుచరులుగా, ప్రధాన పదవుల్లో ముస్లింలనే నియమించుకోవడం ప్రత్యేకతగా నిలుస్తుందని తెలిపారు. ఛత్రపతి శివాజీ అన్ని వర్గాల ఆరాధ్య దైవంగా నిలుస్తూ హిందూ ధర్మాన్ని ప్రపంచవ్యాప్తం జేసినట్లు చెప్పారు. భారతీయులకు స్ఫూర్తి ప్రదాతగా నిలిచిన శివాజీ మహారాజ్ అడుగుజాడల్లో యువత నడవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో ఏఎంసీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి



భాస్కర్, మైనార్టీ సెల్ కాంగ్రెస్ జిల్లా నేత సమీర్, శ్రీ అయ్యప్ప ఆలయ కమిటీ అధ్యక్షులు డెక్కు శ్రీనివాస్ గుప్త, నాయకులు సుభాష్ చంద్రబోస్, శ్రీనివాస్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, నరసింహారెడ్డి, రాములు గౌడ్, రమేష్ గౌడ్, రాజు గౌడ్, సాంబయ్య గుప్త, దప్పు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ నిర్మించాల్సిన చోట ప్రహరీ గోడ నిర్మిస్తున్నారని ఆందోళన

### - పనులను అడ్డుకున్న బీసీ కాలనీవాసులు..-డ్రైనేజీ నిర్మించకపోతే తమ ఇండ్లలోకి వరద నీరు వస్తుందని ఆవేదన..

చిగురుమామిడి,ఫిబ్రవరి19 (తెలంగాణ పత్రిక):డ్రైనేజీ నిర్మించాల్సిన చోట ప్రహరీ గోడ నిర్మిస్తున్నారని,దీంతో వర్షపు నీరు తమ ఇండ్లలోకి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తూ కొండపూర్ గ్రామానికి చెందిన బీసీ కాలనీ ప్రజలు బుధవారం ప్రహరీ గోడ నిర్మాణం పనులను అడ్డుకున్నారు.వివరాల్లోకి వెళితే కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం కొండాపూర్ గ్రామంలోని 10వ వార్డులో గల బీసీ కాలనీలో ఉన్న ప్రభుత్వ పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మించేందుకుగాను ప్రభుత్వం 4లక్షల 20వేల రూపాయలను మంజూరు చేసింది.డ్రైనేజీ నిర్మాణం కోసం వదిలిపెట్టిన స్థలంలో ప్రహరీ గోడ నిర్మిస్తున్నారని, ప్రహరీ గోడ నిర్మిస్తే డ్రైనేజీ గుండా వెళ్లాల్సిన నీరు తమ ఇండ్లలోకి రావడంతో తీవ్ర ఇబ్బందులు పడే పరిస్థితి ఉందని బీసీ కాలనీవాసులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సిసి రోడ్డుపైనే గుంతలు తీసి ప్రహరి గోడ నిర్మించేందుకు ప్రయత్నిస్తున్నారని,దాంతో తాము తీవ్రంగా నష్టపోతామని వారు తెలిపారు.తమకు న్యాయం చేయాలని పనులను అడ్డుకుంటే తమను అధికారులు,కాంట్రాక్టర్లు కలిసి భయభ్రాంతులకు గురి



చేస్తున్నారని దరిపెల్లి మహేందర్,పులవేణి ధర్మరాజు,దరిపల్లి బాలయ్య,పుల వేణి గణేష్,బుర్ర గంగయ్య, మండల సంపత్,మండల లచ్చవ్వ,దరిపెల్లి కనుకయ్య, దరిపెల్లి పద్మ,దరిపెల్లి భాగ్యవ్వలు ఆవేదన వ్యక్తం చేశారు.ఇట్టి విషయంపై పంచాయతీరాజ్ ఏఈ నిరంజన్ ను వివరణ కోరగా పాఠశాల వద్దకువెళ్లి పూర్తిస్థాయిలో విచారణ చేసి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

## బీఆర్ఎస్ రాష్ట్ర కార్యవర్గ విస్తృత స్థాయి సమావేశంలో - మాజీ ఎంపీ నామ



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా ఫిబ్రవరి 19): బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అధ్యక్షతన బుధవారం నాడు తెలంగాణ భవన్, హైదరాబాద్ లో జరిగింది. ఈ బీఆర్ఎస్ రాష్ట్ర కార్యవర్గ విస్తృత స్థాయి సమావేశానికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో పాటు బీఆర్ఎస్ మాజీ లోక్ సభాపక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, పార్టీ రాష్ట్ర కార్యవర్గం, జిల్లా పార్టీ అధ్యక్షులు, ప్రస్తుత మరియు మాజీ ఎంపీలు, శాసన మండలి సభ్యులు, శాసన సభ్యులు, కార్పొరేషన్ చైర్మన్లు, జిల్లా పరిషత్ చైర్మన్లు, డిసిసిబి, డిసిఎంఎస్ అధ్యక్షులు, పార్టీ నియోజకవర్గ ఇంచార్జీలు హాజరయ్యారు.

## మృతుని కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సాయం



నంగునూరు, ఫిబ్రవరి 19 (తెలంగాణ పత్రిక):సిద్దిపేట ఉనంగునూరు మండలం రాంపూర్ గ్రామానికి చెందిన ఎనగందుల సంజీవ్ గారు గుండెపోటుతో బుధవారం మరణించారు. ఈ విషయాన్ని బిఆర్ఎస్ మం డల పార్టీ అధ్యక్షులు అనగోని లింగం గౌడ్ మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీశ్ రావుకు తెలియజేశారు. వెంటనే స్పందించి దహన సంస్కారాల నిమిత్తం తక్షణ ఆర్థిక సహాయం కింద రూ.5,000లు అందించారు. మండల పార్టీ అధ్యక్షుడు అనగోని లింగం గౌడ్ చేతుల మీదుగా సంజీవ్ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అనగోని లింగం గౌడ్ తో పాటు గ్రామ శాఖ అధ్యక్షులు లింగారెడ్డి, నాయకులు అనగోని పరుశరాములు గౌడ్, మల్లారెడ్డి, బాల్ రెడ్డి, బొల్లు తిరుపతి, గఫూర్, దేవర ఎల్లయ్య, జక్కుల శ్రీశైలం, వస్పరి ఎల్లయ్య, సూర్యకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విశ్వభారత్ గ్లోబల్ స్కూల్లో ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు



తుర్కపల్లి, ఫిబ్రవరి 19 (తెలంగాణ పత్రిక) తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామ పరిధిలోని విశ్వ భారతి గ్లోబల్ స్కూల్లో బుధవారం ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శివాజీ చిత్రపటానికి పూలమాలవేసి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు శివాజీ వేష ధారణతో పలువురిని అలరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సకినాల వెంకటేశ్వర ప్రసాద్, ఉపాధ్యాయులు రాజేశ్వరి, సంతోషి, శైలజ, రాధా, శిరీష, లావణ్య, జకియా, విద్యార్థులు పాల్గొన్నారు.

## జి.ఆర్.ఎస్ కన్వెన్షన్ హాల్ ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే



తుర్కపల్లి ,ఫిబ్రవరి 19 (తెలంగాణ పత్రిక)తుర్కపల్లి మండలం వెంకటాపూర్ గ్రామ పరిధిలో నూతనంగా నిర్మించిన జి ఆర్ ఎస్ కన్వెన్షన్ హాల్ను ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫంక్షన్ హాల్ యజమాని గులివి రమేష్ ఆమెను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు కల్లూరి రామచంద్ర రెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి ,మాజీ ఎంపీటీసీలు గిద్దె కరుణాకర్, పలుగుల నవీన్ కుమార్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు

## రాణి రుద్రమ రెడ్డి ని రాణా ప్రతాప్ రెడ్డి ని పరామర్శించిన సంతోష్ రెడ్డి, రావు పద్మ

నర్సంపేట ఫిబ్రవరి 19 (తెలంగాణ పత్రిక) రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ రెడ్డి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మాతృమూర్తి గారైన గోగుల జయశ్రీ ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకొని నర్సంపేటలోని వారి స్వగృహానికి వెళ్లి జయశ్రీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన హనుమకొండ జిల్లా అధ్యక్షుడు సంతోష్ రెడ్డి , మాజీ హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ . హన్మకొండ జిల్లా నాయకులు



# జీవితంలో నిలదొక్కుకునేందుకు పదవ తరగతి పరీక్షలు టర్నింగ్ పాయింట్

## ఖిలా వరంగల్ ఏబీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి ప్రత్యేక తరగతులను పరిశీలించిన కలెక్టర్

వరంగల్ జిల్లా ఫిబ్రవరి 19 (తెలంగాణ పత్రిక) : అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవడానికి ఇష్టపడి బాగా చదువుకొని బంగారు భవిష్యత్తును నిర్మించుకోవాలని పదవ తరగతి విద్యరులకు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద హితవు పలికారు .బుధవారం సాయంత్రం వరంగల్ నగరంలోని ఖిలా వరంగల్ అరెల్లి బుచ్చయ్య ప్రభుత్వ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ సత్య శారద ఆకస్మిక సందర్శించి 10వ తరగతి విద్యార్థులకు భోదిస్తున్న ప్రత్యేక తరగతులు, అందిస్తున్న స్నాక్స్ ను పరిశీలించారు. ఈ సందర్భముగా జిల్లా కలెక్టర్ పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలపై అవగాహనా కల్పించారు. తరగతి గది లో విద్యార్థులను పలు సబ్జెక్టుల్లో ప్ర శ్నలు అడిగి జవాబులు రాబట్టారు. పదిలో, పదికి పది పాయింట్లు సాధించాలని అన్నారు. మీరు పది సంవత్సరాల తరువాత ఎటువంటి ఉద్యోగంలో స్థిరపడాలని అనుకుంటున్నారో , ఆ ఆలోచనకు ఇప్పుడే అంకురార్పణ చేసేసుకోవాలని అన్నారు . జీవితంలో నిలదొక్కుకొనేందుకు పదవ తరగతి పరీక్షలు టర్నింగ్ పాయింట్ అని అన్నారు . ప్రణాళిక బద్దంగా చదవి ఉత్తమ ఫలితాలు సాదించాలని సూచించారు . విద్యార్థులు చదువును నిర్లక్ష్యం చేయకుండా, లక్ష్యాన్ని నిర్దేశించుకుని పట్టుదల తో బాగా చదివి ఉన్నత స్థానాలలో నిలబడి ఇతరులకు స్ఫూర్తిగా నిలవాలని అన్నారు. కష్టపడుతూ ,ఇష్టపడి చదువుకోవాలని అన్నారు . విద్యార్థులు క్రమశిక్షణ, సమయపాలన పాటిస్తూ పదవ తరగతి పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించాలని



అన్నారు. అనంతరం విద్యార్థులకు పరీక్షలు రాసే ప్యాడ్ లను కలెక్టర్ అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికారులు బుధవారం సాయంత్రం జిల్లాలోని 125 ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి ప్రత్యేక క్లాసుల నిర్వహణ, సాయంత్రం విద్యార్థులకు అందిస్తున్న స్నాక్స్ ను పరిశీలించి విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంచేలా ప్రోత్సహించడం జరిగిందన్నారు. పదవ తరగతి విద్యార్థులకు బోర్డు పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రతి విద్యార్థి పై దృష్టి సారించి వారు ఉన్నత మార్కులు సాధించే దిశగా సన్నాహాలు చేయాలని ఇప్పటికే పాఠశాల యాజమాన్యాలకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. డి ఆర్ ఓ విజయలక్ష్మి, తహసీల్దార్ నాగేశ్వరరావు, ఎం ఈ ఓ ఉపాధ్యాయులు , తదితరులు పాల్గొన్నారు.

# మెనూ పాటించని అధికారులను సస్పెండ్ చేస్తా

## - జిల్లా కలెక్టర్ ఎం మను చౌదరి



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 19 (తెలంగాణ పత్రిక): గురుకుల విద్యా సంస్థలు మరియు సంక్షేమ వసతి గృహాలలో కామన్ డైట్ మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహారం అందించని అధికారులను సస్పెండ్ చేస్తానని జిల్లా కలెక్టర్ ఎం మను చౌదరి అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ గరిమ అగర్వాల్ తో కలిసి గురుకుల విద్యాలయాలు, సంక్షేమ వసతి గృహాలలో కామన్ డైట్ మెనూ ఇంప్లిమెంటేషన్ పై ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాల ఆర్సిఓలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖల జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల వారిగా గురుకులాలు మరియు సంక్షేమ హాస్టల్లో అందిస్తున్న మెనూ వివరాలు మరియు వాటిని అందించడంలో కలుగుతున్న సమస్యలను సంబంధిత అధికారులు జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యవంతంగా ఎదిగేందుకు కామన్ డైట్ మెనూ అన్ని గురుకులాలు మరియు సంక్షేమ హాస్టల్లల్లో కచ్చితంగా అమలు చేసి విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని, మెనూ ప్రకారం ఆహారం అందించని వారిని సస్పెండ్ చేయడానికి కూడా వెనుకాడనని అన్నారు. నాణ్యమైన సరుకులను సరఫరా చేయని సరఫరాదారులను తొలగించి ఇతరులకు అవకాశం ఇవ్వాలని అన్నారు. ఆకుకూరలు, క్యారెట్ ఆహారంలో అధికంగా ఉండేలా చూడాలని అన్నారు. స్నాక్స్ లో మెనూ ప్రకారం తప్పకుండా పండ్లను అందించాలని, ప్రతి గురుకులంలో ఆహార పదార్థాలను రుచి చూసేందుకు ఒకరిని ఇన్చార్జిగా పెట్టి ఆహారం నాణ్యతగా ఉండేలా చూడాలని, విద్యార్థులు ఆహారాన్ని పూర్తిగా ఈనెల ప్రిన్సిపాల్ లు, వసతి గృహ సంక్షేమ అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. ప్రతి హాస్టల్లో, గురుకులంలో వంట సరుకుల ఎక్స్పైరీ డేట్ రిజిస్టర్ ను తప్పక మెయింటైన్ చేసి తాజా సరుకులను మాత్రమే వాడాలని అన్నారు. న్యూట్రి గార్డెన్ లను నిర్వహించాలని సూచించారు. డైనింగ్ రూమ్స్, వాషింగ్ రూమ్స్, కిచెన్ రూమ్లను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి గురుకులంలో ఆర్ డిసిఒలు, డిసిఓ లు రాత్రి నిద్ర చేయాలని ఆదేశించారు. పదవ తరగతి విద్యార్థుల రీడింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టి 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా చదివించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, డిఆర్ఓ మరియు ఇన్చార్జి బీసీ దెవలప్మెంట్ అధికారి నాగరాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సంతు సేవాలాల్ 286వ జయంతి వేడుకలు

తుంగతుర్తి నియోజకవర్గ : ప్రతినిధి : షేక్ జానీ.తెలంగాణ పత్రిక: ఫిబ్రవరి19.రెండు కోట్లతో సేవాలాల్ భవన నిర్మాణాన్ని చేపడతానని హామీ ఎమ్మెల్యే మందుల సామెల్తుంగతుర్తి మేజర్ న్యూస్ మండల కేంద్రంలోని సిరి ఫంక్షన్ హాల్ లో గిరిజనుల ఆరాధ్య దైవమైన సంతు సేవాలాల్ మహారాజు186 వ జయంతి వేడుకను మండల గిరిజన నాయకుల ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మందుల సామెల్ హాజరై సేవాలాల్ మహారాజు చిత్రపటానికి పూలమాలవేసి గిరిజనులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అతడు మాట్లాడుతూ తుంగతుర్తి మండలం లో రెండు కోట్ల రూపాయల వ్యయంతో కూడిన సంతు సేవాలాల్ భవన నిర్మాణమును చేయబడతానని హామీనిచ్చినారు. సంతు సేవాలాల్ తన పుట్టుకతోనే సేవాగుణం కలిగినవాడని అతని అడుగుజాడలలో గిరిజనులు అంతా నడువాలని పిలుపునిచ్చారు. ఉపన్యాస అనంతరం గిరిజన నాయకులు ఎమ్మెల్యే మందుల సామెల్ ను సాలువాతో సన్మానించినారు. ప్రారంభంలో గిరిజనులందరూ మెయిన్ రోడ్డు పై గల అంబేద్కర్ విగ్రహం నుండి సిరి ఫంక్షన హాలు వరకు గిరిజన మహిళలు కోలాటాలతో కూడిన నృత్యాలతో ర్యాలీ నిర్వహించారు .ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంగ ర గోవర్ధన్, డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, ఉప్పుల రాంబాబు, ఎమ్మార్వో ఎంపీడీవో మరియు అంగోతు సోమ్లా నాయక్,



గుగులోతు రాజారాం, గుగులోతు భాను, లకావత్ హేమ నాయక్, తదితర గిరిజన నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నేరెళ్ల గ్రామంలో ఘనంగా ఛత్రపతి శివాజీ విగ్రహావిష్కరణ

## - ముఖ్య అతిథిగా పాల్గొన్న ఈటల రాజేందర్

కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి ( ఫిబ్రవరి19)నేటి యువత ఛత్రపతి శివాజీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలని మాజీ మంత్రి లోక సభ సభ్యులు ఈటల రాజేందర్అన్నారు. హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల పరిధిలోని నేరెళ్ల గ్రామంలో ఆరె సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విగ్రహావిష్కరణ కార్యక్రమంలో లోక సభ సభ్యులు ఈటల రాజేందర్ పాల్గొని, ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ మహారాజ్ 395 వ జయంతి ఉత్సవాలు ఆరె సంక్షేమ సంఘం నేరెళ్ల గ్రామ కమిటీ ఆధ్వర్యం బాసిరి కిరణ్ అధ్యక్షుని ఆధ్వర్యంలో ఘనంగానిర్వహించారు. మహారాష్ట్రలో సాధారణ కుటుంబంలో పుట్టిన శివాజీ స్వశక్తితో ఒక రాజ్యాన్ని స్థాపించి,దేశంలోని బహుజనుల చీకటి బతుకుల్లో దారి దివిటీ అయ్యాడని,స్వరాజ్యంలో రైతులు, స్త్రీలు, అప్పృశ్యులు, గిరిజనులు, సబ్బండ వర్గాలను భాగస్వామ్యం చేసి బహుజన నిర్మాణం ఎలా ఉండాలో శివాజీ పాలన నేటి పాలకులకు ఆదర్శం అని,ఆయన మార్గాన్ని అందరుఅనుసరించాలన్నారు. ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చెట్టుపెల్లి శివాజీ మాట్లాడుతూ రాజులు పోయారు,రాజ్యాలు విచ్ఛిన్నమయ్యాయి కాని శివాజీ లాంటి బహుజన పాలకుడిని కీర్తి ప్రపంచానికి చాటాలన్నారు. వియత్నాం వంటి దేశం ఛత్రపతి స్ఫూర్తితో యుద్ధంలో విజయం సాధించిందని పేర్కొన్నారు. ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ జెండా రాజేష్ మాట్లాడుతూ





ఓబీసీ కోసం నిరంతరం పోరాడుతున్నామని,ఆ కలను ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం నెరవేర్చాలని అన్నారు. మాజీ మంత్రి ఈటల రాజేందర్ అనంతరం బూర్గుల సమ్మయ్య ఇంటిదగ్గర భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు వలిగే సాంబారావు,విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మోటె చిరంజీవి, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు శివాజీ,ప్రధాన కార్యదర్శి కిషన్ రావు,నాయకులు లక్ష్మణ్ రావు,సుకినసంతాజి,తిరుపతి రావు, దామోదర్, లింగమూర్తి,కండె రావు,చంద్రరావు,భాస్కర్,మరియు ఆరె కుల నాయకులు నేరెళ్ల గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 19 (తెలంగాణ పత్రిక) రామంతపూర్ మెయిన్ రోడ్డు టీవీ స్టూడియో వద్ద గల శివాజీ మహారాజ్ విగ్రహం దగ్గర జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది, రామంతపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు వంగాల సంతోష్ గుప్తా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉప్పల్ మాజీ శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్, రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు, పాల్గొని శివాజీ మహారాజ్ కు పూలమాలలతో ఘన నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ మహారాజ్ స్థాపించిన గొప్ప సామ్రాజ్యం ఆధునిక భారతీయ చరిత్రపై గొప్ప ప్రభావాన్ని చూపింది. ఆయన కొంకణ్ తీరాన్ని విస్తరించి ఉన్న శక్తివంతమైన నావికాదళ సైన్యాన్ని నిర్మించాడు. మొఘల్ చక్రవర్తి ఔరంగజేబును ఎదిరించి మరాఠా రాజ్యాన్ని స్థాపించిన ధైర్యవంతులైన భారతదేశ పాలకులలో ఛత్రపతి శివాజీ ఒకరిగా పరిగణించబడతారు కొన్ని కొనియాడారు, కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు తిండేరు హనుమంతరావు, వేములకొండ సోమశేఖర్ గౌడ్, ముత్తినేని జగదీష్, రేవు నరసింహ కురుమ, రామంతపూర్ డివిజన్ బిజెపి ప్రధాన కార్యదర్శిలు



సంకూరి కుమారస్వామి, ఉలుగొండ నారాయణదాసు, శాగ రవీందర్, వేముల తిరుపతయ్య, పో రెడ్డి మహేశ్వర్ రెడ్డి, మసిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, పడిగెం నాగేష్, నిరంజన్ గౌడ్, పలుగుల అంజయ్య పటేల్, తమ్మలి రవి, కల్మ కళ్ళ లింగం, దర్శనాల సుధాకర్, ఆనంద్, శీలం సోమశేఖర్ గౌడ్, పర్రి శ్రీనివాస్, తాళ్ల మంగా గౌడ్, వీణ, డివిజన్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది,

# వచ్చే సంవత్సర బడ్జెట్ రూపొందించాలి

## - మున్సిపల్ అధికారులకు సూచించిన జిల్లా కలెక్టర్



సిద్ధిపేట జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 19 (తెలంగాణ పత్రిక): అన్ని అంశాలను దృష్టిలో పెట్టుకొని వచ్చే ఆర్థిక సంవత్సర బడ్జెట్ ను రూపొందించాలని మున్సిపల్ అధికారులకు జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి సూచనలు చేశారు. బుదవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లాలోని 5 మున్సిపాలిటీలో వచ్చే ఆర్థిక సంవత్సరం మున్సిపల్ బడ్జెట్ ప్రిపరేషన్ గూర్చి మున్సిపల్ కమిషనర్, మెప్మా, మున్సిపల్ ఇంజనీర్ అధికారులతో జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ తో కలిసి జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బడ్జెట్ ప్రిపరేషన్ లో అన్ని అంశాలను దృష్టిలో పెట్టుకొని రూపొందించాలి. ముఖ్యంగా మున్సిపల్ యొక్క ఆదాయ వనరులైన ఇన్కమ్ టాక్స్, ప్రాపర్టీ టాక్స్, మరియు ఇతరత్రా గ్రాండ్ లను అన్ని దృష్టిలో పెట్టుకోవాలి. వచ్చిన ఆదాయం లో మున్సిపల్ సిబ్బంది జీతాలు, ఎలక్ట్రిసిటీ బిల్, వాటర్ సప్లయ్, శానిటేషన్ పనులతో పాటు తప్పనిసరిగా బడ్జెట్ లో 10 శాతం గ్రీన్ బడ్జెట్ అయితే పెట్టాలని సూచించారు. అలాగే మున్సిపాలిటీలలో టాక్స్ కలెక్షన్ మార్చ్ 15వరకు పూర్తి చెయ్యాలని మున్సిపల్ కమిషనర్ లను ఆదేశించారు. మున్సిపాలిటీలలో అక్రమంగా నిర్మించిన కట్టడాలపై దృష్టి సారించాలని అన్ని వివరాలు వెరిపై చేశాక నిజనిర్ధారణ జరిగితే కూల్చివేత సైతం జరపాలని ఆదేశించారు. టాక్స్ కలెక్షన్ చాలా సంవత్సరాల రేట్ కాకుండా జొనల్ వారీగా కొత్తగా జారి చేసిన రేట్ ప్రకారం వసూలు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వచ్చే వేసవి కాలం దృష్టిలో ఉంచుకుని అన్ని మున్సిపాలిటీలో ఎక్కడ కూడా తాగునీటి కొరత రాకుండ చుసుకోవలని గతం లో నీటి కొరత ఉన్న ప్రాంతాలని గుర్తించి మిషన్ భగీరథ కాకుండా గవర్నమెంట్ పంప్ సెట్ లను అన్ని రిపేర్లు చేసి రెడీ గా ఉంచుకోవాలి. క్రితం టియుఎఫ్ఐడిసీ కింద చేపట్టిన నిర్మాణాలను సైతం పూర్తి చెయ్యాలని తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ లు ఆశ్రిత్ కుమార్, మల్లికార్జున్, నర్సయ్య, శ్రీనివాస్ రెడ్డి, నాగేందర్, పబ్లిసిటీ హెల్త్ డి ఈ లు మహేష్, ప్రేరణ, మెప్మ పిడి హన్మంతు రెడ్డి, ఏఈ, అర్ఐ లు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్టీలో వర్గీకరణ జరగాలి

## ఫిబ్రవరి 24 నా గూడూరులో జరిగే మహిళా సదస్సును విజయవంతం చేయాలి-తుడుందెబ్బ జాతీయ కన్వీనర్ రమణాల లక్ష్మయ్య

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఫిబ్రవరి 19. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలోని, కొమరంభీమ్ కాలనీలో, ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో, ఏర్పాటు చేసిన సమావేశంలో, జిల్లా అధ్యక్షుడు సువర్ణపాక వెంకటరత్నం ముఖ్య అతిథిగా హాజరైన, తుడుందెబ్బ జాతీయ కన్వీనర్ రమణాల లక్ష్మయ్య మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో 34 షెడ్యూల్ తెగలలో, రిజర్వేషన్ వర్గీకరణ జరగాలని విద్యా, ఉద్యోగం, ఉపాధి, రాజకీయ రంగాలలో ఆదివాసీలకు న్యాయం జరగాలంటే, గిరిజన తెగలలో వర్గీకరణ జరవలసిందేనని ఆదివాసీ విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలు, ప్రజలు, ప్రజాస్వామిక వాదులు ఉద్యమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. గూడూరు మండల కేంద్రంలో ఈనెల 24వ తారీఖు సోమవారం రోజున, మహబూబాబాద్ జిల్లా సదస్సు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తదానంతరం ఆదివాసి హక్కుల పోరాట సమితి, తుడుం దెబ్బ నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. కన్వీనర్ గా ముయ్యబోయిన విజయ్, కో- కన్వీనర్



గా లింగాలస్వామి, చుంచ కిరణ్, తుర్స సుధాకర్, పొనక ప్రశాంత్ లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు వట్టం ఉపేందర్, సీనియర్ నాయకులు మేడ బుచ్చిరాములు, అర్రెమ్ వీరస్వామి, కొట్టెం శ్రీనివాస్, గట్టి వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి చీమల శివ కుమార్, గోపాల్, వాసం వీరస్వామి, పొడుగు రామారావు, లింగాల కిరణ్ లు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు వెంటనే ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించాలి

## - ఇందిరమ్మ ఇండ్లు కట్టుకునేవారు ఇసుక కోసం ఆందోళన చెందవద్దు

## - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

పెబ్బేరు ఫిబ్రవరి 19 ( తెలంగాణ పత్రిక) ఉమ్మడి మండలలా పరిధిలోని పెబ్బేరు మండల పరిధిలోని ఈర్లదిన్నె గ్రామపంచాయతీ కార్యాలయాల్లో బుధవారం రోజు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి వేర్వేరు సమావేశాలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీరంగాపూర్ మండల పరిధిలో పరిధిలో నాగసాని పల్లిలో 156 మంది లబ్ధిదారులు గ్రామ సభ ద్వారా ఇందిరమ్మ ఇండ్లకు ఎంపిక కాగా, ఈర్లదిన్నె గ్రామంలో 72 మంది లబ్ధిదారులు గ్రామ సభ ద్వారా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణంపై పలు సూచనలు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్లకు ఎంపికైన మంజూరు పత్రాలు అందిన లబ్ధిదారులు వెంటనే ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇంటి నిర్మాణానికి ముగ్గు పోసే సమయంలో పంచాయతీ కార్యదర్శి ఫోటోలు తీసి యాప్ లో అప్లోడ్ చేయాల్సి ఉంటుందని, కాబట్టి స్థానిక పంచాయతీ కార్యదర్శికి సమాచారం అందించి వెంటనే నిర్మాణం ప్రారంభించుకోవాలని సూచించారు. ఇంటి నిర్మాణం ప్రారంభించిన తర్వాత దశలవారీగా నగదు లబ్ధిదారులకు అందుతుంది. ఇల్లు నిర్మాణం ప్రారంభించిన తర్వాత అనుమతులు ఇతరత్రా వాటికోసం ఎవరైనా డబ్బులు కావాలని డిమాండ్ చేస్తే అధికారులకు తెలియజేయాలని అలాంటి వారిని నమ్మి మోసపోవద్దు, 400 నుంచి 500 చదరపు అడుగులలో లబ్ధిదారులు తమకు నచ్చిన రీతిలో ఇంటిని నిర్మించుకోవచ్చు, అన్ని మండల కేంద్రాల్లో రూ. 5 లక్షలతో నమూనా ఇందిరమ్మ ఇంటిని నిర్మించడం జరుగుతుంది, లబ్ధిదారులు దానిని చూసి 5 లక్షల లోపు ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవచ్చన్నారు. ఇంటి నిర్మాణం ప్రారంభించుకునే వారికి వెంటనే అనుమతులు ఇవ్వాలని



పంచాయతీ కార్యదర్శులకు ఆదేశించారు. ఇక ఇల్లు కట్టుకునేవారు ఇసుక కోసం ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ట్రాన్స్పోర్ట్ చార్జీలు భరించుకొని తహసిల్దార్ అనుమతితో ఉచితంగా ఇసుక పొందవచ్చని కలెక్టర్ లబ్ధిదారులకు తెలియజేయడం జరిగింది. కొత్తగా ఇళ్ల నిర్మాణం ప్రారంభించే వారికి మాత్రమే ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా నగదు లబ్ధి చేకూరుతుందని, ఇదివరకే నిర్మించిన ఇళ్లను మరమ్మతులు చేయడం వంటివి చేసేవారికి వర్తించదని చెప్పారు. ఈ సందర్భంగా కలెక్టర్ రెండు గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లకు ఎంపికైన పలువురు లబ్ధిదారుల ఇళ్లను సందర్శించారు. నాగసాని పల్లి గ్రామంలో గోవిందమ్మ ఇంటి స్థలాన్ని, ఈర్లదిన్నెగ్రామంలో వరలక్ష్మమ్మ ఇంటి స్థలాన్ని పరిశీలించారు. సమావేశంలో , పెబ్బేరు తహసిల్దార్ లక్ష్మి, శ్రీరంగాపూర్ తహసిల్దారు మురళి, పెబ్బేరు ఎంపీడీవో రవీంద్ర, శ్రీరంగాపూర్ ఎంపీడీవో, స్థానిక పంచాయతీ కార్యదర్శులు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు...



నిర్మల్ జిల్లా లోకేశ్వరం ఫిబ్రవరి 19 (తెలంగాణ పత్రిక):చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా బుధవారం మండల కేంద్రంతో పాటు పిప్రి, పుస్పూర్ గ్రామాల్లో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ హిందూ ధర్మ పరిరక్షణకు శివాజీ మహారాజ్ చేసిన సేవలు ఎనలేనివని తన రాజ్యంలోని ఆడవాళ్ల అందరిని మరియు తన శత్రురాజ్య స్త్రీలను తన తోబుట్టువులుగా భావించి పసుపు, కుంకుమ, చీరలు ఇచ్చేవారని అలాంటి ధీరుడు భరత ఖండంలో జన్మించడం మన అదృష్టంగా భావించాలని అన్నారు. దేశంలో అత్యధిక విగ్రహాలు కలిగిన మహారాజు శివాజీ ఒక్కరేనని అలాంటి దీరున్ని యువత ఆదర్శంగా తీసుకొని నడుచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల్లోని యువజన సంఘ నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకులకు గజమాలతో సత్కారం..!



గజ్వేల్ టౌన్, ఫిబ్రవరి 19, (తెలంగాణ పత్రిక):సిద్ధిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గంలో తూముకుంట నర్సారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మెదక్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలంమధు పాల్గొన్నారు. మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలంమధు ముదిరాజ్ ను డీసీసీ అధ్యక్షులు నర్సారెడ్డిని ములుగు మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు జోగిని రవి ముదిరాజ్, ఎన్ఎమ్ఆర్ గజ్వేల్ యువసేన నాయకుడు కాశబోయిన శేఖర్ ముదిరాజ్, వంటిమామిడి డాకూరి అర్జున్ గజమాలతో సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాబోవు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగురవేస్తామని వారు తెలిపారు. అలాగే కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలను ప్రజల్లోకి తీసుకు వెళ్లే విధంగా కృషి చేస్తామని చెప్పారు. ప్రతిపక్షాలు ఓర్వలేకనే కాంగ్రెస్ పార్టీపై తప్పుడు ప్రచారం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రఘురాం రెడ్డి జన్మదిన వేడుకలు



. (తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా ఫిబ్రవరి 19): లోనిసంజీవరెడ్డి భవనంలో (జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు)ఖమ్మం పార్లమెంట్ సభ్యులు శ్రీరామ సహాయం రఘురాం రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ వేడుకలలో రాష్ట్ర మహిళా కార్పొరేషన్ మాజీ చైర్మన్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకురాలు శ్రీమతి మద్దినేని బేబీ స్వర్ణకుమారి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ కలిసి కేక్ కట్ చేశారు తదుపరి గట్టయ్య సెంటర్లోని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి క్యాంపు కార్యాలయం నందు అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ మరియ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి కలిసి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలలో పాల్గొన్న రాష్ట్ర మహిళా కార్పొరేషన్ మాజీ చైర్మన్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకురాలు శ్రీమతి మద్దినేని బేబీ స్వర్ణకుమారి ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ముఖ్య నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## కుటుంబ కలహాలతో భార్య అదృశ్యం

వెల్దుర్తి మండల ప్రతినిధి ఫిబ్రవరి 19 తెలంగాణ పత్రిక:భర్తతో గొడవ పడిన భార్య కనిపించకుండా పోయిన ఘటన వెల్దుర్తి మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఉప్పు లింగాపూర్ తండా కు చెందిన కేతావత్ రవి భార్య లక్ష్మి (32) మంగళవారం మధ్యాహ్నం భర్తతో గొడవపడి ఇంటి నుండి వెళ్లిపోయింది. ఎక్కడ వెతికిన ఆచూకీ లభించకపోవడంతో భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని వెల్దుర్తి ఎస్ఐ రాజు తెలిపారు



### విజయవంతంగా ముగిసిన

# యువజన కాంగ్రెస్ శిక్షణ శిబిరం

### భద్రాద్రి జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ ను ప్రత్యేకంగా అభినందించిన సురభి ద్వివేది



కొత్తగూడెం ఆర్సి ఫిబ్రవరి 19 (తెలంగాణ పత్రిక )కొత్తగూడెం ( ) హైదరాబాద్ మహేశ్వరం కార్పొల్ చంద్రారెడ్డి రిసార్ట్ లో సోనియమ్మ కుటీరంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి 3రోజుల యువజన కాంగ్రెస్ శిక్షణ శిభిరం దిగ్విజయంగా ముగిసింది. ఆఖరి రోజు ముఖ్య అతిథులుగా హాజరైన ఏఐసీసీ కార్యదర్శి మహబూబ్ నగర్ పార్లమెంట్ ఇంచార్జ్ చల్లా వంశీచంద్ రెడ్డి, టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్, ఏఐసిసి మెంబర్ డాక్టర్ కోట నీలిమ, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, ఫిషర్స్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి ముదిరాజ్, బడంగ్ పేట మున్సిపాలిటీ కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి యువజన కాంగ్రెస్ నాయకులకు దిషా నిర్దేశం చేశారు. . ఈ సందర్బంగా సురభి ద్వివేది మాట్లాడుతూయంగ్ ఇండియా కి బోల్ కార్యక్రమంలో ఎక్కువ రిజిస్ట్రేషన్స్ చేసిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్ ను ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ కోసం సైనికుల్లా పనిచేయాలన్నారు. గత రెండు రోజులుగా శిక్షణ శిభిరంలో నేర్చుకున్న ప్రతి అంశాన్ని క్రింద స్థాయి యువజన కాంగ్రెస్ నాయకులకు వివరించాలని, అదేవిధంగా రానున్న లోకల్ బాడీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం యువజన కాంగ్రెస్ కీలక పాత్ర పోషించాలని, యువజన కాంగ్రెస్ నాయకులంతా ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉండి సీఎం రేవంత్ రెడ్డి సారద్యంలో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకాన్ని ప్రజలకు వివరిస్తూ అందిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తెలిపారు. ప్రతి ఒక్క యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, తమ తమ జిల్లాల్లో నియోజకవర్గాల్లో క్రమ శిక్షణతో ఉండాలని సూచించారు.

## ఎక్కువ సంఖ్యలో కేసుల పరిష్కారం కోసం కృషి చేయండి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి

భద్రాద్రి కొత్తగూడెం 19 ఫిబ్రవరి( తెలంగాణ పత్రిక):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు లో మార్చి 8న జరిగే జాతీయ అదాలత్ లో ఎక్కువ కేసుల పరిష్కారం కోసం కృషి చేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి బుధవారం బార్ అసోసియేషన్ లైబ్రరీ మీటింగ్ హాల్లో న్యాయవాదులతో ఏర్పాటుచేసిన సమావేశంలో పేర్కొన్నారు. ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులు తమ కేసులను వీలైనంత త్వరగా పరిష్కరించుకోవాలని తెలిపారు. మోటార్ వాహన ప్రమాద బాదితుల కేసులలో కక్షిదారులకు న్యాయం జరగాలని సూచించారు. లోక్ అదాలత్ లో రాజీపడటం వలన కక్షిదారులకు సమయము,డబ్బు వృధా కాజాలదని తెలిపారు. ఇన్సూరెన్స్ కంపెనీ వారిగా పెండింగ్ లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించుకోవాలని న్యాయమూర్తి సూచించారు.రాజీ పడదగిన క్రిమినల్, సివిల్, మనోవర్తి, మోటార్ వాహన ప్రమాద కేసులు మరియు బ్యాంకు కేసులను పరిష్కరించు




కొనుట కొరకు కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, న్యాయవాదులు ఎమ్మెస్సార్ రవిచంద్ర, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్ కార్పొరేట్లకే అనుకూలం.?

**- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాముని గోపాలస్వామి. - సిపిఎం ఆధ్వర్యంలో నిరసన**



సిద్దిపేట, ఫిబ్రవరి 19 (తెలంగాణ పత్రిక): కేంద్ర ప్రభుత్వం 2025-26 బడ్జెట్ పేద ప్రజలకు వ్యతిరేకంగా... కార్పొరేట్లకు అనుకూలంగా ప్రవేశపెట్టారని సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాముని గోపాలస్వామి అన్నారు. బుధవారం రోజున సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సిద్దిపేట కొత్త బస్టాండ్ సెంటర్లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ను నిరసిస్తూ నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా గోపాలస్వామి మాట్లాడుతూ పేద ప్రజల పైన భారాలు వేసి కార్పోరేట్ శక్తులకు పెట్టుబడుదారులకు రాయితీలు ఇచ్చి ప్రజలపై మోయలేని భారాలు మోపారని ఇది ముమ్మాటికి ప్రజా వ్యతిరేక బడ్జెట్ అని విమర్శించారు. కార్పొరేట్ శక్తులకు మేలు కల్పించే ఈ బడ్జెట్ను వెంటనే కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకొని ప్రజానుకూల బడ్జెట్ను ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. మోడీ రైతాంగానికి సంబంధించిన బడ్జెట్ అంటూనే కేటాయింపుల్లో రైతాంగానికి కోత పెట్టారని వ్యవసాయానికి తగిన విధంగా నిధులు చెల్లించకుండా మాయ మాటలు చెప్పి రైతాంగాన్ని మోసం చేయాలని చూడడం సరైనది కాదన్నారు. రుణమాఫీకి తగిన విధంగా నిధులు కేటాయించలేదని బడ్జెట్ కేటాయించకుండా ఇది రైతాంగ బడ్జెట్ ఎలా అవుతుంది అని విమర్శించారు. విద్యుత్ సంస్కరణలతో వ్యవసాయ రంగం పారిశ్రామిక రంగం పూర్తిగా కుదేలయ్యే అవకాశాలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీకి నిధులు పెంచకుండా పాత పద్ధతిలోనే బడ్జెట్ లో కేటాయించారని ఇది ఉపాధిని హరించడం తప్ప మరోటి కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికులను బానిసత్వంలోకి నెట్టే నాలుగు కార్మిక కోడ్లను రద్దు చేయలేదని పైగా కార్మిక సంక్షేమానికి బడ్జెట్లో ఊసేలేదన్నారు. స్కీన్ వర్కర్లను బడ్జెట్లో పట్టించుకోలేదని వారికి కనీస గుర్తింపు కూడా లేదని కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలన్న డిమాండ్ ను కేంద్రం ఏ మాత్రం పట్టించుకోలేదన్నారు. గ్రామీణాభివృద్ధికి విద్య వైద్య రంగాలకు సరైన కేటాయింపులు చేయలేదని విమర్శించారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ను సవరించి ప్రజా అనుకూల బడ్జెట్ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. పేదల ప్రజలపై వేస్తున్న బారాలకు వ్యతిరేకంగా అన్ని వర్గాల ప్రజలను సమీకరించి రానున్న కాలంలో బలమైన ప్రజా ఉద్యమాలు నిర్మిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సంత బోయిన ఎల్లయ్య, శెట్టిపల్లి సత్తిరెడ్డి, గొడ్డు బార్ల భాస్కర్, జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో, ఆలేటి యాదగిరి, బండకింది అరుణ్ కుమార్, అమ్ముల బాలనరసయ్య, సింగిరెడ్డి నవీన అత్తిని శారద, కృష్ణారెడ్డి, దాసరి ప్రశాంత్, ఆముదాల రంజిత్ రెడ్డి, కొండం సంజీవ్, బత్తుల అభినవ్, తదితరులు పాల్గొన్నారు.

## అన్నప్రసన్న వేడుకలో పాల్గొన్న. బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, భూపతి శ్రీనివాస్

కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 19 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం చంద్రుగొండ మండలం పరిధిలో, తిప్పనపల్లి గ్రామానికి చెందిన గానుగపాడు సొసైటీ సెక్రటరీ లంక నరసింహారావు, మాజీ ఎం పి టి సి విజయలక్ష్మి దంపతుల ముద్దుల మనుమరాలు, మధు అపర్ణ ల కుమార్తె గోపిక శ్రీ అన్న ప్రసన్న మహోత్సవం, దామ ర చర్ల ఎస్ ఆర్ పంక్షన్ హాల్లో పాల్గొని,చిన్నారి ని ఆశీర్వధించి శుభాకాంక్షలు తెలియజేసిన, గానుగపాడు సొసైటీ వైస్ చైర్మన్ భూపతి ధనలక్ష్మి, మాజీ వైస్ ఎం పి పి నరుకుల్ల సత్యనారాయణ,ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ టౌన్ పార్టీ అధ్యక్షులు సూరా వెంకటేశ్వర్లు,జిల్లా నాయకులు భూపతి రమేష్, మండల ఉపాధ్యక్షులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి భూపతి శ్రీనివాస్ రావు, ముస్లిం



మైనార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ గపార్ మియా, మండల నాయకులు నరుకుల్ల అప్పాజీ వంకాయల పాటి బాబురావు, వెంకట తండా గ్రామ శాఖ అధ్యక్షులు ఇస్లావత్ వీరన్న,కక్కెర్ల వెంకన్న,తదితరులు పాల్గొన్నరు.

## క్రీడాకారులకు బహుమతులు అందజేసిన ఎంజేఆర్



ఊరుకొండ ఫిబ్రవరి 19 (తెలంగాణ పత్రక) :నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం తిమ్మనపల్లి గ్రామంలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా నిర్వహించిన ఉమ్మడి మిడ్జిల్ ఊరుకొండ మండల స్థాయి వాలీబాల్ పోటీలకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర నాయకులు నాగర్ కర్నూల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు కరాటే అసోసియేషన్ చైర్మన్ ముచ్చర్ల జనార్దన్ రెడ్డి (ఎంజేఆర్) హాజరై వాలీబాల్ టోర్నమెంట్ లో విజేతలుగా నిలిచిన మొదటి బహుమతి దాత ముచ్చర్ల జనార్దన్ రెడ్డి ఎంజేఆర్, ద్వితీయ బహుమతి దాత రాజేందర్ గౌడ్, షీల్డ్ బహుమతి దాత శివడు. మొదటి బహుమతి ఊరుకొండపేట 10,000/- రూపాయలు మరియు సీల్డ్, మరియు ద్వితీయ బహుమతి రాణి పేట 5000/- రూపాయలు షీల్డ్ బహుమతులు జట్టులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహబూబ్ నాగర్ జిల్లా కౌన్సిల్ నెంబర్ లక్ష్మారెడ్డి ఊరుకొండ మండల అధ్యక్షుడు రాజేందర్ గౌడ్, గ్రామ మాజీ సర్పంచ్ సుదర్శన్, మాజీ మండల అధ్యక్షుడు ఆంజనేయులు శివుడు బ్రహ్మాచారి సందీప్ కుమార్ మల్లేష్ కొమ్ము శ్రీను తిరుపతయ్య రాజు తిరుపతయ్య చిరు బాలస్వామి హరీష్ ప్రదీప్ ముత్యాలు మరియు గ్రామ పెద్దలు రాములు రమేష్ తిరుపతయ్య సుదర్శన్ మధుసూదన్ యువకులు శ్రీశైలం శ్రీకాంత్ రవి లింగం శ్రీకాంత్ శేఖర్ కృష్ణయ్య ఆంజనేయులు తేజ సాయి శేఖర్ ఉమ్మడి మండలం వివిధ గ్రామాల క్రీడాకారులు తిమ్మనపల్లి గ్రామ యువకులు గ్రామ పెద్దలు,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

## ప్రతిఒక్కరికీ స్ఫూర్తి.. ఛత్రపతి శివాజీ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి:-19:ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిఛత్రపతి శివాజీ మహరాజ్ అని అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. బుధవారం శివాజీ జయంతిని పురస్కరించుకొని నగరంలోని బోర్గాం, నాందేవ్వాడలో ఉన్న విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాగారం, గాజుల్పేట్లో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నేటి యువత అక్బర్, బాబర్, ఔరంగజేబు చరిత్ర కాకుండా ఛత్రపతి శివాజీ, వీర సావర్కర్, భగత్ సింగ్, సుభాష్ చంద్రబోస్ లాంటి వీరుల చరిత్రను తెలుసుకోవాలని సూచించారు.

## ఇసుక బహిరంగ వేలం పాట

పెబ్బేరు ఫిబ్రవరి 29( తెలంగాణ పత్రిక)పెబ్బేరు మండలం పరిధి రామాపూర్, రంగాపూర్ గ్రామ శివారులో అక్రమంగా నిలువ చేసినటువంటి 546 ట్రాక్టర్ల ఇసుకను రెవెన్యూ, భూగర్భ శాఖ వారి ఆధ్వర్యంలో నిలువ చేసిన ఇసుకను సీజ్ చేయడం జరిగింది. దీనిలో భాగంగా పెబ్బేరు మండలంలోని సమస్త ప్రజలు ఇసుకను తీసుకొనుటకు ఆసక్తి గలవారు తేదీ 22.2 25 రోజున తహసిల్దార్ కార్యాలయము పెబ్బేరు నందు ఉదయం 11 గంటలకు బహిరంగ వేలం పాట లో పాల్గొనగలరని బుధవారము అధికారులు తెలియజేయడమైనది.

## విస్లావత్ శ్రీనివాసులు నాయక్ నూతనంగా కొనుగోలు చేసిన కారును ప్రారంభించిన బీఆర్ఎస్ యువనేత అభిమన్యు రెడ్డి



తెలంగాణ పత్రిక /రంగారెడ్డి జిల్లా బ్యూరో (రాజమోని. రవీందర్ గౌడ్)రాజాపూర్ మండలం, సింగమ్మగూడ గ్రామ పంచాయతీ రాజాపూర్ మండలంలోని ఎంఎల్ నాయక్ తండాకు చెందిన విస్లావత్ శ్రీనివాసులు నాయక్ నూతనంగా కొనుగోలు చేసిన కారును బీఆర్ఎస్ పార్టీ యువనేత అభిమన్యు రెడ్డి, ముఖ్య అతిథిగా హాజరై లాంచ్ చేశారు. ఈ సందర్భంగా అభిమన్యు రెడ్డి విస్లావత్ శ్రీనివాసులు నాయక్ కి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఈ నూతన వాహనం వారి జీవితంలో విజయాలను, అభివృద్ధిని అందించాలి అంటూ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రాంతంలోని బీఆర్ఎస్ నాయకులు, గ్రామ పెద్దలు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామస్తులు హాజరై కొత్త కారుకు పూజలు నిర్వహించారు. బీఆర్ఎస్ యువనేత అభిమన్యు రెడ్డి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ అభివృద్ధి చెందాలి, గ్రామాల పురోగతి కోసం పార్టీ ఎప్పుడూ కృషి చేస్తుందని తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం సందడి, ఆనందోత్సాహం నడుమ విజయవంతంగా జరిగింది.

## -సీసీ రోడ్లతో గ్రామానికి మహర్దశ -సీసీ రోడ్లను పరిశీలించిన బీజేవైఎం నేతలు



యాచారం ఫిబ్రవరి 19 (తెలంగాణ పత్రిక):-యాచారం మండలం నజ్జిక్ సింగారం గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా నూతనంగా సిసి రోడ్లు నిర్మాణం చేపట్టారు. బీజేవైఎం ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కన్వీనర్ వన్నవాడ రవీందర్ రెడ్డి సీసీ రోడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో రోడ్ల నిర్మాణం చేపట్టడం సంతోషకరమని అన్నారు. గ్రామంలో సీసీ రోడ్లను పరిశీలించిన అనంతరం నిధులు కేటాయించిన కేంద్ర ప్రభుత్వానికి,మాజీ ఎంపీపీ కొప్పు సుకన్యా భాష కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్ర్యమంలో కడారి జంగయ్య యాదవ్,బొల్లు జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

తెలంగాణ పత్రిక. చందుర్తి మండలం. ఫిబ్రవరి 19. చందుర్తి మండలం జోగాపూర్ (గుడిపేట) గ్రామంలో ఆరే కుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చత్రపతీ శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గుడిపేట హనుమాన్ దేవాలయం నుండి జోగాపూర్ హనుమాన్ దేవాలయం, బస్టాండు మీదుగా, శివాజీ చౌరస్తా వరకు శోభాయాత్ర సాగింది. అనంతరం చత్రపతీ శివాజీ మహారాజ్ విగ్రహానికి గ్రామస్తులు పాలాభిషేకం చేసి పూలమాలలు వేసారు. ఈ కార్యక్రమంలో ఆరే కుల సంక్షేమ సంఘం సభ్యులు వరికేల సతీష్, బోరుగాయ తిరుపతి,అమరబండ ప్రసాద్, వడిజ రాజేందర్, జేలంధర్,శ్యాంరావు,సాయికుమార్ , పాల్గొన్నారు.



# ఆస్తి పన్నుల వసూళ్ళలో "జమ్మికుంట" మొదటి స్థానం

**- ఆస్తి పన్నులలో మొదటి స్థానాన్ని అలాగే కొనసాగించండి..**

**- జమ్మికుంట మున్సిపల్ ప్రత్యేక అధికారి,అడిషనల్ కలెక్టర్.**

హుజూరాబాద్ ఫిబ్రవరి 19 (తెలంగాణ పత్రిక):జమ్మికుంట రాష్ట్రంలో మున్సిపాలిటీల ఆస్తి పన్నులలో రాష్ట్ర స్థాయిలో మొదటి వరుస సాధించి, నిలకడగా మొదటి స్థానాన్ని ఉంచాలని, దీనికి తోడ్పడుతున్న మున్సిపాలిటీ కమిషనర్, అధికారులకు, జమ్మికుంట మున్సిపాలిటీ ప్రత్యేక అధికారి జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. బుధవారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని పలు వార్డులలో పన్నుల వసూళ్ళు చేస్తున్న సుపర్ వైజర్లు, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్ లతో పలువురితో ప్రత్యేక అధికారి ప్రఫుల్ దేశాయ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరానికి చెందిన పన్నుల వసూళ్లలో రాష్ట్రంలో ముందు వరుస స్థానాన్ని నిలకడ ఉంచుతున్నారని ఆయన అన్నారు. జమ్మికుంట మున్సిపాలిటీలో ఇంకా పన్నులు చెల్లించె వారు ఉన్నారని ఈ నెల చివరి వరకు పూర్తిస్థాయిలో పన్నుల వసూళ్లు చేయాలని ప్రత్యేక అధికారి ప్రఫుల్ దేశాయ్ అన్నారు. మార్చ్ నెల చివరి వరకు వంద శాతం వసులు చేయాలని తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో శానిటేషన్ పనులు ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని, పట్టణాన్ని సుందరంగా



తీర్చిదిద్దాలేని ఆయన తెలిపారు. జమ్మికుంట- హుజూరాబాద్ రోడ్డులో సర్వంగా సుందరమైన పుల మొక్కలను నాటాలని ఆయన ఆదేశించారు. మున్సిపాలిటీ పరిధిలో గ్రాంట్ విడుదల అయిన మరుక్షణమే మరిన్ని చేత్త సేకరణ వాహనాలు కొనుగోలు చేద్దామని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, రెవెన్యూ ఇన్ స్పెక్టర్, భాస్కర్, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు పలువురు పాల్గొన్నారు. మరియు జూనియర్ కాలేజ్, డిగ్రీ కాలేజీ లను సందర్శించడం జరిగింది.

# సింగరేణి ఉద్యోగులు

# నాగాల పేరిట ఉద్యోగాలు కోల్పోవద్దు

**-కెకె 5 గని మేనేజర్ ప్రవీణ్-**

చెన్నూరు / ఫిబ్రవరి 19 (తెలంగాణ పత్రిక): మందమర్రి ఏరియా సింగరేణిలో విధులు నిర్వహిస్తున్న కార్మికులు తరచూ విధులకు గైర్హాజరు పేరిట ఉద్యోగాలు కోల్పోవద్దని కేకే 5 గని మేనేజర్ ప్రవీణ్ కోరారు. బుధవారం ఏరియాలోని కేకే 5 గని పై నిర్వహించిన గైర్హాజరు కార్మికుల కౌన్సిలింగ్ లో ఆయన మాట్లాడారు. ఏ ప్రభుత్వ సంస్థలో లేని విధంగా సింగరేణిలో మంచి వేతనాలు, సౌకర్యాలు ఉన్నాయన్నారు. కార్మికులకు విధుల వద్ద ఏమైనా ఇబ్బందులు ఉంటే వాటిని తమ దృష్టికి తీసుకురావాలని, సమస్యలను ఇతరులకు చెప్పడం ద్వారా పరిష్కారానికి మార్గం దొరుకుతుందన్నారు . కొత్తగూడెం కార్పొరేట్ కార్యాలయంలో నుండి గైర్హాజరుకు సంబంధించి సర్కులర్ వచ్చిందని, దీనిలో భూగర్భ కార్మికులు ప్రతినెల 16 మస్టర్లు, ఉపరితల కార్మికులు 20 మస్టర్లుచేయాల్సిఉంటుందన్నారుగైర్హాజరు కార్మికులకు ప్రతినెల కౌన్సిలింగ్ ఉంటుందని, తరచూ విధులకు గైర్హాజరు కావడంతో మస్టర్లు లేక డిస్మిస్ అయ్యే అవకాశాలు అధికంగా ఉంటాయనీ ఆయన స్పష్టం చేశారు. అనారోగ్యంతో పాటు ప్రమాదాల బారిన పడి గాయాలు మానిన, ఒళ్ళు నొప్పులు ఉన్నటువంటి కార్మికులు వారి పరిస్థితిని తనతో పాటు పై అధికారుల



దృష్టికి తీసుకు వెళితే కొద్ది రోజులు సర్ఫేస్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. పని లేకుండా విధులకు గర్హజరవుతూ అటు వారి కుటుంబాలకు ఇటు సింగరేణి సంస్థకు భారం కావద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. గైర్హాజరు కాకుండా కార్మికులు విధులకు హాజరయ్యేందుకే ఈ అవగాహన కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహిస్తు న్నామని, వారిలో మార్పు వచ్చి విధులకు హాజరయ్యే వరకు కౌన్సిలింగ్ కొనసాగుతూనే ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రక్షణాధికారి రమేష్, సంక్షేమ అధికా రిని ఆకుల రవళి, ఆఫీస్ సూపర్డెంట్ బుచ్చయ్య లు పాల్గొన్నారు.

# జల్సాలకు అలవాటు పడి..మిత్రుడి హత్య



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి:-19 జల్సాలకుఅలవాటుపడ్డ ఓ యువకుడు డబ్బు కోసం మిత్రుడినే హత్య చేశాడు. ఇందుకు సంబంధించిన వివరాలను ఏసీపీ రాజా వెంకటరెడ్డి బుధవారం ఐదో టౌన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. నాగారం 80 క్వార్టర్స్కు చెందిన సతీశ్ గౌడ్ జల్సాలకు అలవాటు పడ్డాడు. ఇదేక్రమంలో భార్య లావణ్య ఐదేళ్ల క్రితం అతడిని వదిలేసి తల్లి వద్దకు వెళ్లిపోయింది. అయితే నాగారం బ్రాహ్మణ కాలనీకి చెందిన సందీప్, సతీశ్ గౌడ్ స్నేహితులు. కాగా.. జల్సాలకు అలవాటు పడిన సతీశ్ డబ్బుల కోసం తన స్నేహితుడు సందీప్ వద్ద ఉన్న ఆటో,సెల్ ఫోన్ కొట్టేయాలని ప్రణాళిక వేశాడు. సందీప్ హతమారిస్తే వాటిని దక్కించుకోవచ్చని స్కెచ్ వేశాడు. భాగంగా ఇద్దరూ కలిసి ఈనెల 15న ఆటోలో కిరాయికి వెళ్లగా.. వచ్చిన డబ్బులతో మద్యం తాగారు. చంద్రాయన్ పల్లి సమీపంలోని చెరువు వద్ద మూత్ర విసర్జన కోసం సందీప్ దిగగా.. సతీశ్ గౌడ్ చెరువులోకి తోసేశాడు. అతను మృతిచెందాడని నిర్ధారించుకున్న తర్వాత మృతదేహాన్ని తీసుకువచ్చి ఎండుగడ్డి వేసి తగులబెట్టాడు. అనంతరం ఆటో, సెల్ఫోన్ ను తీసుకుని హైదరాబాద్ పరారయ్యాడు. తిరిగి బుధవారం నిజామాబాద్ వస్తుండగా మాధవనగర్ వద్ద పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేసినట్లు ఏసీపీ తెలిపారు. సమావేశంలో రూరల్ సీఐ శ్రీనివాస్, ఐదో టౌన్ ఎస్సై గంగాధర్, సిబ్బంది పాల్గొన్నారు.

# బైకులస్కాంలో తొమ్మిది మంది అరెస్ట్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి:-19 ఆర్మూర్ మండలంలోనిషోరూంలలో కొత్తబైక్లు కొని ఈఎంఐలు కట్టకుండాఎగ్గొడుతున్న ముఠాను అరెస్ట్ చేసి.. 27 బైకులను స్వాధీనం చేసుకున్నట్లు ఆర్మూర్ఏసీపీ వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు.బుధవారం ఆర్మూర్ పోలీస్టేషన్లోఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలోఆయన మాట్లాడారు. హైదరాబాద్ లోని రాజేంద్రనగర్కు చెందిన షాహిన్అలీ తనస్నేహితుడు సయ్యద్ ఒమెర్తో కలిసిఅడ్రస్ ప్రూఫ్ల సరిగ్గాలేని ఐడీ కార్డులుసృష్టించి వాటిద్వారా హీరో బైక్లనుకొనుగోలు చేసేవారు. తర్వాత రెండుఈఎంఐలు కట్టి.. మిగతావి ఎగ్గొట్టే వారు.అనంతరం బైక్లను కామారెడ్డి, ఆర్మూర్,సిరికొండ, ధర్పల్లి ప్రాంతాల్లోవ్యక్తులకు అమ్మేసేవారు. దీనికిగాను బైక్లను అమ్మేందుకు సహకరించిన ఏజెంట్లకు కమీషన్లు ఇచ్చేవారు. ఈ బైక్ మాఫియానుపసిగట్టిన హైదరాబాద్ హీరో ఫిన్కార్ప్ సేల్స్ మేనేజర్ షేర్ అబ్దుల్ రఫీ ఫిర్యాదు.చేయగా.. విచారణ చేసి తొమ్మిదిమందినిందితులను అరెస్ట్ చేసి వారి నుంచి 27 బైక్లను స్వాధీనం చేసుకున్నట్లు ఏసీపీ వివరించారు. సమావేశంలో ఆర్మూర్ ఎస్ హెచ్వో సత్యనారాయణ, ఎస్సైలు ఇంద్రకరణ్ రెడ్డి, గోవింద్, మహేష్ సిబ్బంది పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు

**- వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ -**

**చెక్ పోస్ట్ లో తనిఖీ చేసిన వాహన వివరాలను నమోదు చేయాలి**





కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి( ఫిబ్రవరి19)వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని అక్రమ ఇసుక రవాణా ను నియంత్రించేందుకు వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగానే పోలీస్ కమిషనర్ కమిషనరేట్ పరిధిలో ఇసుక తరలించే వాగులను ఆకస్మికంగా సందర్శించారు.

బుధవారం కమలా పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అంబాల నేరెళ్ళ వాగును సందర్శించి ప్రధానంగా రవాణాదారులు ఇసుకను అక్రమంగా తరలించే మార్గాలపై పోలీస్ కమిషనర్ స్టేషన్ ఇన్ స్పెక్టర్ హరికృష్ణ ను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా అక్రమంగా ఇసుక తరలించే వారి సమాచారాన్ని అందుబాటులో వుంచుకోవడంతో పాటు వారి కార్యకలాపాలపై దృష్టి పెట్టాలని సీపీ అధికారులకు సూచించారు.అక్రమ ఇసుక రవాణా కట్టడికై తీసుకుంటున్న చర్యల్లో భాగంగా కమలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అంబాల శివారు ప్రాంతంలో ఏర్పాటు చేసిన ఇసుక చెక్ పోస్ట్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ తనిఖీ చేశారు.

ఈ తనిఖీలలో భాగంగా సిపి ముందుగా తనిఖీ నిర్వహిస్తున్న తీరును సంబంధిత చెక్ పోస్ట్ సిబ్బందిని కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. తనిఖీలు జరిపే సమయంలో సిబ్బంది తప్పనిసరిగా తనిఖీ చేసిన వాహన వివరాలను నమోదు చేసుకోవాలని, ఇసుక తరలించే వాహనాలకు అనుమతి పత్రాలు ఉన్నాయో కూడా తప్పనిసరిగా పరిశీలించాలని. నిరంతరం ఇసుక రవాణా వాహనాలపై నిఘా పెట్టాలని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ పోలీసులకు పలు సూచనలు అందించారు .

# కెసిఆర్, హరీష్ రావులతో.. సిద్దిపేట అభివృద్ధి

**- ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్**

సిద్ధిపేటజిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి19 (తెలంగాణ పత్రిక)::సిద్ధిపేట అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని.. రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వ కుంట్ల చంద్రశేఖర రావు, మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు కృషి ఫలితంగా అభివృద్ధి చేసుకున్నామని ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్ అన్నారు.

బుధవారం కేసీఆర్ , ఫారూక్ హుస్సేన్ మిత్రులు సిద్దిపేటను సందర్శించి అభివృద్ధిని చూసి సంతోషం వ్యక్తం చేశారు. భా రతదేశంలో తెలంగాణ ఒక ప్రత్యేకమైన రాష్ట్రంగా రూపుదిద్దుకుంటే... తెలంగాణలో హైదరాబాద్ నగరానికి దీటుగా విద్య, వైద్యం, ఇరిగేషన్, రోడ్లు, ఐటీ తదితర రంగాల్లో సిద్దిపేట అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు. కెసిఆర్ మిత్రులు మాట్లాడుతూ 1985 లోనే సిద్దిపేట ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అప్పటి ముఖ్య మంత్రి ఎన్టీఆర్ దగ్గరకు వెళ్లి కేసిఆర్ తో కలిసి సిద్దిపేట ను జిల్లాగా ఏర్పాటు చేయాలని ఆనాడే మెమోరడం ఇవ్వడం జరిగిందని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఉండాలని, సిద్దిపేట పట్టణంలోని కోమటి చెరువును సుందరీకరణ



చేయాలని కెసిఆర్ రోజుల్లో అనుకున్న ఆశయాలు నేడు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రిగా ఉండి రంగాల్లో సిద్దిపేట అభివృద్ధి చేశారని తెలిపారు. అంతేకాదు కేసిఆర్కు అనుకూలం గా సిద్దిపేట అభివృద్ధికి నిర్విరామంగా కృషిచేసిన మాజీ మంత్రి హరీష్ రావు సేవలు మరువలేనివని కొనియాడా రు. వివిధ దేశాల్లో రాష్ట్రాల్లో ఉంటూ పదవి విరమణ పొందిన విశ్రాంత ఉద్యోగులు, మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్ సంపన్నులకు,

# కార్పొరేట్ వ్యక్తులకు అనుకూలంగా ఉంది

**- సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు**

**నిమ్మల వెంకన్న**

పినపాక,ఫిబ్రవరి 19(తెలంగాణ పత్రిక ):కేంద్ర ప్రభుత్వం ఇటీవల పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్ సంపన్నులకు, కార్పొరేట్ వ్యక్తులకు అనుకూలంగా ఉందని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నిమ్మల వెంకన్న మండిపడ్డారు. కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ను వ్యతిరేకిస్తూ బుధవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలు ధరించి ప్లకార్డులతో ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నిమ్మల వెంకన్న మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ జీఎస్టీ చెల్లిస్తున్న సామాన్య, మధ్యతరగతి ప్రజలకు వ్యతిరేకంగా ఉందని, వ్యవసాయ రైతాంగానికి, నిరుద్యోగులకు బడ్జెట్లో నామమాత్ర కేటాయింపులే ఉన్నాయని అన్నారు.దేశంలో రోజు, రోజు పెరుగుతున్న



నిత్యవసర వస్తువుల ధరలను నియంత్రించడం కోసం బడ్జెట్ రూపొందించలేదని ఆరోపించారు. బడ్జెట్లో తెలంగాణ విభజన హామీ కేటాయింపులు లేవని, జాతీయ గ్రామీణ ఉపాధి పనులను సంవత్సరానికి 200 రోజులకు పెంచుతూ, కూలిని రూ.600 లు చెల్లించే విధంగా బడ్జెట్ రూపొందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి దుబ్బా గోవర్ధన్, మండల కమిటీ సభ్యులు మడివి రమేష్, పాల్గొన్నారు.

# నర్సాపూర్ గ్రామంలో యువకుడు ఆత్మహత్య

ఎలిగేడు, ఫిబ్రవరి19, (తెలంగాణ పత్రిక) - ఎలిగేడు మండల్, నర్సాపూర్ గ్రామానికి చెందిన యాదగిరి చందు, బుధవారం రోజున ఉదయం 9 గంటల సమయంలో ఫ్యాన్ కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. వివరాల్లోకి వెళ్తే నరసాపూర్ గ్రామానికి చెందిన యాదగిరి రవి లక్ష్మి దంపతులకు ఒక కొడుకు, ఒక కూతురు సంతాన కాగా కూతురికి వివాహమై అత్తవారింట్లో ఉంటుంది. కొడుకు అయినా యాదగిరి చందు 27 సంవత్సరాలు ఎంబీఏ వరకు చదివి దాదాపు రెండు సంవత్సరాల నుండి ఏ పని చేయకుండా ఇంటి వద్దనే ఖాళీగా ఉంటూ ఎక్కువగా ఫోన్ చూస్తూ ఉండేవాడని అతని తల్లితండ్రులు ఎంత చదువు చదివి ఏ పని చేయకుండా ఇంటి వద్దనే ఖాళీగా ఉంటున్నావు ఏదైనా పని చేసుకోవచ్చు కదా అని అప్పుడప్పుడు అడగగా, ఉద్యోగం కోసం దరఖాస్తు చేసుకుంటున్నాను ఏదో ఒక పని చూసుకుంటానని చెప్పేవాడు అని అదే క్రమంలో నిన్న సాయంత్రం సమయంలో చందు దాదాపు రెండు నెలల క్రితం ఫోన్లో ఒక అమ్మాయి పరిచయం అయిందని మీరు ఒప్పుకుంటే ఆమెను పెళ్లి చేసుకుంటానని తన తండ్రి అయిన యాదగిరి రవితో చెప్పగా అతను ముక్కు మొహం తెలియని ఆమెను ఫోన్లో మాట్లాడినంత మాత్రాన ఎలా పెళ్లి చేసుకుంటావువద్దుఅని చెప్పగా



చందు కూడా అతను ప్రేమిస్తున్న అమ్మాయికి చెప్పినారు. తను ఎంబీఏ చదివి రెండు సంవత్సరాలు అవుతున్న ఉద్యోగం లేదని ప్రేమ కూడా విఫలమైందని మానసికంగా కుమిలిపోయి, జీవితం పై విరక్తి చెంది బుధవారం రోజునఉదయం 9గంటల సమయంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని మృతుని తండ్రి యాదగిరి రవి ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం అయిందని జూలపల్లి ఎస్సై సనత్ కుమార్ తెలిపారు.

# అక్రమ ఇసుక రవాణాను సమర్ధవంతంగా అరికట్టాలి : ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ఫిబ్రవరి 19 (తెలంగాణ పత్రిక):భద్రాద్రి కొత్తగూడెం: జిల్లాలో అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు అధికారులందరూ సమర్థవంతంగా పనిచేయాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అక్రమ ఇసుక రవాణా అరికట్టేందుకు చేపడుతున్న చర్యలలో భాగంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ భద్రాచలం మరియు నాగారం(పాల్వంచ) వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన చెక్పోస్టులతో పాటు చర్ల మండలంలోని మొగళ్లపల్లి,వీరాపురం,చింతకుంట ఇసుక ర్యాంపులను సందర్శించారు.ఈ సందర్భంగా అక్కడ విధులలో ఉన్న అధికారులకు పలు సూచనలు చేశారు.ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే విధంగా ఎవరైనా అక్రమంగా ఇసుకను తరలిస్తే అట్టి వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు




తీసుకుంటామని తెలియజేసారు.ప్రస్తుతం ప్రభుత్వ అనుమతితో నడుస్తున్న ర్యాంపుల నుండి ఇసుక తరలించే విధానాన్ని పరిశీలించారు.

# ఘనంగా చత్రపతి శివాజీ 395వ జయంతి ఉత్సవాలు

**- ఊరూరా యువకుల ర్యాలీలు - అప్పాజీపల్లిలో సొంత నిధులతో శివాజీ విగ్రహం**

**ఏర్పాటు చేసే ఆవిష్కరించిన మాజీ సర్పంచ్ వెంకట్ గౌడ్**

కొల్చారం/తెలంగాణ పత్రిక/:హిందూ సామ్రాజ్య స్థాపకుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ 395 వ జయంతి వేడుకలు బుధవారం కొల్చారం మండలంలోని రంగంపేట,,పైతర ,సంగాయిపేట, కొల్చారం , అప్పాజీపల్లి తదితర గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో యువకులు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ. ర్యాలీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. లిసొంత నిధులతో విగ్రహాన్ని ఏర్పాటు చేసిన మాజీ సర్పంచ్: మండలంలోని అప్పాజీపల్లి గ్రామంలో బస్టాండ్ సమీపంలో గ్రామ మొదటి సర్పంచ్ సునీత వెంకట్ గౌడ్ సొంత నిధులతో చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం ఏర్పాటుచేసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామంలో యువకులు చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహంతో శోభయాత్ర నిర్వహించారు అనంతరం వెంకట్ గౌడ్ చేతుల మీదుగా విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పోతంశెట్టిపల్లి మాజీ సర్పంచ్ నర్సింలు, అప్పాచిపల్లి రేషన్



డీలర్ ధనరాజ్ గ్రామ యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా ఆవాంఛనీయ సంఘటనలు జరుగకుండా కొల్చారం ఎస్ఐ మహమ్మద్ గౌస్ ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# నేతకాని కులానికి ఏజెన్సీ చట్టాలు అమలు చేయాలి

## - ఉద్యమాలకు సిద్ధం కావాలి. ప్రొఫెసర్ జాడి మురళీధర్.- నేతకాని కులస్తులందరూ ఐక్యంగా ఉద్యమాలకు సిద్ధం.కావాలి



పినపాక ఫిబ్రవరి19 (తెలంగాణ పత్రిక ): ఏజెన్సీ నేతకాని కులస్తులకు ఏజెన్సీ చట్టాలు వర్తింపజేయాలని ఏజెన్సీ నేతకాని కుల సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం నాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం రేగుల్ల గ్రామంలో ఏజెన్సీ జిల్లాలు ఐన ములుగు, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల ఏజెన్సీ నేతకాని సంఘాల ముఖ్యనేతల అత్యవసర సమావేశం సీనియర్ నాయకులు గాందేర్ల నిత్యానంద , చెన్నూరి రవీంద్ర. జిల్లా ఇంచార్జీ జాడి.శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా నేతకాని కుల సంఘాల ముఖ్య నేత ప్రొఫెసర్ జాడి మురళీధర్ పాల్గొని కుల ఆచార సంప్రదాయాల ప్రకారం అందరికీ సేనార్థులు తెలియజేసి మాట్లాడుతూ ఏజెన్సీ లో నేతకాని కులస్తులకు గిరిజనులతో సమాన హక్కులు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంఘాల నాయకులందరూ ఐక్యంగా ఉండాలని, ప్రజలందరినీ ఏకం చేయాలని, నేతకాని ఐక్య వేధిగా ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు . మొట్ట మొదట బట్టలు నేసిన కులం మనదని, కుల చరిత్రను వివరిస్తూ ఆ గ్రామంలోని బట్టలు నేసిన సీనియర్ సిటిజన్ లను ఇప్పుడున్న యువతారానికి పరిచయం చేసారు. గిరిజనులతో సమానంగా వారి ఆచార సంప్రదాయాలు, మన ఆచార సంప్రదాయాలు ఒక్కటేనని, అటువంటి సంప్రదాయాలు మరే కులాలలో ఉండవని, గిరిజన ఆచార సంప్రదాయాలలో ఉన్న 7 వ గట్టు మన నేతకాని కులానిదే అని , ఆ విషయం గిరిజన సీనియర్ పెద్దలకు, సీనియర్లకు మాత్రమే తెలుసునని, సమ్మక్క సారలమ్మ తల్లుల జాతరకు ఆరోజులో తొలి సారె చీరకు మనం చేతులతో నేసినామని, మన ఇంటి నుండే సారె చీరె, బట్టలు వెళ్లేవని , గిరిజన నేతకాని సోదరులందరం కలిసి డప్పు వాయిద్యాలతో ఆ తల్లులకు తొలి సారె చీరెలు ఇచ్చేవాళ్ళమని అన్నారు. అన్ని ఆధారాలు మన దగ్గర ఉన్నాయని త్వరలో రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలకు అట్టి ఆధారాలను ఇద్దామని అన్నారు. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు నేతకాని కులస్తులకు ఏజెన్సీచట్టాలు అమలు చేయకపోవడం బాధాకరమని, ప్రజలందరూ సంఘటితంగా ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఇంకా ఏజెన్సీ సంఘాల ముఖ్య నాయకులు జాడి ఈశ్వర్ నేతకాని మాట్లాడుతూ ఏజెన్సీలో గిరిజనులతో సమానంగా పుట్టు పూర్వం నుండి మేము కలిసి జీవిస్తున్నామని, ఏజెన్సీ చట్టాలు మన నేతకాని కులానికి వర్తించాలంటే ఉద్యమాలే శరణ్యమని, ఈ జాడి ఈశ్వర్ నేతకాని ఉద్యమ కార్యాచరణ ఉండబోతుందని, ఏజెన్సీ చట్టాలు మా నేతకాని కులానికి అమలు చేయకుంటే ఈ జాడి ఈశ్వర్ నేతకాని ప్రాణ త్యాగానికైనా సిద్ధమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.



ప్రజలందరూ కుల సంఘాలకతీతంగా ఉద్యమాలకు సిద్ధం కావాలని, ఏజెన్సీ జిల్లాల.నేతకాని సంఘాల సభ్యులు అందరూ నేతకాని ఐక్య వేదిక గా ఏర్పడాలని, ఏజెన్సీ చట్టాలు వచ్చే దాకా నేతకాని ఐక్య వేదికగా నిరంతర పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు దుర్గం సమ్మయ్య, జనగాం వీరస్వామి, జాడి లక్ష్మణ్, జాడి కిరణ్, జాడి శ్రీను, జనగాం లింగయ్య, గోగు కిరణ్, సల్లూరి మధు, సల్లురి సుమన్, జాడి సమ్మయ్య, గ్రామస్తులు పెద్ధలు ఇంకా పలువురు సీనియర్ నాయకులు పెద్ద.సంఖ్యలోపాల్గొన్నారు.

## రైల్వే పనులను పరిశీలించిన జీఎం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణపత్రిక)ఫిబ్రవరి:-19 :దక్షిణ మధ్య రైల్వేజీఎం అరుణ్ కుమార్ జైన్ బుధవారం నిజామాబాద్, బాసర రైల్వే స్టేషన్లలో పర్యటించారు. నూతన నిర్మాణ పనులను పరిశీలించారు. అభివృద్ధి పనులను నాణ్యతతో గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట స్టేషన్ మేనేజర్ సదాశివ్, ఆర్పీఎఫ్ సీఐ సుబ్బారెడ్డి, ఎస్సై ప్రవీణ్, టెక్నికల్ సిబ్బంది తదితరులున్నారు.

## ఘనంగా నాగరాజు -భవాని కళ్యాణం..



(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు ఫిబ్రవరి 19: మండలంలోని మదన తుర్తి కి చెందిన నూకల నాగరాజు యాదవ్-భవానిల కళ్యాణం బుధవారం ఘనంగా జరిగింది. జర్నలిస్టులు వివిధ పార్టీల నాయకులుమిత్రులు శ్రేయోభిలాషులు వివాహ మహోత్సవానికి హాజరై వధూవరులను శతమానం భవతి అంటూ ఆశీర్వదించారు.బ్లెస్సింగ్స్ తెలిపిన వారిలో జర్నలిస్టులు పంజాల వాసుదేవ గౌడ్ బొలగాని యాకన్న గౌడ్ మాజీ ఎంపీటీసీ కదిర జగన్ గౌడ్,నాయకులు మంద అశోక్,వరుని సోదరుడు ఇనుగుర్తి మండలం చిన్నముప్పారం ఫెర్టిలైజర్స్ షాపు ప్రొప్రైటర్ నూకల యాకన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఉద్యోగులకు శిక్షణ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి:-19 : ఆర్మూర్ఆర్టీసీ డిపోలో ఉద్యోగులకు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ రవికుమార్ పేర్కొన్నారు. బుధవారం శిక్షణలో భాగంగా ఆయన మాట్లాడుతూ.. ఆర్టీసీకి ఆదాయం పెంచేవిధంగా ఉద్యోగులు విధులు నిర్వర్తించాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పారు, సెఫ్టీ వార్డెన్ డీవీఎస్ చక్రవర్తి, అశోక్, డిపో ఉద్యోగులు పాల్గొన్నారు.

## సీఎం హామీ ఇచ్చారు... ఉద్యోగులు ఆందోళన చెందొద్దు



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 19 (తెలంగాణ పత్రిక):ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసాం.. సానుకూలంగా స్పందించారు.. ఉద్యోగులు ఆందోళన చెందవద్దని టీఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షుడు మార్గం జగదీశ్వర్ అన్నారు. బుధవారం సిద్దిపేట పట్టణంలోని ఎన్జీవోస్ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను ముఖ్యమంత్రి కి వివరించామని.. సమస్యలన్నిటిని పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని హామీ ఇచ్చినట్లు చెప్పారు. 317 జీవోతో ఇబ్బందులను, పంచాయతీ కార్యదర్శులకు ఇవ్వాల్సిన బకాయిలు ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. ఉద్యోగులకు ఉన్నటువంటి బుకాయలు చెల్లించేందుకు 600 కోట్లు అవసరం ఉన్నాయని కొత్త బడ్జెట్లో బడ్జెట్ కేటాయించి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్టు ఆయన తెలిపారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో వ్యక్తికి రెండు రోజుల జైలు శిక్ష..

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి:-19 డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వ్యక్తికి రెండు రోజుల జైలు శిక్ష విధించినట్లు రెండవ టౌన్ పోలిసులు పేర్కొన్నారు.నిజామాబాద్ కేంద్రంలోని రెండవ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించగా సాయిలు అనే వ్యక్తి మద్యం సేవించి బండి నడుపుతు పట్టుపడగా ఇతన్ని బుధవారం న్యాయస్థానం ముందు హాజరుపరచగా, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ ఒక్క రోజు జైలు శిక్ష విధించినట్లు తెలిపారు.



## శ్రీ దేవి సడాలమ్మ తల్లి జాతర మహోత్సవంలో ఎమ్మెల్యే పాయం

### -ఆదివాసి సాంప్రదాయాలతో ఘన స్వాగతం పలికిన ఆలయ కమిటీ సభ్యులు





పినపాక, ఫిబ్రవరి 19, (తెలంగాణ పత్రిక)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం పినపాక గ్రామంలో సంక కుటుంబ సభ్యులు నిర్వహిస్తున్న శ్రీ దేవి సడాలమ్మ తల్లి జాతర మహోత్సవానికి తినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం శ్రీ దేవి సడాలమ్మ తల్లి గద్దెలకు కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పినపాక గ్రామంలో సంక వారి కుటుంబ సభ్యులు ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించే శ్రీ దేవి సడాలమ్మ తల్లి జాతరలో పాల్గొని సడాలమ్మా తల్లిని దర్శించుకోవడం చాలా సంతోషకరమని తెలిపారు. సడాలమ్మా తల్లి దీవెనలు ఈ పినపాక నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా కలిగి ఉండాలని కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో పినపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోడిశాల రామనాథ, పినపాక మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు, పినపాక శ్రీ దేవి సడాలమ్మా తల్లి ఆలయ కమిటీ సభ్యులు, ఆదివాసి పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# రైతు బంధు లేదు.... రైతు భీమా లేదు... పంట లేదు.... రేటు లేదు...

## రైతులను ప్రభుత్వ ఆదుకోవాలి బీఆర్ఎస్ కన్వీనర్ దొడ్డి తాతారావు.

చర్ల ఫిబ్రవరి 19 (తెలంగాణ పత్రిక)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో ఉన్న మిర్చి రైతులని ప్రభుత్వం ఆదుకోవాలని బీఆర్ఎస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు, కో కన్వీనర్ ఐనవోలు పవన్ డిమాండ్ చేశారు. మండల పరిధిలో వ్యవసాయం చేస్తున్న రైతులకు, పంట చేతికి అందే సమయానికి తెగులు, తామర పువ్వు, నల్లి సోకి తీవ్రంగా నష్టపోతు న్నారని, పెట్టుబడికి తగిన పంట పండక, రేటు లేక మానసికంగా రైతులు కృంగిపోతున్నారన్నారు. ఎకరానికి ప్రస్తుత పరిస్థితుల్లో రూ 3 లక్షలు ఖర్చు పెడితే, మిర్చి ఎకరానికి 10 నుండి 15 క్వింటాలు కూడా పండటం లేదని, మార్కెట్లో మిర్చి క్వింటాకు రూ 10 వేలు దాటడం లేదని. దీని ద్వారా రైతులు ఎకరానికి లక్ష పైగా నష్టపోతున్నారని అన్నారు. గత సంవత్సరం కూడా ప్రతీ రైతు ఎకరానికి లక్ష రూపాయలు నష్ట పోయారని, ఈ సంవత్సరం కూడా తెగుళ్లు రావడంతో పంట లేక మిర్చి రైతులు నష్టపోయారని, ఇదే విధంగా వ్యవసాయం కొనసాగితే రైతులు పరిస్థితి అధ్వానంగా తయారవుతుందని. కేసీఆర్ ప్రభుత్వం ఎకరానికి రూ 10,000లు రైతుబంధు ఇచ్చి రూ 66 లక్షల రైతులకు రూ 73 వేల కోట్ల రూపాయలు ఇచ్చి రైతులను ఆదుకున్నారని అన్నారు. ప్రస్తుత పరిస్థితిలో రైతులను ఆదుకునే నాధుడు లేక ఎవరికి చెప్పుకోలేక తన కష్టాలు తామే అనుభవిస్తున్నారని, కౌలు రైతులు మరీ నష్ట పోతున్నారని అన్నారు. ఇప్పటి ప్రభుత్వం ప్రభుత్వం కౌలు రైతులకు కూడా రైతు బంధు అన్నారని, రైతు బంధు లేదు.... రైతు భీమా లేదు... పంట లేదు.... రేటు లేదు.... వడ్ల బస్తాకు రూ 500 లు బోనస్ అని మొ దట్లో ఒకరికో ఇద్దరికో ఇచ్చారని తర్వాత మర్చి పోయారని అన్నారు. ఇకనైనా ప్రభుత్వం క్షేత్రస్థాయిలో నష్టపోయిన రైతు పొలాలను సర్వే చేయించి ఎకరానికి లక్ష రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని, మిర్చి మార్కెట్లో దళారుల వ్యవస్థ మార్చి క్వింటాకి రూ 20 వేల రూపాయలు ప్రభుత్వమే ధర నిర్ణయించి రైతులను ఆదుకోవాలని కోరారు..



## 'యువ క్రాంతి బునియాది' శిక్షణ శిబిరంలో పాల్గొన్న మహమ్మద్ షఫీ

### అభినందనలు తెలిపిన ముధోల్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి భోస్లే నారాయణరావు పటేల్

నిర్మల్ జిల్లా లోకేశ్వరం ఫిబ్రవరి 19 (తెలంగాణ పత్రిక): కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 16 నుంచి 18 వరకు హైదరాబాద్ లో నిర్వహించిన 'యువ క్రాంతి బునియాది' శిక్షణ శిబిరంలో ముధోల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మమ్మద్ షఫీ పాల్గొని సర్టిఫికెట్ పొందినందుకుగాను బుధవారం భైంసా పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బోస్లే నారాయణరావు పటేల్ షఫీ ను సన్మానించి అభినందనలు తెలిపారు.పటేల్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని యువతను పార్టీ పరంగా మరియు అభివృద్ధి పరంగా వారికి ముందుండి నడిపిస్తూ కార్యకర్తలకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. అదేవిధంగా పార్టీ ఆదేశాలను క్రమశిక్షణతో తు.చ తప్పకుండా పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భైంసా పట్టణ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శంకర్ చెంద్రే, లోకేశ్వరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, లోకేశ్వరం మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అర్ష ప్రసాద్,కుబీర్ మండల ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ జాడే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## పన్ను వసూలును వంద శాతం పూర్తి చేయాలి- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-ఫిబ్రవరి 19:- బుధవారం నిర్మల్ పట్టణంలో వివిధ కాలనీలలో జరుగుతున్న పన్నుల వసూలు, వాణిజ్య లైసెన్సుల పునరుద్ధరణ ప్రక్రియను మున్సిపల్ అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఆస్తి పన్నుతో సహా అన్ని రకాల పన్నులను సకాలంలో చెల్లించాలని వ్యాపారస్తులకు సూచించారు. నిర్ణీత గడువులోగా వాణిజ్య లైసెన్సులను పునరుద్ధరించుకోవాలన్నారు. సకాలంలో పన్నులను చెల్లించని వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం దివ్యగార్డెన్ సమీపంలోని అర్బన్ పార్కును పరిశీలించి పార్కు అభివృద్ధికి పలు కీలక సూచనలు చేశారు. ప్రజలను ఆకట్టుకునే విధంగా పార్కును తీర్చిదిద్దాలన్నారు. పార్కు సుందరీకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాలలో మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, డిఈ హరి భువన్, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## చిగురుమామిడి లో శివాజీ జయంతి



చిగురుమామిడి,ఫిబ్రవరి19 (తెలంగాణ పత్రిక):మండల కేంద్రంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పాలాభిషేకం జరిపి పూలమాలలతో జయంతి కార్యక్రమం నిర్వహించారుఈ కార్యక్రమంలో చెరుకు అభిషేక్,బెజ్జంకి లక్ష్మణ్, శ్రీరామోజు రాజ్ కుమార్, పెనుకుల తిరుపతి, వడ్లూరి నరేష్, కుతాడి కొమురయ్య, కాశవేణి రాజు, జీల రాజు, పూదరి సాయి, నిలుగొండ కిషన్, పోలు శ్రీనివాస్, లోకిని శ్రీనివాస్, సందీప్, అరవింద్, పెనుకుల సాయికిరణ్, కార్తీక్, కాశవేనీ అభిరామ్, చెరుకు అజయ్, వంగ అజయ్, ఆదిత్య, రాహుల్, దయ్యాల సునీల్, చౌదరి సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

### ఇనుగుర్తి లో ఘనంగా శివాజీ జయంతి

(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి ఫిబ్రవరి 19: మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండల కేంద్రంలో ఛత్రపతి శివాజీ జయంతి వేడుక మల్లికార్జున యూత్ అధ్యక్షులు పల్లంల రాజేందర్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేశారు.మిఠాయిలు పంచుకున్నారు.చత్రపతి హిందువుల అభ్యున్నతి కోసం పోరాడిన గొప్ప దీశాలని ఆహూతులు శివాజీ ధైర్య సాహసాలను కొనియాడారు. వివిధ పార్టీల నాయకులు కాల్సాని ప్రభాకర్ రెడ్డి,చిన్నాల కట్టయ్య,పింగిలి శ్రీనివాస్, మలిశెట్టి శ్యామ్,డా.వెంకటేశ్వర్లు,బాలు,వనం సంపత్,యూత్ ఉపాధ్యక్షులు జక్కుల రవి, గొలుసుల సతీష్,లింగాల సందీప్, గడ్డం సునీల్, గట్టి గొర్ల సందీప్, బోల్ల హరీష్,మలిశెట్టి శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

## బెట్టింగ్లకు బలి కావొద్దు




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి:-19 ఆన్లైన్ బెట్టింగ్లకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని ఓ యువకుడు అవగాహన కల్పిస్తున్నాడు. నగరంలోని కంఠేశ్వర్కు చెందిన కేశవ్ ఉద్భవ్ ప్రధాన చౌరస్తాల్లో ప్లకార్డులు పట్టుకొని బెట్టింగ్లతో కలిగే నష్టాలను వివరిస్తున్నాడు. బెట్టింగ్ కంటే కుటుంబం ముఖ్యమని పేర్కొంటున్నాడు. బెట్టింగ్, గ్యాంబ్లింగ్లలో డబ్బులు పెట్టి మోసపోవద్దని కోరుతున్నాడు.

## పాలకుర్తి క్షేత్రాన్ని పట్టించుకోవాలె :క్యామ వెంకటేశ్వర్లు

పాలకుర్తి,ఫిబ్రవరి 19(తెలంగాణ పత్రిక): స్వయంభూ సోమేశ్వర స్వామి నిలయం, మహాకవి పాల్కురికి సోమనాథుని జన్మస్థలం అయిన పాలకుర్తి క్షేత్ర అభివృద్ధిని ప్రభుత్వం మరియు ప్రజా ప్రతినిధులు మరింత పట్టించుకోవలసిన అవసరం ఉందని సాహితీవేత్త, ఎంప్లాయిస్ వాయిస్ సంపాదకులు క్యామ వెంకటేశ్వర్లు అన్నారు. క్యామ వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులతో కలిసి బుధవారం పాలకుర్తికి వచ్చారు.

సోమేశ్వర స్వామి అర్చన అనంతరం పాల్కురికి సోమనాథుని విగ్రహాన్ని సందర్శించారు. మాట్లాడుతూ తెలుగు విశ్వవిద్యాలయానికి తెలంగాణ ఆదికవి పాల్కురికి సోమనాథుని పేరు పెట్టాలని

ప్రభుత్వానికి సూచించారు. వెంకటేశ్వర్లు వెంట ప్రఖ్యాత నర్తకి అడుసుమల్లి సుజాత, పోలీస్ ఇన్స్పెక్టర్ గట్టు మహేందర్ రెడ్డి, సోమనాథ కళాపీఠం అధ్య క్షుడు డాక్టర్ రాపోలు సత్యనారా యణ, దేవస్థాన పంచాంగ కర్త మత్తగజం నాగరాజు శర్మ, దేవస్థానం సూపరిం టెండెంట్ కొత్తపల్లి వెంకటయ్య, మేరుగు మధుసూదన్ ఉన్నారు.

# ఎమ్మెల్యే సారు ఈ జాతరకు మా ఊరికి మంత్రులను తీసుకురావాలి

## ఎమ్మెల్యే కార్యాలయానికి కదం తొక్కిన కాంగ్రెస్ శ్రేణులు

## ఎమ్మెల్యేకు జాతర మహోత్సవాల ప్రత్యేక ఆహ్వానం: చైర్మన్ తాళ్ళ వెంకటేశ్వర్లు

## దేవాలయ అభివృద్ధికి సంపూర్ణ సహకారం- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి





**తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ ఫిబ్రవరి 19:**నల్లగొండ జిల్లాలోనే అతిపెద్ద జాతరగాపేరుగాంచిన అమనగల్లు శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి దేవాలయం. కోరిన కోరికలు తీర్చే స్వామిని దర్శించుకుని అక్కడి నుండి పనులు ప్రారంభిస్తే విజయోత్సవాలు మీ సొంతం కేరాఫ్ అడ్రస్ ఆమనగల్లు రామలింగేశ్వర స్వామి దేవాలయం.ఆనాటి నుండి నేటి వరకు ప్రజల కోరికలను తీర్చే దేవాలయ జాతర మహోత్సవాలు ఏడాది మార్చిలో అంగరంగ వైభవంగా జరగనున్నాయి.ఈనెల 26 వ తారీఖున మహాశివరాత్రి ఉత్సవాలు రామలింగేశ్వర స్వామి ప్రాంగణంలో అంగరంగ వైభవంగా జరిగేందుకు ఏర్పాటులు సిద్ధమవుతున్నాయి.ఈ మహోత్సవాలకు ముఖ్యఅతిథిగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ని ఆహ్వానించేందుకు దేవాలయ కమిటీ చైర్మన్, కమిటీ సభ్యులు,ఆమనగల్లు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వంద మందికి పైగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి వెళ్లి ప్రత్యేకంగా ఆహ్వానించారు.అదేవిధంగా జాతర మహోత్సవాలకు నల్లగొండ జిల్లాలోని మంత్రులను జాతరకు తీసుకురావాలని ఎమ్మెల్యేను ప్రజలు కోరారు.ఈ సంవత్సరం ఆమనగల్లు జాతర రెండు రాష్ట్రాలలో చెప్పుకునేలాగా జాతర ఉత్సవాలకు ఏర్పాట్లు చైర్మన్ పర్యవేక్షణలో ప్రణాళిక ప్రకారం జరుగుతున్నాయి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధికి నా సంపూర్ణ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు.జాతర మహోత్సవాలకు మంత్రులను తీసుకొస్తానని ఎమ్మెల్యే మాటిచ్చారు.చిన్న చిన్న మనస్పారుదలతో విడిపోయిన ఆమనగల్లు గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను ఏకం చేసినదేవాలయ కమిటీ చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లను ఎమ్మెల్యే అభినందించారు.అనంతరం దేవాలయ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ మహిమగల రామలింగేశ్వర స్వామి దేవాలయానికి వివిధ జిల్లాల నుండి భక్తులు వేల సంఖ్యలో పాల్గొంటారన్నారు దేవాలయం ప్రత్యేకత శివ శివ నినాదం చేసుకుంటూ అగ్నిగుండాల నుంచి వెళ్లడం అనవాయితీగా వస్తున్నది.ఇప్పటికే పార్వతి రామలింగేశ్వర దేవాలయలో మహాశివరాత్రి ఉత్సవాలకు పనులు సర్వం సిద్ధమయ్యాయని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కోరికలు తీర్చే రామలింగేశ్వర స్వామిని దర్శనం చేసుకొని మహోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆమనగల్లు, లక్ష్మీదేవిగూడెం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి

## నరేందర్ రెడ్డి ని గెలిపించాల్సిన బాధ్యత మన అందరిదీ -డీసీసీ







**నిర్మల్ జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 19 :-** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని గెలిపించాల్సిన బాధ్యత కాంగ్రెస్ శ్రేణులపై ఉందని డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో ఉమ్మడి మెదక్, ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలపై నిర్మల్ నియోజకవర్గం ముఖ్య నాయకులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేస్తుందని తెలిపారు. ఏడాదిలో 55 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్నిదని పేర్కొన్నారు. ఈ నెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సయ్యద్ అర్జుమంద్ అలీ ,సారంగాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ హాది,మాజీ జెడ్ పి టి సి పతిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి,బార్ అసోసియేషన్ అధ్యక్షులు అల్లూరి మల్లారెడ్డి ,దేవరకోట ఆలయ కమిటీ చైర్మన్ కొండా శ్రీనివాస్ ,సాయిబాబా ఆలయ కమిటీ చైర్మన్ గంగోని భూరాజ్ ,మాజీ మునిసిపల్ చైర్మన్లు గండ్రత్ ఈశ్వర్ ,అప్పాల గణేష్ ,మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎర్రవోతూ రాజేందర్ ,యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సమర సింహ రెడ్డి,పట్టణ అధ్యక్షులు నందెడపు చిన్ను, ఎన్ఎస్ యుఐ జిల్లా అధ్యక్షులు ఎంబడి రాకేష్ ,సేవాదళ్ రాష్ట్ర నాయకులు ఎంబడి రాజేశ్వర్ ,డీసీఎంఎస్ చైర్మన్ అయిర నారాయణ రెడ్డి , పిఏసిఎస్ చైర్మన్ ధర్మాజి రాజేందర్ ,పీసీసీ రాష్ట్ర కార్యదర్శి అజార్ ,మాజీ ఎంపీపీ సాధ సుదర్శన్ ,మాజీ మునిసిపల్ వైస్ చైర్మన్సాజీద్ అహ్మద్ ఖాన్ ,మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షులు జునైద్ మెమన్,మైనారిటీ సెల్ పట్టణ అధ్యక్షుడు అబ్దుల్ మతీన్,మండల పార్టీ అధ్యక్షులు ఓడ్నాల రాజేశ్వర్ ,కుంట వేణుగోపాల్ ,మధుకర్ రెడ్డి ,ఇంద్రకరణ్ రెడ్డి ,బొల్లోజి నర్సయ్య ,విద్యాసాగర్ రెడ్డి ,బి.శ్రీనివాస్ రెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఈటల శ్రీనివాస్ ,సభ కలీం,మజార్, తదితరులు పాల్గొన్నారు.

# వారసంతకు వాహనాల చింత

వెల్గటూర్ ఫిబ్రవరి 19(తెలంగాణ పత్రిక )వెల్గటూర్ మండల కేంద్రంలో ప్రతి బుధవారం జరిగేటువంటి వారసంత అమ్మ కందారులు, వినియోగ దారులతో చాలా రద్దీగా ఉంటుంది. కానీ వారసంతలో పర్యవేక్షణ కరువైంది. సంత జరిగే సమయంలో భారీ వాహనాలు టిప్పర్లు, పాఠశాల విద్యార్థులకు చెందినటువంటి వివిధ బస్సులు ఆటోలు రాకపోకలతో వినియోగదారులు ఇబ్బంది ఎదుర్కోవాల్సి వస్తుంది. ఏదైనా అనుకోని విపత్తు జరిగితే తీవ్రమైన ప్రాణనష్టాన్ని ఎదుర్కోవాల్సి వస్తుంది. అదేవిధంగా మైనర్లు ఇది అదునుగా భావించి ద్విచక్ర వాహనాలను నడపడం, విచిత్రమైన శబ్దాల ద్వారా భయభ్రాంతులకు గురి చేయడం జరుగుతుంది. మహిళలు ఎక్కువగా ఉండేటువంటి అంగడి రోజుల్లో ఇటువంటివి పునరావృతం కాకుండా తగు శాఖ వారు చర్యలు తీసుకోవాలని, చాలా ఇబ్బందులకు గురవుతున్నామని పలువురు మహిళలు వాపోయారు.అదేవిధంగా రోడ్ మార్గం ద్వారా ప్రయాణం సాగించే ఇతర ప్రయాణికులకు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుంది. కావున ఇప్పటికైనా అధికారులు స్పందించి ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపట్ల చర్యలు తీసుకొని పరిష్కారం చూపించాలని ప్రజలు కోరుకుంటున్నారు.






# ఘనంగా సంతు సేవలల్ మహారాజ్ జయంతి వేడుకలు

## సేవాలాల్ పోరాట స్ఫూర్తితో హక్కులకోసం పోరాడాలి

## కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు



**కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 19 (తెలంగాణ పత్రిక )కొత్తగూడెం (లక్ష్మీదేవిపల్లి) :** అనాధలు, అభాగ్యులను, నిస్సహాయ స్థితిలో ఉన్న వారిని అక్కున చేర్చుకొని వారి జీవితానికి భరోసా కల్పించిన లంబాడా గిరిజనుల ఆరాధ్యుడు సంత్ సేవాలాల్ మహారాజ్ ధన్యజీవిఅని ఆయన అడుగుజాడల్లో నేటితరం నడవాల్సిన అవసరం ఉందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతిని పురస్కరించుకొని ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న సేవాలాల్ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. కొత్తగూడెం నియోజకవర్గ స్థాయిలో జరిగిన వేడుకలకు కూనంనేని ముఖ్య అతిధిగా హాజరై లంబాడా గిరిజనులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదరికం, నిరక్షరాస్యత, అనాగరికత కారణంగా లంబాడీ గిరిజనులు చెడు వ్యసనాల్లో కూరుకుపోతున్న రోజుల్లో వారిలో మార్పు తెచ్చేందుకు సేవాలాల్ అలుపెరగకుండా కృషి చశాడన్నారు. భక్తిభావం, సేవాగుణం కలిగిన సేవాలాల్ నస్సహాయకులకు సేవ చేస్తూనే, చెడుమార్గంలో పయనించేవారికి దిశా నిర్దేశం చేస్తూ సమాజహితం కోసం ఎనలేని కృషి చేశాడన్నారు. సేవాలాలను స్ఫూర్తిగా తీసుకొని గిరిజన చట్టాలను నీరుగారుస్తూ హక్కులను లాక్కుంటున్న పాలకులపై తిరగబడితేనే న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె షాబీర్ పాషా, కాంగ్రెస్ నాయకులు నాగ సీతారాములు, కొత్తగూడెం ఆర్డీవో మధు, తహశీల్దార్లు పుల్లయ్య, ప్రసాద్, కృష్ణ, వివేక్, ఎంపీడీవోలు విజయభాస్కర్ రెడ్డి, సుభాషిని, భారతి, సింగరేణి ఎస్టేట్ ఆఫీసర్ తావూరియ కమిటీ నాయకులు భూక్య శ్రీనివాస్, రమేష్ రాథోడ్, గోవిందు, దసురు, ఉపేందర్. తదితరులు పాల్గొన్నారు.

# ప్రవేట్ ఆసుపత్రిని పై ఆకస్మికంగా తనిఖీ



తెలంగాణా పత్రిక ప్రతినిధి /ఖమ్మంఖమ్మం నగరంలో స్థానిక కమాన్ బజార్ నందు గల పెయిన్ రిలీఫ్ అక్యూ పంకచర్ ఆసుపత్రి ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి కళావతి బాయి ఆకస్మికంగా తనిఖీ చేసి, రిజిస్ట్రేషన్ లేకుండా ఎలా ప్రాక్టీస్ చేస్తారని, ఆ సమయంలో డాక్టర్ గా చెప్పబడుచున్న పి. విజయభాస్కర్ విధుల్లో లేకుండా ఉండటమే కాకుండా అతనికి ఎటువంటి అర్హతలు లేవని గుర్తించి వెంటనే సీజ్ చేయాలని సిబ్బందిని ఆదేశించారు. తగిన అర్హతలు లేకుండా వైద్యం చేయటం నేరమని, అర్హత ఉంటే ఆలోపతిక్ చట్ట ప్రకారం రిజిస్ట్రేషన్ చేయించాకొని ప్రాక్టీస్ చేయాలని చెప్పారు. రిజిస్ట్రేషన్ లేకుండా ప్రాక్టీస్ చేస్తే చట్ట పరంగా చర్యలుంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం ఎచ్ ఓ డాక్టర్ సైదులు, పి ఓ(సి. హెచ్ .హై)డాక్టర్ చందునాయక్, డెమో సాంబశివరెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు

# బ్యాంకులు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

## -జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్




**నిర్మల్ జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 19:-** బుధవారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కన్సాలిటేటివ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించు వివిధ రుణాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు. వెనుకబడిన తరగతుల ప్రజలకు, మహిళా స్వయం సహాయక సంఘాలకు, రైతులకు అందించు రుణాల మంజూరులో ఆలస్యం చేయకూడదన్నారు. వివిధ రకాల రుణాలకు అర్హులైన దరఖాస్తుదారులకు సంబంధిత రుణాలను అందజేయాలన్నారు. సైబర్ నేరాల పట్ల బ్యాంకు సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలని వారు. విస్తృత అవగాహన ద్వారానే సైబర్ నేరాలను నియంత్రించవచ్చునని తెలిపారు. ఇప్పటివరకు ప్రజలకు బ్యాంకులో అందజేసిన రుణాల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. సమావేశం అనంతరం అదనపు కలెక్టర్ చేతుల మీదుగా జిల్లా పొటెన్షియల్ లింకుడ్ క్రెడిట్ ప్లాన్ 2025-26 సంచికను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్, నాబార్డు డిడిఎం వీరభద్రుడు, డిఆర్డిఓ విజయలక్ష్మి, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రీజనల్ మేనేజర్ రామారావు, ఆర్బిఐ ఎల్బిఓ దేవ్ జిత్ బారువ, జిల్లా అధికారులు, బ్యాంకర్లు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జనసేన ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ మహారాజ్ ఘనంగా జయంతి వేడుకలు



**కోరుట్ల తెలంగాణ పత్రిక, ఫిబ్రవరి 19.**భరత మాత దాస్యశృంఖలాలను తెంచడానికి అహర్నిశలు పోరాడిన యోధుడు హైందవ ధర్మ పరిరక్షకుడు పరాయిపాలకులకు సింహస్వప్నం తన మతాన్ని కాపాడుకుంటూ పరమత సహనంతో రాజ్యాన్ని పరిపాలించిన లౌకిక పాలకుడు ధీశాలి పటిష్ట మరాఠా సామ్రాజ్య స్థాపకుడు'ఛత్రపతి' "శివాజీ మహారాజ్" జయంతి సందర్భంగా వారికి ఘనంగా నివాళులు అర్పించిన కోరుట్ల నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు ఈ సందర్భంగా పార్టీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా సీనియర్ నాయకులు ఓడ్నాల రామారావు మాట్లాడుతూ కోరుట్ల పట్టణంలో శివాజీ మహారాజ్ యొక్క విగ్రహాన్ని సరైన స్థలంలో సరైన విధంగా అన్ని పార్టీల మరియు ప్రజా సంఘాల మద్దతుతో కలిసి అలాగే ప్రభుత్వ సహకారంతో ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో జనసైనికులు సాయికృష్ణ, విజయ్, ప్రవీణ్, అభి,సురేష్, శశి,ప్రశాంత్ మరియు పెద్ద సంఖ్యలో జనసైనికులు పాల్గొన్నారు

# వక్రీకరించిన చరిత్రను తిరగరాద్దాం..

## బహుజన చక్రవర్తి చత్రపతి శివాజీ అని చాటుదాం..

## - డిబిఎఫ్ రాష్ట్రకార్యదర్శి దాసరి ఏగొండ స్వామి

## - డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు



గజ్వేల్ టౌన్, ఫిబ్రవరి 19, (తెలంగాణ పత్రిక):బహుజన చక్రవర్తి శివాజీ 17 ఏళ్ళ వయసులో మొదటి యుద్ధం చేసి బీజాపూర్ సామ్రాజ్యానికి చెందిన తోర్నా కోటను స్వాధీనం చేసుకొని మరో మూడేళ్ళలో కొండన, రాజ్‌గఢ్ కోటల ను సొంతం చేసుకొని పూణె ప్రాంతాన్నంతా స్వాధీనంలోకి తెచ్చుకొని యుద్ధ తంత్రాల్లోనూ శివాజీ అనుసరించే విధానం శత్రువులకు అంతుబట్టని విధంగా చేసిన బహుజన చక్రవర్తి శివాజీ 395 వ జయంతిని బుధవారం నాడు గజ్వేల్ లో డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు అద్వర్యంలో ఘనంగా నిర్వహించి అయన విరోచిత పొరాటాన్ని గుర్తుచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తండ్రి నుంచి వారసత్వంగా వచ్చిన 2వేల మంది సైనికులను 10 వేల మందికి పెంచుకోని సైనిక సంపత్తి ప్రాముఖ్యాన్ని ఆయన గుర్తించడంతోపాటు, తిరుగులేని యుద్ధ వ్యూహాలను అనుసరించడమే శివాజీ అసమాన ప్రతిభకు నిదర్శనమన్నారు. పటిష్ఠమైన సైన్యంతోపాటు నిఘా వ్యవస్థను ఏర్పరచుకొని, ఆధునిక యుద్ధ తంత్రాలను ఉపయోగించి గెరిల్లా యుద్ధాన్ని తొలిసారిగా ప్రపంచానికి పరిచయం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ నియోజకవర్గ నాయకులు మాసన్ పల్లి మైసయ్య,కనుకరాజు పాల్గొన్నారు.

# కోడిమ్యాలలో ఘనంగా శివాజీ జయంతి శోభ యాత్ర



కొడిమ్యాల ఫిబ్రవరి 19తెలంగాణ పత్రిక. . కొడిమ్యాల మండల కేంద్రంలో ఛత్రపతి శివాజీ జయంతి వేడుక హిందూ సంఘాల ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు.శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేశారు.మిఠాయిలు పంచుకున్నారు.చత్రపతి హిందువుల అభ్యున్నతి కోసం పోరాడిన గొప్ప దీశాలని ఆహూతులు శివాజీ ధైర్య సాహసాలను కొనియాడారు.వివిధ పార్టీల నాయకులు అనంతరం శివాజీ విగ్రహ ఊర్గింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలములోని హిందూ ఏక్త సమాజ్, విశ్వహిందూ పరిషత్, ఆరెస్సెస్ మరియు హిందూ యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చత్రపతి శివాజీ శోభాయాత్ర ర్యాలీలో పాల్గొన్న శివశక్తి శివశక్తి జిల్లా అధ్యక్షులు ఎంపీ శ్యామ్ రావు



**తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 19** జహీరాబాద్ లో శివశక్తి కార్యకర్తలు మచత్రపతి శివాజీ శోభాయాత్ర ర్యాలీలో పాల్గొన్నరియు శివశక్తి జిల్లా అధ్యక్షులు ఎంపీ శ్యామ్ రావు

# నిర్మల్ జిల్లా వ్యాప్తంగా ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

**నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-ఫిబ్రవరి 19 :-** నిర్మల్ జిల్లా వ్యాప్తంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు అత్యంత అంగరంగ వైభవంగా జరుపుకున్నారు అందులో భాగంగా నిర్మల్ జిల్లాలోని అన్ని గ్రామాలతో పాటు పట్టణాలలో సైతం యువత పెద్ద ఎత్తున జయంతి వేడుకలను నిర్వహించారు. ముధోల్, బైంసా, సారంగాపూర్, లోకేశ్వరం, తానూర్, నర్సాపూర్, దిలావర్పూర్, ఖానాపూర్ నియోజకవర్గం లోని కడెం, పెంబి, దస్తురాబాద్ మండలాల్లోనూ చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. జిల్లావ్యాప్తంగా ఆయచోట్ల పలువురు మాట్లాడుతూ స్వేచ్ఛ స్వాతంత్ర ఊపిరి కోసం అనునిత్యం పోరాడిన వ్యక్తిగా నిలిచిపోతారని చత్రపతి శివాజీ మహారాజ్ గురించి మాట్లాడారు. ముఖ్యంగా నిర్మల్ జిల్లా కేంద్రంలోని శివాజీ చౌక్ లో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పట్టణంలోని పలు ప్రాంతాలగుండా భారీ బైక్ ర్యాలిగా వెళ్లి శివాజీ చౌక్ లో గల శివాజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. హిందూ ధర్మ పరిరక్షణకు సైతం పాటుపడ్డ వ్యక్తిగా చరిత్రలో గుర్తుండిపోతారని తెలియజేశారు. పాటుపడి, 17 సంవత్సరాల పిన్న వయసులోనే మొఘల్ సామ్రాజ్యంను గడగడలాడించిన శివాజీ మహారాజ్ పోరాట స్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలనీ సూచించారు. దేశం కోసం ధర్మం కోసం తన చివరి ఊపిరి వరకు పోరాడిన శివాజీ మహారాజ్ ను గుర్తుచేస్కోవాల్సిన అవసరం ఉ ందని పేర్కొన్నారు. వారి అనంతరం వచ్చిన వారి కుమారుడు శంబాజి మహారాజ్ పోరాట పటిమను కూడా గొప్పదని గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో శివాజీ సేవా సమితి అధ్యక్షుడు మెడిసెమ్మ రాజు, తెలంగాణ ప్రాంత గోసేవా ప్రముఖ్ వెంకట్ శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, బీజేపీ నాయకులు సత్యనారాయణ గౌడ్, జిల్లా బీజేపీ అధ్యక్షులు రితీష్ రాథోడ్, అయ్యన్న గారి భూమయ్య, బీజేపీ నాయకులు తాజా మాజీ కౌన్సిలర్లు చిన్నయ్య, బీట్లింగ్ నవీన్, నరేందర్, శంకర్ పతి,పద్మాకర్, తో పాటు పట్టణ, మండల బీజేపీ నాయకులు కార్యకర్తలు, హిందూ బంధువులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు మౌలిక వసతులు
# కల్పించాలి: సబ్ కలెక్టర్



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి:-19** సాలూర మండలకేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ను బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మాహతో బుధవారం తనిఖీ చేశారు. పాఠశాల పరిసర ప్రాంతాలను పరిశీలించి శుభ్రంగా ఉంచాలని ఉపాధ్యాయులకు సూచించారు. అదేవిధంగా మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సిబ్బందికి సూచించారు. ఆయన వెంట సాలూర తహశీల్దార్ శశి భూషణ్ ఉన్నారు.

# 64 కేజీల గంజాయిని పట్టుకుకున్న ఎక్సైజ్ పోలీసులు

## టాటా సఫారీ స్వాధీనం..ఒక వ్యక్తి అరెస్ట్

**పినపాక, పిబ్రవరి 19(తెలంగాణ పత్రిక )**ఆంధ్ర-ఒరిస్సా సరిహద్దు అటవీ ప్రాంతం నుంచి బెంగళూరు కు టాటా సఫారీ కారులో అక్రమంగా తరలిస్తున్న గంజాయిని బుధవారం ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే.ఆంధ్ర-ఒరిస్సా బోర్డర్ నుంచి బెంగళూరు కు గంజాయి అక్రమ రవాణా జరుగుతుందన్న సమాచారం మేరకు, కొత్తగూడెం ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ మరియు మణుగూరు ఎక్సైజ్ స్టేషన్ టీమ్స్ మణుగూరు లోని రథంగుట్ట అర్బన్ పార్క్ వద్ద తనిఖీలు చేపట్టారు.అనుమానంగా వచ్చినటువంటి టాటా సఫారీ కారును తనిఖీ నిర్వహించగా అందులో గంజాయి ఉన్నట్లు గుర్తించారు. గంజాయిని తూకం వేయగా 64 కేజీలుగా ఉన్నట్లు ఎక్సైజ్ పోలీసులు నిర్ధారించారు.గంజాయి తో పాటు టాటా సఫారీ వాహనాన్ని, ఒక మొబైల్ ఫోన్ను స్వాధీన పరచుకుని, ఒక వ్యక్తిని అరెస్ట్ చేశారు. స్వాధీన పరచుకున్న వాటి విలువ కలిపి రూ. 19.10 లక్షలు గా ఉ ంటుందని అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్డెంట్ కరమ్ చంద్ గారు తెలిపారు.అరెస్టు కాబడిన వ్యక్తి కేరళ కు చెందిన మహ్మద్ జమీర్ గా



ఎక్సైజ్ పోలీసులు తెలిపారు. ఈ తనిఖీల్లో సీఐ రాజిరెడ్డి, ఎస్.ఐ లు గౌతమ్, కిషోర్ బాబు, సిబ్బంది హాబీబ్ పాషా, వెంకట నారాయణ, సుమంత్, ప్రసన్న, శ్రీను, ఆంజనేయులు, పార్ధసారథి, రమేష్ పాల్గొన్నారు.గంజాయి పట్టుకున్నటువంటి టీమును ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ విబి కమలాసన్ రెడ్డి, ఖమ్మం డివిజన్ డిప్యూటీ కమిషనర్ జనార్ధన్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ గణేష్, కొత్తగూడెం ఎక్సైజ్ సూపరింటెంట్ జానయ్య అభినందించారు.

# సనాతన ధర్మమే మనుగడకు ఆధారం

**కోరుట్ల తెలంగాణ పత్రిక, ఫిబ్రవరి 19.**ప్రాచీన సంస్కృతి, సంప్రదాయాలతో కూడిన సనాతన ధర్మమే మన మనుగడకు ఆధారమని శృంగేరి శారదాపీఠ ఆస్థాన పౌరాణికులు డాక్టర్ గర్రెపల్లి మహేశ్వర శర్మ పేర్కొన్నారు సనాతన ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో కోరుట్ల వాసవి కళ్యాణ భవనంలో శ్రీ లింగ మహాపురాణ సప్తహం బుధవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా శర్మ, మాట్లాడుతూ వేద వ్యాస మహర్షి మానవజాతికి అందించిన జ్ఞాన గనులే అష్టాదశ మహా పురాణాలు అన్నారు. ప్రపంచంలో ఉన్నటువంటి ప్రాచీన, ఆధునిక, ఇంకా కనుగొనబడని మరెన్నో విజ్ఞాన విషయాలన్నీ మన పురాణాల్లో, వేదాలలో దాగి ఉన్నాయి అన్నారు. అష్టాదశ మహా పురాణ ప్రవచన జ్ఞాన యజ్ఞంలో భాగంగా రెండవ ప్రయత్నంగా ప్రస్తుతం శ్రీలింగ మహాపురాణం వింటున్నామన్నారు. ఈ పురాణంలో సృష్టికి మూలమైన, లయకారుడైన ఆ మహా శివుని గురించి, శివ లీలల గురించి సవివరంగా చెప్పబడిందన్నారు. జీవన గమనంలో మనకు ఎదురయ్యే కష్టాలను ఎదుర్కొనే శక్తినిచ్చి, శుభాలను అనుగ్రహించే శుభకరుడే ఆ శంభుడు, శివుడు అని మహేశ్వరి శర్మ




పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సనాతన ధర్మ ప్రచార సమితి అధ్యక్ష కార్యదర్శులు మంచాల జగన్, బట్టు హరికృష్ణ పురాణ కమిటీ చైర్మన్ పడిగల శ్రీనివాస్, పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు మోటూరి రాజేంద్రప్రసాద్, నిర్వాహకులు శక్కరి వెంకటేశ్వర్, నీలి కాశీనాథ్, భోగ శ్రీధర్, మంచాల రాజలింగం, మర్రి శంకరయ్య, చలిగంటి వినోద్, రామారావు, అల్లాడి మహేష్, మోటూరి రమేష్, చక్కరి అశోక్, లింగ రాజు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నబోయినపల్లి వే బ్రిడ్జి అకస్మాత్తుగా తనిఖీ చేసేన ఏఎస్పీ శివం ఉపాధ్యాయ





**ఏటూరు నాగారం ఫిబ్రవరి19 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:**ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఏటూరు నాగారం ఏ ఎస్పీ శివం ఉపాధ్యాయ. ఐపిఎస్. ఆదేశించారు. బుధవారం ఎటూర్ నాగారం మండలంలోని చిన్న బోయినపల్లి వే బ్రిడ్జి ఆకస్మిక తనిఖి నిర్వహించారు. ఈ సందర్భంగా క్వారీలో నుండి వచ్చే ఇసుక నిల్వలపై ఆరా తీసి, ఇసుక లారీల వే బిల్లులను క్షుణ్ణంగా పరిశీలించారు. వే బ్రిడ్జి వద్ద పనిచేసే సిబ్బంది ఎవరైనా ఎటువంటి అక్రమాలకు పాల్పడిన,అధిక లోడ్ ఉన్న ఇసుక లారీలకు తక్కువ లోడింగ్ చూపిస్తూ బిల్లులు ఇచ్చి విక్రమాలకు పాల్పడినట్లు తెలిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అక్రమార్కులు ఎవరైనాజీరో బిల్లులు, డబుల్ ట్రిప్, అదనపు లోడ్, నకిలీ బిల్లులు, తప్పుడు వాహనంలో రవాణా, తప్పుడు గమ్యం స్దానం లాంటి ఉల్లంఘన లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా పరిధిలోని అన్ని క్వారీలలో అలాగే ఇసుక తవ్వకం జరిపే అవకాశం ఉన్న నదులు, వాగుల వద్ద ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని, ఎవరైనా అక్రమ రవాణాకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇట్టి తనిఖీలో, ఏటూరు నాగారం సీఐ ఏ. శ్రీనివాస్, ఏటూరు నాగారం ఎస్ఐ తాజుద్దీన్.మంగపేట ఎస్సై టివిఆర్ సూరి, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆడపిల్లలకు నాణ్యతతో కూడిన పౌష్టికాహారం అందించాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





**తెలంగాణ పత్రిక, నల్లగొండ ఫిబ్రవరి 19:**ఆడపిల్లలు శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండేందుకు మంచి పౌష్టికాహారం తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు.బుధవారం కలెక్టర్ నల్గొండ జిల్లా మిర్యాలగూడ ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బేటీ బచావో- బేటి పడావో కార్యక్రమం కింద కౌమార బాలికలకు ఉద్దేశించి రుతుస్రావం, వ్యక్తిగత శ్రద్ధ అనే అంశంపై నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఆడవారి ఆరోగ్యానికి రుతుక్రమం అనేది చాలా ముఖ్యమని, ఆడవారు ఆరోగ్యంగా ఉంటేనే ఎదుగుదల సాధ్యమవుతుందని అన్నారు. ఆడవారూ తీసుకునే పౌష్టికాహారం, ఆరోగ్యం పైనే రుతుస్రావం పునరుత్పత్తి ఆధారపడి ఉంటాయని, అందువల్ల దీనిని దృష్టిలో ఉంచుకుని మంచి పౌష్టికాహారం తీసుకోవాలని కోరారు.కౌమార బాలికలు జంక్ ఫుడ్, చిరుధాన్యాల వంటివి తినవద్దని చెప్పారు. ఆడవారు మగవారి కన్నా తక్కువ అనే భావాన్ని వదిలేయాలని ,ఆడవారు దేనిలోనూ తక్కువ కాదని ఆమె తెలిపారు.జిల్లా సంక్షేమ అధికారిని కృష్ణవేణి, సిడిపివోలు, తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# రాయికల్ లో ఛత్రపతి శివాజీ మహారాజ్ శోభాయాత్ర



**రాయికల్ ఫిబ్రవరి 19(తెలంగాణ ప్రతిక జిల్లా ప్రతినిధి)** రాయికల్ పట్టణంలోని ఛత్రపతి శివాజీ మహారాజు397 జయంతిని పురస్కరించుకొని హిందూ సంఘాల పిలుపుమేరకు సాయంత్రం శివాజీ బొమ్మ నుండి, పాత బస్టాండ్ మీదుగా గాంధీ బొమ్మ, వల్లభాయ్ పటేల్ విగ్రహం వరకు ఘనంగా శోభాయాత్ర నిర్వహించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.....హిందూ ధర్మ పరిరక్షణకు శివాజీ మహారాజ్ చేసిన సేవలు ఎనలేనివని తన రాజ్యంలోని ఆడవాళ్ల అందరిని మరియు తన శత్రురాజ్య స్త్రీలను తన తోబుట్టువులుగా భావించి పసుపు, కుంకుమ, చీరలు ఇచ్చేవారని అలాంటి ధీరుడు భరతఖండంలో జన్మించడం మన అదృష్టంగా భావించాలని అన్నారు.ఈ సందర్భంగా శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.దేశంలో అత్యధిక విగ్రహాలు కలిగిన మహారాజు శివాజీ ఒక్కరేనని తెలియజేశారు.హిందూ సామ్రాజ్య స్థాపన కోసం కృషిచేసిన, పోరాడిన యోధుడు శివాజీ ఆశయాల సాధనకు యువత కృషి చేయాలని అన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత యువత శివాజీ అడుగుజాడల్లో నడవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎనుగందుల రమేష్,తురుగ శ్రీధర్ రెడ్డి,లింగ శ్రీనివాస్, మ్యాకల రమేష్, కొయ్యడి మహిపాల్ రెడ్డి,కుర్మ మల్లారెడ్డి ,సామల్ల సతీష్,బోదుగం శ్రీకాంత్ రెడ్డి,తీగుళ్ల గోపాల్ రెడ్డి,బన్న సంజీవ్, కునారపు భూమేష్ ,మచ్చ శేఖర్, సుమన్, యువకులు తదితరులు పాల్గొన్నారు.



# శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

**తెలంగాణ పత్రిక. రాయికోడ్ మండలం. ఫిబ్రవరి 19.**రాయికోడ్ మండలం మైపత్పూర్ నుండి సిరూర్ వరకు గ్రామంలో సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చత్రపతీ శివాజీ మహరాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్బంగా హనుమాన్ మందిర్ మైపద్పూర్ నుండి సిరూర్ శోభాయాత్ర సాగింది. అనంతరం చత్రపతీ శివాజీ మహరాజ్ విగ్రహానికి గ్రామస్తులు పాలాభిషేకం చేసి పూలమాలలు వేసారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ సంతోష్ కుమార్ పటేల్ . వెంకటేశం శివాజీ పటేల్, ప్రభువు శేఖర్ రాజు , పాల్గొన్నారు.



# నిషేధిత గంజాయి అమ్ముతున్న ఐదుగురు వ్యక్తుల అరెస్ట్

**ఫిబ్రవరి 19 (తెలంగాణ పత్రిక)** జగిత్యాల పట్టణంప్రభుత్వ నిషేధిత గంజాయి అమ్ముతున్నారన్న తగు సమాచారం మేరకు ఐదుగురు వ్యక్తులను పట్టుకున్న జగిత్యాల రూరల్ పోలీసులు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ గంజాయి అమ్ముతున్నారన్న సమాచారం మేరకు ఈరోజు ఉదయం కండ్లపల్లి శివారులో తనిఖీలు చేయగా మానుక కులదీప్ %o/శీ% మల్లయ్య బొక్కనపల్లి పవన్ %o/శీ% సత్తన్న మగ్గిడి రాకేష్ %o/శీ% కుమారస్వామి కోరేపు సాయి %o/శీ% రాజేష్ అనుమల్ల లోకేష్ %o/శీ% గంగారాం అను వ్యక్తుల నుండి1300 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగినది. వీరు ఉట్నూర్ లోనీ ఒక వ్యక్తి నుండి గంజాయి కొనుక్కొని జల్సా ల చేయడం కోసం డబ్బులు సంపాదించడం కోసం ఈ యువకులు గంజాయి అమ్ముతున్నారన్న తగు సమాచారం మేరకు ఐదుగురు యువకులను అదుపులోకి తీసుకోవడం జరిగింది. ఇట్టి గంజాయి అమ్ముతున్న నిందితులను పట్టుకున్న జగిత్యాల రూరల్ సీఐ కృష్ణారెడ్డి ఎస్సై సధాకర్ మరియు కానిస్టేబుల్ లను జగిత్యాల డిఎస్పి అభినందించారు.

# నార్కోటిక్స్ డాగ్స్ తో తనిఖీ

**సిద్దిపేట, ఫిబ్రవరి 19 (తెలంగాణ పత్రిక):** గంజాయి ఇతర మత్తుపదార్థాల నివారణలో భాగంగా సిద్దిపేట త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రంగదాంపల్లి చౌరస్తా సమీపంలో ఉన్న కిరాణా షాపులు, పాన్ షాపులు, హొటళ్ళు ఇతర అనుమానస్పద ప్రాంతాలలో నార్కోటిక్స్ డాగ్స్ తో బుదవారం పోలీసులు తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్ మాట్లాడుతూయువత తాత్కాలిక ఆనందం కొరకు జీవితాలు నాశనం చేసుకోవద్దని సూచించారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలు ఎవరైనా కలిగి ఉ న్నా, అమ్మినా వెంటనే డయల్ 100 లేదా తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో టోల్ ఫ్రీ నెంబర్ 1908 లేదా సిద్దిపేట రూరల్ పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ




కార్యక్రమంలో త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, డాగ్ స్క్వాడ్ సిబ్బంది, కానిస్టేబుళ్లు అజయ్ కుమార్, వెంకటేశ్ పాల్గొన్నారు.

# నగరంలో ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ కవాతు



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి:- 19** నగరంలోపోలీసులు, ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ ఆధ్వర్యంలో కవాతు నిర్వహించారు. గోల్ హనుమాన్ చౌరస్తా నుంచి కసబ్ గల్లీ, పెద్దబజార్, గాజుల్ పేట్, బాసింగ్ బాబా ఆలయం మీదుగా హైమద్ బజార్, నెహ్రూ పార్క్ వరకు ఈ కవాతు సాగింది. ఏసీపీ రాజా వెంకటరెడ్డి, టౌన్ సీఐ శ్రీనివాస రాజు, టూటౌన్ ఎస్సై యాసిర్ అరాఫత్ పాల్గొన్నారు.